# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారము , సెప్టెంబర్ 26, 2003

11వ శా. స. XI స. వాల్యూం -- II నంబరు --1

శక సంవత్సరము – 1925, ఆశ్వీజము – 4

**FRIDAY, THE 26th SEPTEMBER , 2003**
**11 L.A. XI S. VOL-- II No. - 1**
**4 - Asvin , 1925 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ డి. నర్సింహులు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**( పదకొండవ సమావేశము : ఐదవరోజు )**

**శుక్రవారము, సెప్టెంబరు 26, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

**విషయ సూచిక**


1. సభా కార్యక్రమము
2. సభా సమక్షములో ఉంచిన పత్రములు
3. ప్రభుత్వ బిల్లు (ప్రవేశపెట్టుట)
4. సభా కార్యక్రమము

5. లఘు చర్చ

రాజకీయాలలో నేరమయ చరిత్ర – నకిలీ స్టాంపుల కుంబకోణంపై చర్చ (కొనసాగింపు)

6. సభా కార్యక్రమము

7. లఘు చర్చ

రాజకీయాలలో నేరమయ చరిత్ర – నకిలీ స్టాంపుల కుంబకోణంపై చర్చ (కొనసాగింపు)

8. అధికార తీర్మానము (ముఖ్యమంత్రి గారిచే ప్రవేశపెట్టుట)

9. లఘు చర్చ

రాజకీయాలలో నేరమయ చరిత్ర – నకిలీ స్టాంపుల కుంబకోణంపై చర్చ (కొనసాగింపు)

10. అధికార తీర్మానము (పోస్ట్)

11. స్పెషల్ మెన్షన్ (డా. కె. హరిబాబు)

12. సభా కార్యక్రమము

-------------

## సభా కార్యక్రమము

(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానానికి రాకముందే కాంగ్రెస్ సభ్యులు "బిగ్‌బాస్ ఎవరు?" సి.ఎల్.పి. "WHO IS BIG BOSS" CLP అన్న తెలుగు మరియు ఇంగ్లీష్ ప్లకార్డులను తమ తమ సీట్ల దగ్గర ప్రదర్శిస్తూ నిలబడ్డారు)

SRI K.R.SURESH REDDY(Balakonda): Where is the big boss?

SRI N.DIWAKAR RAO(Laxettipet): Who is big boss?

MADAM SPEAKER: All papers are deemed to have been laid on the Table.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. A copy of the Notification issued in G.O.Ms.No.866, Revenue (Endowments-I) Department, dated 08.08.2003, as required under Section 153(2) of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987.

2. A copy of the Notification issued in G.O.Ms.No.124, Industries and Commerce (M.I.) Department, dated 29.04.2003, as required under Section 28(3) of the Mines and Minerals (Development and Regulation) Act, 1957.

3. A copy of the Letter No.RS.1/8/2003-B, dated 17.06.2003 from the Secretary-General, Rajya Sabha together with a copy in each of the following, as required under Rule 322 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly:

    i) The Constitution (Ninety-fifth Amendment) Bill, 2003 as introduced in Lok Sabha.
    ii) Debates of the Lok Sabha.
    iii) Debates of the Rajya Sabha.
    iv) The Constitution (Eighty-eighth Amendment) Bill, 2003 as passed by the Houses of Parliament.

## ప్రభుత్వ బిల్లు

SRI K.VIJAYA RAMA RAO, MINISTER FOR COMMERCIAL TAXES: Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2003."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2003."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

## సభా కార్యక్రమము

డా. పి.శంకర్ రావు(షాద్‌నగర్)ః మేడమ్ స్పీకర్, బిగ్ బాస్ ఎవరని ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు. ఆ బిగ్ బాస్ ఎవరో చెప్పమనండి.

( హూ ఈజ్ బిగ్ బాస్.....? హు ఈజ్ బిగ్ బాస్....? అంటూ కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

మేడమ్ స్పీకర్ః దయచేసి అందరూ కూర్చోండి. హోమ్ మినిస్టర్ గారు రిప్లై ఇస్తారు.

డా. పి.శంకర్ రావుః   మేడమ్ స్పీకర్, బిగ్ బాస్ ఎవరని ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు.   People are anxious to know who is big boss.

మేడమ్ స్పీకర్ః వారికి బిజినెస్ అక్కర లేదు. హోం మినిస్టర్ గారూ, మీరు రిప్లై ఇవ్వండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః   ఈ విధంగా గొడవ చేస్తుంటే రిప్లై ఇవ్వడం ఎలా సాధ్యమౌతుంది మేడమ్? మూడున్నర రోజులుగా డిబేట్ జరిగిన తరువాత వారిష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ఈ రోజు జవాబు చెప్పనివ్వకుండా గొడవ చేయడం ఎంతవరకు సమంజసం?

( కాంగ్రెస్ సభ్యులు మళ్లీ  హూ ఈజ్ బిగ్ బాస్.....? హు ఈజ్ బిగ్ బాస్....? అంటూ నినాదాలు చేయసాగారు.)

మేడమ్ స్పీకర్ః మీకు రిప్లై కావాలా వద్దా చెప్పండి.  మినిస్టర్ గారి రిప్లై అవసరం లేదాండి?

( హూ ఈజ్ బిగ్ బాస్.....? హు ఈజ్ బిగ్ బాస్....? అంటూ కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేస్తూనే వున్నారు.)

మేడమ్ స్పీకర్ః మీకు మినిస్టర్ గారి రిప్లై అవసరం లేదాండి? అవసరం లేకపోతే నేను చేసేదేం లేదు.

డా. పిశంకర రావుః ప్రజలు ఆ బిగ్ బాస్ ఎవరో తెలుసుకోవాలనుకుంటున్నారు మేడమ్...

మేడమ్ స్పీకర్ః కనీసం BAC లో తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి వుండాలా లేదా?

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డిః బిగ్‌బాస్ ఎవరోచెప్పమనండి మేడమ్...

మేడమ్ స్పీకర్ః ముందుగా మీరు కూర్చోండి. మినిస్టర్ గారి రిప్లై కానివ్వండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం)ః ముందు ఆ బిగ్ బాస్ ఎవరో చెప్పమనండి మేడమ్... ముఖ్యమంత్రి గారా?

**(అధికార పక్ష సభ్యుల నుండి అభ్యంతరాలు)**

శ్రీ కడియం శ్రీహరిః వారి పార్టీలో బిగ్‌బాస్ ఎవరో వారికే తెలియదు. ఎందుకంటే వాళ్ల పార్టీలో ఎవరికి వారే బిగ్ బాస్.

మేడమ్ స్పీకర్ః మీకు క్రిష్ణా నదీ జలాల మీద చర్చ అవసరం లేదా? డ్రౌట్ మీద చర్చ అవసరం లేదా?  రిప్లై అవసరం లేదా? ఇంపార్టెంట్ ఇష్యూస్ మీద డిస్కషన్ అవసరం లేదా?
ఉ. 8.40

(INTERRUPTIONS)

మేడమ్ స్పీకర్: ఎక్కడ కృష్ణా జలాలండి?

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం): అధ్యక్షా, వాళ్ల పార్టీలో బిగ్ బాస్ ఎవరో తెలియదు?

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి(ప్రొద్దుటూరు): ఆ బిగ్ బాస్ ఎవరు?

శ్రీ టి. సీతారామ్: మీ బిగ్ బాస్ ఎవరో మేము ఎలా చెబుతాము?

శ్రీ పి. శంకర్ రావు: బాస్‌కి కోపం వస్తుంది మీరు వేరే వాళ్లను బిగ్ బాస్ అన వద్దు.

SRI K. R.SURESH REDDY: Before the reply starts ....................

MADAM SPEAKER: What do you want to say Mysura Reddy garu?

డా.యం.వి. మైసూరా రెడ్డి(కమలాపురం) : ఎందుకు గొడవ మేడమ్, ఆ బిగ్ బాస్ ఎవరో చెబితే చర్చ కొనసాగించవచ్చు కదా.

మేడమ్ స్పీకర్: మీరు ఒక సీనియర్ శాసనసభ్యుడు I didn't expect.

శ్రీ పి. శంకర్ రావు : ప్రజలు చాలా యాంక్షైటీగా ఉన్నారు బిగ్ బాస్ ఎవరో తెలుసుకోవాలని.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధికారంలో ఉన్న నాయకులకు ఇలాంటి ఉత్తరాలు వస్తాయని మేము కూడా ఎక్స్‌పెక్ట్ చేయలేదు.

SRI K.R. SURESH REDDY: Madam, Big Boss has become .............

SRI P. SHANKAR RAO: Who is Big Boss?

శ్రీ నోముల నరసింహయ్య: మేడమ్ మా వైపు నుండి ఒక సూచన చేస్తాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి(తాడిపత్రి): అధ్యక్షా, ఒక చిన్న సలహా. చిన్న advice to all the people of the House. ఒక చిన్న సలహా. మీరు సలహా కూడా ఒప్పుకోకపోతే ఎట్లా?

శ్రీ సంకినేని వెంకటేశ్వర రావు(తుంగతుర్తి) : రాజశేఖర రెడ్డి గారు బిగ్ బాస్.

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: మేడమ్, ఒక చిన్న సలహా.

మేడమ్ స్పీకర్: మీకు రిప్లై కావాలంటే కూర్చోండి, మంత్రి దగ్గర నుండి వస్తుంది. మీకు ఏమి అక్కరలేదనుకుంటే ఇట్లాగే కూర్చోండి.

శ్రీ సంకినేని వెంకటేశ్వర రావు : రాజశేఖర రెడ్డి గారు బిగ్ బాస్.

(అంతరాయం)

SRI N. DIWAKAR RAO: Who is Big Boss?

SRI P. SHANKAR RAO : Who is Big Boss?

శ్రీ ఎస్. వెంకటేశ్వర రావు: రాజశేఖర రెడ్డి గారు బిస్ బాస్.

(అంతరాయం)

శ్రీ పి. శంకర రావు: బిగ్ బాస్ ఎవరో చెప్పమనండి.

SRI N. DIWAKAR RAO: Who is Big Boss?

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్): మేడమ్ ఇప్పుడు ఇరవై నిమిషాలు అయ్యింది.

మేడమ్ స్పీకర్: ఎందుకండి ? What for ?
ఉ.8.50

ఐ విల్ నాట్ అలౌ ఎనీబడీ. ఏమి చేయమంటారు? రాత్రి తొమ్మిది గంటల వరకు కూర్చుని డిస్కస్ చేసి, తెల్లవారేసరికి కృష్ణాజలాలు కావాలంటే ఎలా?

( అంతరాయం )

ఈ రిప్లై కోసం క్వశ్చనవర్ వద్దనుకున్నాము. ఏమి చెబుతారు? నేను చెబుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః చర్చ మొదలు పెడితే చోటా బాసులు, బిగ్ బాస్‌లు బయటకొస్తారు. దయచేసి అందరూ కూర్చోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ : రాజశేఖర్ రెడ్డిగారు 20 నిమిషాలు అయిపోయింది. ఇప్పుడు నేనెవరిని అలౌ చేయను. ఇప్పటికే 20 నిమిషాల టైమ్ అయిపోయింది. అందరూ కూర్చుంటే మినిస్టర్‌గారిని పిలుస్తాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః మేడమ్ స్పీకర్ .........

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ఃరిప్లై అయ్యాక మీరేదైనా అడిగితే మీకు అవకాశం ఇస్తాను. ఇది అయ్యాక కృష్ణాజలాలు .

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః వారు ఒక కాగితం పట్టుకొని వచ్చారు. ఈ హౌస్ ఒక్క కాంగ్రెసు వారిదే కాదు. మనందరిది. If they want.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః బిగ్‌బాస్.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః ఏదైనా ఒక సమస్య వచ్చినప్పుడు, దానిని ఏవిధంగా పరిష్కారం చేయాలని సూచనలు ఇవ్వాలి . ఇలా చేస్తే ఎలా?

SRI J.C. DIWAKAR REDDY: The Government has to give some answer to this also.

## లఘు చర్చ

## రాజకీయాలలో నేరమయ చరిత్ర – నకిలీ స్టాంపుల కుంబకోణంపై చర్చ (కొనసాగింపు)

SRI T. DEVENDER GOUD: Definitely, we will answer. We will answer that also. ఒక సబ్జెక్ట్ పైన మూడు రోజుల నుండి డిబేట్ చేశాము. నిన్న సాయంత్రం కూడా కూర్చున్నాము. మోర్ దేన్ పది గంటలు డిబేట్ చేశాము. నాకు తెలిసి ఒక అంశంపై ఇంత పెద్ద డిబేట్ జరిగింది ఈ మధ్య కాలంలో ఏది లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో సంచలనాత్మకమైన వార్తలతో ప్రతి రోజు రకరకాలైన సమాచారంతో అనేక అనుమానాలకు దారితీసిన సమస్య. కనుక ఈ అనుమానాలను నివృత్తి చేసి వాస్తవాలు ఏమిటి? ఎంతవరకు వాస్తవం ఉంది? ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యలు ఏమిటి? ఇవన్నీ ప్రస్తావించదలచుకున్నాను. మనది బాధ్యత గల శాసనసభ. మొత్తం యావత్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యులం అందరం ఉన్నాము. ఒక సమస్య వచ్చినప్పుడు సమస్యను ప్రస్తావిస్తూ దానికి పరిష్కార మార్గాలు ఏ విధంగా ఉంటాయి? అవసరమైతే ఏమైనా శాసనాలు చేయవలసి ఉంటుందా? దీనిని ఏ విధంగా పరిష్కరించాలి? ల్యాప్సెస్ ఉంటే ఎక్కడ జరిగాయి? కారణాలు ఏమిటి? దీనికి కారకులు ఎవరు? ఈ విషయాలన్నీ శాసనసభలో ఈ నోటీసు వచ్చిన తరువాత డిబేటు బాగా జరుగుతుందని నేను ఆశించాను. మొట్టమొదటి రోజే మీ దగ్గర బిఎసిలో సమావేశం జరిగినప్పుడే ఒక అంశంపై ప్రజలను అనేక అనుమానాలున్నాయి. సమాచార మాధ్యమాలు అనేక అంశాలను మీ ముందు పెట్టారు. దీనిపైన స్పెసిఫిక్‌గా సమాచారం ఉంటే దానిని ఆధారంగా చేసుకొని మనం డిబేట్ చేయవచ్చని ప్రతిపాదించాము. కాని కారణాలు ఏమిటో తెలియదు కాని క్రిమినలైజేషన్ పైన ఇది కలుపుకొని మాట్లాడే ఆలోచన ప్రతిపక్షాల నుండి రావడంతో మేము నోట్ ఇవ్వలేకపోయాము. మాట్లాడిన గౌరవ సభ్యులందరూ ఏ కొత్త అంశాన్ని ప్రస్తావన చేయలేదు. పత్రికలలో వచ్చిన సమాచారం ఆధారంగా చేసుకొని , పత్రికలలో ఏ విధంగా ప్రజంట్ చేశారో ఆ విధంగానే చాలామంది మాట్లాడారని భావిస్తున్నాను. మన ప్రొసీడింగ్స్ యొక్క వివరాలు చూస్తే కూడా స్పష్టంగా తెలుస్తుంది. మేము ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాము. రెండు రోజులలోనే డిజిపిగారు, నేను ఈ కేసుకు సంబంధించి మాకు తెలిసిన సమాచారం ప్రకారం ఇంకెవరూ లేరని స్టేట్‌మెంట్ ఇవ్వవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రతి రోజు పేపర్లలో రకరకాల వార్తలు పతాక శీర్షికలలో రావడంతో చాలా కన్‌ఫ్యూజన్ ఏర్పడడం . ఇప్పటి వరకు ఉన్న సమాచారం ఆధారంగా చెబుతున్నాము. ఆన్ రికార్డ్ మేము వెళ్లాము. ఆ విధంగా కేసులో ఇంటర్‌ఫియరెన్స్ అనడం కాకుండా It is the responsibility of the Government to clarify to the people. ఎందుకంటే బిహైండ్ ఎ లిమిట్ . రకరకాల వార్తలు వస్తుంటే, సహజంగా అనుమానాలు అదే స్థాయిలో వస్తూ ఉంటాయి. దానితో ఎంతోమంది మనోవేదన చెందడం చాలా మంది చాలా రకాలుగా వక్రీకరించడం . కొంతమంది రాజకీయాలను అడ్డం పెట్టుకొని ప్రచారాలు మొదలు పెట్టడం జరిగింది. కొంతవరకు అయినా దీనికి అడ్డుకట్టలాగా ఉంటుందనే

ఉద్దేశ్యంతో చెప్ప వలసి వచ్చిందని వివరణ ఇస్తున్నాను. దీని గురించి రెవిన్యూ మినిస్టరుగారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు. I will confine to the details of the case. ఇది ఒక పెద్ద కుంభకోణంగా వాళ్లు చెప్పారు. నేను కాదని అన్నాను. చాలా పెద్ద స్కామ్. కాకపోతే మన రాష్ట్రంలో జరిగింది నేరమని అంటున్నాను. మహారాష్ట్ర, కర్నాటకలలో కుంభకోణం జరిగింది. మన రాష్ట్రంలో జరిగింది నేరంగా భావిస్తున్నాను. క్రొనలాజికల్‌గా దీనిని ఎనలైజ్ చేస్తే చాలా స్పష్టంగా తెలుస్తుంది. మేజర్‌గా జరిగిన ఈ సెంట్సు మహారాష్ట్ర, కర్నాటకలలో జరిగాయి. అక్కడ ఏకంగా నాసిక్‌లో ప్రింటింగ్ ప్రెస్ నుండి ప్రింటింగ్ ప్రెస్ ఖరీదు చేయడం , It is not a small crime. ఎక్కడైతే ప్రింటింగ్ చేస్తారో, 1క్కడ ప్రింటింగ్ ప్రెస్ తీసుకొన్నారు. నాసిక్‌లో ప్రెస్ వారికి ఎవరికి ప్రమోషన్సు ఇవ్వాలో అని తేల్చే అతను ఇంత స్థాయికి ఎదిగాడు. ఆ తరువాతే ఏ రాష్ట్రానికి ఎన్ని స్టాంపులు పంపాలో అనే స్థాయికి ఎదగడం . It is really a big scam. ఇది నిజంగా ప్రభుత్వాలకు తలవంపులు తెచ్చే స్కామ్ అని తప్పనిసరిగా అంటాను. మన వ్యవస్థలో వీక్‌నెసెస్‌ను ఈ స్కామ్ బయట పెడుతుంది. దీని వల్ల సిస్టమ్‌లో మనం ఎంత వీక్‌గా ఉన్నామో తెలుస్తుంది. ఆఫ్టాల్ ఒక రూమ్ బాయ్ స్టార్ట్ చేసిన బిజినెస్ చివరికి ఇన్ని ప్రభుత్వాలను , తొమ్మిది రాష్ట్రాలలో 72 సెంటర్లలో అతను నిర్వర్తించిన పాత్ర అతలకుతలంగా చేయగలిగాడని, This indicates the weakness in the system. మీ ద్వారా తెలియ చేస్తున్నాను. అధ్యక్షా, మన రాష్ట్రంలో 1999లో ఈ కేసు మొట్టమొదటిసారిగా బేగం బజారులో వైశ్యాబ్యాంక్ మేనేజర్ చౌదరిగారు బేగం బజారు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయడం జరిగింది. చౌదరిగారు వారి బ్యాంకుకు వచ్చిన స్టాంపు నకిలీ స్టాంపులాగా అనుమానంగా ఉందని పిర్యాదు చేయడం జరిగింది. దాని ఆధారంగా ఆ రోజు ఆ కేసు రిజిస్టర్ చేయడం జరిగింది. వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాద్ అనే దానిని సూర్య కిరణ్ ఎంటర్‌ప్రైజెస్ సర్వీసెస్‌గా మారింది. 5వ తేదీ నాడు కంప్లైంటు వస్తే 13 వరకు చాలా ఫాస్ట్‌గా ఇన్వెస్టిగేట్ చేశారు. ఆ ఇన్వెస్టిగేషన్‌లో మొత్తం 42 మందిని అక్యూజ్డ్‌గా ఐడెంటిఫై చేశారు. మొదట్లో 41 మందిని, తరువాత ఒకరిని అక్యూజ్డ్‌గా ఐడెంటిఫై చేయడం జరిగింది.

ఉ.9.00

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మొన్న సి.బి.సి.ఐ.డి.కి వచ్చిన తరువాత తెల్గీతో కలిపి 37 మందిని అరెస్ట్ చేశారు. మొదటిసారిగా ఆంధ్ర ప్రదేశ్‌లో మన పోలీసులు పట్టుకొని, అరెస్ట్ చేశారని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. 37 మందిని ముందు వాళ్లు అరెస్ట్ చేశారు. తెల్గీ చాలా తెలివైన వాడు మరియు సమాచారాన్ని మిస్‌లీడ్ చేయడంలో ఎక్స్‌పర్ట్ . అతను మొదట్లో నాకు ఏమి చెప్పడం జరిగిందంటే ఈ స్టాంపులన్నీ కూడా చక్రవర్తి అనే వ్యక్తి కలకత్తా నుండి సప్లయ్ చేస్తున్నాడని చెప్పాడు. దానిని ఆధారంగా చేసుకొని మన పోలీసులు అతనిని కలకత్తాకు తీసుకుపోవడం, అతనికి సమాచారం ముందే తెలిసినందువలన అతను దొరకకపోవడం వంటి కారణాల వలన అప్పుడు అతను దొరకకపోవడం జరిగింది. తరువాత 28.4.2003 నాడు చక్రవర్తి కోర్టులో సరెండర్ కావడం జరిగింది. అయితే మీరు సరైనటువంటి విధంగా కేసు నమోదు చేయలేదా, దాని కారణంగా అతనికి బెయిల్ దొరికిందా అని చెప్పి చాలామంది గౌరవసభ్యులు చెప్పారు. బెయిల్ సెక్షన్స్ పకడ్బందీగా పెట్టడం నేను చూశాను. నేడు మనకు వున్నటువంటి, ఇంతకు ముందు చెప్పినట్లు 4 సెక్షన్స్‌లో 258,260,468,471 మరియు 420 ఐ.పి.సి. సెక్షన్స్ క్రింద కేసు పెట్టడం జరిగింది. దాని ప్రకారంగా గౌరవ శాసనసభ్యులు రెండు రోజులకే బెయిల్ దొరికిందా అని అన్నారు. అతనికి 4 సార్లు బెయిల్ రిజెక్ట్ చేయడం జరిగింది. థర్డ్ మెట్రోపాలిటన్ మాజిస్ట్రేట్ కోర్టులో మరలా అతను 24.8.1999 నాడు మువ్ చేశాడు. 3.9.1999లో అప్పటి గవర్నమెంట్ బాగా అపోజ్ చేసింది. 15.9.1999లో మరలా అడిషనల్ ఎం .ఎస్.జె.లో వేస్తే అక్కడ కూడా అపోజ్ చేసి, రిజెక్ట్ చేయడమైనది. తిరిగి 27.9.1999 నాడు మరలా అడిషనల్ ఎం .ఎస్.జెలో వేస్తే అది కూడా రిజెక్ట్ అయినది. 29.9.1999 నాడు అతనికి హైకోర్టు బెయిల్ ఇచ్చింది. సుమారు 45,46 రోజుల తరువాత బెయిల్ ఇచ్చారు. అది కూడా కండిషనల్ బెయిల్ ఇచ్చారు. దాని ప్రకారం అతను ప్రతిరోజూ పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని అందులో పెట్టారు. ఆ తరువాత బెయిల్ కండిషన్ వారానికి ఒకసారి అని చెప్పి కొంత రిలాక్స్ చేశారు. ఆ విధంగా వీక్లీ ఒన్స్ అయిన తరువాత ఇతను సరిగా రాకపోవడం వలన తిరిగి ఇన్‌వెస్టిగేషన్ అవసరమని చెప్పి బెయిల్ కాన్సిలేషన్‌కి మరలా మువ్ చేశాడు. హైకోర్టు ఫైనల్‌గా 3.8.2001 నాడు బెయిల్ కాన్సిలేషన్ అయింది. because they have

to serve the notice to him. ఆ విధంగా నోట్స్ సరెండర్ చేయడం, ఈ లోపల అతను అబ్స్కాండ్ కావడంతో ఇక్కడ కొంత ఆలస్యం జరిగింది. ఫైనల్‌గా హైకోర్టు వారు బెయిల్ క్యాన్సిల్ కూడా చేశారు. కనుక బెయిల్ రావడానికి దోహదపడ్డారు, వెంటనే విడిచిపెట్టారు అనేది అవాస్తవం అని చెప్పి నేను తెలియజేస్తున్నాను. ఆర్గనైజ్డ్ క్రిమినల్ యాక్ట్ ఎందుకు పెట్టలేదని గౌరవసభ్యులు అడిగారు. ఆ రోజున నేను సభలో ఈ యాక్ట్‌ను ప్రవేశపెట్టినప్పుడు, ప్రస్తుతం అసదుద్దీన్ ఓవైసీగారు సభలో లేరు, నరసింహయ్యగారు మిగతా సభ్యులు చాలా గొడవచేసి, ట్రెకోనియన్ యాక్ట్‌ను తీసుకువస్తే ఆంధ్ర ప్రదేశ్‌లో చీకటి రాజ్యాన్ని ప్రవేశపెడుతున్నారని అని అనడం జరిగింది. చివరగా ఎంత ఫోర్స్ చేశారంటే, ఆ రోజున ఎంతవరకు తీసుకువెళ్లారంటే I have to put it as a sun set law. ఆటోమాటిక్‌గా ఒక సన్‌సెట్ లా క్రిందికి తీసుకువెళ్లవలసిన పరిస్థితిలు కలుగజేశారు. కనుక ఆ విధంగా రెండు సంవత్సరముల తరువాత కమెన్స్‌మెంట్ అయిన తరువాత ఆటోమాటిక్‌గా లాప్స్ అయిపోయింది. మరలా కావాలంటే సభ ముందుకు వస్తామని చెబితేకాని అప్పుడు యాక్ట్ పాస్ కాలేదు. ఇది ఎందుకు పెట్టలేదని ఈరోజున గౌరవసభ్యులు అడుగుతున్నారు. దానికి నేను తప్పు పట్టడం లేదు. కాకపోతే ఈ క్రైం జరిగిన రోజు ఈ యాక్ట్ అమలులో లేదని నేను మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ యాక్ట్ పరంగా స్పెషల్ కోర్టు నోటిఫై చేయాలి, రూల్స్ ఫ్రేం చేయాలి. ఆ విధంగా రూల్స్ స్పెషల్ కోర్టు నోటిఫికేషన్ ద్వారా 4.12.2002లో వచ్చిందని, అప్పటికే ఈ క్రైం జరిగిందని చెప్పి ఆరోజున అందుబాటులో వున్న సెక్షన్స్ పెట్టారు. ఈ ఆర్గనైజ్డ్ క్రిమినల్ యాక్ట్ అప్పటికే మహారాష్ట్రలో వచ్చింది. Actually, we borrowed this act. చాలావరకు ఆ సెక్షన్స్ అన్నీ కూడా వారికి అందుబాటులో వుండడం వలన వారు ఆర్గనైజ్డ్ క్రిమినల్ యాక్ట్‌ను ఈ ప్రత్యేక కేసులో పెట్టారు, మనం పెట్టలేకపోయామని చెప్పి గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ విధంగా జరిగినటువంటి కేసులో రక,రకాలైన మెటీరియల్స్‌ను సీజ్ చేశారు. మొత్తం 9.66 కోట్ల రూపాయల మెటీరియల్స్ మన దగ్గర దొరికాయి. ఆ విధంగా దొరికినటువంటి మెటీరియల్స్‌ను ఒకసారి ఇతర రాష్ట్రాలతో కూడా పోల్చినట్లయితే మహారాష్ట్రలో తెల్గీకి సంబంధించినది 3,030 కోట్ల రూపాయలు దొరికింది.

ఉ.9.10

కర్ణాటకలో రూ. 204 కోట్ల విలువైన స్టాంపులు దొరికాయి. ఢిల్లీలో రూ. 212కోట్లు, ఛండీఘర్‌లో రూ. 52కోట్లు ఈ విధంగా సీజర్స్ అక్కడ దొరికాయి. మన దగ్గర రూ. 9.66 కోట్ల మేరకు దొరికాయి. కర్ణాటక పోలీసులు మరో రూ. 10కోట్లు రికవరీ చేశారు. దీనికి సంబంధించినంత వరకు మన దగ్గర కేసులు జరిగాయని మీద్వారా తెలియజేస్తున్నాను. మనం ఈనాడు ఇన్వెస్టిగేషన్ ఒకసారి చూసినట్లయితే ఈ సీజర్స్ జరుగుతున్నపుడే meanwhile మన సి.ఎం . గారు 13.1.2001 నాడు దీన్ని సిబిఐకు రెఫర్ చేయాలని , ఇది ఒక రాష్ట్రానికే కాదు, యావత్ దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా సంబంధాలు ఎక్కువగా ఉన్నాయి, ఈ స్కాముల హెడ్‌క్వార్టర్స్ మహారాష్ట్ర, కర్ణాటకలలో ఉన్నాయి కనుక, ఈ రాష్ట్ర పోలీసులే ఇది చేయజాలరు గనుక, దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని దీన్ని సిబిఐ ఎంక్వైరీ చేస్తే బాగుంటుందని వారు చాలా ఖచ్చితంగా చెప్పడం జరిగింది. కాని అక్కడి నుంచి రెస్పాన్స్ రాకపోయేసరికి again suo motu గా మన ప్రభుత్వమే దీన్ని సిబిఐ కి హ్యాండోవర్ చేయాలని Ministry of Home Affairs కు 30.4.2001 నాడు లెటర్ వ్రాశారు. జీ.ఓ. 192 ప్రకారం సిబిఐ కి ఇవ్వాలని చెప్పి 16.8.2001 నాడు అవసరమైన నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. అదే విధంగా మళ్లీ 27.2.2003 నాడు గౌరవ ముఖ్యమంత్రిగారు డెప్యూటీ ప్రైమ్ మినిస్టర్/హోం మినిస్టర్‌గార్కి ఒక లెటర్ వ్రాశారు. దీన్ని ఇమ్మీడియేట్ గా తీసుకోవాలని రిక్వెస్ట్ చేశారు. అయితే 29.7.2003 నాడు సిబిఐ వాళ్లు గవర్నమెంటు నోటిఫికేషన్ అడిగారు. దాని ప్రకారం వాళ్లకు పంపడం జరిగింది. మళ్లీ మొన్న 20.9.2003 నాడు గౌరవ ముఖ్యమంత్రిగారు లెటర్ వ్రాశారని తెలియజేస్తున్నాను. ఇక్కడ కేసు ఈవిధంగా జరుగుతూ ఉండగా, మహారాష్ట్ర, కర్ణాటక, బెంగుళూరు వంటి ప్రధాన సెంటర్లలో ఇది ఉంది కాబట్టి సెపరేట్‌గా సిబిసిఐడి ఏజెన్సీ దీని మీద పని చేయాలనే ఉద్దేశ్యంతో రిక్వెస్ట్ చేస్తూ సిటీ పోలీసు వాళ్లు దీన్ని 17.12.99 నాడు సిబిసిఐడి కి హ్యాండోవర్ చేస్తూ ఆనాడున్నటువంటి సిపి గారు లెటర్ వ్రాశారు. మొదట డిజి గార్కి వ్రాశారు, తర్వాత వీళ్లకు వ్రాయడం జరిగింది. అప్పుడు సిబిసిఐడి వాళ్లు ఏమన్నారంటే, సిటీ పోలీసులు ఇప్పటికే కొంత చేశారు, 37 మందిని అరెస్ట్ చేశారు కనుక

వాళ్లే దీన్ని పూర్తి చేస్తే బాగుంటుందన్నారు. లేదు, ఇది మిగతా ప్రాంతాలలో, ఇతర రాష్ట్రాలలో విస్తరించి ఉంది గనుక సిబిసిఐడి హ్యాండిల్ చేస్తే బాగుంటుందని డిజి గారు ఆనాడు కేసును సిబిసిఐడి కి ఇచ్చారు. కేసును సిబిసిఐడి తీసుకున్న తర్వాత జరిగిన విషయాలను క్రానలాజికల్‌గా చూస్తే, వాళ్లు ఇన్వెస్టిగేషన్ చేసి ప్రధానంగా వివిధ బ్యాంకులకు వెళ్లి ఆ బ్యాంకుల్లో వాళ్లు ఎలాంటి స్టాంపులు వాడుతున్నారో చూసి కొన్ని శాంపిల్స్ కలెక్ట్ చేసుకోవడం, ఈ సీజ్డ్ మెటీరియల్స్‌ను కలెక్ట్ చేసుకోవడం, వాటిని మళ్లీ నాసిక్‌కు పంపడం జరిగింది. వారికి నాసిక్ నుంచి ఒకటిన్నర సంవత్సరం తర్వాత గాని సమాచారం రాలేదు. ఇందులో డిలే జరగడానికి కారణాలు ఈవిధంగా ఉన్నాయని తెలియజేస్తున్నాను.

Meanwhile, విశాఖపట్నంలో ని ద్వారకానగర్‌లో గల ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి 3.4.2000 నాడు ఒక కాంప్లెయింట్ వచ్చింది. శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ నుంచి తీసుకున్న పది వేల రూపాయల అడ్‌హెసివ్ స్టాంపులు నకిలీ స్టాంపులుగా కనబడుతున్నాయని వారు ఫిర్యాదు చేశారు. దాని ఆధారంగా ఫోర్త్ టౌన్ పి.ఎస్. లో క్రైమ్ నెం . 82/2000 గా ఒక కేసు రిజిస్టర్ చేశారు. తర్వాత నిందితున్ని ఇంటరాగేట్ చేసి, రూ. 5.56 కోట్ల స్టాంపులను రికవరీ చేయడం జరిగింది. అదే విధంగా తెల్గీకి సంబంధించి రెండు కేసులు, ఇంకా 9 చిన్న కేసు మొత్తం రాష్ట్రంలో 11 కేసులను రిజిస్టర్ చేయడం జరిగింది. లేటెస్ట్ గా గుంటూరు జిల్లా, చిలుకలూరిపేట పిఎస్ లో 9.9.2003 నాడు ఒకకేసు రిజిస్టర్ చేయబడింది. దాన్ని క్రైమ్ నెం 289/2003 గా నమోదు చేశారు. దీనిలో 13 మంది నిందితులు కాగా పది మందిని అరెస్ట్ చేశారు. దీంట్లో ఆర్గనైజ్డ్ క్రైమ్ కంట్రోల్ యాక్ట్‌ను ఉపయోగించడం జరిగింది. తెల్గీకి సంబంధించి, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఢిల్లీ, మధ్యప్రదేశ్, గుజరాతు, ఛండీఘర్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ఇతని కార్యక్రమాలు ఎక్కువగా ఉన్నట్లు మన నోటీసుకు వచ్చింది. మహారాష్ట్రలో ఇతని కార్యకలాపాలకు సంబంధించి 15 కేసులు పెట్టారు, కర్ణాటకలో 6 కేసులు పెట్టారు. 1991 నుంచి ఇప్పటి వరకు ఇతను కార్యక్రమాలు చేస్తున్నాడు. ఇతని జీవితం మొదట ఒక గెస్ట్ రూమ్ బాయ్‌గా మొదలై, ఆతర్వాత రోడ్‌సైడ్ కన్సల్టెన్సీ ఏజన్సీని పెట్టుకుని గల్ఫ్ దేశాలకు రిక్రూట్‌మెంట్ చేయడం మొదలుపెట్టాడు. తర్వాత అనేక మందిని ఛీట్ చేశాడు. రాజస్థాన్, ఎపి, బెంగుళూరు, కాన్పూర్, బీజాపూర్, బొంబాయి లలో ఇతని మీద ఛీటింగు కేసులున్నాయి. ఆశ్చర్యకరమైన విషయమేమంటే ఇతను ఎప్పుడూ కూడా పట్టుబడలేదు. ఇతను మసీదులకు, మందిరాలకు, చర్చీలకు డొనేషన్లు కూడా ఇచ్చే వాడు. నిన్న మైసూరారెడ్డిగారు ఫోటోలు చూపిస్తూ, తెల్గీ ముఖ్యమైన వ్యక్తులతో ఫోటోలు దిగారని చెప్పారు. లోక్‌సభ స్పీకర్, మహారాష్ట్ర స్పీకర్ తదితర ముగ్గురు, నలుగురితో తెల్గీ దిగిన ఫోటోలు చూపించారు. అప్పుడు నేనేమీ ఆశ్చర్యపోలేదు. ఎందుకంటే అలాంటి వ్యక్తులు డొనేషన్స్ ఇస్తూ ఉన్నత స్థాయిలో ఉన్న వారి దృష్టిని ఆకర్షిస్తారు. ఇతను ఏటా వంద మందిని హజ్ యాత్రకు తన సొంత డబ్బులతోటే పంపించేటటువంటి పుణ్య కార్యక్రమాలు చేసేవాడు, ఈవిధంగా చాలా కార్యక్రమాలలో పాలుపంచుకునే వాడు గనుక చాలా మందితో ఆవిధంగా తిరిగి ఉండవచ్చు. కాదనడం లేదు. మహారాష్ట్రలో ఇతని మీద 15 కేసులుంటే, చాలా మందితో ఇతను తిరిగినట్లు రకరకాల వార్తలు ఈనాడున్నాయి. దీంట్లో అవతలి రాష్ట్రంలో, ప్రభుత్వంలో ఉన్న వ్యక్తుల గురించి, జరిగిన పరిణామాల గురించి తెలుసుకోవాలి. చాలా విషయాలు జరిగాయి. ఆల్‌మోస్ట్ అక్కడ హౌస్‌లో గొడవలు జరిగాయి, పేపర్లలో వచ్చింది. దీనికి సంబంధించి అన్నా హజారే లాంటి పెద్ద మనిషి ఒక పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ కూడా వేశారు. అక్కడ పోలీసు ఆఫీసర్స్‌కు కొన్ని డిఫరెన్సెస్ వచ్చాయి. చాలా ఘోరంగా అక్కడ సీనియర్ మోస్ట్ ఆఫీసర్స్ మీద రకరకాల అభియోగాలు వచ్చాయి. పిఐఎల్ వేసిన తర్వాత, ఒక రిటైర్డ్ డిజి పూరి అనే వ్యక్తి ఆధ్వర్యంలో ఈ విషయంపై ఇన్వెస్టిగేషన్ జరగాలని, spcifically, SIT must work under him అని కోర్టు చాలా స్పష్టంగా ఆర్డర్స్ ఇచ్చిన పరిస్థితులు అక్కడ ఉన్నాయి. దీనిపై ఏనాడూ కూడా కఠినంగా అక్కడ చర్యలు తీసుకోలేదు.

ఉ. 9.20

భివండీలో రు. 800 కోట్లు, ఇంకొక చోట రు. 2000లకు పైగా విలువ గల స్టాంపులు దొరికాయి. మాగ్నిట్యూడ్ ఆఫ్ ప్రాబ్లమ్ గురించి చెబుతున్నాను. నాసిక్ నుంచి తెచ్చి, ప్రింటింగ్ ప్రెస్ స్టార్ట్ చేశారంటే, చివరకు అతనిని అరెస్ట్ చేసినట్లు చూపితే, ఆఖరికి

ఎక్కడ ఉన్నారంటే, బ్రహ్మాండమయిన, విలాసవంతమైన ప్రదేశంలో ఉన్నారు. అరెస్ట్ చేశారని రికార్డ్‌లో ఉంది. మిగతా సిట్ వారు వెడితే దొరికారు. పొలిటికల్ అడ్మినిస్ట్రేటివ్ సిస్టమ్‌తో , ఈ రకంగా సంపాదించిన డబ్బుతో, ఇష్టానుసారంగా వ్యవహరించారనడానికి ఇదొక నిదర్శనం. కర్నాటకలో కూడా ఆరు కేసులలో దొరికినప్పుడు, కర్నాటక సభలో ఫస్ట్ టైం గవర్నర్ అడ్రస్ డిస్కషన్ లేకుండా ఇదే డిస్కషన్ జరిగింది. ఫైనల్‌గా దీంతో క్లోజ్ అయింది. ఆ విధంగా చాలా గొడవలు జరిగాయి. మొదట్లో అక్కడా అతను అరెస్ట్ కాలేదు. బహిరంగంగా తిరిగారు. అతనికి సంబంధించిన వ్యక్తులు చాలా మంది పార్టీలలో ఉన్నారు. రాజకీయాలను నేను తప్పు పట్టడం లేదు. ఎవరయినా అధికారంలో ఉన్నప్పుడు సహజంగానే దుర్మార్గులు కొంత మంది చేరుతూ ఉంటారు. రకరకాల ముసుగులలో తప్పుడు పనులు చేసే వ్యక్తులు చేరుతూ ఉంటారు. ఆ విధంగా అతనికి పొలిటికల్ క్లౌడ్ ఉంది. అనుమానం లేదు. It was discussed. అయితే అక్కడ తరువాత ప్రెషర్ రావడం, తరువాత అరెస్ట్ చెయ్యడం జరిగింది. చాలా గొడవలు జరిగిన తరువాత అతనిని అరెస్ట్ చేశారు. మన వద్ద అరెస్ట్ అయిన తరువాత అతనిని 2001లో అక్కడ అరెస్ట్ చేశారు. ఆరు కేసులలో, ఒకటి తరువాత ఒకటి బయటకు వచ్చి, బెయిలు రానివ్వకుండా కేసు తరువాత కేసులు వచ్చాయి. ఈ కేసులన్నీ కూడా ఈ విధంగా ఉన్నప్పుడు, మరీ మన రాష్ట్రానికి సంబంధించి పరిశీలించగా, ఇక్కడ జరిగినటువంటి వ్యవహారం ఏమంటే, కృష్ణాయాదవ్ ఇందులో ఫిగర్ కావడం. అయితే సిట్ టీమ్ మహారాష్ట్ర నుంచి 6.9.03న కృష్ణాయాదవ్‌గారిని అరెస్ట్ చేశారు. ఆ అరెస్ట్ పైన కూడా చాలా రక రకాలుగా చెప్పారు. మధ్యాహ్నం అరెస్ట్ చేశారు. గం.3.00 లకు డిజిపి నా వద్దకు మహారాష్ట్ర పోలీసులు వచ్చి అరెస్ట్ చేసి తీసుకు వెళ్లారని అన్నారు. పోలీస్ మెస్‌కు ఎందుకు వచ్చారని కొందరు సభ్యులన్నారు. అవుట్‌సైడ్ ఆఫీసర్స్ పోలీస్ మెస్‌కు వచ్చి ఉన్నారు. లాడ్జిలో కాకుండా సిట్ అధికారులు మెస్‌లో ఉన్నారు. మెస్ నుంచే వారి ఇంటికి వెళ్లడం, " మీతో కొద్దిగా మాట్లాడాలి" అని బయటకు తీసుకురావడం జరిగింది. మామూలుగా పోలీసులు ఏం చేస్తారంటే, రకరకాల ట్యాక్టిక్స్‌తో తీసుకురావాలని చూస్తారు. అదే రకంగా చేసి, అరెస్ట్ వారెంట్ చూపి వారిని తీసుకుపోవడం జరిగింది. పోలీస్ మెస్‌లో ఎందుకు పెట్టారంటే వారంతా ఆఫీసర్స్. పోలీస్ ఆఫీసర్స్ ఎక్కడకు పోయినా సేఫ్ ప్లేస్‌లో ఉండాలనుకుంటారు. అది సేఫ్ ప్లేస్ అని వారనుకున్నారు. అక్కడున్నారు. లోకల్ పోలీస్ హెల్ప్‌తో, అతనిని అరెస్ట్ చేశారు. ఆ విధంగా తీసుకువెళ్లారు. ఇంతకు ముందు చెప్పినట్లుగా 41 మందిని ఈ కేసులో అరెస్టు చేశారు. 41 మందిని ఇంటరాగేట్ చేశారు. మూడు రాష్ట్రాలలో చేశారు. ఇక్కడే కాకుండా, మహారాష్ట్ర, కర్నాటకలలో కూడా చాలా మందిని అరెస్ట్ చేశారు. చాలా కేసులు పెట్టారు. 15 కేసులు మహారాష్ట్రలో పెట్టారు. 6 కేసులు కర్నాటకలో పెట్టారు. వందలాది మందిని అరెస్ట్ చేసి, ఇంటరాగేట్ చేశారు. మన వద్ద కూడా చాలా మందిని ఇంటరాగేట్ చేశారు. అంతటా కూడా చేశారు. కానీ ఎక్కడా కూడా, ఏనాడు, ఏ సందర్భంలో కూడా కృష్ణాయాదవ్ పేరు ప్రస్తావనకు రాలేదు. థరోగా చెక్ చెయ్యాలని చెప్పాను. కాన్ఫెస్కేషన్, ఇంటరాగేషన్ పీరియడ్‌లో కానీ అతని పేరు వచ్చిందేమో చూడమని చెప్పాము. మన రాష్ట్రంలో కానీ ఇతర రాష్ట్రాలలో కూడా ఎక్కడా కూడా ఈ ప్రస్తావన రాలేదని తెలియచేస్తున్నాను. వచ్చి ఉంటే, ఆ రోజున కృష్ణా యాదవ్ ఇంపార్టెంట్ పర్సన్‌గా ఉన్నారు కనుక ప్రెస్ కానీ అపోజిషన్ నుండి కానీ, ఇతర రాష్ట్రాలలో ఎక్కడ వచ్చినా అప్పుడే చాలా గొడవ అయ్యేది. ఎక్కడా కూడా ఆయన పేరు ప్రెస్‌లో రాలేదు. 11.1.03న మాత్రమే మహారాష్ట్ర సిట్, పూనే వారు తెల్గీ ఇంటి మీద దాడి చేసినప్పుడు, మొత్తం సెర్చ్ చేసినప్పుడు, అక్కడ ఈ టేప్ బయటకు వచ్చింది. టేప్ ప్లే చేసి చూశారు. చూసినప్పుడు, అతను మాట్లాడినట్లుగా, కృష్ణాయాదవ్ ఆంధ్రప్రదేశ్ వ్యక్తి ఉన్నట్లు టేప్ కన్వర్జేషన్‌లో వారు కనుక్కున్నారు. దాని మీద 29.4. నాడు సిట్ వారు కృష్ణాయాదవ్‌ను పిలిచి, వాయిస్ శాంపుల్స్ తీసుకున్నారు. ఆ విధంగా వాయిస్ శాంపుల్స్‌లో వారు అడిగి, అతని ద్వారా తీసుకున్నారని తెలిసింది. అవి తీసుకున్నట్లు ఆ నాడు కూడా ఎవరికీ చెప్పలేదు. అతను కూడా చెప్పలేదు. మహారాష్ట్ర పోలీసులు లోకల్ పోలీసులకు, పోలీసు అధికారులకు ఆ సమాచారం చెప్పలేదు. ఇతను కూడా ఎవరికీ ఇంటిమేట్ చెయ్యలేదు. ఆ రకంగా అతను వెళ్లిపోయారు. వాయిస్ శాంపుల్స్ తీసుకుని 13.6.03న సి.ఎఫ్.ఎస్.ఎల్ కన్ఫర్మేషన్ తెప్పించుకున్నారు. ఈ వాయిస్, ఆ వాయిస్ సిమిలర్ అని వచ్చింది. 6.9.03న కృష్ణాయాదవ్‌ను అరెస్ట్ చేశారు అని తెలియచేస్తున్నాను. కనుక ఇదివరకే తెలిసింది అనడానికి ఎటువంటి ఆధారం ఉన్నా దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః మేము కాదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌: అటువంటి పరిస్థితి వచ్చింది. కృష్ణాయాదవ్ ఇందులో ఉన్నట్లుగా తెలిసి కూడా యాక్ట్ చెయ్యలేదు. తెలిసి కూడా చెప్పలేదు అన్నారు. మహారాష్ట్రకు పంపాము. కేసు ఇన్వెస్టిగేషన్‌లో ఉంది. ఛార్జిషీటు ఫైల్ చెయ్యలేదు. రిలేటెడ్ కేసులు ఉన్నాయి, ఇన్వెస్టిగేషన్ ఉన్నప్పుడు తీసుకురావాలని మోహన్ రావు, ఎస్.పి బెంగుళూరు వెళ్లారు. దీని తరువాత ఎనలైజ్ చేసి ఏ విధంగా క్రోనలాజికల్‌గా అప్పుడేం జరిగింది అనేది అనేది మొత్తం తీసుకురావడం జరిగింది. దీనిలో క్రూషియల్ పాయింట్స్ రెండు, మూడు ఉన్నాయి. ఒకటి, కృష్ణాయాదవ్ సమాచారం తెలియదు అని అనుమానాలు వ్యక్తం చేశారు. నేను చాలా స్పష్టంగా ఈ రోజు చెప్పదలుచుకున్నాను. ఇంత మంది అరెస్ట్ అయిన తరువాత కూడా ఎవరూ కూడా ఇక్కడ కానీ, మహారాష్ట్రలో కానీ కర్నాటకలో కానీ వెస్ట్ బెంగాల్‌లో కానీ ఎక్కడా కూడా కృష్ణాయాదవ్ పేరు ప్రస్తావనకు రాలేదు. సి.ఐ.డి లో డెలిబరేట్‌గా డిలే జరిగిందని, ఎక్కడో ఏదో జరిగిందనీ మొదటి నుంచీ కొన్ని అనుమానాలు వ్యక్తం చేశారు. దీని మీద సి.ఐ.డి డిఫికల్టీస్ కూడా అర్థం చేసుకోవాలి. అక్కడే కాదు, డిపార్ట్‌మెంట్‌లో కూడా చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి. సి.ఐ.డిలో ఏ కేసు వచ్చినా సెన్సేషనే. వారు తీసుకున్న కేసెస్ చూస్తే, బ్యాంకులకు సంబంధించి రక రకాలు వచ్చాయి. సాయిబాబా టెంపుల్ కేసు చాలా సెన్సేషన్ కేసు. బాంబు బ్లాస్ట్ అయింది. దురదృష్టం కొద్దీ లారీ అడ్డం లేకపోతే, ఈ రాష్ట్రంలో ఎంత ప్రమాదమయిన పరిస్థితి ఉండేదో? ఆ విధంగా సెన్సేషనల్ కేసులు వారికి మేము అప్పగించాము.

ఉ.9.30

ఆ తరువాత దీన్‌దార్ అంజుమన్ ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా అతలాకుతలం చేసిందో అందరికీ తెలిసిందే. ప్రతి వారం మందిరాల్లో, మజీద్‌ల్లో, చర్చిల్లో బాంబులు పేల్చారు. .....

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : మనం కనుక్కోలేదు. కర్ణాటక వాళ్లు కనుక్కొన్నారు.

SRI T.DEVENDER GOUD: First we recovered and handed over to Karnataka. కర్ణాటక రాష్ట్రంలో దీన్‌దార్ అంజుమన్‌కు ఉన్న సంబంధాల్ని కనుక్కొని మనమే వారికి చెప్పాం . ఆ విధంగా ఆ కేసును కూడ సిఐడి వారు డిటేల్డ్‌గా ఇన్‌వెస్టిగేషన్ చేశారు. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో బస్ బర్నింగ్ కేసు. అదే విధంగా చి న్న పిల్లల్ని ఎత్తుకొనిపోయిన కేసుల విషయంలో కూడ సిఐడి చాల సీరియస్‌గా ఇన్‌వెస్టిగేషన్ చేసింది. ఈ విధంగా రకరకాల సెన్సేనల్ కేసులను సిఐడి సమర్థవంతంగా ఇన్‌వెస్టిగేట్ చేస్తూ ఉంది. ప్రతి ఒక్క ఇన్‌వెస్టిగేషన్ ఆఫీసర్, మైసూరా రెడ్డిగారు కూడ హోమ్ మినిస్టర్‌గా చేశారు, ఇతర అనుభవస్తులు కూడ ఇక్కడ ఉన్నారు, ఫర్‌ఫెక్ట్‌గా, ఎఫిషియంట్‌గా, స్టాండరైజ్డ్‌గా మూడు కేసులును మాత్రమే చేయగల్గుతారు. అలాంటిది ఈనాడు ఒక్కొక్కరికి పది కేసుల వరకు ఉన్నాయి వారి దగ్గర . అయితే ఇన్ని కేసులున్నాయని చెప్పి మనం ఊరుకోకుండా, చేతులు దులుపుకోదలచుకోలేదు. ఓవర్ బర్డన్ అయ్యారు, మనం ఏమి చేయగల్గుతామని చెప్పి నేను ఇక్కడ I am not trying for that. అయితే ఓవర్ బర్డన్ అయినప్పటికీ, ఈ కేసు యొక్క ఇంపార్టెన్స్‌ను బట్టి ఇంకా ముందుకు పోవలసిన అవసరం ఉందని ప్రభుత్వం కూడ భావించింది. అదే విధంగా రెండు నెలల క్రితమే సిఐడి శాఖను మొత్తం రీఆర్గనైజ్ చేశాం. ఇంతకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడే సిఐడి కార్యాలయం ఉండేది. అయితే ఇప్పుడు ప్రతి జిల్లాలో ఒక బ్రాంచ్ పెట్టుకొని, ఆ విధంగా ఉన్న మ్యాన్‌పవర్‌ను డిస్ట్రిబ్యూట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఆరు మేజర్ రీజనల్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయించాం. దాని వల్ల ఎక్కువ మ్యాన్‌పవర్, ఎక్కువ ఫెసిలిటీస్, లాజిస్టిక్స్ బాగా పనిచేస్తాయనే ఉద్దేశ్యంతో రీఆర్గనైజ్ చేయడం జరిగింది. ప్రతి చిన్న కేసును సిఐడికి బదలాయించకుండా, వాటిని రెగ్యులర్ పోలీసులతో చేయిం, సెన్షేనల్ కేసులను మాత్రమే వీరు తీసుకొనేటట్లుగా కొన్ని నిర్ణయాలు తీసుకొని, ఆ డిపార్టుమెంట్ మొత్తాన్ని రీవ్యాంప్ చేశాం . అంతకు ముందు వారికి సరైన వెహికల్స్ లేకపోతే, ఎక్కువ వెహికల్స్ ఇచ్చాం, కమ్యూనికేషన్ ఫెసిలిటీస్ కల్పించాం . గతంలో ఈ డిపార్టుమెంట్‌కు సరైన బిల్డింగ్ లేదు. గత నెలలోనే లక్డికాపూల్ దగ్గర ఒక మంచి బ్రహ్మాండమైన బిల్డింగ్ కట్టించి ఇచ్చాం . ఈ విధంగా సిఐడి డిపార్టుమెంట్‌ను

రీఆర్గనైజ్ చేశామని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. స్టాంపుల కుంభకోణం కేసు విషయానికి వస్తే, మొదట్లో చాలా బాగా పనిచేశారు. అరెస్టు చేశారు. టెల్గీ మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలోనే అరెస్టు కాబడ్డాడు. అలాంటి కేసును మీరు బాగా గట్టిగా చేయలేకపోతున్నారు, ఎందుకు చేయలేకపోతున్నారు, దానికి కారణం ఏమిటి, కారకులు ఎవరైనా ఉన్నారా, లేకపోతే, సిస్టమ్యాటిక్‌గా చేసిన కేసులో అన్‌అవాయిడబుల్ డిలేస్ జరిగాయా? వీటన్నింటిని కనుక్కోవడానికి సీనియర్ పోలీసు ఆఫీసర్ అయిన కమల్‌కుమార్‌ను వెరిఫై చేయమని వేయడం జరిగింది. డిలే కావడానికి కారణం ఏమిటి, కారకులు ఎవరు అనే విషయాల్ని you specifically point it out అని వారికి చెప్పడం జరిగిందని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా కేసు ఇన్‌వెస్టిగేషన్‌ను ఇంకా మనం పకడ్బందీగా చేయించవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించే సిబిసిఐడికి అప్పజెప్పాం . అయితే దీనిని సిబిఐకి అప్పజెప్పే విషయంలో డోలాయమన పరిస్థితి ఉంది. వాళ్లు తీసుకోవాలా, వీళ్ల తీసుకోవాలా అనే దానిపైన చర్చ జరుగుతున్నది. సిబిఐ టేకప్ చేస్తుంది కదా అని వీరు కొంచెం స్పీడ్‌గా పోకుండా వ్యవహరించారు. ఒకసారి ఛార్జ్‌షీట్ ఫైల్ చేస్తే, సిబిఐ వారు తీసుకోరు. కాబట్టి వీరు ఛార్జ్‌షీట్ ఫైల్ చేయకుండా, ఇన్‌వెస్టిగేషన్ అంతా కంప్లీట్ చేసి కూర్చొన్నారు. దాని వల్ల కూడ కొంత డిలే అయింది. అయితే దీనిపైన ఇన్‌వెస్టిగేషన్ ఇంకా పర్‌ఫెక్ట్‌గా చేయాలనే ఉద్దేశ్యంతో స్పెషల్ ఇన్‌వెస్టిగేషన్ టీమ్ (సిట్ )ఒకటి రాష్ట్రంలో ఫార్మ్ చేయడం అయింది. ఆ సిట్‌కు కావలసిన సదుపాయాలన్నీ వెంటనే వారికి సమకూర్చి ఇన్‌వెస్టిగేషన్ చేయమన్నాం . సిబిఐకు హ్యాండోవర్ చేసే వరకు మీరెవరు కూడ ఆగకుండా ఇన్‌వెస్టిగేషన్‌లోని మిగతా కార్యక్రమాలను పూర్తి చేయండి, కేసును వెరిఫై చేయండని చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఎక్కడెక్కడ లూప్‌హోల్స్ ఉన్నాయి, ఎక్కడెక్కడ మిస్సింగ్ లింక్స్ ఉన్నాయి, అవన్నీ వెరిఫై చేసి, యాక్షన్ తీసుకోమని వారికి చెప్పాం. ఆ ప్రకారం సిబిఐ వారు తీసుకొనే వరకు మన సిఐడి వారు చేసే ఇన్‌వెస్టిగేషన్ వారికి బాగా ఉపయోగపడుతుందని మా యొక్క అభిప్రాయం .

(అంతరాయం )

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : ఈ నాలుగు సంవత్సరాలు ఎందుకు సైలంట్‌గా ఉన్నారు? అది చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ప్రాథమిక దర్యాప్తులో ప్రాపర్‌గా ఇన్‌వెస్టిగేషన్ చేయనందుకు, వివిధ కారణాలతో డిలే చేసినందుకు గాను బాధ్యులైన నల్గురు అధికారుల మీద చర్య తీసుకున్నాం . ఆ నల్గురు అధికారులను కూడ సస్పెండ్ చేయడం జరిగింది. ఆ విధంగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడం జరిగింది....

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి (పులివెందుల): ఆ నల్గురు ఆఫీసర్స్‌ను ఎప్పుడు సస్పెండ్ చేశారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అయిదు రోజుల కిందట చేశాం . ఆ విధంగా వాళ్ల మీద యాక్షన్ తీసుకొన్నామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఇంతకు ముందే తెలియచేసినట్లుగా, ఫండమెంటల్‌గా కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి. కొన్ని వీక్‌నెసెస్ ఉన్నాయి. ఇందులో ఉన్న ల్యాప్సెస్ ఏ విధంగా ఉన్నాయో వాటన్నింటిని థరోగా చూస్తే తప్ప అక్రాస్ ది టేబుల్ రెండు నిమిషాల్లో చెప్పడం సాధ్యం కాదు. ఈ విషయాల్ని చూడమని ఒక అధికారికి చెప్పాం . ఏది ఏమైనప్పటికీ, దీనికి ఉన్న ప్రాముఖ్యత్య దృష్ట్యా I strongly believe, ఈ విషయం తొమ్మిది రాష్ట్రాల్లో జరిగింది. ఇప్పుడు మన దగ్గర ఉన్న సమాచారం ప్రకారం మన రాష్ట్రంలో ఒక ఏజెన్సీ మాత్రమే నడిచింది. అయితే మ్యానుఫ్యాక్చరింగ్, అమ్మకాలు ఒక ప్రొఫెషనల్ పద్ధతిలో జరిగాయి. ఎక్కడెక్కడ స్టాంపులకు డిమాండ్ ఉందో అనలైజ్ చేసి, ఆ డిమాండ్‌ను ఆర్టిఫిషియల్‌గా క్రియేట్ చేసి, నకిలీ స్టాంపులను బజారులోకి విడుదల చేశారు. ఆ విధంగా ఒక ప్రొఫెషనల్ వే లో రన్ చేశారు. కనుక ఈ విషయాన్ని సిబిఐ అయితే పర్‌ఫెక్ట్‌గా చేయగల్గుతుందని చెప్పి

నాకు విశ్వాసం ఉంది. ఈ విషయాలపై దేశంలోని ఇతర రాష్ట్రాలు సరైన విధంగా విచారణ జరపకపోతే, మళ్లీ ఏదో రకంగా తలెత్తే అవకాశం ఉంటుంది. సరే, 30 వేల కోట్ల రూ.లు, అని 40 వేల కోట్ల రూ.లు అని రకరకాల వార్తలు వస్తున్నాయి. దాని మీద రెవెన్యూ మినిస్టర్‌గారు రిప్లయ్ ఇస్తారు. మనకు ఎంత రెవెన్యూ లాస్ అయిందీ వారు చెపుతారు. స్టాంపులను ప్రయివేట్ వెండార్స్, గవర్నమెంట్ వెండార్స్ కాని, గవర్నమెంట్ అమ్మే స్టాంపులన్నీ కాడ కంపల్సరీగా ట్రెజరీలో మనం డబ్బు కట్టి, అక్కడ నుండి స్టాంప్సు తీసుకుంటాం . కాబట్టి ఆ విధంగా కట్టిన డబ్బు ఎంత, మనకు వచ్చిన స్టాంపులు ఎన్ని, ఎన్ని స్టాంపులు రిజిస్ట్రేషన్‌కు వచ్చాయి ఇవన్నీ కూడ క్లియర్‌కట్‌గా తెలియవలసి ఉంది. ఎందుకంటే చిన్న, చిన్న స్టాంపులు రిజిస్ట్రేషన్ వరకు రావు. పెద్ద పెద్ద విలువ గల స్టాంపులే రిజిస్ట్రేషన్ దగ్గరకు వస్తాయి. ఆ వివరాలన్నీ రెవెన్యూ మినిస్టర్‌గారు చెపుతారు. రకరకాల అభియోగాలు మోపుతున్నారు, రకరకాల కారణాలు చెపుతున్నారు. సరే వ్యక్తిగతంగా కొంత మంది సభ్యులు మాట్లాడారు. నేను అందులోకి వెళ్లితే, మళ్లీ కాంట్రవర్సీ అవుతుంది. రకరకాల అలిగేషన్స్ చేశారు. కాని ఎవరు ఎన్ని చెప్పినా అదే సమస్య గురించి చెపుతున్నారు. ఆ పేపర్లో వచ్చిన వార్తలు తప్ప కొత్తగా చెప్పింది ఏమీ లేదు. ఆ వార్తల్ని కూడ వక్రీకరిస్తూ, మోటివ్స్ యాట్రిబ్యూట్ చేసుకొంటూ మాట్లాడారు తప్ప, స్పెసిఫిక్‌గా ఇదిగో ఇందులో ఈ అంశం ఉంది, ఇదిగో ఈ అంశం ఇందులో ఉందని చెప్పి మాట్లాడిన సభ్యులు చాల తక్కువ మంది. ప్రతి సభ్యుడు మాట్లాడిన దానికి చాల వరకు నా జవాబులో కవర్ చేశాను. ఏదేమైనా మా పార్టీ సభ్యుడు ఇందులో ఒక నేరస్థుడిగా అరెస్టు కావడం, దానిపైన రకరకాలు వార్తలు రావడం జరిగింది. అయితే ప్రతి రోజూ వస్తున్న వార్తలకు మేము కొన్ని వివరణలు ఇవ్వగలిగినా, ప్రతి దానికి మేము వివరణ ఇవ్వలేదు. ఇవ్వలేకపోయాం కూడ.
ఉ.9.40

మీకు ఎట్లా తెలుసు అనవచ్చు. వాళ్లను అడుగుతే చెప్పలేకపోయినారు. మాకు అథెంటిక్‌గా ఏదయినా తెలిస్తే తప్ప చెప్పడానికి వీలుండదు. దీనిలో కొంత మిస్‌మ్యాచ్‌అయిన గ్యాప్‌ఏర్పడి రకరకాల స్పెక్యులేషన్స్‌కు దారితీసిందని తెలియజేస్తున్నాను. బ్యాడ్ ఎలిమెంట్స్ రాజకీయ పార్టీలలో చాలామంది చేరతారు. అధికారంలో కొంతమంది ఎంటర్ అవుతారు. శాసనసభకు ఎన్నికైన వీకర్ సెక్షన్స్ సభ్యులతో నేను స్పెసిఫిక్‌గా ఒక మాట చెబుతూ వుంటాను. '' యన్.టి. రామారావు గారి మూలంగా మన లాంటి వ్యక్తులకు రాజకీయంగా అవకాశం దొరికింది. ఎక్కడో చేతులు కట్టుకొని వుండవలసిన వ్యక్తులము. బికాజ్ ఆఫ్ యన్. టి. ఆర్. , ఆయన యిచ్చిన అవకాశం మూలంగా ఈనాడు చాలామంది వీకర్ సెక్షన్స్‌కు రాజకీయంగా అవకాశం దొరికింది'' అంటూ వుంటాను. ఆ ట్రెడిషన్‌ను కంటిన్యూ చేస్తూ గౌరవ ముఖ్యమంత్రిగారు అతి కీలకమైన పదవులు మనకు యిచ్చారు. చాలామందిమి ఎంఎల్‌ఏలము అయినాము. అతి సాధారణ కుటుంబాలకు చెందిన చాలామందిమి అతి కీలకమైన పదవుల్లో వున్నాము. మీరందరూ చాలా జాగ్రత్తగా వుండాలి. మీరు చేసే ప్రతి కార్యక్రమం అది మంచిదైనా, చెడుదైనా అది అందరికి అట్రి బ్యూట్ చేస్తారు. పేదవారు, బలహీన వర్గాల వారు మిమ్మల్ని చూసి గర్వించాలే తప్ప మిమ్మల్ని చూసి తలవంచుకునే పరిస్థితులు కల్పించవద్దని నన్ను కలిసినప్పుడల్లా మనసా, వాచా చెబుతూ వుంటాను. It is not an individual issue. స్వాతంత్ర్యం వచ్చిన ఎన్నో సంవత్సరాల తరువాత రాజకీయాల్లో ముందుకు పోయే అవకాశం దొరుకుతోంది. సిస్టమ్స్‌లో అనేక లొసుగులు వున్నా యన్. టి. రామారావు గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో అవకాశం వచ్చింది కాబట్టి, ఈనాడు ఈమాత్రమైనా బలహీన వర్గాలకు అవకాశం దొరికింది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

లేనట్లయితే రాజకీయంగా వెనుకబడే వుండవలసి వచ్చేది. ఈనాడు ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న రాజకీయ పార్టీల వారు ఎంత హేయంగా చేశారో, రాజకీయవ్యవస్థను ఏవిధంగా సెంట్రలయిజ్డ్‌గా తమ గుప్పెట్లో పెట్టుకొని అధికారాన్ని చెలాయించారో, అటువంటి వారి దగ్గర చేతులు కట్టుకొని నిలబడే కాలం నుండి అధికారం మన చేతికి వచ్చింది. పేద ప్రజలకు సేవ చేసే అవకాశం మనకు ఈనాడు యన్‌టిఆర్ నాయకత్వంలో ఏర్పడి, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూడా మనకు కొనసాగింది.

మనం మంచి పనులు చేస్తే గ్రామస్థాయిలో కూడా ఒక వ్యక్తి మనలను గురించి మంచిగా చెబుతాడు. ఒక మంచి వ్యక్తికి అవకాశం యిచ్చినందుకు గర్వపడతారు. గ్రామాలలోని పేద ప్రజలు సంతోషపడతారు. ఈనాడు ఏమాత్రం తలవంపులు తెచ్చినా , యావత్ ప్రజలు తలవంచుకొని హేళన చేస్తారు. మనకు అవకాశం వచ్చింది. జాగ్రత్తగా వుండాలని, జాగ్రత్తగా ప్రవర్తించాలని చెబుతూ వుంటాను. అనేక రకాల శక్తులు మన చుట్టుపక్కల చేరతాయి. బంధువులు, స్నేహితులు మొదలైన రకరకాల వ్యక్తులు చేరుతూ వుంటారు. మనం జాగ్రత్తగా వుండాలి. అనేక యిబ్బందులు వున్నప్పటికీ వాటన్నింటిని అధిగమించి ముందుకు పోవాలి. దురదృష్టవశాత్తు కొన్ని సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వ స్పందన ఎలా వుందనేది కూడా చూడాలి. ఒక రాజకీయ పార్టీ ఏవిధంగా స్పందించిందనేది ప్రధానవిషయం . రాజకీయంగా ఆనాడు ఏవిధంగా సిస్టమ్ సరిచేయడానికి ప్రయత్నం చేశామనేది ప్రధాన సమస్య. ముఖ్యమంత్రి ఆరోజు సిటీలో లేరు. ఈవెనింగ్ ఆయన రాగానే వారి నోటీస్‌కు ఈ విషయం తీసుకుపోవడం, వారిని సస్పెండ్ చేయడం, ఫాలోఅప్ యాక్షన్ తీసుకోవడం జరిగిందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వంలో కొన్ని సిస్టమ్స్‌లో వున్న డిఫెక్ట్స్, వ్యవస్థలోని లోపాలు మనలను కొన్ని యిబ్బందులపాలు చేస్తున్నాయి. ఒక మామూలు బాయ్, హోటల్‌లో పని చేసే సాధారణ వ్యక్తి పది సంవత్సరాల కాలంలో యిన్ని గవర్నమెంట్స్‌ను ఎన్ని రకాలుగా అతలాకుతలం చేయగలిగాడో, మనీ పవర్‌తో రకరకాల కార్యక్రమాలు ఏవిధంగా చేయగలిగాడో, ఎంతమంది అధికారులు యిందులో కూరుకుపోయారో, మహారాష్ట్ర, కర్ణాటకలలో యిది రాజకీయ యిస్యూగా ఎలా మారిందో, యిదంతా రిపోర్ట్స్, పేపర్ కటింగ్స్ చూస్తూ వుంటే , ఈ సిస్టం ఎంత వీక్‌గా వుందనేది తెలుస్తోంది. ఇది చాలా బాధాకరమైన విషయం అని తెలియజేస్తున్నాను. కొన్ని విషయాలు గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడే సందర్భంగా చెబుతారు. ఈ విషయంలో ఎక్కడా ఈ ప్రభుత్వం కాంప్రమైజ్ కాదు. ఎట్టి పరిస్థితుల్లో , ఎవరు ఎలాంటి నేరం చేసినా ఖచ్చితంగా యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా సభకు హామీ యిస్తున్నాను. We will act firmly come what may.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మీరు ఏమి చేస్తున్నారు, వారు ఏమి చేస్తున్నారని అనవచ్చు మీరు. అధ్యక్షా, 1600 పోలీస్ స్టేషన్స్‌లో ఏమి జరుగుతోందో, ఎన్ని వేల కేసులు వస్తున్నాయో నేను కాని, ముఖ్యమంత్రి గాని, యిక్కడి మంత్రులు కాని , మిగతా వ్యక్తులు గాని క్షణంగా తెలుసుకోవడానికి మేము ఏమైనా యిన్వెస్టిగేషన్ ఆఫీసర్స్‌మా? ఎక్కడ ఏమి జరిగింది? ఎవరికి బెయిల్ వచ్చింది? ఎవరికి రాలేదు? బెయిల్ పిటిషన్స్ ఎవరు సబ్‌మిట్ చేశారు? ఎవరు ఏమి చేస్తున్నారు? ఇవన్నీ చూడడానికి Is it possible in a system? సిస్టమ్‌లో వున్న డిఫెక్ట్స్‌ను సరిచేసుకొని , యంత్రాంగం యిచ్చి, యంత్రాంగానికి సదుపాయాలు కలుగజేసి నడిపించడం మా బాధ్యత. సిఐడిలో వస్తున్న విమర్శలను దృష్టిలో వుంచుకొని మూడు నెలలు ఎక్సర్‌సైజ్ చేసి దీనిపైన డిబేట్, డిస్కషన్ పెట్టాము. అధికారులను కూర్చోబెట్టి , చర్చించి కొన్ని కరెక్టివ్ మెజర్స్ ఆర్గనైజేషన్‌లో తీసుకోవడం జరిగింది. సిఐడిని రిఆర్గనైజ్ చేశామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. వందల కేసులలో పోలీస్‌లు యిన్వెస్టిగేషన్ చేస్తూ వుంటారు. ఉన్న బ్యాడ్ ఎలిమెంట్స్‌ను మనం కంట్రోల్ చేస్తూ సిస్టమ్ రన్ చేయాలనేది నా వుద్దేశం . ఆ విధరగా ఇందులో వున్న డిఫెక్ట్స్‌ను ఖచ్చితంగా సరిచేసి ఇలాంటి కార్యక్రమాలు జరగకుండా సిస్టమ్‌ను రిఆర్గనైజ్ చేయాలని నేను పర్సనల్‌గా ఫీల్ అవుతున్నాను. తగువిధంగా దోషులను ఎదుర్కోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## సభా కార్యక్రమము

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, ఇద్దరు మంత్రులు, ముఖ్యమంత్రి జవాబు చెప్పిన తరువాత క్లారిఫికేషన్స్ అంటే అంతా కలగాపులగం అవుతుంది. ఏ మంత్రికి ఆ మంత్రిని క్లారిఫికేషన్స్‌కు జవాబు చెప్పమనండి.

ఛైర్మన్: గవర్నమెంట్ రిప్లయ్ తరువాత అవకాశం యిస్తాను. మధ్యలో క్లారిఫికేషన్స్ ఎలా అడుగుతారు?

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: ఎవరి పోర్ట్‌ఫోలియోకి సంబంధించి వారిని అడుగుతాము.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, డిమాండ్స్‌కు సంబంధించి సంబంధిత మంత్రి డీల్ చేస్తారు కాబట్టి , డిమాండ్స్ అన్నీ ఒకేసారి మూవ్ చేసినా, ఏ డిమాండ్‌కు సంబంధించిన క్లారిఫికేషన్స్‌ను ఆయొక్క సంబంధిత మంత్రిని అడుగుతారు. ఇక్కడ యిస్యూ ఒకటే . Issue is only one and it relates to the entire Government. ఈ యిస్యూకి సంబంధించి ప్రభుత్వం తరఫున యిద్దరు మంత్రులు, ముఖ్యమంత్రిగారు రిప్లయ్ యిస్తారు.

ఉ. 9.50

The reply would be given by three people on behalf of the Government even though the issue is a single issue. అందుచేత రిప్లయ్ ఒక మినిస్టర్ గారు ఇచ్చిన తరువాత, గవర్నమెంట్ సింగిల్ ఇస్యూ పైన రిప్లయ్ ఇస్తున్న సందర్భంలో మధ్యలో ఇంటర్‌ఫియర్ అయ్యి క్లారిఫికేషన్స్ అడగడం కరక్టు కాదు. ముగ్గురు ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్ అడిగితే బాగుంటుంది.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:- ఒక ఇస్యూ అయి ఉండి, ఒక శాఖ అయి ఉంటే ఆ మంత్రి గారిని అడిగేవారము. రెండు శాఖలు మిక్స్ అయి ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పి ఉండాలి. ముఖ్యమంత్రి గారినే అడిగేవారము. మూడు శాఖలు మిక్స్ చేసి ముగ్గురు సమాధానం చెప్పాలంటే సంపూర్ణంగా సమాధానం రాదు. ప్రభుత్వం తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఏ మంత్రికి ఆ మంత్రి సమాధానం చెప్పాలి. హోమ్ శాఖకు సంబంధించి వారు చెప్పారు. రెవిన్యూ శాఖ మంత్రి గారు స్టాంప్స్ విషయంలో మేము మెజర్స్ తీసుకున్నాము అనే ఆయన చెప్పబోయేది. అది మా అందరికీ తెలుసు. There are lapses in investigation of this case, to which the Home Minister has to reply.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నేను శాసన సభా వ్యవహారాల మంత్రి గారిని ఏమీ తప్పు పట్టడం లేదు. ఏ పోర్ట్‌ఫోలియో మంత్రి ఆ పోర్ట్‌ఫోలియో గురించి చెప్పినా కాని ముఖ్యమంత్రి గారు మొత్తం రెస్పాన్సిబుల్. వారు ఒక్కరూ సమాధానం చెబితే మేము అడిగేవారము కాదు. ఎవరికి వారు చెప్పుకుంటూ పోతే మొత్తానికి మొత్తంగా తరువాత అంటే తమకు తెలుసు. మీకు అన్ని విషయాలు తెలుసు. కాబట్టి నా రిక్వెస్ట్ ఏమంటే హోమ్ మినస్టర్ గారు చెప్పిన దానిలో మెటీరియల్ అబ్జెక్షన్స్ ఉన్నాయి. మెటీరియల్ అబ్జెక్షన్స్‌కి చెప్పమనండి. తరువాత రెవిన్యూ మినిస్టర్ గారు తరువాత ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి. ఒక్కో మనిషికి అరగంట అవుతుంది.

ఛైర్మన్:- మీరు రాసుకుని ఉంచుకోండి. అప్పుడు అడగండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఇప్పుడు లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు ఇస్యూ ఒక్కటే అంటారు. ఆయన గారు గడచిన 3, 4 రోజులుగా ఎన్నో సార్లు ఇది పెద్ద వైడ్ రేంజింగ్ అయిపోయింది. ఇది ఒక డిపార్టుమెంట్‌కు సంబంధించి ఒక మినిస్టర్‌కు సంబంధించి కాదు అని ఆయన గారే ఎన్నో సార్లు మాట్లాడారు. 3, 4 రోజులుగా రికార్డులు చూస్తే తెలుస్తుంది.

ఇంతకు ముందు హోమ్ మినిస్టర్ గారు ఎన్ని క్లారిఫికేషన్స్ కావాలంటే మినిస్టర్స్ రిప్లయ్ ఇవ్వడానికి సిద్ధం అన్నారు. మేము ఆయన చెప్పిన దానికే అడుగుతన్నాము. కొత్తగా అడగడం లేదు. మా బాధ అంతా అన్నీ ఒకటే సారి అంటే కలగాపులగం అవుతుంది. మరి ఇష్యూ ఒకటే అయినప్పుడు --

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- ఇంటర్ లింక్ ఉంది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఓవరాల్‌గా సి. ఎమ్ గారు రిప్లయ్ చెప్పి ఉండవచ్చు. డిమాండ్స్‌లో ఎలా అయితేనలుగురు, అయిదుగురు మంత్రులు మాట్లాడడం, ఆ యా మంత్రులకు సంబంధించి ఆ యొక్క స్పెసిఫిక్ ఇష్యూస్ గురించి మాట్లాడతాము. ఇక్కడ కలక్షన్స్ గురించి, కలక్షన్స్‌లో ఉన్న డిస్పారిటీస్ గురించి, డిస్క్రిపాన్సిస్ గురించి అడిగాము. రెవిన్యూ మంత్రి గారు మీరు ఎనలైజ్ చేశారు. టోటల్ డిస్‌పారిటీస్ వచ్చాయి. రెవిన్యూ కలక్షన్స్‌లో ఆయన గారు జవాబు చెబుతారు. ఆయన గారిని క్లారిఫికేషన్స్ అడుగుతాము. కానీ ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించి అడగవలసిన డీటెయిల్స్ మిమ్ములను అడగాలి. ఇవన్నీ కూడా కాకుండా ఓవరాల్‌గా మొత్తానికి మొత్తం మోరల్స్, ప్రిన్సిపల్స్ దానిని గురించి మాట్లాడతాము. అన్నీ కలిపితే కలగాపులగం అవుతాయి. ముగ్గురు చెప్పిన తరువాత అడగాలంటే ఇష్యూస్ డైల్యూట్ అవుతాయి. డైల్యూట్ కాకుండా మాకు స్పెసిఫిక్‌గా మీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి మిమ్ములను, వారి డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన విషయాలు వారిని అడుగుతాము. ఎటు తిరిగి ఓవరాల్‌గా మళ్లీ సి.ఎమ్ గారు మాట్లాడతారు. కాబట్టి సి.ఎమ్ గారిని అడగవలసినవి వారినే అడుగుతాము. ఇందులో అల్టిమేట్‌గా మా ఎయిమ్ కాని, మీ ఎయిమ్ కాని ప్రజలకు అన్ని విషయాలు వెళ్లే విధంగా let there be enough clarity among the people. జనాలకు ఎంత ఎక్కువగా విషయ పరిజ్ఞానం రాగలిగితే అంత ఎక్కువ మంచిది అని మీరు అనుకోవడం కాని, మేము అనుకోవడం కాని. దానికి ఉపయోగపడుతుంది. ఇవ్వాళ పెద్ద మేఘాలు కమ్ముకుని ఉన్నాయి మీ ప్రభుత్వం పైన. ఎంత ఎక్కువగా క్లారిఫికేషన్ ఇవ్వగలిగితే మేము అంత ఎక్కువగా మిమ్ములను క్లారిఫికేషన్స్ అడగగలిగితే అంత ఎక్కువ బయటపడడానికి అవకాశం ఉంటుంది. మీరు బయట పడడానికి అవకాశం తీసుకోండి.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- అధ్యక్షా, issue is clear. ఎందుకో ఈ డిబేట్ స్టార్ట్ అయినప్పటి నుంచి అడుగడుగునా అడ్డు తగలడం ఇవన్నీ మనం అనుభవిస్తున్నాము. As regards the fake stamps problem, the issue is comprehensive.

DR. M.V. MYSOORA REDDY: He is going to give reply.

CHAIRMAN: The government is replying, please listen to it.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- అధ్యక్షా, అవతలి వారు చెప్పేది వినడానకి మీకు ఓపిక ఉండాలి కదా? ఇది జీవితం. టోటాలిటీ. కంపార్టమెంటల్ కాదు.

(అంతరాయం)

చైర్మన్:- ఎందుకు అంత పట్టుపడతారు?

శ్రీ పి. అశోకగజపతి రాజు:- మీరు ఇది తీసుకు వచ్చి ఇలా పెట్టడం, తరువాత అడుగడుగునా - ఇవ్వాళ పొద్దున కూడా అంటే ఏమి అర్థం చేసుకోవాలి? ఇక్కడ హౌస్‌లో ఇష్యూస్ రావాలి.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):- 10 మంది మంత్రులు మాట్లాడారు మధ్యలో.

SRI ASHOK GAJAPATHI RAJU: Suresh Reddy Garu initiated the debate. From where Suresh Reddy had initiated? Tryst of Destiny. What did Mahatma Gandhi say? Constant vigilance is the price of democracy. ఆయన అనలేదా? రాజీవ్ గాంధీ గారు ఎంతవరకు వెళ్లారు అది కూడా ఉంది. అధ్యక్షా, లేక కాదు. At the hundred years celebration of congress, which is not an ordinary function.

SRI K. R. SURESH REDDY: Point of clarification, sir.

శ్రీ డి. నాగేందర్:- సబ్జెక్ట్ డీవియేట్ అవుతోంది. ఇట్లా అయితే హౌస్ నడవదు.

CHAIRMAN: You cannot threaten like that.

(ఈ దశలో కొంతమంది శాసన సభ్యులు తమ తమ స్థానాలను వదిలి స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

(అంతరాయం)

చైర్మన్:- ఆయన ఏమి చదువుతున్నారో విన్నారా?

శ్రీ పి. అశోకగజపతి రాజు:- ఇది ఏమిటి? జవహర్ లాల్ నెహ్రూగారి గురించి మాట్లాడుకోవచ్చు. ఆయన చెప్పిన మాటలు చెప్పవచ్చు. చంద్రబాబు నాయుడు గారు పుస్తకం రాసిన ప్లెయిన్ స్పీచ్ ఇక్కడ చెప్పవచ్చు. వక్రీకరించి out of context తీసుకు రావచ్చు. జ్యోతిబసు గురించి, ఇందిరాగాంధీ గారి గురించి -- Politics are based on idealogy. Millions of ordinary party workers were full of enthusiasm. But they were handicapped said Mr.Gandhi,

(Interruptions)

who distance patronage to cover mass movement of feudal oligarchy.

శ్రీ డి. నాగేందర్:- పాయింటాఫ్ ఆర్డర్.

(అంతరాయం)

SRI K.R. SURESH REDDY: I am not going into the merits and demerits of the discussion, which the Hon'ble Members have said. నిన్న ఈ చర్య జరిగిన తరువాత -- Yesterday, the Hon'ble Minister for Legislative Affairs was very specific and categorical. ఈ సబ్జెక్ట్ అనేది -- it covers wide ranging topics. Hence, the reply for the whole discussion will be divided between the Ministers and the Hon'ble Chief Minister. అనే మాట చెప్పారు. The matters relating to criminal aspects will be dealt by the Home Minister, the revenue aspects will be replied by the Revenue Minister and moral ethics and party philosophy would be dealt by the Hon'ble Chief Minister. After the reply by the Hon'ble Ministers clarifications can be sought from each Minister. ఈ రోజు హోమ్ మినిస్టర్ గారు స్టార్ట్ చేసి క్లోజింగ్‌లో కూడా బాగా డీటెయిల్డ్‌గా కేసు వివరాలు చెప్పారు. చెబుతూ వారు he expressed his willingness to clarify the issues. నా జవాబు కాగానే క్లారిఫికేషన్స్ ఇవ్వడానికి రెడీగా ఉన్నాను అని చెప్పారు. What is stopping the government? They want to generalize and dilute the issue. When we talk this, how can Hon'ble Revenue Minister quote on some thing?

CHAIRMAN: The issue is one and the government is replying to it. ఒకవేళ మిగతా మినిస్టర్స్ రిప్లయ్ చేస్తున్నప్పుడు మీ క్లారిఫికేషన్స్ కాని, పాయింట్స్ కాని వచ్చేయవచ్చు. రాకపోతే మీరు అడగండి. Every body will be there in the House and you can seek clarifications and complete it.

శ్రీ వై. రామకృష్ణుడు:– గౌరవ సభ్యులు సురేష్ రెడ్డి గారు మాట్లాడుతూ నన్ను కోట్ చేశారు. Yes, what I said is correct. ఎందుచేతంటే ముగ్గురూ రిప్లయ్ ఇచ్చిన తరువాత మీరు క్లారిఫికేషన్స్ అడగండి. ఏ క్లారిఫికేషన్స్‌కైనా ఇస్తాము అన్నారు.
ఉ.10.00

వారు కూడా దానికి కట్టుబడి ఉన్నారు. నిన్న కూడా నేను చెప్పింది వారు విన్నారు. ఈ రోజు కూడ దానికి కట్టుబడి ఉంటారని అనుకుంటాను. టైమ్ డిలే చేయడం మంచిది కాదు రెండవది, దీనిలో ఫేక్ స్టాంప్సు ఉంది. That is a specific issue. తర్వాత దీనిని చేర్చారు. ఈ స్పెసిఫిక్ ఇష్యూ మీద గవర్నమెంటు రిప్లయి ఇవ్వాలి. క్లారిఫికేషన్సు ఇవ్వాలి. ఈ హౌస్‌కే కాదు, ప్రజలకు కూడా రిప్లయి ఇవ్వాలి. స్పెసిఫిక్ ఇష్యూ మీద రిప్లయి చెప్పాలి. రిప్లయి చెప్పేక మీరు క్లారిఫికేషన్సు అడగవచ్చు. ముగ్గురు రిప్లయి చెప్పాలి. అదే విధంగా జనరలైజు చేసిన సబ్జెక్టు criminalization of politics. జనరల్ సబ్జెక్టు మీద పార్టీ ఒపీనియన్ గాని, దాని మీద ప్రజలకున్న అపోహలకు గాని కొంతమంది చెప్పడం జరిగింది. దీనికి రిప్లయి, క్వశ్చన్ అండ్ ఆన్సర్సు ఉండవు. దానిని జనరల్ డిబేట్ చేశారు. దానిలో వాళ్ల మెంబర్సు, మా మెంబర్సు కూడా మాట్లాడేరు. ముఖ్యమంత్రి గారు ఫైనల్‌గా మాట్లాడదలచుకున్నారు. అది ఆ రిప్లయిలో పార్ట్ అండ్ పార్సిల్ అవుతుంది. అందుచేత, దీనిలో నిన్న అనుకున్నాము. ముగ్గురు రిప్లయి గవర్నమెంటు తరపున చెప్పేక, క్లారిఫికేషన్సు అడగండి. చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. రిప్లయి మధ్యలో క్లారిఫికేషన్సు అడిగే సందర్భాలు ఎక్కడా లేవు. కొత్తగా వింతలు సృష్టించవద్దు. బిగినింగ్‌లో చూశాం. ఏ నోటీసూ ఇవ్వకుండానే ప్లకార్డులు పట్టుకున్నారు. ఇటువంటి కొత్త విధానాలను ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే చాలా డిలే చేశాము. కృష్ణా వాటర్సు డిబేటు 11.30 గంటలకు తీసుకోవాలనుకుంటున్నాం. అందుచేత, కృష్ణా వాటర్సు రావాలి. త్వరగా ముగించుకుంటే, ఆ ఇంపార్టెంట్ ఇష్యూ డిస్కస్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. ప్రతి ఒక్క నిముషం అడ్డు పడితే, మీరు ఇది చేయండి, మేము కావాలన్నదే చేయండి, అనడం మంచిది కాదు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి : అధ్యక్షా, లెజిస్లేటివ్ మినిస్టరు గారు మాట్లాడుతూ, మోరల్ ఎతిక్స్ మీద పార్టీ అభిప్రాయం చెబుతామని అన్నారు. పార్టీ అభిప్రాయం మీ పార్టీ ఆఫీసులో చెప్పుకోండి. మాకెందుకు? రెండవది, మేము కొత్త సాంప్రదాయం పెట్టలేదు. మీరంతా కలిపేసి, కృష్ణా వాటర్ నెపంతో ఈ సమస్య నుంచి పక్కకు పోవడానికి ప్రయత్నిస్తున్నారు. మేమనేది, ఈ సమయం ఎందుకు వృథా చేయడం? కలగాపులగం చేయడం ఎందుకు? హోం మినిస్టరు గారు ఇన్వెస్టిగేషను గురించి చెప్పాలి. తప్పించుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. తప్పించుకోవాలంటే తప్పించుకోండి. మాకు అభ్యంతరం లేదు. చిత్తశుద్ధి ఉంటే మంత్రి గారిని ఇన్వెస్టిగేషను మీద క్లారిఫై చేయమనండి. రెవెన్యూ డిపార్టుమెంటుకి సంబంధించిన సమస్య తర్వాత అడుగుతాము.

శ్రీ పి. అశోకగజపతిరాజు : అధ్యక్షా, మైసూరారెడ్డి గారు చెప్పింది చాలా వింతగా కనిపిస్తోంది. మేము ఇష్యూస్ మాట్లాడతాము. మీరు సమాధానం ఇలాగే చెప్పాలి అని మైసూరారెడ్డి గారు రాసినట్లు చెప్పడానికి ప్రజలు నన్నిక్కడకు పంపించలేదు. The issues are inter linked. There has to be clarity on the whole issue. Actually మైసూరారెడ్డి గారి మాటలు వినివుంటే నేనీపాటికి జైలులో ఉండేవాడిని. మమ్మల్ని ప్రింటింగ్ ప్రెస్ పెట్టమన్నారు ఈ పెద్ద మనిషి. ఇదే హౌసులో అన్నారు. ఐపిసిలో దీనికి శిక్ష చూస్తే మైసూరారెడ్డి గారు, కాంగ్రెసు వారు చెప్పినట్లు చేస్తే, -- IPC - Section 255 deals with Counterfeiting Government Stamps. " Whoever counterfeits or knowingly performs any part of processing of counterfeiting a stamp issued by the government for the purpose of revenue shall be

punished with an imprisonment for life or with imprisonment of either description or for a term which may exceed to ten years and shall also be liable to fine." అధ్యక్షా, అలాంటి ఉచిత సలహాలు నాకిచ్చి, నాగేందర్ గారి చేత ఇక్కడ కేకలు వేయించారు. ఏమంటే, మీరు జైలులో ఉంటే మేము వచ్చి పరామర్శిస్తామని. ఇది ఏం సలహా అండీ? ఇది పొలిటికల్ పార్టీయా? సర్కస్ కంపెనీయా?

డా. ఎం.వి. మైసూరారెడ్డి : పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరం. నాకంటే చాలా చదువుకున్న వారు, గొప్ప వారనే అభిప్రాయం ఉండేది. ఆయన చెప్పే సమాధానం చూస్తే, వారికి విజ్ఞానం ఉందో అజ్ఞానం ఉందో నాకు తెలియడం లేదు. నేను ఒకటే చెబుతున్నాను. ప్రింటింగ్ ప్రెస్ అంటే అది దొంగ నోట్లు ప్రింట్ చేసే వారికి శిక్ష గురించి చెప్పినది. యాక్టు పాస్ చేసుకుని, కేంద్ర ప్రభుత్వం పర్మిషను తీసుకుని సెక్యూరిటీ ప్రెస్ పెట్టుకుంటే ఈ సెక్షను అప్లయి కాదు. అంత విజ్ఞత లేకపోతే, ఇది సభను తప్పుదోవ పట్టించే దౌర్భాగ్య స్థితి. మాది సర్కస్ కంపెనీ కాదు. మీది డ్రామా కంపెనీ. డ్రామాలు వేస్తున్నారు మీరు.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి. ఆయన నా పేరు తీశారు.

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టరు గారు రిప్లయి చెబుతారు. ఎందుకు వేస్ట్ ఆఫ్ టైం? వినండి. కూర్చోండి. మీది సర్కస్ కంపెనీ కాదు లెండి, పొలిటికల్ పార్టీయే.

SRI P. ASHOK GAJAPATHI RAJU: What is that? I am trying to bring to this House?

(Interruptions)

అధ్యక్షా, ఈ డిబేట్ రెండు భాగాలు. స్టాంపుల స్కాం సంగతికి నేను తర్వాత వస్తాను. There is no problem. It is not the first time that it has been discussed in this House. Criminalization of politics is a vast subject. Scams is another angle and stamps and registrations is another angle. While I have to clarify on the stamps angle of it. I also have opinions on criminalization of politics. ఇది మూడవసారి డిస్కషనుకు వచ్చింది. రెండు సార్లు ఇంతకు ముందు డిస్కషనుకు వచ్చింది. వారిచ్చిన ఉచిత సలహాల గురించి గౌరవ సభ్యుల దృష్టికి తెస్తే వారు చాలా బాధ పడిపోయారు. వాళ్లిచ్చిన సలహాలే.

అధ్యక్షా, మనకు అందరకూ తెలియనిది కాదు. ఎక్కడెక్కడికో వెళ్లిపోయారు. మహాత్మా గాంధీ ఏమన్నారంటే, Constant vigilance is the price of a democracy. ఆయన Pandit Jawaharlal Nehru's "Tryst of Destiny" కోట్ చేశారు. కోట్ చేసి, ఏ లెవెల్‌కి వెళ్లారంటే, at the time of independence, Constituent Assembly, mood of the people -- నేను స్వతంత్ర భారతీయుడిగా పుట్టాను. నా వెంట్రుకలు తెల్లగా అయిపోయాయి. సురేష్ రెడ్డి గారి వెంట్రుకలు నల్లగా ఉన్నాయి. వారు స్వతంత్ర భారతీయుడిగా పుట్టారో లేదో నాకు తెలియదు కానీ.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి : ఎలా కనిపిస్తున్నాను?

శ్రీ పి. అశోక గజపతిరాజు : ఆయన స్పిరిట్ తీసుకోడానికి కృషి చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారు రాసిన పుస్తకాలను కూడా అవుటాఫ్ కాంటెక్స్ట్ కోట్ చేయడం జరిగింది. ఈరోజు 2003లో కాదు. కాంగ్రెసు సెంటినరీలోనే రాజీవ్‌గాంధీ గారు talked of electoral reforms " reported by the Hindu ". This is on 29th December, 1985 -- Hundred years

of the congress party -- a convenient conscience compels the individuals to meander from ideology to ideology seeking power, influence and riches -- political parties twist then end enticed by opportunism. "

ఉ 10 . 10

He talked about the Congress workers of that day. Fortunately, I was never in the Congress. Millions of ordinary Party workers were full of enthusiasm. But they were handicapped, said Mr. Gandhi. The brokers of power and influence who dispensed patronage converted a mass-movement into a feudal aligarchy. They are self perpetuating clicks who tried by invoking slogans of caste and religion and by amissing the loving body of the Congress in the net of egress. This is what the then President of the Congress Party Mr. Gandhi said. Mr. Rajiv Gandhi I stand corrected. The use of the name Mr. Gandhi can generate a lot of confusion. What the individual of that stature who started his career as a Prime Minister of this country who addressed the Congress Party of that day on the 100th year of the Congress in the country and talked of introspection of this magnitude means, something has seriously gone wrong in our country. I am not saying what the Congress party has got deteriorated subsequently. I am not going to that at all.

But, when this notice was given to you on criminalisation of politics, there were notices from a large number of political parties that they would raise names of certain individuals. What does it mean of certain individuals? What does it mean? Does it give a clean-chit to this House? Is it only the responsibility of the Ruling Party to deliver the clean politics - non-criminal vibrant Democracy? Is it not the responsibility of all the creatures of the Constitution? The legislator has definitely a role. The Executive has a role. The Judiciary has also a role to play. In fact, our Fourth Estate has not been mentioned in the Constitution at all who play an extremely important role of informing the people as to what is happening. Because, unless people are informed, there would not be any uniform chance. There would not be any uniform decision. This is where we have to go. Our grievance is that every citizen of our country has to participate in the process of non-criminalisation of politics. Every constitutional institution has to participate in this process. If this does not happen, the vibrancy which has progressively reduced in our Democracy still continues to reduce. మన రూల్స్, ప్రాక్టీసు మనం ఈ హౌస్‌లో చూస్తున్నాము. They are very clear in saying that a Member should satisfy himself or herselp of the genuinity of what they are bringing into this House. చాలామంది సభ్యులు మాట్లాడేప్పుడు వారు చెప్పేది చెబుతూ, పత్రికలలో చెబుతున్నారు అని ఇక్కడ కోట్ చేస్తుంటే are they satisfying themselves? ఈ రోజు పొద్దున ఒక ప్లేకార్డ్ కనిపించింది. బిగ్‌బాస్ ఎవరు అని ? Let us think. This morning I have seen the paper - news paper on this Big Boss. The person who is supposed to have written this letter also is a news item that this is forged one అని. Private letter written by people and those who are perpetuated to write it call it forgeries and we in our wisdom bring the placards 'Big Boss'.

డా ఎం వి మైసూరా రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మొట్టమొదట ఈ చర్చలో పాల్గొన్నపుడు ఏదన్నా సమాచారం ఉంటే పాసాన్ చేయండి 24 గంటలు, 48 గంటలలో తేల్చివేస్తాను అన్నారు . మేము సమాచారం ఇచ్చాము . దొంగ దొంగతనం చేశారని ఒప్పుకుంటారా ? అది ఇది ఇన్వెస్టిగేషన్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది .ఫేక్ లెటరా లేక మంచి లెటరా పరిశోధించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . ఆయన రాసిన లెటరు, సంతకం కరక్టు అవునా కాదా , కోర్టులో ఎఫిడవిట్ ఉంది, తేల్చండి . మీకు అధికారం ఇచ్చాము . ఏదో ఎవరో అన్నారు, ఫేక్‌నోట్ అని తప్పించుకునే ప్రయత్నం వద్దు . నకిలీ స్టాంపులలో ఇంకెవరూ లేరు అన్నారు, మీ సహచర మంత్రే దొరికారు . ఏదీ ఇన్వెస్టిగేషన్ చేయకుండా పత్రికలలో ప్రచారం చేసుకుని బ్రతకాలంటే ఎట్లా ? Whether you have verified? Being a Minister you are speaking on behalf of the Government. Whether you have verified it or not. Without verification, you are stating the paper statement. I have given a letter. I have given a document. Basing on that document you have to investigate. Without investigation, how can you say. You are basing on a news item. ఇంతకుముందు

హోంమినిస్టరుగారు కూడా న్యూస్‌పేపర్ క్వోటింగ్ మీద ఏదో చెప్పారు అన్నారు . మంచిగా రాస్తే పత్రికలు మంచివి, లేకపోతే లేదా ? మేము మాట్లాడుతుంటే మీరు మైక్ కట్ చేస్తే ఎట్లా అధ్యక్షా .

CHAIRMAN: I have never discriminated. I am giving as much time as the ruling party is being given to the Opposition and particularly the Leader of Opposition is enjoying.

శ్రీ పి .అశోక్ గజపతి రాజు: అధ్యక్షా, అది మనం అర్థం చేసుకోవాలి . మైసూరా రెడ్డిగారు ఇంటర్‌వీన్ అయ్యారు . I never invited his intervention. సారాంశం ఏమిటి . మేము ఏదన్నా చెప్పవచ్చు . మాకు వెరిఫై చేసే బాధ్యత లేదు . ఏది వచ్చినా బాధ్యత మీ ప్రభుత్వానిదే అనుకుంటే, క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్‌ను మన దేశం నుండి తుడిచిపెట్ట గలుగుతామా ? మనం కలసికట్టుగా ఈ సమస్యను ఎదుర్కోవాలి . కలసికట్టుగా ఈ దొంగలను శిక్షించాలి . ఈ రిపోర్టు చూస్తే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ పైన మొదటిసారిగా మనం ఇక్కడ మాట్లాడడంలేదు . మూడవ సారి ఇది . రికార్డులు చూస్తే, ఆ రోజు మైసూరా రెడ్డిగారు కరీంలాలా నాకు బాగా తెలుసు మీకు తెలియదు అన్నారు . ఇప్పుడు అభాండం పెట్టడం, నన్ను జైల్లో తోస్తే భక్త రామదాసు అవుతారని వారు చెప్పారు . Is this proper?

డా ఎం వి మైసూరా రెడ్డి : అధ్యక్షా, ఒకటి చూడండి సార్, కరీంలాలా నాకు తెలుసు అన్నానని అంటున్నారు . తెలుగు రాదు కాబట్టి పాపం స్పీకర్ సర్, కరీంలాలా ద్వారా రు 4 కోట్ల విలువైన అక్రమ రవాణా వచ్చింది .
ఉ.10.20

నేను కూడా సి.డి. వెరిఫై చేసాను. సి.డి.లో వున్నది ఏమంటే, అటువైపు నుంచి కామెంట్ వచ్చింది. అదేమిటంటే, ఏదో విషయం వచ్చి వారు కామెంట్ చేస్తే నేను సరి చేసాను, రు.4 కోట్లు కాదయ్యా, రు.4000 కోట్లని. మీరు సి.డి. తెప్పించుకుని చూడండి. మంత్రిగారిని కూడా చూడమనండి. మీ దగ్గర నుంచి కామెంట్ వచ్చిందని నేను చెప్పానో, లేక వేరే విధంగా చెప్పానో చూడండి. మీరు మిస్-రిప్రజెంట్ చేస్తూ కరీంలాలా నాకు తెలుసునని చెప్పానని ఎట్లా చెబుతారు ? పుస్తకంలో చూడండి. సి.డి.లో చూడండి. ప్రొసీడింగ్స్ పుస్తకంలో తప్పులున్నాయి. తప్పులు ఈ ప్రొసీడింగ్స్‌లో లేవు అంటే నేను శాసన సభకు రాజీనామా చేస్తాను.

మీరు హౌజ్‌ను ఎడ్జర్న్ చేయండి, సి.డి. చూడండి. ప్రొసీడింగ్స్ చదవండి. కరీంలాలా రు.4000 కోట్ల విలువైన స్టాంపులను అక్రమంగా అమ్మారని పేపర్లలో వచ్చింది. మీరు ఏదో కామెంట్ చేస్తే, మీ కంటే నాకే విషయాలు బాగా తెలుసునయ్యా అని చెప్పాను. నేను ఊరుకోను లెండి. నేను ఊరికే అభియోగాలు చెయ్యను.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు : అధ్యక్షా, ఈ విధంగా అడుగడుగునా అడ్డు తగిలితే రిప్లయ్ చెప్పడం కష్టం.

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : మీరు రికార్డ్స్ తెప్పించుకుని చూపించండి. ఇప్పుడే హౌజ్ ఎడ్జర్న్ చేసి రికార్డ్స్ చూడండి. కరీంలాలా నాకు తెలుసునని చెప్పినట్లుగా ఆయన ఇప్పుడే చెప్పారు. అది రికార్డ్స్‌లో వుంది. ఒక్క నిమిషం క్రిందనే ఆయన అన్నారు. మీరు రికార్డ్స్ చూసి ఎక్స్‌పంజ్ చేయండి. సర్, లైవ్ పోతోంది. నిన్ననే ఆయన పార్లమెంటరీ ప్రొసీజర్స్ కోట్ చేసారు. He must say sorry. నిన్న మా మెంబర్ ఎలిగేషన్ చేస్తే .....

CHAIRMAN: Let us not waste time. The Hon'ble Speaker will definitely examine and expunge it in her chambers.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః నిన్న మీ అధ్యక్షతనే సాయంకాలపు సమావేశం జరిగినపుడు, నాగేందర్ గారు ఒక ఎలిగేషన్ అనండి, ఇష్యూ అనండి, రెయిజ్ చేస్తే .....

CHAIRMAN: That is being referred to the Hon'ble Speaker.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః ఎప్పుడు చేసారు ?

ఛైర్మన్ ః చేస్తాము

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః మంత్రిగారు నిన్న పార్లమెంటరీ ప్రొసీజర్స్ గురించి చెప్పారు. Latest position, recent position and present position are different. పూర్వం రికార్డుల నుంచి ఎక్స్‌పంజ్ చేస్తాను అంటే పోతుంది. కాని ఇప్పుడు ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తరువాత ఆయన చెప్పింది ప్రజలలోకి వెళ్లిపోయిన తరువాత సంబంధిత మెంబర్ కూడా చెప్పుకోవాలి కదా. ఆయన కౌల్ అండ్ షక్దర్ నుంచి పార్లమెంటరీ ప్రొసీజర్స్ గురించి చదివి వినిపించారు. మీరు దీనిని ప్రివిలేజెస్ కమిటీకి సుమొటోగా పంపండి. కరీంలాలా నాకు తెలుసునని నేను చెప్పినట్లుగా ఆయన అన్న మాటలు రికార్డ్స్‌లోకి వెళ్లాయి. మంత్రిగారిని క్షమాపణ అయినా చెప్పమనండి. లేనట్లయితే యాజ్ పెర్ ది పార్లమెంటరీ ప్రొసీజర్, సుమొటోగా ప్రివిలేజ్ కమిటీకైనా రిఫర్ చేయండి. ఈ రికార్డ్స్ కూడా స్పీకర్ గారికి పంపుతారా ?

CHAIRMAN: That will be examined if you want it.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః ఏది, కరీంలాలాతో నాకు సంబంధం వుంది అని ఆయన అన్న మాటలా ?

CHAIRMAN: Just now, at this moment, we cannot decide on it. How can I decide on the spot?

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః సర్, ఆయన బాధ్యత కలిగిన మంత్రిగారు. డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఇస్తే మీరు వెరిఫై చేసుకోండి అంటున్నారు. ఇది ఎట్లా వుందంటే నాకు ఒక నీతి, మీకు ఒక నీతి అన్నట్లుగా వుంది.

ఛైర్మన్ ః నిన్న అది ఎగ్జామిన్ చేయలేదు కదా. I said that it would be referred to the Hon'ble Speaker.

Dr. M.V.MYSURA REDDY: That is a different matter. This is a different matter. మీరు కూడా విన్నారు. కాని ప్రొసీడింగ్స్ డిఫరెంట్‌గా వున్నాయి.

ఛైర్మన్ ః మైసూరారెడ్డి గారూ నేను ఒక్క మాట చెబుతాను వినండి. మినిస్టర్ గారు చెప్పింది ఏ విధంగా ఇంపార్టెంట్ అంటే, if a Member alleges against another Member something definitely knowing it false, then that clause comes in and it will be referred to the Privilege Committee for breach of plrivilege. With mala fide intention, if somebody raises an allegation against another Member, then it comes under that. అంతే కాని వేరే విధంగా కాదు.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః  ఆయన ఇప్పుడే అన్నారు సర్.

CHAIRMAN: If you feel that that condition is present here, it will be definitely referred to the Speaker.   ఒక వేళ అదే పరిస్థితి ఇక్కడ వుందంటే, definitely we will refer.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః  సార్, మంత్రిగారు ఇప్పుడే అన్నారు, మీరు మీ చెవులారా విన్నారు.

ఛైర్మన్ ః  నేను విన్నాను, మనం స్పీకర్‌గారికి రిఫర్ చేద్దాము.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః  ప్రొసీడింగ్స్‌లో ఏముంది, సి.డి.లో ఏముంది అనేది మీ చేతుల్లోనే వుంది.  మీరు వెరిఫై చేసుకోండి.  మీరు  వెరిఫై చేసుకోకుండా ఎలిగేషన్ చేస్తానంటే ఎట్లా ?

CHAIRMAN: That is your allegation now.

Dr. M.V.MYSuRA REDDY: That is not my allegation.  He has alleged.

CHAIRMAN: That will be examined.  Please co-operate with the Chair.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః  ఈ ప్రభుత్వంలో ఇంక ప్రజలకు న్యాయం ఏమి జరుగుతుంది ?   సార్, చెవులు, నోరు, కళ్లు, మూసుకుని కూర్చోవాలి మీ ముందర.  He does not know Telugu.  He does not read Telugu.  There is a contradiction.   సి.డి.లో వుంది చూడండి.

CHAIRMAN: If you have a complaint, that will be referred to the Hon'ble Speaker.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః  సి.డి. మీ దగ్గర వుంది, చూడండి.

ఛైర్మన్ ః  ఇప్పుడెందుకండీ, ఆయనను చెప్పనివ్వండి.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః  నేను నిన్న చెప్పాను.  కరీంనగర్‌లో దొంగతనం జరిగితే, ఎవరో కంప్లయింట్ ఇస్తే, పోలీసు స్టేషన్‌కు అతనిని పిలిపించి అన్ని ఇళ్లూ దొంగతనం చేయకుండా నీ ఇల్లే నువ్వు దొంగతనం చేశావని కేసు పెడతాను అన్నట్లుగా వుంది.

SRI P. ASHOK GAJAPATHI RAJU: While intervening in my Debate, he is welcome and makes a Democracy vibrant.  అడుగడుక్కీ అడ్డు తగులుతుంటే  స్పీచ్ ఫ్లో ఎఫెక్ట్ అవుతుంది.  బహుశా వారి ఉద్దేశ్యం అదే అయి వుంటుంది.  నేను దానికి కూడా ఎలిగేషన్ పెట్టడం లేదు.  On record what has happened, everbody knows. Everybody can verify.  Everybody is responsible for whatever material they have brought before this agusut House.  Our rules are very clear.  Rules apply to you to me and to everybody. నాకు అప్లయ్ కాదు,

మీకే అప్లయ్ అవుతుంది, మీమీద బురద చల్లుతూనే వుంటాము, మీరు కడుక్కుంటూ వుండండి అంటే, I think this is not the intention of our vibrant Democracy or the intention for which the legislators have been formed. We have certain duties here. We have to sift the facts. We have to be careful with what we are saying. I am very careful with what I have been saying.

Dr. M.V.MYSURA REDDY: You are not very careful.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు ః నర్సింహయ్య గారు మాట్లాడినపుడు ఎవరైనా కేకలు వేసారా ? లేకపోతే మైసూరా రెడ్డి గారు మాట్లాడేటపుడు ఎవరైనా కేకలు వేసారా ? Today we are talking with great responsibility. Now stamps scam has happened in our country. Stamps have definitely been forged. This has happened through-out our country. The Union Home Minister has gone on record also and in the News papers also that Rs.32,000 crores of money in the whole country could have been siphoned off by unscrupulous elements over a period of time. The machinery and papers that they used are of a very high quality. The Union Home Secretary has advised the State Governments to find alternatives. It is in finding alternatives, I had brought a Bill to this august House where Mysura Reddy garu and other Congress Members and even Narasimhaiah garu got up and suggested some thing. But by calling my work for protecting revenue is un-constitutional and illegal. It is on record.
ఉ.10.30

శ్రీ పి. అశోక గజపతిరాజుః అధ్యక్షా, రాజ్యాంగంలో కానీ, చట్టంలోగానీ ఏ మానవుడికి మంచినీరు దొరకాలని ఎక్కడా వ్రాయలేదు. గాలి పీల్చాలని ఎక్కడా వ్రాయలేదు. కాని తమరు గాలి పీలిస్తేకానీ, మంచి నీరు దొరికితేకానీ You are indulging in anti-constitutional activities. I cannot say that Sri Krishna Yadav was infringed because he has committed a crime. Long before, we have advised in this House. I cannot say that he is influenced by those elements. Flippancy is not the parliamentary democracy. In a lighter vein one or two things can be sorted out. What the Union Home Secretary stated the quantity of the seized fake stamp is very high. Technology has been fast changing. That is why he has advised the States to move forward and we have moved forward in this regard. He has further stated that the illegal stamp papers is flourishing for the last ten years during which period it was spread to several other states. He never talked about one particular state. My good friend Sri K.R.Suresh Reddy said that it was Rs. 32,000 crores in Andhra Pradesh and questioned what all about development and what all about facilities.

SRI K.R.SURESH REDDY: I was quoting from the records of the Union Home Ministry and also from the Budgeted Estimates.

SRI P.ASHOKGAJAPATHI RAJU: Whether you yield or do not yield, the vibrancy of parliamentary debate has gone into and real sliding has been dashed out of shape also. Now Rs. 32,000 crores over a period of ten years, through out the country, has been spread to Andhra Pradesh. We have been very closely following our revenues because revenues are very very important for any state or for any nation. To-day, if we see the revenues of one side and public confidence on one side, the public confidence has not decreased. The revenues are coming into our exchequer. People are coming to the registration offices through out the state and buying the stamps. We have got through out the state, 2000 stamp vendors. People have lost confidence in the fake systems. They are coming to the Government Registration offices and buying the stamps. Peoples' confidence has not lost in our system. It would have been good had fake stamps never been there and the fake currency never been there. It would have been excellent. But, that is not happening here. We all know as to what has happened. You see the news-papers Kareemlal is doing a little bit charity also with his ill-gotten money. There was also no-confidence motion taken place in one state. It has come in all the news-papers. It all this adds to the criminalisation of politics. Yes, definitely. Terrorism has got its roots and it has become very active now-a-days. If the unscrupulous elements support it, it would further aggravate the situation. We all have become victim for all these things. Now, it is high time for all of us to rise above the politics and address ourselves to all these problems in the right earnestness. As you all very well know, the state of Andhra Pradesh has registered a good growth rate. It is better than others. As a

matter of fact, all the stamps sold need not necessarily be registered. We all are receiving our salaries and allowances through the exchequer. Everybody takes adhesive stamps, but all that cannot be registered into the records. A.G's controll is there and their figures are there. For the year 2002-2003, Rs. 1352.68 crores towards stamps and registration, out of which Rs. 1265.65 crores has been accounted for and there is a difference of about Rs. 127.04 crores. I am just trying to set the records that the fake stamp scam has caused certain damage to us, but not to the extent as to what is projecting today by the Opposition Parties. But, even today, it is extremely difficult to quantify the exactly to what extent the damage has been occurred through out the country. Genuine stamps should not be treated fake stamps.

జెన్యూన్‌గా స్టాంప్ అది అవునా, కాదాఅని చెప్పడం చాలా కష్టం. హోమ్ సెక్రటరిగారు చెప్పారు. తమరి దృష్టికి తీసుకువచ్చాము. అది వెరీ హై ఆర్డర్‌లో క్వాలిటీ ఆఫ్ ఫేక్ స్టాంప్ ఉందని చెప్పారు. టెక్నాలజీని అప్‌డేట్ చేయాలి. మన రాష్ట్రంలో ప్లేస్ చేసిన ఇండెంట్స్ గతంలో నాసిక్ నుండి రాలేకపోయింది. I have informed this august House and it is there in the records. అదొక షార్టేజ్. ఒక ప్రక్కన ఫేక్ అనేసరికి This has created right grounds through out the country by this nefarious activity. ఇప్పటికయినా అందరూ లేచి సెక్యూరిటి ఫీచర్స్ పెంచుతారని నేను అనుకుంటున్నాను. చాలా రాష్ట్రాల్లో ఈ చర్చ అవుతోంది. ఇది రాష్ట్రానికి సంబంధించిన మేజర్ రెవెన్యూ కాబట్టి ఈ సమస్య అన్ని రాష్ట్రాలకు ఉంటుంది. మన రాష్ట్రంలో మనం చాలా జాగ్రత్తగా వాచౌట్ చేస్తున్నాము. ఏజీస్ ఫిగర్స్‌కన్నా మన రిజస్ట్రేషన్స్‌లో తక్కువ ఉంది కాబట్టి వందలాది కోట్లలో లాస్ ఉంటుందని నేను అనుకోవడం లేదు. కానీ లాస్ లేదని నేను చెప్పలేను. క్వాలిఫై చేయడం చాలా కష్టమని తమరి ద్వారా గౌరవ సభ దృష్టికి తీసుకువస్తూ, నేను అందరిని రిక్వెస్ట్ చేసేదేమంటే, Let us behave like responsible Legislators and responsible citizens. Let us all join hands together to stamp out the element of criminalisation of politics. కాబట్టి వీరు దొంగలనీ, ఇంకొకరులని చెప్పడం, దాని వల్ల ఈ సమస్యకి మోక్షం వస్తుందని నేను అనుకోవడం లేదు. మనందరికి ఒక పాత్ర ఉంది. బాధ్యతయిన పౌరులుగా, బాధ్యతయిన శాసనసభ్యులుగా మనందరం ప్రవర్తించిన నాడు ఈ క్రిమినలైజేషన్ నేరాలకు అడ్డుకట్ట రావడం ప్రారంభిస్తే నేరాలు తగ్గడానికి అవకాశం ఉంటుంది. బాధ్యత పెరగడానికి అవకాశం ఉంటుంది. ట్రాన్స్‌పరెన్సీ సిస్టం బిల్డప్ అవ్వడానికి అవకాశం ఉంటుంది, తద్వారా దేశానికి ప్రజాస్వామ్యానికి ఒక మేలు జరగడానికి అవకాశం ఉందని తమరి ద్వారా గౌరవసభ దృష్టికి తీసుకువస్తూ, చాలా స్కామ్స్ గురించి ఇక్కడ రావడం జరిగింది. అన్ని స్కాముల గురించి వెళ్లాలంటే సమయం తక్కువ. మనకు కృష్ణా వాటర్ డిస్కషన్ జరగవలసి ఉంది. కాబట్టి అన్నింట్లోకి వెళ్లకుండా ఇక్కడ ఈహౌజ్‌లోఫుడ్ ఫర్ వర్క్ గురించి ఒక మాట చెప్పి ముగిస్తామని అనుకుంటున్నాను. మన రాష్ట్రంలో ఫుడ్ ఫర్ వర్క్ గురించి స్కామ్ జరిగిందని పెద్దలందరూ చాలా ఆవేదన చెందారు. కోర్టుకి కూడా కొన్ని రాజకీయ పార్టీలు వెళ్లాయి. రాష్ట్రంలో 5 లక్షల 27 వేల పనులు తక్కువ సమయంలో పూర్తి చేస్తే దానిలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా అండ్ ఇంటలిజెన్స్ 6,242 ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయని చెబితే, ఇక్కడ ఈ హౌజ్‌లో కూడా ఈ విషయాలు చెప్పారు. కొందరు సాటిస్‌పై కాలేదు. హైకోర్టుకి వెళ్లారు. the Hon'ble High Court of Andhra Pradesh advised the concerned people like RDO that if they have any grievances and if they do not act in time అయితే అది చేసినట్లు at least the political parties వారు అది చేసినట్లు నాకు అనిపించడం లేదు. అయితే ఇక్కడ అభాండాలు వేయడం హైకోర్టుకి వెళ్లడంవల్ల Are we encouraging the criminalisation of politics or are we discouraging it? Are we trying to see that the society reflects all these things or are we trying to cover it up? సెలెక్టివ్ చేసి చేస్తామని ఏమిటి?

మెసేజ్ ఇస్తున్నామని అది కూడా మనం జాగ్రత్తగా ఆలోచిస్తే మన దేశంలో అన్నీ సవ్యంగా ఉన్నాయి భారతీయులందరూ సత్యహరిశ్చంద్రులని నేను చెప్పను. ఎవరూ నమ్మే ప్రశ్న ఉత్పన్నం కాదు. అందుకోసం మనం రెస్పాన్సివ్ సిస్టమ్స్ డెవలప్ చేయాలి. ప్రజలకు పనికి వచ్చే సిస్టమ్స్ డెవలప్ చేయాలి, స్ట్రెంగ్తెన్ చేయాలి. దీనికి అందరి సహకారం అవసరం. అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ అందరికి నమస్కరిస్తూ తమరి ద్వారా సెలవు తీసుకుంటున్నాను.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

(INTERRUPTIONS)

SRI K.R.SURESH REDDY: Some clarifications are need to be clarified by the Government.

MADAM SPEAKER: After the reply by the Chief Minister, I will allow you to seek clarifications.

ఉ.10.40

## లఘు చర్చ

## రాజకీయాలలో నేరమయ చరిత్ర – నకిలీ స్టాంపుల కుంబకోణంపై చర్చ (కొనసాగింపు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, స్టాంప్స్ స్కామ్, క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ మీద చర్చ గడచిన మూడు రోజులు పూర్తి చేసుకొని నాలుగవ రోజుకి వచ్చాము. నాలుగవ రోజు చర్చించుకుంటున్నాము. చాలా మంది ఈ చర్చలో భాగాస్వామ్యులయినారు. ఇంతకుముందు హోమ్ మినిస్టర్, రెవెన్యూ మినిస్టర్ వారి వారి సబ్జక్ట్‌కి సంబంధించి చాలా డిటేల్స్ ఇచ్చారు. ఈ రోజు మన అసెంబ్లీలో ఇది చర్చించుకున్న తరువాత ఇంకా ఏదయినా సమాచారం వస్తే, ఆ సమాచారాన్ని బేస్ చేసుకుని ఎక్కడెక్కడ సిస్టమ్స్‌లో తప్పులు ఉన్నాయో, దానిని ఏ విధంగా కరెక్ట్ చేసుకోవాలో, ఎక్కడ తప్పులు జరిగాయి, దాని మీద ఏ విధంగా చర్య తీసుకోవాలో ఆలోచించే పరిస్థితి వస్తుంది. కానీ అపోజిషన్ పార్టీలు మాట్లాడినప్పుడు విన్నాము, చాలా క్లోజ్‌గా ఫాలో అయ్యాము కానీ వారు పెద్దగా సూచనలు ఇచ్చిన సందర్భాలు లేవు. పేపర్లలో వచ్చిన ఆర్టికల్స్ బేస్ చేసుకొని కొంచెం మాట్లాడాలితప్ప ఇంకొకటి కాదు. చాలా మంది జనరల్ అబ్‌జర్వేషన్స్ చెప్పారు. పెద్దగా సూచనలు ఇవ్వలేకపోయారు. ఈ రోజు ఇవన్నీ క్రానలాజికల్‌గా హోమ్ మినిస్టర్‌గారు డీటేల్‌గా చెప్పారు. రెవెన్యూ ఇంప్లికేషన్స్ అశోకగజపతిరాజుగారు చాలా డీటేల్‌గా చెప్పారు. ఇంతకుముందు " తెల్గి"చరిత్ర హోమ్ మినిస్టర్‌గారు చెప్పారు. నేను దాని మీద డీటేల్‌గా పోవడం లేదు. రఫ్‌గా చెప్పాలని అనుకుంటున్నాను. ఇది ఒక రాష్ట్రానికి సంబంధించింది కాదు. మొత్తం 16 రాష్ట్రాలలో తక్కువగాకానీ, ఎక్కువగా కానీ జరగడం జరిగింది. కాబట్టి మనందరం సమిష్టిగా ఆలోచించి దీనిని ఏ విధంగా రాబోయే రోజులలో జరగకుండా చూడాలనేది ఆలోచించాలి.

ఒక వ్యక్తి సామాన్య కుటుంబంలో పుట్టి రైల్వే స్టేషన్లో పల్లీలు, బస్సు స్టేషన్లో పండ్లు అమ్ముకుంటూ ఆ విధంగా ఒక రాజకీయ పార్టీలో చేరి అక్కడి నుండి మొత్తం 1982లో గల్ఫ్‌కి ఉద్యోగం కోసం వెళ్ళి, పని చేయకుండా అక్కడ నుండి బొంబాయి రావడం, బెంగుళూరు, బొంబాయిలలో పెద్ద వారితో సంబంధాలు పెట్టుకోవడం అక్కడి నుండి చిన్న కిరో సిన్ షాప్ పెట్టుకొని దాని ద్వారా అడల్ట్రేషన్ చేస్తూ, పెట్రోలులో కలుపుతూ, అక్కడి నుండి పెద్ద పెద్ద వారిని మ్యానుపులేట్ చేస్తూ ఈ రోజు భారతదేశంలో చాలా తక్కువ సమయంలో పెద్ద స్కాండిల్ క్రియేట్ చేయడమే కాకుండా, ఈ రోజు దేశ ఆర్థిక వ్యవస్థను, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ మొత్తాన్ని ఒక పాలసీగా ఫోర్స్‌గా తయారుచేయడంపట్ల మనందరం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇంకొక ప్రక్క అతను ఏటా దాదాపు 300, 400 మందిని హజ్ యాత్రకు పంపించడం జరుగుతోంది. ఇక్కడ ప్రభుత్వం పంపించకపోయినా అతను ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగింది.

ఈ రోజు ప్రధానంగా ఆలోచిస్తే, మన రాష్ట్రంలో ఎలా జరిగింది, ప్రక్క రాష్ట్రంలో ఎలా జరిగింది, నేషనల్ ఇంప్లికేషన్స్ ఏమిటి, దీనిని ఏ విధంగా మనందరం కలిసి చేయాలనే విషయం పైన, అదే విధంగా, క్రిమినలైజేషన్‌కి సంబంధించి కొన్ని వివరాలు చెప్పాలని అనుకుంటున్నాను. ఎందుకంటే, సమిష్టిగా ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఓపెన్ మైండ్‌తో సిస్టమ్స్‌ని ఏ విధంగా

టింకర్ చేస్తారో అది మనందరం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈ కేసు ఇంతకుముందే 5.8.99న బేగంబజారులోక్రైమ్ నెం:116/99న ఒక కేసు రావడం, దాని మీద 41 మందిని అరెస్ట్ చేయడం, 42వ వ్యక్తిని ఇటీవల కాలంలో12.8.2003న అతన్ని బుక్ చేశారు. ఈ కేసుని 19.8.99లో కమీషనర్ ఆఫ్ పోలీస్, డి.జి.పికి రెఫర్ చేస్తే, సి.బి.సి.ఐ.డికి ఇవ్వండి, ఇంటర్ స్టేట్‌కి సంబంధించి ఉందని చెప్పడం, అదే విధంగా 28.8.99న డి.జి.పి., డి.జి, సి.ఐ.డికి ఇవ్వడం జరిగింది. 17.12.99లో సి.ఐ.డికి తీసుకున్నారు. ఓవరాల్‌గా ఈకేసు చూసినట్లయితే 32 కేసులు బుక్ చేయడం జరిగింది. తరువాత ఆంధ్రప్రదేశ్‌లో రెండు కేసులు బుక్ చేశారు. నేను అరౌండ్ ఫిగర్స్ చెబుతున్నాను.

ఇంతవరకూ సీజ్ చేసింది ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో రెండు కేసులు బుక్ చేసి రు.9 కోట్ల విలువ చేసే నకిలీ స్టాంప్స్ మన రాష్ట్రంలో సీజ్ చేశారు. కర్ణాటకలో ఆరు కేసులు బుక్ చేశారు. రు.204 కోట్లు సీజ్ చేశారు. మహారాష్ట్రలో 15 కేసులు బుక్ చేశారు. రు.3,030 కోట్ల ప్రాపర్టీ సీజ్ చేయడం జరిగింది. ఢిల్లీలో మూడు కేసులు బుక్ చేశారు. రు.212 కోట్లు, ఛండీగర్‌లో ఒక కేసు బుక్ చేయడం, రు.52 కోట్లు సీజ్ చేయడం, మధ్యప్రదేశ్‌లో ఒక కేసు, గుజరాత్‌లో ఒక కేసు, పశ్చిమ బెంగాల్‌లో మూడు కేసులు బుక్ అయినాయి. మొత్తం 32 కేసులలోరు.3,507 కోట్లు నకిలీ స్టాంపుల క్రింద సీజ్ చేశారు. ఈ కేసులన్నింటికీ చాలావరకూ నాకు సమాచారం ఎప్పటికప్పుడు డిపార్ట్‌మెంట్ చెప్పినప్పుడు ప్రతి నెలా రెవెన్యూ రిసీట్స్ క్రింద అన్ని డిపార్ట్‌మెంట్స్ రెవ్యూ చేయడం, ఎక్కడయినా తగ్గినప్పుడు ఈడిపార్ట్‌మెంట్‌లో ఈ జిల్లాలో ఎందుకు తగ్గాయని కంపేర్ చేయడం, ఆల్ ఇండియా లెవెల్‌లో రెవెన్యూ రిసీట్స్ అలా వస్తున్నాయని, మన రాష్ట్రంలో ఇంత ఇన్‌కమ్ ట్యాక్స్, సెంట్రల్ ట్యాక్స్ ఎలా వస్తోందని, మన ట్యాక్స్ ఎలా బిహేవ్ అవుతోందని అవన్నీ రెవ్యూ చేస్తే, నా నోటీస్‌కి వచ్చినప్పుడు కొన్ని డిపార్ట్‌మెంట్స్ చెప్పిన తరువాత ఎప్పటికప్పుడు సెంట్రల్ గవర్నమెంట్‌కి పంపించడం, ఆ విధంగా 31.11.2000న నేను సి.బి.ఐకి వ్రాయడం జరిగింది. ఉ.10.50

అదే విధంగా 30.4.01 న గవర్నమెంట్ అయితే మినిష్టర్ ఆఫ్ హోమ్ ఎఫైర్స్‌కు సిబిఐకి ఇవ్వమని రాశారు. తేది. 16.8.01 న నోటిఫికేషన్ కూడా జి.ఓ నెంబర్ 192 కింద సిబిఐకి ఇవ్వమని నోటిఫై చేయడం జరిగింది. అదే విధంగా తేదీ 27.2.03 న డెప్యూటీ ప్రైం మినిష్టర్ కు ఒక లెటర్ రాస్తూ, సిబిఐని టేకప్ చేయమని చెప్పాము. అదే విధంగా తేదీ. 29.7.03 లో మళ్లీ ఒకసారి జిఓ నెంబర్ 195 కింద ఏడు కేసులు సిబిఐకి వెళ్లాయి. వారు దానికి కరెక్షన్ ఇవ్వమని అడిగితే వాటిని మేము కరెక్టు చేసి మళ్లీ పంపించాము. తేదీ 10.9.03 న మళ్లీ నేను ఎల్.కె. అద్వానీ గారికి లెటర్ రాస్తూ సిబిఐ ద్వారా టేకప్ చేయవలసిందిగా చెప్పాము. తేదీ. 20.9.03 న మళ్లీ ఎల్.కె. అద్వానీ గారికి రిమైండ్ చేస్తూ లెటర్ రాశాం . ఆ విధంగా ఈ విషయంలో నేను 4 సార్లు లెటర్స్ రాయడంగానీ, డిపార్ట్‌మెంట్ ద్వారా లెటర్స్ రాయడం గానీ జరిగాయి. నేను ఇక్కడ చర్చను గమనించాను. అందులో చాలా మంది సింపుల్ సెక్షన్స్ పెట్టారని అన్నారు. హోం మినిష్టర్ చాలా డీటేల్డ్‌గా సిబిసిఐడి విషయం గానీ, పోలీసుల విషయం గానీ ఎప్పుడెప్పుడు కేసులు వచ్చినదీ చెప్పారు. అయితే ఇక్కడ కొంత మంది మాట్లాడుతూ సింపుల్ సెక్షన్స్ పెట్టారని అన్నారు. ఆ విధంగా కూడా కొన్ని ఉన్నాయి అన్నారు. ఎవరైతే తెల్గీ ఉన్నాడో ,అతనికి కావాలని బెయిల్ వచ్చేట్లు చేశారని కూడా కొంతమంది ఆరోపించారు. ఇక్కడ మీరు చూసినట్లైతే మొత్తం పెట్టిన కేసులు 258, 260,468,471,420 ఐపిసి సెక్షన్స్ కింద పెట్టడం జరిగింది. 258 సేల్ ఆఫ్ కౌంటర్ ఫిక్స్‌డ్ స్టాంప్స్ కింద 7 సంవత్సరాలు జైలుకు పంపించే అవకాశం ఉంది. అలాగే 260 కౌంటర్ ఫిక్స్‌డ్ స్టాంప్స్ జెన్యుయిన్ అయితే 7 సంవత్సరాల జైలు, 468 కింద ఫోర్జరీ కేసు కింద 7 సంవత్సరాలు, 478 యూజింగ్ ఫోర్జరీ డాక్యుమెంటేషన్‌కి 7 సంవత్సరాలు, 420 చీటింగ్ కింద 7 సంవత్సరాలు జైలుకు పంపించే అవకాశం ఉంది. 258,420 నాన్ బెయిలబుల్ సెక్షన్స్ కింద కేసు పెట్టారని తెలియజేస్తున్నాను. అయితే పనిష్మెంట్ అండర్ సెక్షన్ 69 ఆఫ్ ది ఇండియన్ స్టాంప్స్ యాక్ట్ కింద అయితే 6 నెలలు జైలు శిక్ష ఉందని తెలియజేస్తున్నాను.

ఇంతకు ముందు మినిష్టర్ గారు చెప్పారు. మీరు ఎందుకు ఆర్గనైస్డ్ క్రైమ్ కింద పెట్టలేదని అడిగారు. దాని కింద నోటిఫికేషన్ వచ్చింది. ఇటీవలి కాలంలో మనకు రావడం, ఈ ప్రొసీజర్స్ కావడం వల్ల లేట్ అయిందని తెలియజేస్తున్నాను. అదే విధంగా మరో ప్రక్క చూస్తే తెల్గీ ఏ విధంగా ఉందో దానికి 24.8.99 న థర్డ్ ఎమ్.ఎమ్. కోర్ట్ రిజెక్టెడ్ తెల్గీస్ బెయిల్ పిటిషన్. అదే విధంగా తేది 3.9.99 లో థర్డ్ ఎమ్ఎమ్ కోర్ట్ మళ్లీ రిజెక్ట్ చేశారు. ఫైనల్‌గా తేది 20.9.99 న హైకోర్ట్ వెళ్లి అక్కడ నుంచి రూ. 10 వేలు సెక్యూరిటీ ఇచ్చి, బేగం బజారులో ప్రతి రోజూ అటెండ్ అయ్యే విధంగా కండిషన్ పెట్టారు. మళ్లీ దానిని రిలాక్స్ చేసుకొని ఆ విధంగా దానిని పొడిగించుకోవడం జరిగింది. 1999 లో 46 రోజులు ఇతను జైలులో ఉన్నాడు. అదే విధంగా బెయిల్ కండిషన్స్‌ను అతను వయెలెట్ చేశాడని తేది 3.4.2000 లో మళ్లీ వీళ్లు కేసు మూవ్ చేయడం , దాని తర్వాత ఒక సంవత్సరం నాలుగు నెలలు మనం కోర్టులో ఆ బెయిల్ క్యాన్సిల్ చేసి అతనికి నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. మన వాళ్లు పట్టుకునే లోపే అంటే తేది 7.11.2001 లో ఇతనిని కర్ణాటక పోలీసులు అజ్మీరులో అరెస్టు చేశారని నేను తెలియజేస్తున్నాను. అయితే ఈ రోజు మనం చూస్తే ఇక్కడ రెండు విషయాలున్నాయి. తెల్గీ అని చాలా మంది అడిగారు. అతనిని అరెస్టు చేసిన తర్వాత ఎలాంటి కేసులు పెట్టారని వారు అడిగారు. నేను కేసుల వివరాలు చెప్పాను. రెండవ విషయం ఆలస్యం అయింది. ఇవన్నీ చూస్తే ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎవరయితే ఉన్నారో అతను సుమారు 6 బ్యాంకుల నుంచి డాక్యుమెంట్స్‌ను కలెక్టు చేసి , అక్కడ నుంచి వాటిని నాసిక్‌కు వెరిఫికేషన్ నిమిత్తం పంపించడం జరిగింది. దానికి ఒక సంవత్సరం 4 మాసాల సమయం పట్టింది. అందువల్ల ఇక్కడ కొంత డిలే కావడం జరిగింది. ఇంకో ప్రక్క నాసిక్ నుంచి అవి వచ్చిన తర్వాత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రెండు సార్లు వెళ్లడం జరిగింది. 9 సార్లు లెటర్స్ రాశారు. చివరగా సెక్యూరిటీ ప్రెస్ నుంచి 30.4.2002 న దీనికి రిప్లై రావడం జరిగింది. ఆ విధంగా ఒక సంవత్సరం మీద నాలుగు మాసాలపాటు ఆలస్యం అయింది.

నేను కృష్ణా జిల్లాకు టూర్ వెళ్లడం జరిగింది. అక్కడ నుంచి రాగానే, ఏర్ పోర్ట్‌లోనే డిజిపి, ఐజిపి వచ్చి ఈ విషయమై నాకు బ్రీఫ్‌గా చెప్పడం జరిగింది. ఆర్గనైస్డ్ క్రైమ్ కింద కృష్ణయాదవ్‌ను మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఆ మధ్యాహ్నమే అరెస్టు చేసి తీసుకు వెళ్లారని కూడా చెప్పారు. నాకు ఆ విధంగా మెసేజ్ వచ్చింది. నేను పార్టీ ఆఫీసుకు వెళ్లిన తర్వాత చాలా స్పష్టంగా చెప్పాను. ఎవరు తప్పు చేస్తారో, ఆ తప్పును గుర్తించేందుకు లా ఉంది, చట్టం ఉంది, దాని పని అది చేసుకు పోతుంది అని. నేను ఇనిషియల్‌గా రియాక్ట్ కావడం జరిగింది. మరుసటి రోజు అన్నీ ఆలోచించి ఎనలైజ్ చేసుకుని తెలుసుకున్న తర్వాత పార్టీలో ఆలోచించి సస్పెండ్ చేశాము. రెండవ రోజు ఇవన్నీ వచ్చిన తర్వాత అక్కడ పూనె పోలీసులు మెజిస్ట్రేట్ వద్ద ఒక టేప్ పెట్టారు. అందులో కొన్ని విషయాలు వచ్చినపుడు ఇతని వాయిస్ అని అక్కడ కన్ఫర్మ్ అయిందని, మొత్తం పేపర్లలో వచ్చిన తర్వాత వెంటనే దానిపైన యాక్షన్ తీసుకున్నాము. పార్టీ నుంచి అతనిని ఎక్స్‌పెల్ చేశామని కూడా మీకు తెలియజేస్తున్నాను.

ఇవన్నీ చూసి మాకు కొన్ని అనుమానాలు వచ్చాయి. హోం మినిస్టర్ చెప్పారు. సిబిసిఐడి కి చాలా సెన్సేషనల్ కేసు రావడం, ఆ కేసుల మీద ముందుకు పోయినపుడు కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. ఆ విధంగా కుడా ఈ డిలే జరిగిందా లేక మామూలుగా డిలే జరిగిందా, లేక ఎవరైనా కావాలని కొల్యూడ్ అయ్యారా అన్న విషయాలను వెరిఫై చేయవలసిందిగా కమల్ కుమార్, ఎడిషినల్ డిజిపికి చెప్పాము. కృష్ణం రాజు, ఐజి ని ఒక స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను పెట్టి , తేది 10.9.2003 న ఆయన ఆధ్వర్యంలో మొత్తం ఇన్వెస్టిగేషన్ చేయమని చెప్పాము. ఈ రోజు 8 కేసులు ఉన్నాయి. ఆ కేసులను ఒక చోటుకు తెచ్చి, అన్నిటినీ వెరిఫై చేస్తూ రేపు కావాలంటే ఎంక్వైరీ కొరకు కేసులను సిబిఐకి హ్యాండోవర్ చేద్దామని, లేదంటే ఒక వేళ మహారాష్ట్ర పోలీసులు ఇప్పుడు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు కాబట్టి ఆర్గనైస్డ్ క్రైమ్ కింద వాళ్లు చేస్తున్న దానికి వారికి మనం పూర్తిగా సహకరించాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎక్కడయితే డిలే ఉందో, అది విల్‌ఫుల్ డిలే అయితే వారిపై చర్య తీసుకోవాలని చెప్పాము. ఎవరైనా , ఎంత పెద్ద వారైనా సరే వదలి పెట్ట కూడదన్న ఉద్దేశ్యంతో ఈ సిట్ ఒక దానిని వేశాము.

అదే విధంగా కమల్ కుమార్‌ను కూడా నియమించడం జరిగింది. కొల్యూషన్ ఉన్నా, విల్‌ఫుల్‌గా డీఫాల్ట్ ఉన్నప్పుడు సరిగా పని చేయకపోతే, అలాంటి వారిపై చర్య తీసుకునేందుకుగాను ఇవన్నీ చేశాం.

ఈ కేసు విషయమై చాలా మంది నిన్న మొన్న కూడా మాట్లాడటం జరిగింది. ఇవి పేపర్లలో కూడా వచ్చాయి. రూ. 30 వేల కోట్ల మొత్తం స్కాం జరిగిందని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా హోమ్ సెక్రటరీ కూడా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇంతకు ముందు ఏ ఏ రాష్ట్రాలలో ఏ విధంగా స్కాం జరిగిందో నేను ఇంతకు ముందు ఫిగర్స్ ఇచ్చాను. దాని మీద ఇంకా స్టాంప్స్ రిజిస్ట్రేషన్స్‌లో ఎజి ఫిగర్స్ ఉంటాయి. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ రిజిస్ట్రేషన్స్ చేస్తాము. ఎ.జి. వద్ద వచ్చిన ఫిగర్స్ చూస్తే , చిన్న చిన్న స్టాంప్స్ ఏవైతే ఉన్నాయో వాటికి ఆటోమేటిక్‌గా అకౌంట్ వస్తుంది. ఒక రిజిస్ట్రేషన్స్‌కు వచ్చేవి మాత్రం రిజిస్ట్రార్ ఆఫీసులో ఉంటాయి. దీన్నిబట్టి రిజిస్ట్రేషన్ ఆఫీసులో వచ్చే అకౌంటు కంటే ఎజి రికార్డులో ఎక్కువ వుంటే అది కొంతవరకు టాలీ అవుతుంది. తక్కువ ఉంటే మనం ఆలోచించుకోవలసింది నకిలీ స్టాంపులు అవీ వచ్చాయని ఫీలింగ్ వస్తుంది. దీనిలో ఎగ్జాక్ట్‌గా ఎంత వచ్చిందని చెప్పలేము. కానీ మొత్తం ట్రాక్ చూస్తే, ఈ కింది ఫిగర్స్‌ను చూస్తే తెలుస్తుంది.

| సంవత్సరం . | ఎజి ఫిగర్ రూ .కోట్లలో | డిపార్ట్‌మెంట్‌ది . రూ .కోట్లలో | డిఫరెన్స్ రూ .కోట్లలో |
|---|---|---|---|
| 1995-96 | 460 | 406 | 54 |
| 1996-97 | 603 | 523 | 80 |
| 1997-98 | 636 | 560 | 75 |
| 1998-99 | 707 | 627 | 79 |
| 1999-2000 | 830 | 722 | 107 |
| 2000-01 | 951 | 861 | 89 |
| 2001-02 | 1,090 | 976 | 113 |
| 2002-03 | 1,352 | 1,225 | 120 |

ఓవరాల్‌గా చూస్తే 1995 నుంచి 2002-03 వరకు ఏ వయితే ఎజి ఫిగర్స్ ఇచ్చారో అవి ఎక్కువ ఉన్నాయి. ఇక్కడ డిపార్ట్‌మెంట్ రిజిస్ట్రేషన్స్ తక్కువ ఉన్నాయి. ఆ విధంగా చూసినా చాలా డిఫరెన్స్ ఉంది. గ్రోత్ రేట్ చూసినట్లయితే ఈ కింది విధంగా ఉంది.

| సంవత్సరం | శాతం |
|---|---|
| 1996-97 | 31 |
| 1997-98 | 5 |
| 1998-99 | 11.2 |
| 1999-2000 | 17.4 |

| | |
|---|---|
| 2000–01 | 14.5 |
| 2000–02 | 14.6 |
| 2002–03 | 24 |

---------------------------------------------

ఆ విధంగా ఓవరాల్ గ్రోత్ రేట్ చూసినా, ఎజి ఫిగర్స్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఫిగర్స్ చూసినా, డిపార్ట్‌మెంట్ చేసిన సీజర్ ఆఫ్ నకిలీ స్టాంప్స్‌లో సేల్స్ మన వద్ద ఫేక్ తక్కువే ఉంది. మన వద్ద తక్కువ ఫేక్ ఉంది. వాటి రెవెన్యూ గ్రోత్ బెటర్‌గా ఉంది. అందువల్ల మన వద్ద ఈ ఫేక్ ప్రభావం తక్కువగా ఉందని అవగతం అవుతున్నది. దేశంలో జరిగిన ఈ ఫేక్ ఫిగర్స్ మళ్లీ ఒకసారి చూసినట్లయితే ఆంధ్ర ప్రదేశ్ లో రూ. 9 కోట్లు ఫేక్ వచ్చాయి. మహారాష్ట్రలో రూ. 3,003 కోట్లు, కర్ణాటకలో రూ. 2,004, ఢిల్లీలో రూ. 2,030 కోట్లు, చండీఘర్ లో రూ. 52 కోట్ల ఫేక్ ఉందని తెలుస్తున్నది. ఇన్వెస్టిగేషన్‌కు నేను సిబిఐకి ఎన్నోసార్లు లెటర్స్ రాయడమే కాకుండా , గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఫైనాన్స్ మినిస్టర్‌కు చాలా సార్లు లెటర్స్ రాయడం జరిగింది. ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తున్నాము. రెవ్యూ చేసిన తర్వాత నేను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు తేదీ. 13.6.2000 న మినిస్టర్ ఫర్ ఫైనాన్స్ కు ఒక లెటర్ రాశాను. సెక్యూరిటీ ఫీచర్స్ స్టాంప్స్‌లో ప్రాబ్లెం ఉంది. నకిలీ స్టాంప్స్ వచ్చాయి. అందువల్ల చాలా సమస్య ఉంది. అది నాసిక్‌లో మీరు ప్రింట్ చేస్తున్నారు కాబట్టి ఆ ఫీచర్స్‌ను ఇంప్రూవ్ చేయమని నేను ఒక లెటర్ రాశాను. సెక్యూరిటీ ఫీచర్స్‌లో ఫిగర్స్ ప్రాబ్లెం ఉంది నకిలీ స్టాంపులు చాలా వచ్చాయి. నాసిక్‌లో మీరు ప్రింట్ చేస్తున్నారు కాబట్టి మీరు ప్రింటింగ్‌లో ఫ్యూచర్‌లో ఇంప్రూవ్ చేయమని నేను ఒక లెటర్ రాశాను.

**ఉ.11.00**

24.5.2000 మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్సికి మళ్లీ ఒకసారి అన్నిటికి నెంబరు పెట్టమని చెప్పి మళ్లీ ఒక లెటరు వ్రాశాను. 31.8.2001లో యూనియన్ మినిస్టర్ ఆఫ్ ఫైనాన్సుకు ప్రొడక్షన్ ఆఫ్ స్టాంప్సు చాలా తక్కువ వున్నాయని డిమాండ్ ఎక్కువ వున్నది దీనివల్ల ఆర్టిఫిషియల్ స్కేరిసిటీ వస్తుంది వెంటనే ప్రొడక్షన్ పెంచమని మళ్లీ లెటరు వ్రాశాను. 31.1.03లో లెటరు వ్రాస్తూ చాలా రోజులైనది ఈ యొక్క సెక్యూరిటి ఫ్యూచర్సు అవి అన్ని మీరు ఇంకా పెట్టలేదు ఇవి అన్ని పెట్టమని మళ్లీ ఒకసారి రిమైండర్ రాశాము. డిప్యూటి ప్రయిమినిస్టర్‌కు సిబిఐకి తీసుకోమని చెప్పి నేను ఒక లెటరు వ్రాస్తూ వేరియస్ టైమ్సులో పేపర్లో వచ్చినవి తీసుకొని ఎవిడెన్సు క్రింద పంపించామని మీకు తెలియచేసుకుంటున్నాను. ఒక ప్రక్క గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపించడమే కాకుండా నకిలి స్టాంప్సు ఉన్నాయని వైడ్ పబ్లిసిటి ఇచ్చాము. గవర్నమెంటు కౌంటర్సులోకొనమని చాలా సార్లు పబ్లిసిటి ఇచ్చాము. అదే మాదిరిగా పేమెంటు అంతా కూడా కాష్ కాని చలాన కట్టండి స్టాంపు పేపర్సు తగ్గించండి కొనవద్దు అని చాలా సార్లు చెప్పాము. ఆ విధంగా ఆర్డర్సు కూడా ఇస్యూ చేశాము. 15 రిజిస్ట్రేషన్ ఆఫీస్‌ల్లో ఐ.జి. ఆఫీసులో స్టాంప్సు తీసివేసి ఫ్రాంకింగ్ మిషన్ పెట్టాము, దీనిని పూర్తిగా కొంట్రోల్ చేశాము. 13.6.2000 లో ఆర్‌బిఐకి లెటరు వ్రాస్తు బ్యాంక్‌ల్లో స్టాంప్సు అంతా వాడుతున్నారు ప్రభుత్వ కౌంటర్లో కొనమని అన్ని బ్యాంకులకు ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వమని ఒక లెటరు వ్రాశామని నేను మీకు తెలియచేసుకుంటున్నాను. చిన్న, చిన్న స్టాంప్సు 100 రూపాయలు నుంచి రెండు వేల రూపాయలు ఉండే అవకాశం వుంది దీని వల్ల ప్రాబ్లమ్ వస్తాయి కాబట్టి అవి అన్ని కూడా డిస్‌పెన్స్ చేసి చలాన కట్టమని ఆర్డర్సు 2002 సంవత్సరంలో ఇచ్చాము. హైద్రాబాదులో ఒక వర్కుషాప్‌పెట్టి దీని మీద ఏవిధంగా చేయాలనో ఆల్ ఇండియా లెవెల్లో డిస్‌కస్ చేయడం జరిగింది. 2002 డిసెంబరులో 1000 రూపాయల కంటే ఎక్కువ ఖరీదు చేసే స్టాంప్సు వుంటే అన్నీ వెండర్సుకు ఇవ్వకుండా బ్యాన్ చేశాము. ఈ విధంగా మీరు ఆలోచిస్తే వేరియస్ మెజర్సు తీసుకొని ఈ రోజు మొత్తం మనం కంట్రోల్ చేయగలిగాము దానివల్ల ఎంత అని ఎగ్జాట్‌గా మనం చెప్పలేము కాని నేను డిఫనెట్‌గా వేరే రాష్ట్రాల కంటే చాలా తక్కువ ఎఫెక్టు మన రాష్ట్రంలో వుంది అనేది మాత్రం నిజం . ఆ విధంగా డాక్యుమెంటరీ ఎవిడెన్సు, ఆధారాలు ఉన్నాయి అని మీకు తెలియచేసుకుంటున్నాను. ఇక్కడ మీరు అందరు ఆలోచించవలసిన అవసరం వుంది. ఈరోజు అసెంబ్లీలో నేను ఒకటే వీళ్లను కోరుతున్నాను. మనందరం కూడా

భారతదేశంలో ఉన్నాము. ఒక ఆంధ్ర రాష్ట్రంలో లేము, ఇది 16 రాష్ట్రాలలో జరిగింది. మనం కూడా ఎనలైజ్‌చేసుకొని దాని పైన ఏ విధంగా ముందుకుపోతే బాగుంటుంది మనందరం కూడా ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. కర్నాటకలో అతను పుట్టడం, ఉండడం ఆయన అక్కడ నుంచే ఆపరేట్‌చేశారు. కర్నాటకలో మంత్రిగారుపైన ఆరోపణలు వచ్చినప్పుడు చాలా సార్లు తాజ్ హోటల్లో ఉన్నాడని, ఆ విధంగా చాలాసార్లు పేపర్లో రావడం ఆర్టికల్సు రావడం ఆ విధంగా తెల్గీ డైరక్టుగా లింక్‌కూడా వచ్చింది. అది ఇంకో ప్రక్క చూస్తే ఇంత ఇదిగా వచ్చింది అంటే .....Even as the Home Minister Mr. Mallikarjuna Karge reiterated Government's stand that neither CBI probe nor Tourism Minister Roshan Baig's resignation would be acceptable even after +opposition parties fresh evidence of Baig's link to stamp papers kingpin Kareem Lala. ఇక్కడ అన్నప్పుడు అతను చెప్పింది ఏమంటే లింక్ చూస్తే " Premises at 5th avenue, Brigade Road, which is given to Lala for raising business, did belong to Baig's brother as has been perceived but Baig's himself." ఆయనదే షాప్ కోసం ఇచ్చారు. ఈ మంత్రిగారు కర్నాటక అసెంబ్లీలో కూడా ఒప్పుకోవడం జరిగింది.

Congress leaders in all the States where Telgi had operated had links with him. So, they are all scared of Krishna's Government continuous stand and are demanding Chief Minister Mr. Krishna's resignation. అపోజిషన్ వారు డిమాండ్ చేశారు.

మళ్లీ కొంత టైము అయిన తరువాత చూస్తే ... " It is learnt that S.M. Krishna's Government was against dropping Baig with the Kanakapura bye-election is scheduled on February 21. Any action on Baig would send wrong signals to the minorities who are in majority in the constituency. అంటే కనకపురంలో ఎలక్షన్ వుంది. ఆ ఎలక్షన్‌లో ఎఫెక్టు అవుతుందని మైనారిటీస్ మెజారిటీ ఉన్నారని ఆ విధంగా మనం చేస్తే రాంగ్ సిగ్నల్సు పోతాయని ఆయన డ్రాప్ చేయడానికి ఇష్టపడలేదు. ఇది చాలా ఇంపార్టెంటు మీరు ఇక్కడ పోలీస్ ఆఫీసర్సు ఎవిడెన్సు లేకుండా మనం మాట్లాడుతున్నాము.

కర్నాటకలో జరిగింది చూస్తే,,,,, With regard to transfer of case to CBI, the Police Commissioner Mr. S.P. Sanglania had stated that he has written to the DGP in this regard. Speaking to the reporters on Sunday, Mr. Sanglania said that the racket busted by the city police is to the tune of Rs. 10,000 crores. Since it has spread all over the country, investigation by a big organization like CBI will help in solving the case completely and booking of the culprits. When asked about the involvement of some city police officers in shielding the kingpin, Abdul Kareem Telgi alias Kareem Lala, Mr. Sanglania said that on the surface some involvement is visible and investigation would reveal the total truth. City Police has booked 5 cases against Lala over 4 years and he was arrested in Azmeer last week. According to Lala, there is a bigger kingpin behind the stamp paper racket which has caused enormous damage to the country's economy. Efforts are being made to nab him too" Mr. Sanglania stated.

Investigations have revealed that fake stamp papers worth Rs.10,000 crores have been sold in the country by Lala which is bigger than even the stock market scandal which was reported some time ago. Mr, Lala has connections with police officers and politicians here. Hence, CBI alone will unveil the case and seize the property hold by him, Mr. Sanglania said.

చాలా క్లియర్‌గా గవర్నమెంటు రాస్తే దీని కాంట్రాస్టుగా మీరు ఆలోచించాల్సింది .... ఏది " The Congress Legislature Party on Wednesday, decided against referring the Rs.10,000 crore Fake Stamp Papers case to the CBI for probe. The Congress Legislature Party did not want to refer the case to CBI. Another thing, even the Chief Minister Mr. S.M. Krishna had a meeting with Senior Ministers and reported to have decided against seeking Mr. Roshan Baig's resignation on the fake stamp papers issue.

Senior Congress Leader Mr. Janardhana Poojari had stated that the Bangalore Police Commissioner Mr. S.P. Sanglania should be removed from making statements with regard to fake stamp papers issue asking it to handover to CBI. These are evidences. ఇప్పుడు చూస్తే... ఎవిడెన్సు మీరు చూస్తే క్రానలాజికల్‌గా మనం ఆలోచించవలసిన అవసరం వుంది. అదే మాదిరిగా ఒకసారి ముఖ్యమంత్రి ఇరిటేట్ అవుతూ... The Chief Minister got irritated and blamed the opposition for their insistence for CBI probe. ఇంకో ప్రక్కన చూస్తే ...Minister for State for Tourism, Mr. Baig has given the Congress a shock. The much wanted Kareem Lala, the man behind the stamp paper racket, fell into the police net three years ago, is suspected to have close links with the brother of the Minister. To add to the Congress woes, the police chief Mr. Sanglania has suggested to handing over the case to CBI, as he feels that the local police will not be able to handle the case judiciously.

దీని పైన మీరు చూస్తే వీరప్పమొలిని స్టాంపు్పు మీద ట్యాక్సీ రిఫార్మ్స్ అని కమిటి వేశారు. The Tax Reforms Committee was headed by the former Chief Minister of Karnataka Sri Veerappa Moili. Sri Veerappa Moili Committee has suggested that
ఉ.11.10

Stamp Papers and Stamps of all kinds - stamp vending and even franking should be replaced by accounts based and computer based transactions. The prevalence of fake stamp papers had resulted in negative growth of stamp duties and registrations even, he said and pointed out that the growth rates were 10.06 in 1998-99 and 9.11 in 1996-97. This meant substantial revenue loss for the Government. ఇది నేను చెప్పింది కాదు. కర్ణాటకలో వీరప్ప మొయిలి చాలా స్పష్టంగా చెప్పారు. ఇంకొకప్రక్క చూస్తే అసెంబ్లీలో బైరగౌడ మొదలైన వారందరూ మాట్లాడుతూ, It is for the first time that the Motion of Thanks was accepted without a single Member speaking. It is indeed an insult to the Governor, herself. There are so many important points to be raised. But the Government just bulldozed this way, which is not a thing of pride. ఈనాడు కర్ణాటకలో ఇన్ని జరిగాయి. మరొకప్రక్క మహారాష్ట్రలో కూడా జరిగాయి. ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే సర్కుమస్టాన్షియల్ ఎవిడెన్స్‌లో రాష్ట్ర ప్రజలు ఒకటి అర్థంచేసుకోవలసిన అవసరం ఉన్నది. ఏదైనా ఒక కేసుగాని, సమాచారంగాని ప్రభుత్వం దగ్గరకు వచ్చినప్పుడు ఎవరెవరు ఏయే విధాలుగా యాక్ట్ చేస్తున్నారో చాలా ముఖ్యం.

ఈనాడు మహారాష్ట్ర గవర్నమెంట్ మీద కూడా ఆరోపణలు వస్తున్నాయి. The ruling democratic front in Maharastra has flown 32 Congress MLAs including three Ministers to Bangalore on Thursday by a special aircraft as a part of friendly strategy to check defection and to keep the flocks together. The move is aimed at saving Vilas Rao Deshmukh Government from No-Confidence Motion. Another batch of 15 MLAs is expected to arrive in the City late in the night. The MLAs were received at the Bangalore Airport by the Karnataka Tourism Minister, Baig this evening. Later, they were taken in three luxury buses to the Golden Farms Fa and Resort owned by film actor Sanjay Khan near Nanamangala. He rejected the Opposition demand of handing over the case to the CBI. It was an inter-State scam spreading over to Karnataka, Goa, Tamil Nadu and Delhi and the State Police had filed a charge sheet in 11,000 pages. He denied that Telgi has paid for the lodging and boarding of the ruling democratic front legislators during their stay in Bangalore last year at the time of No- Confidence Motion against the earlier Vilas Rao Deshmukh Government. నేను ఏమంటున్నానంటే ఇది "హిందూ"లో వచ్చింది. ఒకసారి ఆరోపణలు వచ్చిన తరువాత గవర్నమెంట్స్ ఏవిధంగా యాక్ట్ చేస్తున్నాయనేది చాలా ముఖ్యం. దాని కోసం ఇవన్నీ రిఫర్‌చేస్తున్నాము తప్ప వేరే గవర్నమెంట్స్‌ను తప్పుపట్టటానికి కాదు. కాంగ్రెస్ ఆల్ ఇండియా పార్టీ. తెలుగుదేశం పార్టీ ఇక్కడ ఉంది. తెలుగుదేశంపార్టీకి సంబంధించి ఏ జిల్లాలో తప్పు జరిగినా అది మాకు వర్తిస్తుంది. అదేవిధంగా వారికి సంబంధించి ఏ రాష్ట్రంలో తప్పు జరిగినా అది కాంగ్రెస్‌పార్టీకి వర్తిస్తుంది. The Addl. Chief Secretary, Ashok Basik has been transferred as Chairman of the Maharastra State Electricity Board. The reason is that Mr. Basik who has been pressing for undertaking the multi crore-stamp racket spread across 18 States was an immediate causality after the S.I.T has submitted its report. Basik was as consistently called

forthcoming over the investigation to the C.B.I as he said by the Union Home Minister, Mr. L.K. Advani. But, a senior politician and top-ranking public official in the State are believed to have opposed the C.B.I probe. In the process ఇమ్మీడియెట్‌గా గవర్నమెంట్ వారిని ఆ పొజిషన్‌నుండి వేరే దగ్గరకు ట్రాన్స్‌ఫర్ చేశారని here is an article.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: అది న్యూస్ పేపర్ రిపోర్టో, అఫిషియల్ డాక్యుమెంటో మీరు చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇది న్యూస్ పేపర్ రిపోర్ట్, Times News Network Tuesday, January. మీరు వెరిఫై చేసుకోవచ్చు, ఇవన్నీ కరెక్ట్‌గానే ఉంటాయి. మహారాష్ట్రలో ఈ కేసు ఏవిధంగా వచ్చిందంటే noted social activist, Anna Hazare has gone to the Court. వారు కోర్టులో పబ్లిక్ ఇంట్రెస్ట్ పిటిషన్ వేసి మహారాష్ట్ర గవర్నమెంట్ మీద మాకు నమ్మకం లేదని, పోలీసులు ఇంటర్‌ఫేర్ కాకూడదని, కేసును ప్రత్యేకంగా ఇన్‌వెస్టిగేట్ చేయించమని కోరితే అవుట్‌సైడ్ ఆఫీసర్స్‌నుపెట్టి కేసు దర్యాప్తును కోఆర్డినేట్ చేయించమని జడ్జిమెంట్ వచ్చింది. ఆవిధంగానే కోఆర్డినేట్ చేస్తున్నారు. The Bombay High Court yesterday asked the State Government to explain why action was not taken against Abdul Karim Telgi, the prime accused in the multi crore fake revenue stamp paper scam till 2001 though the crime was detected in 1995. 1995లో జరిగినదానిపై 2001 వరకు ఎందుకు యాక్షన్ తీసుకోలేదని కోర్టు గవర్నమెంట్‌ను క్వశ్చన్ చేసిన మాట మీరెవరూ మరచిపోకూడదు. గవర్నమెంట్ వచ్చి నాలుగు సంవత్సరాలైన విషయం కూడా మరచిపోకూడదు. ఇక్కడ చూస్తే వారు ఎంత బ్లంట్‌గా చెప్పారంటే, he also informed the Court that the Central Government had decided to form a co-ordination committee, which would co-ordinate the investigation in different States. Therefore, he said that there was no need to transfer the probe to the Central Bureau of Investigation. అధ్యక్షా, వేరే రాష్ట్రాలలో జరిగినవి ఫిగర్స్‌తో సహా అన్నీ చెప్పాను. ఇదేదో ఆంధ్రరాష్ట్రంలో మాత్రమే జరిగినట్లు , మేమేదో వారిని షీల్డ్ చేస్తున్నట్లు చెబుతున్నారు. మేము ఇంటింటికీ తెలుగుదేశం ప్రోగ్రామ్ పెట్టుకుంటే వారు బ్యానర్స్ పెట్టటం, దానిపైన పెద్దపెద్ద స్టేట్‌మెంట్స్ ఇవ్వటం చూస్తున్నాము. నిన్న కూడా ఒక పోస్టర్ తీసుకువచ్చారు. పోస్టర్‌లో పేరు వేయకుండా ఎంత అసభ్యంగా దానిని ప్రింట్ చేశారో గమనించాలి. ఒక రాజకీయపార్టీ చేసే కార్యక్రమమా ఇది అని అడుగుతున్నాను. ధైర్యంగా పేర్లు పెట్టుకుని మీరు చెప్పవచ్చు. అవసరమైతే మేము defamationకు మేము వెళతాము. దొంగతనంగా పోస్టర్స్ ప్రింట్ చేయవలసిన అవసరం మీకు లేదని నా భావన. ఒక ఆల్ ఇండియా పార్టీగా ఉండి ఇట్లా చేయటం కరెక్ట్ కాదు. ఇటువంటి విషయాలపై డిబేట్ జరిగితే ఎక్కడ ఉంటామో మనకే తెలియని పరిస్థితి. పేరు ప్రింట్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకు మీరు పేరు ప్రింట్ చేయలేదు?

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: స్పీకర్ మేడమ్, ఈ స్కామ్‌ను కాంగ్రెస్‌పార్టీ బయటకు తీసుకువచ్చిందా, లేక పత్రికలు బయటకు తీసుకువచ్చాయా? పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా వార్తలు వచ్చాయి. ఇక్కడి ఇన్‌వెస్టిగేషన్‌గురించి చాలా సందేహాలు లేవనెత్తారు. ఆ సందేహాలకు సమాధానం చెప్పమన్నాముగాని కర్ణాటక, మహారాష్ట్రలగురించి కాదు. ఈ ఆంధ్రప్రదేశ్‌కు సంబధించిన వారిగురించి ఏవైతే లేనిపోని అనుమానాలు ఉన్నాయో, చాలామంది అధికారులకు, చాలామంది రాజకీయ నాయకులకు సంబంధాలు ఉన్నాయని, దీంట్లో ప్రాపర్‌గా ఇన్‌వెస్టిగేషన్ జరగలేదంటూ పలు సందేహాలను పత్రికలు లేవనెత్తాయి. వాటికి సమాధానం చెప్పమన్నాముగాని మేమేదో బాధ్యతారహితంగాగాని, ఇంకొకరకంగాగాని ప్రవర్తించలేదు. పూర్తిగా నా text of speech చదవండి, దానికి సమాధానం చెప్పండి.

ఉ.11.20

అధ్యక్షా, వీళ్లు చెప్పేదెలా వుందంటే... జిల్లా పార్టీకి సంబంధించిన వారు తప్పు చేస్తే రాష్ట్ర పార్టీకి సంబంధం లేదంటున్నారు. మీరు పార్ట్ ఆఫ్ కాంగ్రెస్ పార్టీ. మీరు సెపరేట్ కాదు. సెపరేట్ చేసుకోలేరు. ఈ ఫేక్ స్టాంపుల స్కాం

విషయానికి వస్తే ఇది చాలా రాష్ట్రాలలో జరిగినప్పుడు మీరు అర్థం చేసుకోకుండా ఏవిధంగా బిహేవ్ చేస్తున్నారో ఒక్కసారి ఆలోచించుకోండి. నిన్న ఏమేమి మాట్లాడారో ఒక్కసారి ఆలోచించండి. మీరు ఒక పోస్టర్ ప్రింట్ చేశారు. ఆ పోస్టర్ ప్రింట్ చేసినప్పుడు ఎందుకు మీ పేరు వేసుకోలేదు? అలా మీ పేరు వేసుకొని వుంటే మేము డిఫమేషన్‌కు పోయివుండేవాళ్లం. మేము అలా వెళతామనే మీరు దొంగతనంగా పేరు లేకుండా ఆ పోస్టర్ ప్రింట్ చేశారు. ఆ పోస్టర్ మీద పేరు వేసుకోడానికి మీకు ఎందుకు ధైర్యం లేదు? అలా పేరు లేకుండా పోస్టర్ వేయడం మీ నీతా? మీ నిజాయతీనా? అలాంటి పోస్టర్ వేసినప్పుడు మీరు ధైర్యంగా, నీతిగా, నిజాయితీగా మీ పేరు వేసుకోవాలి? ఇలా దొంగతనంగా పోస్టర్ వేయడం మీ జాతీయ పార్టీకి తగదు.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః స్పీకర్ మేడమ్, ఇష్యూను డైవర్ట్ చేస్తున్నారు.....

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను వారి పేర్లు చెప్పలేదు. వారి పార్టీ విషయం చెప్పాను.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా...

మేడమ్ స్పీకర్ః వారు మాట్లాడ్డం పూర్తయిన తరువాత మాట్లాడండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నిన్న సభలో జరిగిన చర్చ విషయానికి వస్తే ఒకే సబ్జెక్ట్ పెట్టివుంటే న్యాయం జరిగివుండేది. అలా కాకుండా ఎక్కువ సబ్జెక్టులు పెట్టినందువల్ల ఇష్యూ డైల్యూట్ అయి అక్కడక్కడా బురద చల్లే కార్యక్రమం చేశారు తప్ప అసలు విషయం చాలా తక్కువ మాట్లాడారు. తక్కువ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. దేశమంతా విస్తరించిన ఈ స్కాం గురించి ఆవేదన చెంది ప్రజలకు సరియైన సమాధానం చెప్పితే బాగుంటుంది. కాని దాని గురించి కాక మొత్తం ఎనిమిదేళ్లలో ఏమి జరిగిందన్న విషయాలన్నీ మాట్లాడారు. ఆ విధంగా రాజకీయం చేశారు. ఇవన్నీ చేసిన తరువాత మనం అన్ని విషయాలూ ఆలోచించవలసిన అవసరముంది. ఇది జరిగిందని తెలిసిన తరువాత తీసుకోవలసిన డెసిషన్స్ అన్నీ తీసుకోవడం జరిగింది. సీ.బీ.ఐ.కి రిక్వెస్ట్ చేశాము. ఎక్కడెక్కడ ల్యాప్సెస్ జరిగాయన్నది ఒక సీనియర్ ఆఫీసర్‌తో సెపరేట్‌గా ఇన్‌వెస్టిగేషన్ చేయించాము. ఇది ఆలిండియాలో జరిగింది కాబట్టి సుప్రీం కోర్టు సిటింగ్ జడ్జ్‌తో ఎంక్వయిరీ చేయించాలని అన్నారు. అలా చేయించడానికి నాకు ఏమాత్రం అబ్జెక్షన్ లేదు.

**(అధికారపక్షం వైపు నుండి చప్పట్లు)**

దీనికి సంబంధించి టెక్నికల్ పాయింట్స్ ఏవైతే వున్నాయో ఆ టెక్నికల్ పాయింట్స్ ప్రకారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రాసి రిక్వెస్ట్ చేయవలసిన అవసరముంది. కాబట్టి రేపే ఒక లెటర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రాస్తాను. ఒక సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జితో ఈ ఫేక్ స్టాంప్స్ కేసులన్నీ ఇన్‌వెస్టిగేషన్ చేయించమని చెబుతాను. సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించటానికి అవసరమైతే ఏ ఏజన్సీ కావాలంటే ఆ ఏజన్సీని క్రియేట్ చేసుకుని ఈ స్కామ్ అంతా డీటెయిల్డ్‌గా ఇన్‌వెస్టిగేట్ చేయించవలసిన అవసరం ఉంది. నేను సి.బి.ఐ.కి రిఫర్ చేస్తానంటే మీరు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఇన్‌ఫ్లుయెన్స్ ఉపయోగిస్తారనే నెపం వేసే ప్రమాదం ఉంది కాబట్టి మీరు కోరిన ప్రకారం సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో ఎంక్వైరీ చేయించటానికి నాకు ఏవిధమైన అబ్జక్షన్ లేదు. వారు ఏ ఏజన్సీ కావాలంటే ఆ ఏజన్సీని క్రియేట్ చేసుకుని ఆ ఏజన్సీద్వారా ఒక్క ఆంధ్రరాష్ట్రంలోనే కాకుండా మొత్తం దేశంలో జరిగిన ఈ ఫేక్ స్టాంప్‌ల స్కామ్ ఇన్‌వెస్టిగేషన్ చేయించటానికి సిద్ధంగా ఉన్నాము. మీరు కూడా మీ పార్టీ ప్రెసిడెంట్‌ను మరియు మీ సి.ఎమ్.లు అందరినీ ఈ విషయంలో ఇన్‌ఫ్లుయెన్స్ చేయించటానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. వారందరూ చేస్తే ఇది సులభమౌతుంది. కాబట్టి మీరు దీనికి సిద్ధంగా ఉండాలని కోరుతున్నాను. నేను మా పార్టీలో ఒకటే చెబుతుంటాను. ఎవరైనా

తప్పులు చేస్తే దానికి పనిష్మెంట్ తీసుకోవలసిన అవసరం ఉంది. దానిలో ఎటువంటి కాంప్రమైజ్ లేదు. ఈ స్కామ్ నా నోటీస్‌కు రాగానే నేను ఏవిధంగా ప్రవర్తించాను, మీరు ఏవిధంగా ప్రవర్తించారు ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి మొత్తం అందరకు తెలుసు. దీనిని మొత్తం దేశమంతా వాచ్ చేస్తున్నారు. కాబట్టి మీ పార్టీలో దీనిగురించి రేపే వెళ్లి ఇన్‌ఫ్లుయెన్స్ చేయటానికి చర్యలు తీసుకోండి. చెడు ఎక్కడ జరిగినా దానిని క్షాళనచేయవలసిన అవసరం ఉంది. అలాంటి క్షాళనచేసే కార్యక్రమంలో మీరంతా సహకరించినట్లయితే మీ పార్టీకి కూడా కొంత మంచిపేరు వస్తుంది. కాబట్టి ఈ విషయంలో ముందుకురావాలని కాంగ్రెస్‌పార్టీని నేను మరొకసారి డిమాండ్ చేస్తున్నాను.

అధ్యక్షా, మనం చాలా విషయాలు మాట్లాడుకున్నాము. నేను ఫేక్ స్టాంప్స్‌గురించి చాలా స్పష్టంగా ఉన్నాను. మిగిలిన విషయాలను గురించి కూడా చెప్పవలసిన అవసరం ఉన్నది. నేను గత 8 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్నాను. ఇప్పుడు 9వ సంవత్సరంలోకి అడుగుపెట్టాను. గత 8 సంవత్సరాలుగా నేను ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా దానికి అడ్డుపడుతూ వస్తున్నారు. ప్రతిదానిని ఒక స్కాండల్ క్రింద ట్రీట్ చేస్తున్నారు. హైదరాబాద్‌కు ఐ.ఎస్.బి. తీసుకువచ్చేప్పుడు అది రాకుండా అడ్డుపడ్డారు. దాని కోసం ఎంతోమంది ప్రయత్నించినా అది మనకు వచ్చిందని చాలామంది అభినందించారు. అలాగే హైటెక్ సిటి విషయంలో కూడా మీరు అడ్డుకున్నారు. దానిలో పెద్ద స్కాండల్ ఉందని ప్రచారం చేశారు. అదేవిధంగా కాకినాడ పోర్ట్ వస్తే దానిని కూడా అడ్డుకోవటానికి ప్రయత్నించారు. అదేవిధంగా ఫుడ్ ఫర్ వర్క్ క్రింద మన రాష్ట్రానికి కేంద్రం బియ్యం పంపిస్తుంటే మీ రాష్ట్ర ముఖ్యమంత్రులకు లెటర్స్ వ్రాసి కేంద్రం బియ్యం అంతా ఆంధ్ర రాష్ట్రానికే పంపిస్తున్నది, ఆ బియ్యం రాకుండా మీరు అడ్డుకోండని చెప్పారు. నేను అవన్నీ లెక్కచేయకుండా రెండు సంవత్సరాల్లో 47 లక్షల 77 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తీసుకురావటం జరిగింది. ఆ బియ్యం రాకుండా ఉంటే పరిస్థితి ఏవిధంగా ఉండేదో ఒక్కసారి ఆలోచించండి. నేను ధైర్యంగా ముందుకువెళ్లి కేంద్రాన్ని ఒప్పించి ఆ బియ్యాన్ని తీసుకువచ్చాను కాబట్టే ఈ కరువు పరిస్థితుల్లో కూడా ప్రతి పేదవాని ఇంట్లో ఒక బస్తానుండి 4, 5 బస్తాలవరకు బియ్యం ఉంది. కేంద్రంనుండి మనకు ఫుడ్ ఫర్ వర్క్ క్రిందగాని, ఎస్.జి.ఆర్.వై. స్పెషల్ కాంపొనెంట్ క్రిందగాని ఎన్నో లక్షల టన్నుల బియ్యం తీసుకురావటం జరిగింది.

గతంలో మీ ప్రభుత్వంపైన ఎన్నో ఆరోపణలు వచ్చాయి. 1989 నుండి 1994 వరకు మరియు 1978 నుండి 1983 వరకు ఎన్నో ఆరోపణలు వచ్చినప్పటికీ మీరు ఒక్కరిని కూడా సస్పెండ్ చేయలేదు. ఒక్కరిపైన కూడా యాక్షన్ తీసుకోలేదు. నేను ఈ స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన ఇర్రెగ్యులారిటీస్ నా నోటీస్‌కి వస్తే 2002 మే నెలలో దానిని విచారించటాకి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌వారికి ఇవ్వటం జరిగింది. ఈ కేసులో సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌వారు 49 మందిమీద ఛార్జ్‌షీట్స్ పెట్టటం జరిగింది. 47 మందిని అరెస్ట్ చేయటం జరిగింది. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌వారు నలుగురు, బి.సి. వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌వారు ఒకరు, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌వారు నలుగురు, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌వారు 18, బ్యాంక్ ఎంప్లాయీస్ 9 మంది, మొత్తం 49 మందిపై చర్యలు తీసుకోవటం జరిగింది. అందులో 27 మంది గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఉన్నారు. ఎలాంటి స్కామ్ వచ్చినప్పటికీ మేము వదిలిపెట్టటంలేదు. ఈ 27 మంది ఎంప్లాయీస్‌లో 14 మందిని డిస్మిస్ చేశాము. అంతటి డిటర్మినేషన్ మాకు ఉన్నది. ఈ27 మంది మీద తప్పకుండా చర్య తీసుకుని తీరతాము. దానికొరకే ఒక స్పెషల్ కోర్టును వేయించాము. ఇందులో పాల్గొన్న ఎంప్లాయీస్‌లో ఇద్దరు రిటైర్ అయిపోతే వారి పెన్షన్ కట్ చేశాము. రూ.42 కోట్ల డబ్బు ఇన్‌వాల్వ్‌మెంట్ ఉన్న ఈ కేసుకు సంబంధించిన ఆస్తులను కాస్ట్ అకౌంటెంట్ నరసింహమూర్తిచే సీజ్ చేయించటం జరిగింది.

ఉ.11.30

అదే మాదిరిగా దీంట్లో రూ. 1.5 కోట్లు డిఫరెంట్ బ్యాంకుల్లో ఎటాచ్ చేశాం . రూ. 41 కోట్ల అసెట్స్‌ను ఎటాచ్ చేశాం . ఈరోజు వ్యాల్యూ చూస్తే దగ్గర దగ్గర రూ. 75 కోట్లు ఉండే అవకాశం ఉంది. ప్రొసీజర్‌ను మొత్తం స్ట్రీమ్‌లైన్ చేశాం . గవర్న మెంటులో కూడా కొన్ని ఇబ్బందులుంటాయి. మీరు దాన్ని అప్రిషియేట్ చేయవలసిన అవసరం వుంది. మేము సెంట్రల్ క్రైమ్

స్టేషన్‌కు ఇచ్చి మొత్తం స్ట్రీమ్‌లైన్ చేయమన్నాం . దానిపై 49 వ అక్యూజ్డ్ అయిన Smt. M.Shambhavi, the then Deputy Director of Social Welfare ఎపిఎటికి వెళ్లడం, అక్కడ 1/4th ఇంటెరిమ్ రిలీఫ్ ఇమ్మని ఆర్డర్ ఇవ్వడం, అది చాలదని చెప్పి హైకోర్టుకెళితే అక్కడ subsistence allowance ఇవ్వాలని చెప్పడం జరిగింది. అయితే అది కూడా ఇవ్వకూడదని మేము సుప్రీంకోర్టుకు వెళ్లి ఫైట్ చేస్తున్నాం . ఇంకా స్టే వెకేట్ కాలేదు. We are fighting on that. ప్రొసీజర్స్ ఎంత కాంప్లికేటెడ్‌గా ఉంటాయో చెప్పడం కోసమే ఇది చెబుతున్నాను, ఇది ఒక ఉదాహరణ మాత్రమే.

అదే విధంగా సిఎం రిలీఫ్ ఫండ్ గురించి మాట్లాడారు. నా నోటీసుకు వచ్చిన వెంటనే 1998-99 రిలీఫ్ ఫండుకు సంబంధించి రెవెన్యూ డిపార్టుమెంటులో సెక్షన్ ఆఫీసర్‌గా పని చేస్తున్న కోటేశ్వరరావు కొల్యూడ్ అయితే అతన్ని సర్వీసు నుంచి డిస్ మిస్ చేశాం . సిఐడి ఎంక్వైరీ వేశాం . విజయవాడలోని పద్మజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చెందిన బాలసుబ్రమణ్యం ఇందులో ఇన్వాల్వ్ అయ్యాడని తెలిస్తే, కలెక్టర్ కాంప్లెయింట్ తో వెంటనే అతని మీద యాక్షన్ తీసుకుని ప్రాసిక్యూట్ చేశాం . నిమ్స్ పిఆ ర్ఓ పాండురంగారావు ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యా డంటే వెంటనే అతన్ని డిస్‌మిస్ చేసి ప్రాసిక్యూట్ చేశాం . నా పేషీకి చెందిన సెక్రటరీ పిఏ లు ఆర్. శివమోహన్ రాజు, ఎన్. వెంకట్రాముడు ఈ ఇద్దరిని సస్పెండ్ చేసి ప్రాసిక్యూట్ చేయమన్నాం . మొత్తం రూ. 19.90 లక్షల మేరకు ఇక్కడ అక్రమాలు జరిగితే, రూ. 17.74 లక్షల వరకు రికవరీ చేశాం . మొత్తం స్ట్రీమ్‌లైన్ చేశాం . ఎవరికైతే ఈ నిధులను ఇస్తున్నామో వాటిని ఫిజికల్‌గా వెరిఫై చేయమని చెప్పాము. హాస్పిటల్‌లో ఎవరు తప్పు చేసినా వాళ్లను ప్రాసిక్యూట్ చేయడం, వివరాలను వెరిఫై చేయడం, రికవరీ చేయడం – ఇవన్నీ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. ఈ హౌస్‌లోనే ఎవాక్యుయేషన్ ప్రాపర్టీస్ గురించి చెప్పారు. దానిపై ప్రభుత్వం ఏవిధంగా యాక్ట్ చేసిందో చెప్పాం . అదేవిధంగా ఆద రణ పథకం అమలు గురించి చెప్పారు. దాన్ని రెవ్యూ చేస్తున్నాం, స్ట్రీమ్ లైన్ చేస్తున్నాం . పంచాయతీరాజ్ ఇంజినీరింగు డిపార్టు మెంటులో కొన్ని అక్రమాలు జరిగితే రామారావును డిస్‌మిస్ చేశాం . మిగిలిన వాళ్లను బుక్ చేస్తున్నాం . ఎవ్వరినీ వదలిపెట్టే పరిస్థితి లేదు. ఇవేగాకుండా ఫేక్ వే బిల్లులున్నాయంటే డిపార్టుమెంటును స్ట్రీమ్‌లైన్ చేయడానికి ఒక ప్రోగ్రామును పెట్టుకు న్నాము. వాటర్‌షెడ్ ప్రోగ్రాము, నీరు-మీరు కార్యక్రమాలలో అవినీతి జరిగిందన్నారు. ఎక్కడైనా అవినీతి జరిగితే ఎప్పటిక పుడు రెవ్యూ చేసుకుంటూ యాక్షన్ తీసుకుంటున్నాం తప్ప ఎవ్వరినీ వదలిపెట్టడం లేదు. పరిస్థితి ఎంత హారిబుల్‌గా ఉందంటే కమ్యూనిస్టు పార్టీ ఒక బుక్‌ను ప్రింట్ చేసింది, దాని కాపీలను కాంగ్రెస్ వాళ్లు దేశమంతటా పంచిపెడతామంటున్నారు. నకిలీ స్టాంపుల కుంభకోణం రూ. 5వేల కోట్లని అంటున్నారు, ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో జరిగింది కేవలం రూ. 9కోట్లు . కాని ఆంధ్రప్రదేశ్ లోనే రూ. 5వేల కోట్ల కుంభకోణం జరిగిందనే విధంగా మాట్లాడుతున్నారు. అర్బన్ బ్యాంకు డిపాజిట్స్ రూ. 2వేల కోట్లు, నీరు-మీరు పథకంలో రూ. 1600 కోట్లు, వాటర్‌షెడ్ పథకంలో రూ. 2వేల కోట్లు, పనికి ఆహార పథకంలో రూ. 560కోట్లు, ప్రభుత్వ ఆస్తుల అమ్మకం వల్ల నష్టం రూ. 400 కోట్లు, మద్యం అక్రమాలు రూ. 600 కోట్లు, టైమర్ల కు సంబంధించి రూ. 8కోట్లు అయితే రూ. 30కోట్ల కుంభకోణం జరిగిందని ఈ విధంగా అంటున్నారు. మనం ఎక్కడికి పోతున్నామో అర్థం కావడం లేదు. వ్యాల్యూ ఎంత ఉందో దానికంటె నాలుగు రెట్లు కుంభకోణం జరిగిందని వీళ్లు చెబుతున్నారు. దీన్ని బట్టి అర్థం చేసు కుంటే, మీరు కక్షతో, బాధతో ఉన్నారు. అధికారం రాలేదు కాబట్టి ఏదైనా దొరికితే దాన్ని తీసుకుని కొట్టాలనే కసితో ఉన్నారు. This is best example for their desperation. గవర్నమెంటులో ఒకటి, రెండు జరగడం లేదని నేనుచెప్పడం లేదు. ప్రతిరోజు నిద్ర లేస్తేనే పేపర్లలో వచ్చే ఆర్టికల్స్ చూస్తున్నాం, మా ఆఫీసర్స్ ఇచ్చే ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నాం, ఎవరు చెప్పినా వింటున్నాం . మినిస్టర్స్, అందరమూ కూర్చుని మాట్లాడుకుంటున్నాం . ఎవరు ఎక్కడ ఇన్‌వాల్వ్ అయినా చర్యలు తీసు కుంటున్నాం . తప్పులు చేసిన వారిని నిర్మొహమాటంగా డీల్ చేస్తున్నాం . ఎవ్వరినీ వదలిపెట్టే సమస్యే లేదని మనవి చేస్తున్నాను. ఒక ఇంట్లో ఏవైనా అప్పుడపుడు సమస్యలు వచ్చినపుడు వాటిని కరెక్ట్ చేసుకోవడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం చాలా స్పష్టంగా వుంది, ఎవ్వరినీ షీల్డ్ చేసే పరిస్థితి లేదు, వదలిపెట్టే పరిస్థితి అంతకన్నా లేదు, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాం, తీసు కుంటున్నాం, రేపు కూడా తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. మీరు అభివృద్ధి స్టాప్ చేయాలని, ప్రోగ్రెస్ జరగకుండా చేయాలని, ప్రతి దానికి అడ్డు పడడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. కాగ్ రికమెండేషన్స్ లో ఎన్. విఠల్

కమిటీని వేశాం . ఎందుకు ఈవిధంగా జరుగుతోంది, అడ్మినిస్ట్రేషన్‌ను ఇంకా ఏవిధంగా సింప్లిఫై చేయాలనే విషయాల మీద విఠల్‌గారిని సిఫారసులు చేయమన్నాం . ఆయన ఒక రికమెండేషన్ ఇచ్చారు. దీంట్లో "why forfeiture of ill-gotten properties of the corrupt officers" ఎందుకు తీసుకోకూడదని, "the public office is for private gain. Corruption is low risk and high profit business." ఈవిధంగా వాళ్లు డబ్బులు సంపాదించి వాళ్ల పేరు మీద గాని, బంధువుల పేరు మీద గాని పెడుతున్నారు. ఈ విధంగా పెట్టినపుడు ఎందుకు ఆ ప్రాపర్టీని confiscate చేయకూడదని చెబుతూ ఆ మేరకు ఒక చట్టం ప్రపోజల్ ఇచ్చారు. అయితే ఇది మన పరిధిలో ఉందా, ఫండమెంటల్ రైట్స్ ఇవన్నీ ఉన్నాయి కాబట్టి మేము దాన్ని ఎగ్జామిన్ చేస్తున్నాం . పబ్లిక్ సర్వెంట్స్ అంటే ఎంఎల్‌ఏలు, మినిష్టర్స్ అందరూ కూడా వస్తారు. దీనికి సంబంధించి చట్టం తీసుకరావడానికి మాకు ఏమాత్రం ఆబ్జక్షన్ లేదు. ఈ బిల్లు తీసుకరావడానికి మేము సిద్ధంగా ఉన్నాం . దాన్ని ఎగ్జామిన్ చేసుకుని ముందుకు వస్తాం . ఈరోజు మనం రాజకీయాల గురించి చాలా వైడర్‌గా మాట్లాడాం, దాని ramifications గురించి కూడా మాట్లాడాం . ఈరోజు మనం అడ్మినిస్ట్రేషన్‌లో పాలసీ మేకర్స్‌గా ఉన్నాం . క్యారక్టర్ అన్నది ముందు మన దగ్గరి నుంచే రావాలి. రైట్ పాలసీలు మనం కన్సీవ్ చేసి ముందుకు పోగలిగితే ఈ దేశంలో పేదరికం ఉండదు. నేను చాలా సార్లు చెప్పాను. దేశం పేదది కాదు. మనమే ఈ దేశాన్ని పేదదాన్ని చేశాం . దానికి కారణం మనం అవలంబించిన పాలసీలు, మనకుండే లీడర్‌షిప్, విజన్ లేకుండా పోవడం . వీటన్నింటి వల్లే దేశం పేదదైపోయిందన్నది నా ప్రగాఢ విశ్వాసం . రీఫార్మ్స్ ఎక్కడ జరిగాయని చాలా మంది మాట్లాడారు. ఒక్క ఎకనామిక్ రీఫార్మ్ మాత్రమే కాదు, అన్ని రంగాలలో రీఫార్మ్స్ తీసుకరావలసిన అవసరం ఉంది . ఈరోజు మనం ఒక్కసారి ఆలోచిస్తే, ఇండియాలో ఉన్న మన వాళ్లెవరూ కూడా తెలివిలో తక్కువ కాదు. ఈరోజు అమెరికాలో ఉండే ఇండియన్స్ ను ఒకసారి చూస్తే, అమెరికాలో ఉండే biggest wealthy community కి చెందిన Jews తదితర వాళ్లతో కంపేర్ చేసుకుంటే, అమెరికాలో ఉండే అందరికంటే ఇండియన్సే richest community. అంతేగాకుండా పర్ కేపిటా ఇన్‌కమ్ విషయంలో కూడా అమెరికాలో ఇండియన్సే హైయస్ట్ సంపాదిస్తున్నారు. In USA, 38% of doctors are Indians, 12% of scientists are Indians, 36% of NASA scientists are Indians. In Micro Soft Company which belongs to world's richest man, 34% software engineers are Indians. 28% of employees in IBM are Indians. 17% of scientists in Intel are Indians. ఒక్క మాటలో చెప్పాలంటే, అమెరికాలో ఉండే సాఫ్టవేర్ ఇంజినీర్స్‌లో ప్రతి నలుగురిలో ఒక ఇండియన్ ఉన్నాడు, ఆ ఒక్క ఇండియన్ కూడా తెలుగువాడు కావడం మనందరికీ గర్వకారణమని ఈసందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అయితే ఈరోజు ఎందుకు ఈదేశం ఈవిధంగా ఉంది? ఎందుకు దేశంలో పేదరికం ఉంది? మనం ఎందుకు దీని గురించి కలెక్టివ్‌గా ఆలోచించడం లేదు? ఒకరి మీద ఒకరం బురద జల్లుకుంటున్నామే తప్ప దూరదృష్టితో ఒక పథకం ప్రకారం, ఒక పద్ధతిలో వెళ్లడం లేదన్నదే నా అభిప్రాయం . చైనాలో 1978 లో రీఫార్మ్స్ వచ్చాయి. నేను ఈ మాట చెబితే నరసింహయ్యగారు బాధపడతారు, వెంటనే రియాక్ట్ అవుతారు. చైనాలో రీఫార్మ్స్ వేరు, ఇండియాలో రీఫార్మ్స్ వేరని ఆయన బాధపడతారు. చైనాకు రమ్మంటే మాత్రం రానని తప్పించుకుంటారు. మీరే తీసుకెళతామన్నారు, మీరు తీసుకెళితే నరసింహయ్య బాగు పడతారని నా అభిప్రాయం . నరసింహయ్య బాగుపడినా, మీ పార్టీ వాళ్లు మిమ్ముల్ను వదలరని నా అభిప్రాయం . ఇది మీ చీఫ్ మినిష్టర్ కూడా చెబుతున్నారు, ఇది వాస్తవం . ఈరోజు ఇండియాలో ఒకసారి చూస్తే మీకే తెలుస్తుంది, నేను చెప్పడం లేదు.

ఉ.11.40

ఇండియాలో 1991 తరువాత రిఫార్మ్స్ వచ్చాయి. 1991 కంటే ముందు రిఫార్మ్స్ రాలేదు. అప్పుడు ఇందిరాగాంధీగారు, రాజీవ్‌గాంధీ గారిది ఒకే స్టేబుల్ గవర్నమెంట్ ఉండేది. తరువాత అయిదు సంవత్సరాల తరువాత ప్రజలలో అసంతృప్తి పెరిగింది. ఎకానమి పెరగలేదు. ఉపాధి రాలేదు. కొన్ని సమస్యలు వచ్చాయి, బెటర్ లివింగ్ స్టాండర్డ్స్ రాలేదు. 1991 నుండి పివి. నర్సింహరావుగారి మైనారిటీ గవర్నమెంట్ తరువాత వచ్చిన యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్, ఎన్‌డిఎ గవర్నమెంట్ కాని కోయిలిషన్ గవర్నమెంట్స్. ఈ రెండు గవర్నమెంట్సులో గ్రోత్ రేటు ఎక్కువ ఉంది. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ఎక్కువ ఉంది. పావర్టీ ఎరాడికేషన్ బెటర్‌గా ఉంది. బెటర్ లివింగ్ స్టాండర్డ్స్ వచ్చాయి. యూనివర్సిటీలలో ఎక్కడా అన్‌రెస్ట్ లేదు. స్టూడెంట్సు

కెరీర్ బిల్డింగ్‌తో ముందుకుపోతున్నారు. చైనా, ఇండియా కంపేర్ చేస్తే నాకు చాలా బాధ అనిపిస్తుంది. చైనా ఎంతో ముందుకుపోతుంది. మనం ముందుకుపోలేకపోతున్నాము. చైనాలో 1971 వరకు జిడిపి రేటు 480 బిలియన్ డాలర్సు ఉంటే , మన ఇండియాలో 579 బిలియన్ డాలర్స్ ఉంది. 1978 నుండి వాళ్లు , మనం రివర్స్ అయ్యాము. చైనాలో మేల్ లిట్రసీ 8 శాతం ఉంటే, ఇండియాలో 32 శాతం, ఫిమేల్ లిట్రసీలో చైనా 24 శాతం ఉంటే ఇండియా 54 శాతం, అర్బన్ పాపులేషన్‌లో చైనా 36 శాతం ఉంటే ఇండియా 28 శాతం, పాపులేషన్ బిలో పావర్టీ లైన్ చైనా 4.6 శాతం ఉంటే ఇండియా 35 శాతం, ఇంటర్నెట్ విజన్ చైనాలో 22.5 మిలియన్ ఉంటే ఇండియాలో 5 మిలియన్, సైంటిస్ట్స్ అండ్ ఇంజనీర్స్ ఇన్ ఆర్ అండ్ బిలో మిలియన్ పీపుల్‌కు చైనా 459 ఉంటే ఇండియాలో 158, Gross national income measured at P.P.P. (purchasing power parity) adjusted to 2001 is 2.53 trillion dollars. 2001కుచూస్తే చైనాలో 5.41ట్రిలియన్ డాలర్స్ ఉండే ఇండియాలో 2.53 ట్రిలియన్ డాలర్స్, జిడిపి యాన్యువల్ గ్రోత్ చైనాలో 7.3 శాతం ఉంటే ఇండియాలో 4.5 శాతం, పాపులేషన్ చైనాలో 1.23 బిలియన్స్ ఉంటే ఇండియాలో 1 బిలియన్, యాన్యువల్ యావరేజ్ పాపులేషన్ గ్రోత్ చైనాలో 1.1 శాతం ఉంటే ఇండియాలో 2 శాతంలో ఉంది. ఈ విధంగా చూస్తే రాబోయే రోజులలో మీరు కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎక్కువ పాపులేషన్ ఉండే దేశాలు రెండే రెండు. అవి చైనా, ఇండియా. కాని చైనాలో పేదరికం పూర్తిగా పోయి బ్రహ్మాండమైన లివింగ్ స్టాండర్డ్స్ పెరిగాయి. ఇండియాలో పేద వాళ్లు ఎక్కువగా ఉన్నారు. అందువల్ల మనకు నష్టం వస్తుంది. పొలిటిషియన్సుకు విజన్ లేకపోవడం వల్ల, మనకు అవగాహన లేకపోవడం వల్ల ఈ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. నేను ముఖ్యమంత్రి అయినప్పటి నుండి ప్రపంచం మొత్తం ఏ విధంగా ముందుకుపోతుందో ఒకసారి అవగాహనకు వచ్చాము. ఆ ఉద్దేశ్యంతోనే మన అసెంబ్లీలోని శాసనసభ్యులందరిని ఐదు దేశాలకు పంపించాము. ఆ దేశాలన్నీ తిరిగి అక్కడ కూడా ఇలాగే జరిగాయని అందరూ జూబ్లీహాల్‌లోని మీటింగులో ఒప్పుకున్నారు. కాని ఈ అసెంబ్లీలో మాట మార్చడం రాజకీయం కాదా? అని అడుగుతున్నాను. టెలిఫోన్‌కు సంబంధించి క్యూలో నిలబడి ఐదారు గంటలు కూర్చునే పరిస్థితి ఉండేది. లేబర్ రిఫార్మ్స్ కాని చాలా రిఫార్మ్స్‌తో ముందుకు పోయే అవకాశం ఉంది. దీనికి కారణం వాళ్లకు అప్పట్లో విజన్ లేకపోవడం, లీడర్‌షిప్ లేకపోవడం, డెడికేషన్ లేకపోవడం వల్ల మొత్తం దెబ్బంతింటున్నాము. వాల్యూ బేస్డ్ పాలిటిక్స్ ఆర్ ఇంపార్టెంట్. నిస్వార్థంగా పని చేయగలిగి తప్పును తప్పుగా, మంచిని మంచిగా మనం అనుకుంటే, ప్రధానమంత్రి గారు 2020 నాటికి ఇండియాను అభివృద్ధి చెందిన దేశాలతో చూడాలని అనుకున్న విధంగా చేయడం కష్టం కాదు. అది జరుగుతుంది. అందులో ఆంధ్ర రాష్ట్రం ముందు ఉంటుంది. క్వాలిటీ ఆఫ్ పీపుల్ ఇన్ పాలిటిక్స్ ఈజ్ ఇంపార్టెంట్. ఆ విధంగా తీసుకుంటే తప్ప ముందుకు పోవడం సాధ్యం కాదు. విలువలు పడిపోతున్నాయి. సెల్ఫిష్‌నెస్ పెరుగుతుంది. స్వార్థం పెరుగుతుంది. వీటి వల్ల సమాజం దెబ్బతినే పరిస్థితి వస్తుంది. మహాత్మాగాంధీగారు ఒక మాట అన్నారు. "There is enough for everyone's need, but not for everyone's greed." It is exactly correct. అందరూ ఆశ పెంచుకొని , మానియా పెంచుకోవడం వల్ల ఈ సమస్యలు వచ్చాయే తప్ప ఇంకొకటి కాదు. స్పిరిచ్యువల్ లీడర్సుకు మంచి రెస్పెక్ట్ ఉంది. రెలిజియస్ లీడర్సుకు మంచి రెస్పెక్ట్ ఉంది. కాని పాలసీ మేకర్స్‌కు రెస్పెక్ట్ లేదు. అంటే ఒకరి మీద ఒకరు బురద చల్లుకొని మనం ఎవరికి పనికి రామని చెప్పుకుంటున్నాము. ఒకరిని చూసి ఒకరు ముందుకు పోగలిగితే ఈ సమస్య రాదు. మనం ప్రజా జీవనంలో ఉన్నాము. ప్రజాప్రతినిధులుగా ఉన్నాము. ఈర్ష్యా ద్వేషాలు కాదు. మనలో కొన్ని మార్పులు రావాలి. యధారాజా, తదా ప్రజా అన్నట్టు మనం నాయకత్వం ప్రాపర్‌గా ఇవ్వగలిగితే ప్రజలందరిని మోటివేట్ చేస్తే ఇది తప్పకుండా జరుగుతుంది. లీడర్స్ అనే వారు ఎగ్జంప్లరీ లైఫ్ లీడ్ చేయాలి. మహాత్మాగాంధీగారు ఒక మాట చెప్పారు. "My life is my message." ఆయన జీవితంలో మంచిని అనుసరిస్తూ, దానిని అనుసరించమని చాలా స్పష్టంగా చెప్పారు. ఎథిక్స్ పోయాయి. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ పెరిగింది. రాజకీయ నాయకులు మొత్తం శాసించే పరిస్థితికి వచ్చారు. ఆ విధంగా ఓరా కమిటీ రిపోర్టు ఇచ్చారు. దానిలో చాలా డీటెయిల్డ్‌గా ఇచ్చారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కాని, ఆల్ ఇండియాలో ఉండే పొలిటికల్ పార్టీస్ అన్నీ స్టడీ చేసి ఎంత వరకు నేషనల్ డిబేట్ చేసి దేశమంతటా చర్చించి ఎవరెవరు ఏ విధంగా కంట్రోల్ చేయగలిగితే బెటర్‌గా ఉంటుంది తప్ప ఇంకొకటి కాదు. క్రైయిమ్ సిండికేట్సు, మాఫియా గ్రూప్స్ బిల్డప్ కావడం దీనికి కారణం . క్రిమినల్ గ్యాంగ్స్, ఆర్మ్డ్ సేనాస్, డ్రగ్ మాఫియాలు, డ్రగ్ స్మగ్లర్స్ అంతా రాజకీయనాయకులతో ,

బ్యూరోక్రట్స్‌తో సంబంధాలు పెట్టుకోవడం వల్ల దేశంలోనే ఛాలెంజ్‌గా తయారౌతోంది. దీనికి తోడు ఫ్యాక్షన్స్ లీడర్స్‌గా ఉంటూ, ఏ పని చేయకుండా అభివృద్ధి చేయవలసిన పని లేదని, ఆన్సర్‌బుల్ కాదని ఏ రాజకీయ నాయకుడు లేకుండా ఉంటే ఓట్లన్నీ మనకే పడతాయని ఫ్యాక్షనిస్టులు చూస్తున్నారు. వాళ్లు ఈజీగా ఓ ట్లు వేయిం చు కుంటున్నారు. ప్రజల వద్దకు వెళ్లే పని లేదు వారికి. పనులు చేసే పని లేదు. ఓట్లు గుద్దుకోవచ్చు. అవసరమైతే అందరినీ చంపవచ్చు. కాంట్రాక్ట్‌లు తీసుకోవచ్చు. వారు ఈ విధంగా ఆలోచించే పరిస్థితి వచ్చింది. ఒకసారి కాంట్రాక్ట్స్ అన్ని ఆన్‌లైన్‌లో పెట్టినా తిరిగి అక్కడ పని చేయించుకోవాలంటే వారు సమస్యలు సృష్టించే పరిస్థితి వచ్చిందని చెప్పినప్పుడు నేను చాలా బాధ పడ్డాను. దీనిని కంట్రోల్ చేయాలంటే అందరిలో డిటర్మినేషన్ రావాలి. ప్రతిపక్షం ఎప్పుడూ కూడా రూలింగ్ పార్టీని క్రిటిసైజ్ చేయడం . వాళ్లు ఏ మాత్రం ఇది చేయకపోవడం . ధైర్యం ఉంటే ఏమైనా చేయండి. ఏదైనా చేయండి. మా మీ ద కేసులు బుక్ చేయండి. అపోజిషన్‌లో ఉన్నాం కాబట్టి ఎవరూ ఏమి చేయలేరని మాట్లాడడం రాజకీయాలను కలుషితం చేస్తుంది తప్ప ఇంకొకటి కాదు. జపాన్‌లో కూడా ఇటువంటి ఆర్మ్డ్ గ్రూప్స్ ఉన్నాయి. ఇటలీలో చెప్పడానికి వీలు లేకుండా మాఫియా గ్రూపులున్నాయి.పొలిటిషియన్స్ అందరూ క్రిమినల్ యాంటిసిడెంట్సు అనౌన్స్ చేయమని, అసెట్సు, లయబిలిటీస్‌ను,ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్సును నామినేషన్‌లో ఫైల్ చేయమని సుప్రీంకోర్టు మే 2 వతేది 2002న జడ్జిమెంటు ఇచ్చింది. ఇటువంటి పరిస్థితులలో పొలిటికల్ సిస్టమ్‌ను ఎలా రిఫార్మ్ చేస్తామో ఆలోచించ కుండా, దానిని కూడా వ్యతిరేకించే పరిస్థితి వచ్చినప్పుడు ప్రజలలో చులకన అవుతాము. ఇంకా సమస్యలు పెరుగుతాయి. దీనికి కాంగ్రెసు పార్టీ అతీతం కాదు. అందరూ ఆలోచించవలసిన ఆవశ్యకత ఉంది. 1947లో కాంగ్రెసు పార్టీ వచ్చినప్పుడు మహాత్మా గాంధీగారు చాలా స్పష్టంగాచెప్పారు. స్వాతంత్ర్యం వచ్చింది. స్వాతంత్ర్యం కోసం కాంగ్రెసు పార్టీ పోరాడింది. ఈ రోజు ఆ పార్టీ అవసరం లేదు. ఆ పార్టీని రద్దు చేస్తే గౌరవంగా ఉంటుందని మహాత్మాగాంధీగారు ఆనాడే చెప్పారు.

ఉ.11.50

కాని కాంగ్రెస్ పార్టీ స్వార్థం కోసం ఆ రోజు పెద్దలు ఆ పని చేయలేదు. దానివల్లే ఈ సమస్యలు వచ్చాయి. ఎవరైనా సరే హిస్టరీ ఈజ్ హిస్టరీ . హిస్టరీని ఎవరూ మరచిపోలేము . అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి వివిధ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం ఒకసారి చూసినట్లయితే, 1967 వ సం .లో 46 శాతం ఓట్లు వస్తే, 1967 నుండి 1984 వరకు వచ్చేసరికి 42 శాతానికి పడిపోయింది. 1989 ఎన్నికల్లో 39.5 శాతం, 1991 ఎన్నికల్లో 36.5 శాతంకు పడిపోయింది. అదే విధంగా రాజీవ్ గాంధీ చనిపోయినప్పటికీ కూడ ఆ ఎన్నికల్లో 36.5 శాతం ఓట్లే వచ్చాయి. ఇటీవల 1996లో జరిగిన ఎన్నికల్లో 29.7 శాతం, 1999 ఎన్నికల్లో 28.3 శాతానికి ఓట్లు పడిపోతూ వచ్చాయి. ఇక రేపు రాబోయే ఎన్నికల్లో ఎంత పర్సెంటేజ్‌కు పడిపోతుందే మీరే ఆలోచించుకోవాలి. అది 23 అవుతుందా, 20 అవుతుందా మీరే ఆలోచించుకోవలసిన అవసరం ఉందని కూడ మీకు నేను తెలియచేసుకుంటున్నాను.

అదే మాదిరిగా అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీని చూస్తే, నెపోటిజమ్ కాని, కరప్షన్ గాని, క్రిమినలైజేషన్ కాని ఇవన్నీ కూడ బాగాపెరిగిపోయాయి. వాటన్నింటి గురించి హరిబాబుగారు చాల డిటేల్డ్‌గా చెప్పారు. అందులో వాస్తవం ఉంది. వాస్తవం లేకపోతే, ఈ ఓట్ల శాతం ఇలా తగ్గిపోయే అవకాశమే లేదు. రాజీవ్‌గాంధీగారు 1985లోనే చెప్పారు. కాంగ్రెస్ పార్టీ యొక్క సెంటినరీ సెలబ్రేషన్స్ ముంబాయిలో జరుగుతున్నప్పుడు చెప్పారు ....ఇంగ్లీష్.. పార్టీ హౌజ్ .... అని మాట్లాడారు. ఆ వర్డ్ విన్న తరువాత మీరందరూ ఆలోచించుకోవలసి ఉంది. ఆ రోజున ఆయన ఎమోషనల్‌గా రాజకీయాల్లోకి వచ్చాడు. 1985లోనే ఆయన మిమ్మల్ని చూసి మాట్లాడారంటే, దానిని బట్టే ఆలోచించుకోవాలి. ....

(శ్రీ వనమా వేంకటేశ్వరరావు నుండి అంతరాయం )

అప్పుడు నేను మీ పార్టీలో లేను కాబట్టి మీకు ఇబ్బంది లేదు. అదే మాదరిగా అధ్యక్షా, ఈ రోజు ఇంకొక ప్రక్క చూస్తే, మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం డిఫరెంట్‌గా లేదు. 1989-94 సంవత్సరాల మధ్య అధికారం ఇస్తే, ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. ఏ విధంగా చేశారో మీరు ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఎన్ని స్కాండల్స్ రావాలో అన్ని స్కాండల్స్ , అన్ని సమస్యలు వచ్చాయి. ఆ విధంగా దేశంలో , రాష్ట్రంలో మీరు అప్రతిష్టపాలయ్యారు. అయితే 1995 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బ్రహ్మాండమైన మెజార్టీతో మళ్లీ ఒకసారి అధికారంలోకి వచ్చింది. ఇప్పటికీ మీ ప్రవర్తన మారినట్లుగా కనపడటం లేదు. ఆల్ ఇండియా లెవల్‌లో చాల ఇష్యూల గురించి చెప్పారు. నేను వాటి జోలికి పోదలచుకోలేదు. ఎన్ని స్కాండల్స్ వచ్చాయో అన్ని స్కాండల్స్ వచ్చాయి. గత చరిత్రను మరచిపోయి, ప్రతిరోజు మా మీద బురద చల్లే కార్యక్రమం చేస్తూ ఉంటే, ప్రజలు ఎప్పుడూ కూడ మిమ్మల్ని అప్రియేషేట్ చేయరు. నేను అనుకున్నాను మీరు మారతారని. కాని మీరు మారే పరిస్థితి కనపడటం లేదు. మారకుండా ప్రతి రోజూ మీ మీద బురద చల్లుతాం, మీరు కడుక్కోండి, మేము మాత్రం మా ఇష్ట ప్రకారం చేస్తామంటున్నారు. అందుకే ఏ ఎన్నికలు నిర్వహించినా, తెలుగుదేశం పార్టీయే గెలుస్తూ వస్తున్నది. రేపు రాబోయే ఎన్నికల్లో కూడ మళ్లీ తెలుగుదేశం పార్టీ గెలిచి తీరుతుంది . మేము ఒకటి, రెండు తప్పులు చేసి ఉండవచ్చు. అయితే ఆ తప్పులను కరెక్టు చేసుకోవడానికి చిత్తశుద్ధితో ముందుకు పోతున్నాం . అయితే మీరు మాత్రం తప్పులు చేస్తూ, వాటిని ఓన్ చేసుకొంటూ పోతున్నారు. మీరు ఆత్మవిమర్శ చేసుకోండి. ఆత్మసాకిగా మాట్లాడండి. ఇటీవల జరిగిన సంఘటనల్లో మీ పార్టీ ఏ విధంగా బిహేవ్ చేసింది, మా పార్టీ ఏ విధంగా బిహేవ్ చేసిందో అందరికీ తెలుసు. నేనేమి మిమ్మల్ని ప్రొవోక్ చేయడం లేదు. పేపర్లో వచ్చింది. మీరు ఇక్కడ ఉన్నారు. మీ సిఎల్పి, పిసిసి ఏ విధంగా ప్రవర్తిస్తున్నది, దానికి కాంట్రరీగా తెలుగుదేశం పార్టీ ఏ విధంగా ప్రవర్తిస్తున్నది మీరు ఒకసారి కంపేర్ చేసుకోవలసిందిగా కోరుకుంటున్నాను. అపోజిషన్‌లోకి వస్తే, కొంత మారుతారనుకున్నాను. కాని మీరు మారే పరిస్థితి కనపడటం లేదు. అందుకనే ఈ పరిస్థితులు వస్తున్నాయని కూడ మీకు నేను మనవి చేసుకుంటున్నాను.

తెలుగుదేశం పార్టీని కనుక మీరు చూస్తే, నేను ఈ రోజు చెప్పడం లేదు, మహాత్మా గాంధీ ఒక మాట అన్నారు. ఇంగ్లీష్ .....ఆల్ క్రైమ్ ఈజ్ ...... ఆ రోజే మహాత్మా గాంధీ చాల క్లియర్‌గా చెప్పడం జరిగింది. మీ కోసం చెప్పడం లేదు ఈ హౌజ్ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియచేస్తున్నాను. అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ వాల్యూస్‌తో పోతున్నది. ఎథిక్స్‌తో ముందుకు పోతున్నది. దీంట్లో ఏ మాత్రం కాంప్రమైజ్ అయ్యే ప్రశ్నే లేదని మీకు తెలియచేసుకొంటున్నాను.....

(కాంగ్రెస్ పార్టీ గౌ.సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, నేను ఎన్నికల్లో ఒకే మాట చెప్పాను. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ముందుకు పోతున్నామని చెప్పాను. మా మేయిన్ ఎజెండా అభివృద్ధి . ఆ విధంగా ఓట్లు వేయమని మాత్రమే ప్రజల్ని కోరాం . అందుకే రెండవ ఎన్నికల్లో కూడ మా పార్టీకి ఓట్లు వేశారు. అప్పటి నుండి నేను రాజకీయాలు మాట్లాడటం లేదు. అభివృద్ధి కార్యక్రమాలపైనే మేము కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాం . ఎన్నికల్లో తప్ప, మిగిలిన సమయంలో అభివద్ధి కార్యక్రమాల పట్లే కాన్‌సన్‌ట్రేట్ చేస్తూ, ఏ విధంగా పేదరికాన్ని నిర్మూలించాలి, ఏ విధంగా ప్రజలకు బెటర్ లీవింగ్ స్టాండర్డ్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే ఈ రోజున ముందుకుపోతున్నాం, దాని ఫలితాలు కూడ ఈ రోజు వస్తున్నాయని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను.

అదే మాదిరిగా అధ్యక్షా, మన రాష్ట్రం గురించి ఆలోచిస్తే, కొన్ని సమస్యలున్నాయి. ఒక ప్రక్క సివియర్ డ్రాట్ ఉంది. గత నలభై సంవత్సరాల్లో ఇరవై సంవత్సరాల పాటు కరవు రావడం, పైగా గత అయిదేళ్లలో మూడేళ్లు క్రానిక్‌గా డ్రాట్ వస్తూ ఉంది. అదే విధంగా సైక్లోన్స్ వస్తున్నాయి, మరో ప్రక్క లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి, ఫైనాన్షియల్ సమస్యలు వచ్చాయి. అవన్నీ ఉన్నప్పటికీ, మనం ముందుకు పోగలిగామంటే, దానికి గల కారణం ఏమిటో మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఆల్

ఇండియా లెవల్‌లో అన్ని రాష్ట్రాల కంటే మెరుగైన రాష్ట్రంగా 1991-2001 అంటే ఈ పది సంవత్సరాల సెన్సెస్ డెకేడ్‌లో మన రాష్ట్రమే ది ఫాస్టెస్ట్ మూవర్‌గా పేరు పొందింది. మన రాష్ట్రాన్ని ఆ విధంగా ఐడెంటిఫై చేశారంటే, అది మనకు గర్వ కారణం కాదా?

ఈ రోజు అధ్యక్షా, వెస్ట్ బెంగాల్ ఉంది. ఇక్కడ నోముల నరసింహయ్యగారు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. వెస్ట్ బెంగాల్‌లో బ్రహ్మాండమైన నీటి వనరులున్నాయి. 64 శాతం ఇరిగేషన్ ఉంది. అదే మాదిరిగా రెండు పంటలు వస్తున్నాయి. మంచి రిచ్ సాయిల్స్ ఉన్నాయి. ఒకప్పుడు అయితే రిచెస్ట్ స్టేట్ ఏదైనా ఉంది అంటే అది వెస్ట్ బెంగాల్ రాష్ట్రమే. ఇంటలెక్చువల్స్ ఎక్కడైనా ఉన్నారంటే అది వెస్ట్ బెంగాల్ రాష్ట్రమే. సుభాష్ చంద్రబోస్, రవీంద్రనాథ్ ఠాగూర్, బంకించంద్ర చటర్జీ, స్వామి వివేకానంద, రీసెంట్‌గా అమర్త్యసేన్ లాంటి వారు వెస్ట్ బెంగాల్ నుండి వచ్చారు. ఆ రోజున ఒక స్లోగన్ ఉండేది. " What West Bengal thinks today, India follows tomorrow. " అది ఈ రోజు పోయింది. But, now the State has got in a wrong place. మీ 25 సంవత్సరాల పరిపాలన తరువాత ..... now, people are thinking that West Bengal is so caught up in yesterday that it is unable to follow as to what India even thinks today.

(శ్రీ నోముల నరసింహయ్య నుండి అంతరాయం )

మీరు ఏ విధంగా తయారయ్యారంటే, దేశమంతా ఈ రోజు గురించి ఆలోచిస్తూ ఉంటే, కనీసం మీరు రేపటి గురించి కూడ ఆలోచించే పరిస్థితి లేదు. మీరు టోటల్‌గా మిస్ అయిపోయారు. వెస్ట్ బెంగాల్‌లో ఉన్నన్ని వనరులు మన రాష్ట్రానికి కనుక ఉంటే, స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇరవై సంవత్సరాలు అవసరం లేదు, పది సంవత్సరాల్లోనే సాధ్యమవుతుందని కూడ మీకు తెలియచేసుకుంటున్నాను......

(తెలుగుదేశం పార్టీ గౌ.సభ్యుల నుండి హర్షధ్వనాలు )

మీరు ఆ విధంగా చేశారు ఆ రాష్ట్రాన్ని .

అదే మాదరిగా అధ్యక్షా, ఈ రోజు ఇంకొక ప్రక్క చూస్తే, క్రిమినలైజేషన్ కాని, కరప్షన్ గాని ఈ రెండూ కూడ, two sides of the same coin. దీనిని కూడ మనం ఆలోచించుకోవలిసన అవసరం ఉంది. ఆ విధంగా ఈ కరప్షన్‌ను ఎక్కడికక్కడ కంట్రోల్ చేయాలంటే ఒక good governance ఎంతో అవసరం . నేను అందుకనే చాల స్పష్టంగా పదే పదే చెప్పాను. స్మార్ట్ గవర్నమెంట్ గురించి పదే పదే చెపుతున్నాను. దాని మీద నేను ఒక పుస్తకం కూడా వ్రాశాను. ప్రతి చోట చెపుతున్నాను. రాజకీయ పక్షాలు ఏవీ good governance గురించి గతంలో మాట్లాడలేదు. మొట్టమొదటిసారిగా తెలుగుదేశం పార్టీయే good governance గురించి మాట్లాడటం జరిగింది. ఈ రోజున మిగతా పార్టీలు కాన్‌క్లేవ్స్ పెట్టుకుని good governance గురించి మాట్లడటం మొదలుపెట్టాయి. ఇటీవల శ్రీనగర్‌లో ఇంటర్ స్టేట్ కౌన్సిల్ మీటింగ్ జరిగితే, మొట్టమొదటిసారిగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ దేశం బాగుపడాలంటే, governance బాగుండాలి అని చెప్పి, అందరూ మొదటిసారిగా good governance మీద కాన్‌సన్‌ట్రేట్ చేయడం జరిగింది. దీనికి నాంది తెలుగుదేశం పార్టీ పలకడం ఎంతో గర్వకారణంగా ఉంది. ఆ విధంగా మీరు చూసినపుడు మనమందరం కూడ ఆలోచించుకోవాలి. రీథికింగ్ చేసుకోవాలి. అప్రోచ్‌లోనే ప్రాబ్లమ్స్ ఉన్నాయి. అవన్నీ ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజున ప్రతిపక్షం అంటే అధికార పార్టీ మీద బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారు. ఇక్కడ మేము రిఫామ్స్ పెడితే, దానిని కాంగ్రెస్ పార్టీ అపోజ్ చేస్తుంది. ఇక్కడనే కాదు, ఏ రాష్ట్రంలో అయినా సరే ప్రతిపక్షం అంటే అపోజ్ చేయడమే అలవాటుగా మారింది. కర్ణా టక రాష్ట్రంలో వారి సి.ఎం. రిఫామ్స్ తీసుకొని వస్తే, అక్కడి ప్రతిపక్షం బిజెపి, జె.డి.లు అపోజ్ చేస్తాయి. గుజరాత్‌లో మెడీ రిఫామ్స్ తీసుకొని వస్తే, అక్కడి ప్రతిపక్షం కాంగ్రెస్ అపోజ్ చేస్తుంది.

అదే మాదిరిగా వెస్ట్ బెంగాల్‌లో అయితే రిఫామ్స్ తీసుకొని వచ్చే పరిస్థితే లేదు. మిమ్మల్నే రిఫామ్ చేసే పరిస్థితి వస్తున్నది. కాబట్టి మీకు ఆ బాధ లేదు. నేను అడుగుతున్నాను అపోజిషన్ పార్టీ అంటే, అధికార పార్టీ ఏ మంచి పని చేసినా దానిని అపోజ్ చేయడమే రూలా? మనమందరం కూడ ప్రజల క్షేమం కోసం ఆలోచించుకోవాలి. ఏ ప్రాసెస్‌లో పోతే ప్రజలు బాగుపడతారు, పేదరికం పోతుంది, ప్రజలకు ఏ విధంగా బెటర్ లీవింగ్ స్టాండర్డ్స్ వస్తాయో మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

మ. 12.00

అధ్యక్షా, ఈ రోజుగవర్నమెంట్‌లో బ్యూరోక్రసీలో కాని పొలిటికల్ సిస్టమ్‌లో కాని మేము ప్రాసెస్‌కు ఎంతైతే ప్రాముఖ్యత ఇస్తున్నామో, ఫలితాలకు అంత ప్రాముఖ్యత ఇవ్వడం లేదు. అది వాస్తవమే. నేను మాట్లాడుతున్నప్పుడు సివిల్ సర్వీస్ రిఫార్మ్స్ కావాలని అన్నాను. సివిల్ సర్వీస్ రిఫార్మ్స్ ఏమిటంటే, ఎన్ని కాంప్లికేషన్స్ ఉన్నాయి, ఒక వ్యక్తి పైన చర్య తీసుకోవాలంటే ఎంత కంబర్సన్ ప్రొసీజర్ అంటే మాకు అయిదేళ్లు కూడా చాలడం లేదు, తరువాత అతను రైట్ రాయల్‌గా సి.ఆర్ రాసుకొని మళ్లీ వచ్చే పరిస్థితి ఉంది. దీనిని మనం సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. అమెరికాలో నేను ఇదే ప్రాజెక్ట్ చెసింది. అమెరికాలో స్పాయిల్డ్ సిస్టమ్ ఉంది. ఇంప్రూవ్‌మెంట్ పొజిషన్‌లో కాంట్రాక్ట్ తీసుకొని ఆ విధంగా అడ్మినిస్ట్రేషన్ చేసే పరిస్థితి అక్కడ ఉంది. ఈరోజు ఇండియాను ఆలోచించుకోవలసిన పరిస్థితి ఉంది. స్వాతంత్ర్యం వచ్చి 57 సంవత్సరాలు పూర్తి చేశాము, 57 సంవత్సరాల తరువాత లిట్రసీ, పేదరికం ఉన్నాయి, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు లేవు, ఎన్నో సమస్యలు ఉన్నాయి, త్రాగడానికి మంచినీరు లేదు. మనం కూడా మెట్యూర్డ్ డెమాక్రసీ కాదా అని అడుగుతున్నాను. మనం ఒక మెట్యూర్డ్ డెమాక్రసీగా ఉన్నాము, దీనికి ఇవన్నీ వస్తే తప్ప ఇది సాధ్యం కాదని తెలియజేసుకుంటున్నాను. అందుకని ఇదే కాకుండా ఎలక్ట్రాల్ రిఫార్మ్స్ కూడా రావలసిన అవసరం ఉంది. ఎలక్ట్రికల్ రిఫార్మ్స్‌లో చాలా వరకు కొంత మందైతే ఓట్లు కొంటున్నారు, అదే విధంగా పేద వాళ్లకు ఓట్లు రానివ్వకుండా చేస్తున్నారు. థ్రెటనింగ్ చేస్తున్నారు, రిగ్గింగ్ చేస్తున్నారు, ఏజెంట్‌ని కూడా పెట్టుకోనివ్వకుండా చేస్తున్నారు. ఆ విధంగా క్యాప్చర్ చేస్తున్నారు, బ్యాలెట్ బాక్సులు పట్టుకొని వెళ్తున్నారు, ఇవన్ని క్రిమినలైజేషన్ ఆఫ్ పొలిటిక్స్ కాదా అని నేను అడుగుతున్నాను. ఎలక్షన్ ప్రాసెస్ కూడా ఫాల్స్ అయినప్పుడు వారు ఎన్ని మాట్లాడినా ఫలితాలు ఉండవు. కంప్లీట్‌గా ఎలక్షన్ ప్రాసెస్‌ను కూడా మార్చవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఎలక్ట్రికల్ రిఫార్మ్స్ కూడా ఈ దేశానికి అవసరమని తెలియజేస్తున్నాను. అందుకని దీనిని కూడా సీరియస్‌గా డిస్కస్ చెయాలి. స్టేట్ ఎలక్షన్ ఫండింగ్ ఉంది అవసరమైతే ప్రభుత్వాలు ఇవ్వడం, ఎన్నికలలో ఖర్చులు ఎట్లా తగ్గించాలి, ఏ విధంగా తగ్గిస్తే మంచి పరిపాలన వస్తుంది? ఈ రోజు చాలా మంది ఎన్నికలలో డబ్బులు ఖర్చుపెట్టడం, ఎన్నికలు అయిన తరువాత విగరస్‌గా, అగ్రసీవ్‌గా అవసరమైతే ఇంక ఎక్కువ సంపాదించుకొని రాబోయే రోజులలో కావాలనే ఆలోచన వచ్చిన ఏ విధంగా మంచి పరిపాలన ఇస్తామో మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. బేసిక్‌గా ఏవైతే ఉన్నాయో, అవి కూడా మార్పులు తెస్తే తప్ప ఇది సాధ్యం కాదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అదే మాదిరిగా మనం మూడు విషయాలు ఆలోచించాలి. లెజిస్లేచర్ కాని ఎగ్జిక్యూటివ్ కాని, జుడీషియల్ కాని ఈ మూడు కూడా మనం ప్రాసెస్‌కి ఇంపార్టెన్స్ ఇవ్వడం కాదు ఎండ్ రిజల్ట్స్ రావలసిన అవసరం ఉంది. పల్కీ వాలా అన్న మాట ఏమిటంటే, that the progress if the civil suit in one court of law, what the closest thing could expertise its eternity that is the thinking అన్నప్పుడు ఎన్ని వేల లక్షల కేసులు పెండెంగ్ ఉంటే ఏ కేస్ కూడా రానప్పుడు ఏ విధంగా ఉంటాయో మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. అదే మాదిరిగా కొన్ని కొన్ని చట్టాల లొసుగుల వల్ల ట్రాన్స్‌ఫర్ చేస్తే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చే పరిస్థితి ఉంది. అది కూడా మనం ఆలోచించాలి. ఈరోజు మనందరం ఆలోచించుకోవలసింది, మనమంతా మారాలి. ప్రపంచమంతా మారుతుంది, ఫాస్ట్‌గా ప్రోగ్రెస్ వస్తుంది, ప్రోగ్రెస్ వచ్చినా మనం కూడా మారగల్గితే మనం కూడా మార్పుకు నాంది పలికితే బాగుంటుంది. అందరూ అంటున్నారు నేను మాత్రం మారను, ప్రపంచాన్ని మారుస్తున్నానని, అది కరెక్ట్ కాదు. ముందు మీరు మారడం, ప్రపంచంలో ఏమి జరిగినా అవగాహన చేసుకోవడం

అలాంటి పాలసీని రాజకీయ నాయకులు కన్సీవ్ చెయాలి, పాలసీ మేకర్స్ చేయాలి. అవన్నీ కూడా ఇంప్లిమెంటేషన్ చేయాలి. ఇవన్నీ కూడా ఫెరిఫెరల్ చేయడం కాదు. మొత్తం కూడా ప్రపంచం అంతా లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్ , గ్లోబలైజేషన్ అదే విధంగా చాలా విషయాలలో మనం ముందుకు పోతున్నాము. అందుకని ఈరోజు ....................

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, వారు వినకపోతే నేనేమి చెప్పాలి. ఇవన్నీ కూడా క్రిమినలైజేషన్‌లో భాగమే. స్వార్థం కోసం క్రిమినలైజేషన్ పెట్టుకొని ఏ సిస్టమ్ కూడా ప్రాపర్‌గా పని చేయనివ్వకుండా చేస్తున్నారు.

అధ్యక్షా, నేను ఒక్క వర్డ్ కూడా బయట నుండి వాడలేదు, క్రిమినలైజేషన్ భాగంగానే మాట్లాడుతున్నాను. ఇవన్నీ మనం మార్చుకోవలసిన అవసరం ఉంది. పదే పదే నాగురించి ఆరోపణలు చేస్తున్నారు. ఎనిమిది సంవత్సరాల నుండి మీరు చూస్తున్నారు, రాష్ట్ర ప్రజానీకం చూస్తున్నారు, నేను ముఖ్యమంత్రి అయినప్పుడు మీరు ఒకసారి ఆలోచిస్తే ఎనిమిది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని బ్రహ్మానంద రెడ్డి గారు, ఎన్.టి.రామారావు గారు ఎక్కువ సమయం పరిపాలించే అవకాశం వచ్చింది. దాని తరువాత అందరి కంటే ఎక్కువ సమయం ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అవకాశం నాకు వచ్చింది. దీనికి నేను ఎప్పుడూ, రాష్ట్రప్రజలకు రుణపడి ఉంటాను. వారు నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుతాను. కాంగ్రెస్ వారు నన్ను ఎన్ని మాట్లాడినా, ఎన్ని సార్లు హేళన చేసినా, ఎన్నో పదాలు నన్ను బాధ పెట్టేలాగా మాట్లాడారో నేను చెప్పనక్కరలేదు. ఎన్నికలు అయిన తరువాత ఒకసారి మీరు చూసినట్లయితే నేను ఎక్కడా కూడా డిన్నర్లు చెయలేదు. ప్రొటోకాల్ డిన్నర్ ప్రైమ్ మినిస్టర్, ప్రెసిడెంట్, ఫారిన్ డిగ్నిటరీస్ వచ్చినప్పుడు తప్ప 8 సంవత్సరాల నుండి మా మంత్రులు కాని మేము కాని ఎక్కడైనా డిన్నర్ పెట్టుకోవడం ఇంతవరకు ఎప్పుడూ లేదు. ఆ విధమైన పద్ధతి పెట్టుకున్నాను. రెండవది, సన్మానాలు, ఇవన్నీ కరెక్ట్ కాదు. అవకాశవాదులు వస్తారు సన్మానాలు చేస్తారు, లేనిపోని సమస్యలు సృష్టిస్తారు, సన్మానాలకు దూరంగా ఉండడం, గార్లెండ్ కూడా పోకుండా ఉండడం, తులభారం, ఫ్యామిలీ మెంబర్స్‌ని తీసుకొని వెళ్లడం అన్నింటికీ దూరంగా ఉండడం, ఎలక్షన్స్ అప్పుడు తప్ప బ్యానర్స్ కూడా కట్టడం నాకు ఇష్టం లేదు. నేను ఎక్కడికైనా టూర్‌కి వెళితే నా భోజనం నేను తీసుకు వెళ్తాను. హెలికాప్టర్‌లో భోజనం చెస్తాను, ప్రెస్ వాళ్లకు కూడా అక్కడిక్కడ ఫుడ్ ప్యాకెట్స్ ఇస్తాను. కాంగ్రెస్ పార్టీ అయితే జిల్లాలకు మంత్రులు వెళ్తున్నారంటే ఆ జిల్లా అడ్మినిస్ట్రేషన్ భయపడి పోయే పరిస్థితి ఉంది. ఎంత డబ్బు వసూలు చేయాలి, ఎక్కడ వసూలు చేయాలి, ఏ టైప్ ఆఫ్ ఫుడ్ పెట్టాలి, ఎన్ని డిషెస్ పెట్టాలి, ఏ విధంగా పెట్టాలని భయపడి పోయే పరిస్థితి ఉంది. నేను ఒకటే ఆలోచించాను, నేను ఒక ఎగ్జెంప్లరీ లైఫ్ లీడ్ చేశాను. మిగతా వాళ్లు లీడ్ చేయలేదనే ఉద్దేశ్యంతో నేను చేశాను. రెండవ విషయం ఏమిటంటే, నేను ఒక ఆశయంతో వెళ్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారుచేయాలని, విజన్ 2020 టార్గెట్‌గా తీసుకొని, జన్మభూమి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని నేను కోరుతున్నాను. మీకు కూడా తెలుసు, రాష్ట్ర ప్రజానీకానికి కూడా తెలుసు, నేను మా బంధువులను వదిలి పెట్టాను, మా తమ్ముడిని వదిలి పెట్టాను. రిలేటీవ్స్, ఫ్రెండ్స్ అందరినీ వదిలి పెట్టాను, దీనికి కారణం పనిచేసేటప్పుడు ఎవరి వల్ల కూడా ఇబ్బంది కలగకూడదని. అపోజిషన్ లీడర్ గారు డెఫర్ అవుతారు ఎందుకంటే ఆయన కుటుంబసభ్యులు పులివెందుల, కడప జిల్లాలలో ఉన్నారు. అది ప్రజాస్వామ్య విలువలు, నేను చేసేది మాత్రం వారి దృష్టిలో అప్రజాస్వామ్యం . మన వల్ల, మన కుటుంబసభ్యుల వల్ల ఈ రాష్ట్రానికి చెడ్డ పేరు రాకూడదని నేను ఎగ్జెంప్లరీ ఉంటాను. క్రమశిక్షణ కాని బాధ్యత కాని ఏవైతే ఉన్నాయో అవన్నీ ఆచరించి మిగిలిన వాళ్లను కూడా దారిలో పెట్టాలని ముందుకు వెళ్తున్నాను. ఈరోజు దేశంలో దిగ్విజయ్ సింగ్ తరువాత ఎక్కువ సమయం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండే అవకాశం నాకు దక్కింది. వెనుకబడిన వర్గాలకు, బడుగు బలహీన వర్గాలకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా న్యాయం చెయాలని నేను ఎన్నోసార్లు చెప్పాను. కాంగ్రెస్ పార్టీలో డబ్బులు ఎవరి దగ్గరైతే ఎక్కువ ఉంటాయో, ముఠాలు, మాఫియా గ్యాంగ్స్ నడుపుతున్నారో అలాంటి వారికి అధికారం ఇచ్చారు. ఈ రోజు ఆ పరిస్థితి లేదు. ఈరోజు నాకు ఎంతో ఆనందంగా ఉంది, డెమాక్రసీకి నిజమైన నిర్వచనం చూస్తే, సరైన కుటుంబలో పుట్టి ముఖ్యమంత్రిగా ఇంత కాలం పనిచేసే అవకాశం నాకు దక్కింది. నేను ఎంత ఆనందపడ్డానంటే మొన్న శ్రీహరి గారు ప్రెస్

ఇంటర్వ్యూలో చెప్పారు, నాకు చదువుకోడానికి డబ్బులు లేకపోతే, కూలి పని చేసి, మేస్త్రీ పని చేసి ఆ డబ్బు తీసుకెళ్లి పి.యు.సి చదువుకొని తరువాత ఇంజనీరింగ్ సీట్ వచ్చినా డబ్బులు లేక సబ్జెక్ట్ మార్చుకొని తక్కువ డబ్బుతో చదువుకొని నేను మంత్రిని అయ్యానని ఆనందపడుతున్నాడంటే తెలుగుదేశం పార్టీకి గర్వకారణం.
మ. 12.10

అది తెలుగుదేశం పార్టీకి గర్వకారణం. అది మేము ఇచ్చిన సామాజిక న్యాయం. ఎన్నో సార్లు అపోజిషన్ లీడర్ నా గురించి మాట్లాడారు. నన్ను కించపరచే విధంగా మాట్లాడారు కానీ నేను రియాక్ట్ కాలేదు. నేను గర్వపడుతున్నాను. నేను ఆర్డినరీ కుటుంబంలో పుట్టాను. కష్టపడ్డాను. ఒకటి హామీ ఇస్తున్నాను. తెలుగు దేశం పార్టీ వల్ల ఆంధ్రప్రదేశ్‌కి ప్రపంచం మొత్తంలో గుర్తింపు వచ్చే విధంగా ఈ రోజు మేము చెయ్యగలుగుతున్నాము. దీనికి మేము సంతోషపడుతున్నామని తెలియచేసుకుంటున్నాను. అన్ని సంవత్సరాలు కాంగ్రెస్ వారు పరిపాలించారు. వారెన్ని సంవత్సరాలు పరిపాలించినా తెలుగు వారు ఉన్నారని చెప్పలేని పరిస్థితి నుంచి, మొదటిసారిగా తెలుగు వారి ఉనికిని ప్రపంచం మొత్తం మీద చెప్పింది మా నాయకుడు ఎన్.టి. రామారావుగారు. ఈ రోజున నేను అందరి కంటే ఎక్కువగా ప్రపంచంలో తెలుగు వారు తెలివి గల వారు అని ప్రపంచం మొత్తం చెప్పాలనే స్ఫూర్తితో ముందుకు పోతున్నాను.

( కాంగ్రెస్ మరియు తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఈ రోజు చూస్తే, నేను క్యారెక్టర్ మెయిన్‌టెయిన్ చేస్తాను. సురేష్ రెడ్డిగారు హేళనగా అన్నారు. '' మీ మిసెస్ రాజకీయాలలోకి రావాలి'' అని మాట్లాడతారు. '' మీరు రాజీనామా చెయ్యండి, ఆవిడను పెడదాము, ఆవిడ చాలా బాగా చేస్తుంది, మేము కూడా ఒప్పుకుంటాము'' అన్నారు. చాలా బాధాకరం. ఇది సంస్కృతా? నా మిసెస్ ప్రొటొకాల్ డిన్నర్స్ వంటి వాటికి, ఎయిర్ పోర్ట్‌కు తప్పదు అంటే తప్ప రాదు. ఫంక్షన్స్‌కు రాదు. ఆవిడ కష్టపడి ఆవిడ పనేదో చేసుకోవడం తప్ప రెండో దానికి రాదు. అటువంటి వారిని, ఫ్యామిలీ మెంబర్స్‌ని కూడా లాగడం సబబా? ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ రోజున కాంగ్రెస్ పార్టీని చూస్తే, ఇళ్లలో ఉండే వారిని బయటకు తెస్తారు. వారికి అలవాటు. వారు రాజకీయాలలో ఉంటే, వారి కుటుంబ సభ్యులు మొత్తం రాజకీయాలలోకి వస్తారు. మా పార్టీ వారికి ఒకటే చెబుతాను. ఫ్యామిలీ మెంబర్స్‌తో జాగ్రత్త అని చెబుతాను. ఎక్కడ తప్పు జరిగినా ఆ చెడ్డ పేరు పార్టీకి వస్తుంది. క్రమశిక్షణతో ఉండాలి, ఎగ్జెంప్లరీ లైఫ్ లీడ్ చేద్దాము అంటాను. మనం ఎగ్జాంపుల్‌గా ఉండాలి. తప్పు జరిగితే ఎక్కడికక్కడ హ్యాండిల్ చేద్దాము అంటాను. నా వల్ల రాష్ట్రం బాగా ఉండాలి. నా వల్ల రాష్ట్రానికి భారం కానీ నష్టం కానీ కలిగే పరిస్థితి వస్తే ఒక్క నిమిషం కూడా ఈ ముఖ్యమంత్రి పదవిలో ఉండను. నాకు కోరికలు లేవు. బలహీనతలు లేవు. నేను తినేది మార్నింగ్ రెండు ఇడ్లీలు, చాలా సింపుల్ డైట్. వెజిటేరియన్‌ను. మధ్యాహ్నం మూడు పుల్కాలు. రాత్రి ఫ్రూట్స్. 8 సంవత్సరాలలో నాకంటూ ఒక్క పైసా కూడా ఖర్చు చేసుకోలేదు. వేసుకున్న బట్టలు, తినే తిండి తప్ప ఏం లేదు. అటువంటప్పుడు డబ్బు మీద నాకు వ్యామోహం ఎందుకు? కొందరికి వ్యామోహం. డబ్బు అవసరం. రాజకీయాలు చేయాలి. డబ్బు సంపాదించాలి. కానీ నాకు ఆ అవసరం లేదు. పార్టీలో కూడా పార్టీ కార్యకర్తలు ఇచ్చిన మెంబర్‌షిప్ డబ్బు రు. 7 కోట్ల 50 లక్షలు ఉంది.. దాంతోనే పార్టీని రన్ చేస్తున్నాము. కాంగ్రెస్ వారి మాదిరిగా వేరే వారి వద్ద తీసుకునే అవసరం ఈ పార్టీకి లేదు. నేను విదేశాలకు పోయినప్పుడు కూడా పాకెట్ మనీ వచ్చినా, దానిని తిరిగి రిటర్న్ చేస్తాను తప్ప నేను షాపింగ్‌కు కూడా తిరగను. నాకు కుటుంబాన్ని చూసే అవసరం లేదు. నా మిసెస్ బ్రతకగలదు. మా అబ్బాయి బ్రతకగలడు. వారికి చెప్పాను. నాకు చెడ్డ పేరు తెచ్చే పని చెయ్యవద్దని అన్నాను. నేను మీకు ఇవ్వగలిగేది మంచి పేరు తప్ప మరొకటి కాదు అని కూడా వారికి చెప్పాను.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి '' ఓహో'' అనే కేకలు)

ఓహో, ఆహా అంటూ ఏదయినా మాట్లాడవచ్చు. గాంధీజీ ఆ నాడే చెప్పారు. మన జీవితాలు సంకేతం కావాలి అన్నారు. 8 సంవత్సరాలుగా చూస్తే నా మీద ఎటువంటి ఆరోపణలు చెయ్యలేక, బురద జల్లే కార్యక్రమాలు పెట్టుకున్నారు తప్ప మరొకటి కాదు. ఆ రోజున వేణుగోపాలాచారిలెటర్ తెచ్చి, కావాలని ఫోర్జరీ లెటర్ తెచ్చి, ఇదే అసెంబ్లీలో నా మీద బురద జల్లారు. కానీ నిరూపణ చెయ్యలేకపోయారు. నిన్న కూడా ప్లకార్డ్స్ పట్టుకొచ్చారు. వారే కౌంటర్ చేశారు. కౌంటర్ చేస్తే, చాలా స్పష్టంగా చెబితే ఏ మాత్రం ఆలోచన లేకుండా ఫోర్జరీ డాక్యుమెంట్ అని వారు చెప్పినా, కాంగ్రెస్ వారు నా మీద బురద జల్లాలని చూస్తున్నారు. బురద నాకు అంటుకునే పరిస్థితే లేదు. నేను హామీ ఇస్తున్నాను. నాకు ఎటువంటి బలహీనతలు లేవు. కోరికలు లేవు. సురేష్ రెడ్డిగారు మొన్న అన్నారు. ఆల్ ఇండియా లెవెల్‌లో ప్రధాన మంత్రి అయ్యే అవకాశం వస్తే వద్దన్నారన్నారు. దాని కంటే ఇక్కడే మెరుగుగా ఉందనీ మజాగా ఉందనీ అన్నారు. మజా ఉందనే మాట వాడారు. తప్పకుండా నేను గర్వ పడుతున్నాను. రాజకీయ నాయకులు ఎప్పుడు కూడా ఇంకా ఇంకా పదవులు రావాలని ఆశిస్తారు. ప్రతి రాజకీయ పార్టీ సభ్యుడూ ఎం.ఎల్.ఏ కావాలని, తరువాత మంత్రి కావాలనీ, సి.ఎం కావాలనీ, పి.ఎం కావాలనీ కోరుకుంటారు. నాకు వచ్చిన అవకాశాన్ని నేను వదులుకున్నాను. ఎందుకంటే, ఈ రోజు యూరోపియన్ కంట్రీలో ఒక దేశమంత మన రాష్ట్రం ఉంటుంది. ఈ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తయారు చెయ్యగలిగితే, అది భారత దేశానికే ఆదర్శం అవుతుందనే ఏకైక ధ్యేయంతో ముందుకు పోతున్నాము. కాంగ్రెస్ పార్టీ వారు కూడా ఉండాలని నన్ను ఫోర్స్ చేశారు. సీతారాం కేసరిగారు, దేవగౌడ గారి కంటే ముందు గుజ్రాల్ గారు ఉన్నప్పుడు రెండు సార్లు, జ్యోతిబసు గారు కూడా అన్నారు. నేను ఒకటే చెప్పాను. నేను అందరితో కలసి పని చేస్తాను అన్నాను. పత్రికలలో ఆ రోజే వచ్చింది. ఇప్పుడూ చెబుతున్నాను. ఈ రాష్ట్ర ప్రజలకు సేవ చేసి, నన్ను నమ్ముకున్న ప్రజలకు అన్ని విధాలుగా సేవలు చేసి, ఒక ఆదర్శమైన రాష్ట్రంగా చేస్తాను తప్ప, ఏ కోశానా నాకు ప్రధాన మంత్రి కావాలని, మరొకటి కావాలని లేదని తెలియచేస్తున్నాను. వారు చేసే ఆరోపణలు చూస్తే ఎంత బాధాకరంగా ఉందో? రాజశేఖర రెడ్డిగారు 1999లో కాకినాడ పోర్ట్ గురించి మాట్లాడారు. 14 ఫిబ్రవరి, 1999లో వారు మాట్లాడుతూ రు. 56 కోట్లని చెప్పారు. అది పెరుగుతూ రు. 75 కోట్ల నుంచి రు. 126 కోట్లయింది. అదే విధంగా తరువాత రు. 219 కోట్లు, రు. 1046 కోట్లు అని చెప్పి, రెండు వారాలలోనే ఫిగర్స్ మార్చుకుండా పోయారు. విదేశాలకు పోతే అక్కడ కూడా డబ్బులు బ్యాంకులలో పెట్టుకుంటున్నారనే మాటలు చెప్పే పరిస్థితి వచ్చింది. అది వారికే అలవాటు. బోఫోర్స్ కానీ విదేశీ బ్యాంకులలో కానీ వారు పెట్టుకున్నారు, వారు విదేశాలకు పోయారు కనుక అదే విధంగా ఆలోచిస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఒకటి గుర్తు పెట్టుకోవాలి. నేను ఒకటే ఆలోచిస్తున్నాను. ఈ రాష్ట్రం కోసం ఆలోచిస్తున్నాను. ఇండియా టు డేలో ఇటీవల భారత దేశం ఫాస్టెస్ట్ మూవర్ క్రింద ఆంధ్రప్రదేశ్‌ను గుర్తించడం జరిగింది. బిజినెస్ టు డే వారు 1995లోసర్వే పెట్టినప్పుడు 22వ స్థానం ఇచ్చారు. 1999లో 3వ స్థానం ఇచ్చారు. 2003లో రెండవ స్థానానికి రావడం మనకు గర్వ కారణం. వుమెన్ ఎంపవర్‌మెంట్ గురించి ఎవరు మాట్లాడినా మొదట జ్ఞాపకం వచ్చేది ఆంధ్రప్రదేశే అని గుర్తు పెట్టుకోండి. ఆల్ ఇండియా లెవెల్‌లో 27 శాతం ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో 11 శాతం ఉంది. ఇది మనకు గర్వకారణం కాదా అని అడుగుతున్నాను. పబ్లిక్ సెక్టార్ గురించి మాట్లాడితే సింగరేణి కాలరీస్‌లో 1 లక్ష మంది ఎంప్లాయిస్ ఉంటే, 5 సంవత్సరాలలో రు. 1250 కోట్లు నష్టం వస్తే దాని నుంచి రు. 150 కోట్ల లాభానికి తెచ్చిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానిది కాదా? ఈ సంవత్సరం రు. 400 కోట్లు వస్తుంది. రు. 400 కోట్లలో రు. 200 కోట్లు ఖర్చు చేసి, ఆ ప్రాంతంలో కమ్యూనిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెడుతున్నాము. 11 శాతం వారికి బోనస్ కూడా ఇచ్చాము. పాపులేషన్ గ్రోత్‌లో భారత దేశం మొత్తంలో 2.5 శాతం తగ్గితే, ఆంధ్రప్రదేశ్ లో 10.5 శాతం తగ్గింది. ప్రపంచంలోనే ఒక చరిత్ర సృష్టించాము. ఊరికే రాలేదు. కష్టపడుతున్నాము. లిటరసీ రేటు గురించి చూస్తే, ఎన్నో సంవత్సరాలుగా పరిపాలించిన కాంగ్రెస్ కాలంలో 44 శాతం 1991 వరకూ ఉంటే, ఈ రోజున 2003 కి 73 శాతానికి తెచ్చాము. 2005 నాటికి నూటికి నూరు శాతం వస్తుంది. కాంగ్రెస్ వారు ఉండగా ఇంజనీరింగ్ కాలేజీలు రావడం కానీ,టీచర్లను ఇవ్వడం కానీ చెయ్యకుండా మొత్తం దెబ్బతీస్తే, ఈ రోజున 220 ఇంజనీరింగ్ కాలేజీలు ఇచ్చాము. 65 వేల సీట్లను ఇచ్చాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్....

(ఇంటరప్షన్స్)

మ.12.20

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– నేను కంప్లీట్ చేస్తాను. నేను క్లారిఫై చేస్తాను. ఓన్లీ టూ మినిట్స్.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:– I am on a point of order.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:– ఐ విల్ గివ్ యు. మీకు అవకాశం ఇస్తాను కూర్చోండి. ప్లీజ్ కూర్చోండి. What is your point of order?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– హౌస్ ఆర్డర్‌లో లేకపోతే నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎలా చెబుతాను? ఇవ్వాళ మనం అనుకున్న ప్రొసీజర్ ప్రకారం ---

(అంతరాయం)

Please bring the House to order. Is the House in order? Please bring the House to order.

MADAM SPEAKER: What is your point of order?

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:– అధ్యక్షా, I am on a point of order. ఇవ్వాళ మనం క్వశ్చనవర్ కూడా లేకుండా చేసుకున్నది మనం తొందరగా రిప్లయ్ పూర్తి చేసుకుని, క్లారిఫికేషన్స్ పూర్తి చేసుకుని, ఈ సమస్య పైన చర్చ పూర్తి చేసుకుని కృష్ణా వాటర్ డిస్ట్రిబ్యూషన్ గురించి మాట్లాడుకోవడానికిఅవకాశం ఉండాలి అనుకున్నాము. ముఖ్యమంత్రి గారు జవాబు చెబుతూ ఈ సమస్య పైనే కాకుండా, ఈ సమస్యలో ముఖ్యమైన విషయాలే కాకుండా గవర్నర్స్ అడ్రెస్‌కి రిప్లయ్ ఇచ్చినట్లుగా ఉంది. ఈయన గవర్నర్స్ అడ్రస్‌కి రిప్లయ్ చెప్పినట్లుగా చెప్పి ఇప్పటికి 12.30 గంటలయింది. మళ్ళీ మా క్లారిఫికేషన్స్ రావాలి. కేవలం గవర్నమెంటు మటుకే రిప్లయ్ ఇస్తే మా క్లారిఫికేషన్స్ రావలసి ఉంది. ఇవ్వాళ కృష్ణా వాటర్ డిస్కషన్‌కి రాకపోతే అది మా తప్పు ఏమాత్రం కాదు అని సవినయంగా మనవి చేస్తూ ముఖ్యమంత్రి గారికి ఇప్పటికైనా సబ్జెక్ట్ పైన లిమిట్ కావాలని కోరుతున్నాను. వారు మాట్లాడారు కాబట్టి మా క్లారిఫికేషన్‌లో వారు మాట్లాడిన దానికి చెప్పడానికి మాకు అవకాశం ఇవ్వవలసి ఉంటుంది. సమాధానం చెప్పవలసిన అవసరం ఉంటుంది. వారు మాట్లాడిన అన్ని విషయాలలో మేము క్లారిఫికేషన్స్ అడగవలసిన అవసరం కూడా ఉంటుంది. వారు సబ్జెక్టుకు లిమిట్ కానప్పుడు మీరు మమ్ములను కూడా క్రిమినలైజేషన్, స్కామ్స్ కాకుండా వారు మాట్లాడిన సబ్జెక్ట్‌ల పైన క్లారిఫికేషన్ అడగడానికి మాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, నేను ఎక్కడా డీవియేట్ కాలేదు. క్రిమినలైజేషన్ వల్ల, స్కాండల్స్ వల్ల ఏ విధంగా అభివృద్ధి ఆగిపోతోంది అని వారు మాట్లాడినప్పుడు నేను ఈ రోజు చెప్పాను. పొలిటికల్ క్రిమినలైజేషన్ వల్ల కాని అదే విధంగా అవినీతి వల్ల ఏ విధంగా డెవలప్‌మెంట్ ఆగుతుందో చెబుతున్నాను. మేము తీసుకున్న నిర్ణయాలు – క్రిమినలైజేషన్ పైన ఫైట్ చేశాము. లా అండ్ ఆర్డర్ పైన ఫైట్ చేశాము. రిఫారమ్స్ తెచ్చాము. అదే మాదిరిగా అవనీతిని కంట్రోల్ చేశాము. కాబట్టే భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే మెరుగైన అభివృద్ధిని సాధించామని నేను రిపీటెడ్‌గా చెబుతున్నాను. మీరు ఈ రోజు స్కామ్ గురించి చాలా డీటెయిల్డ్‌గా చెప్పిందే చెప్పడం జరిగింది. ఫస్ట్ టైమ్ మీరు ఎవరూ ఊహించరు. సిటింగ్ జడ్జి ద్వారా ఎంక్వయిరీ చేయడానికి నేను ఒప్పుకున్నాను. నేను ఏమాత్రం తప్పు చేయలేదు కాబట్టి నేను ఒప్పుకున్నాను. ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు

మీరు మొత్తం దానికే కన్‌ఫైన్ అయి ఉంటే మిగిలిన అన్ని సమస్యలు వచ్చేవి కావు. మీరు మొత్తం 8 సంవత్సరాలలో జరిగిన డెవలప్‌మెంట్ అంతా మాట్లాడుతూ పదే పదే నా మీద బురద చల్లే కార్యక్రమం చేసినప్పుడు నేను కూడా వాస్తవాలు చెప్పవలసిన అవసరం ఉంది. నేను త్వరగా కంప్లీట్ చేస్తాను.

అంతే కాదు ఈ రోజు ఇంకో పక్క చూస్తే నాకు ఎంత ఆనందం అంటే గేట్స్‌లో చూస్తే మొత్తం 25 వేల సీట్లు ఉంటే 7200 అంటే 25 శాతం ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే వచ్చాయి. కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు మూడు రాష్ట్రాలు కలుపుకుంటే 6500 సీట్లు వస్తే ఆంధ్ర రాష్ట్రానికి ఇంత పెద్ద ఎత్తున వచ్చాయంటే ఒక అవేర్‌నెస్ బిల్డప్ చేశాము. ఈ రోజు ఐఐటి లో 12 శాతం వచ్చాయి. ఏదైతే సక్సెస్ అవుతుందో మీ కంట్రిబ్యూషన్ అని, ఏదైతే ఫెయిల్ అవుతుందో అది మా ఫెయిల్యూర్ అని అనడం కాదు. ఈ రోజు రాష్ట్రంలో మంచి జరిగినా, చెడు జరిగినా మేము బాధ్యత తీసుకుంటున్నాము. ఆ విధంగా దానిని ప్రమోట్ చేయగలిగాము అని తెలియజేసుకుంటున్నాను. భారత దేశంలో ఇటీవల జరిగిన గ్రీన్ కవర్‌లో 25 శాతం మన రాష్ట్రం నుంచే మనం ప్రమోట్ చేయగలిగాము. అదే విధంగా ముందుకు పోయాము. ఇది కాకుండా ఈ రోజు మీరు చూస్తే ఇంటర్నేషనల్ మీడియా కూడా ఆంధ్ర ప్రదేశ్‌ని ఏ విధంగా కవర్ చేస్తున్నాయో చూడండి. The National Geographic, in its November, 2002 issue, says.. ఆ ఇష్యూలో వారు చెప్పింది "What was remarkable about Hyderabad was not just the change, but the pace of change. Hyderabad was one of the important cities of not only India but in this sub-continent" అని రాస్తూ నేషనల్ జియోగ్రఫీలో మెన్షన్ చేశారంటే అభివృద్ధి జరగలేదా? అని అడుగుతున్నాను. ది న్యూయార్క్ టైమ్స్‌లో అయితే "Andhra Pradesh was emerging an international role model for some public policy" అని రాశారంటే మీరు అందరూ గర్వపడరా? అని నేను అడుగుతున్నాను.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:- మీ పేపర్లలో ఏమి రాశారో చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మీ పేపర్లలో ఇక్కడా కూడా రాస్తున్నారు. రాస్తారు. అది నీవు బాధ పడవద్దు. నేను ఏమీ చేయలేను.

(అంతరాయం)

అధ్యక్షా, 8 సంవత్సరాలలో నేను ఒక్కటే నేర్చుకున్నాను. నేను కష్టపడి పని చేయడం, రాష్ట్రంలో పని చేసే సంస్కృతి తీసుకురావడం, మంత్రులు అందరూ కూడా కష్టపడడం, అధికార యంత్రాగాన్ని ఎక్కువగా డ్రైవ్ పెట్టుకుంటూ అందరమూ కూడా టీమ్‌గా ముందుకు పోయి ఇవన్నీ కూడా సాధించాము. ఇంకా సాధించవలసింది చాలా ఉంది. ఎన్నో ఛాలెంజెస్ వచ్చాయి. తాత్కాలిక ఛాలెంజెస్ అన్ని అధిగమించాము. దీర్ఘకాలిక ప్రణాళిక కోసం ఒక పద్ధతి పెట్టుకుని ముందుకు పోతున్నాము. ఆ రిజల్ట్స్ వస్తున్నాయి. మాకు ఏమాత్రం ఇది లేదు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడం, బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడం ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ చేయాలన్న ఏకైక ధ్యేయంతో నిరంతరం కష్టపడి పని చేస్తున్నాము.

మీరు ఈ రోజు ఒకసారి ఆలోచిస్తే న్యూ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కావాలంటే 10 సార్లు ప్రధానమంత్రితో మీటింగ్ పెట్టించుకున్నా, 10 సార్లు ఆయనతో మీటింగ్ పెట్టినా అది ఇంకా క్లియర్ కాని పరిస్థితి. ఏలేరు విషయం 10, 15 మీటింగులు పెట్టుకున్నా, కోర్టులు కాని, ఇంకా కూడా యాక్షన్ తీసుకుంటున్నాము. ఇంకా ముందుకు పోతున్నాము. ఈ విషయాలన్నీ ఎందుకు చెబుతున్నానంటే ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ని ఎ.పి. రావు గారిని ఉద్యోగం నుంచి రిమూవ్ చేయమని, డిస్మిస్ చేయమని గవర్నమెంటాఫ్ ఇండియాకు రికమెండ్ చేస్తే వేరే కేసులు ఏవో ఉన్నాయని మళ్లీ తిరిగి పంపించారు. అంటే నేను ఎందుకు ఎగ్జాంపుల్ చెబుతున్నానంటే మనం వేరే దేశాలతో కంపేర్ చేసుకుంటున్నాము. దేశంలో ఒక రాష్ట్రం. దేశంలో ఉండే పాలసీస్ అన్ని

మనకు వర్తిస్తున్నాయి. ఈ రోజు లేబర్ రిఫారమ్స్ తేవాలంటే గవర్నమెంటాఫ్ ఇండియాని ఒప్పించాలి. ఈ రోజు 6 సంవత్సరాలు నేను మాట్లాడాను. లేబర్ రిఫారమ్స్ అన్నీ మన స్టేట్ తరఫున మాట్లాడితే నిన్న శ్రీనగర్‌లో మీటింగ్ జరిగితే అందరు ముఖ్యమంత్రులు నా వాదనతో ఏకీభవించారు. రాజకీయాలు ఎక్కువగా ఉన్నాయి.

మ.12.30

ఆంధ్రప్రదేశ్‌లో చేస్తాను అంటే కాంగ్రెస్ పార్టీ అపోజ్ చేస్తుంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో బిజెపి అపోజ్ చేస్తుంది. వీరెవరన్నా చేయగలిగితే వారికేయిద్దాము. రాష్ట్రాలకు యివ్వండని అడిగితే లేబర్ సబ్జెక్ట్ కాంకరెంట్ లిస్ట్‌లో వుంటే , దాన్ని రాష్ట్రాలకు యిప్పించే బాధ్యత తీసుకోగలిగాము. ఎన్నో యిబ్బందులు వున్నప్పటికి మనం అభివృద్ధిని సాధించగలిగాము. ఎన్నో విధాలుగా ముందుకు పోతున్నాము. కాంగ్రెస్ హయాంలో ఒక్క రోజైనా సరే ఒక్క ఆఫీసర్ పైన అయినా మీరు చర్య తీసుకున్నారా అని అడుగుతున్నాను. మీరు ఎప్పుడూ యాక్షన్ తీసుకోలేదు. 24 గంటలు రాజకీయాలు తప్ప , ఎప్పుడూ అటువంటి ప్రయత్నం చేయలేదు. మిమ్ములను ఒకటే కోరుతున్నాను. విధానం మంచిదయితే సమర్థించండి. కానీ బురద చల్లే కార్యక్రమం మాత్రం మానండి. క్రిమినలైజేషన్ నిర్మూలనకు అందరం పని చేద్దాము. నేను ఒక రిజొల్యూషన్ పాస్ చేస్తున్నాను. యునానిమస్‌గా అందరూ ముందుకు రండి. క్రిమినలైజేషన్‌ను పూర్తిగా రూపుమాపవలసిన అవసరం వుంది. ఆంధ్ర రాష్ట్రంలో మనం అనుకుంటే లాభం లేదు. భారతదేశం మొత్తం మీద చర్చ జరగాలి. నేషనల్ డిబేట్ జరగాలి. క్రిమినల్స్‌ను రాజకీయపార్టీలు కంట్రోల్ చేసే పరిస్థితి రావాలి. అప్పుడు తప్ప అది సాధ్యం కాదు. నేను తీర్మానం పెడుతున్నాను. అందరూ యునానిమస్‌గా పాస్ చేయాలని కోరుతున్నాను.

## అధికార తీర్మానము

Madam, I beg to move:

"That this House unanimously resolves to request the Presiding Officers of the Lok Sabha and Rajya Sabha and Prime Minister of India for constitution of a Joint Parliamentary Committee to go into the entire matter of criminalisation of politics, and suggest measures for cleansing public life.

The Committee may also study the comprehensive measures of electoral reforms, civil services reforms and legal reforms and suggest for establishing good governance in the country."

MADAM SPEAKER: Motion moved.

## లఘు చర్చ

## రాజకీయాలలో నేరమయ చరిత్ర – నకిలీ స్టాంపుల కుంభకోణంపై చర్చ (కొనసాగింపు)

SRI N. CHANDRABABU NAIDU: Madam, మీరందరూ ఒప్పుకుంటే అందరం యునానిమస్‌గా రిజొల్యూషన్‌ను పాస్ చేసుకొని, డిస్కస్ చేసి టోటల్‌గా ఛాలెంజ్ చేద్దాము. నాకు అభ్యంతరం లేదు. ఎవరైతే యాంటీ సోషల్ ఎలిమెంట్స్, క్రిమినల్స్ వున్నారో, వారందరూ క్షాళన కావలసిన అవసరం వుంది. నేను ఒకటే కోరుతున్నాను. మీకు ఏమాత్రం చిత్తశుద్ధి వున్నా దీనికి ఒప్పుకోండి. నేను ప్రాపర్టీస్‌ను సీజ్ చేసే విధంగా చట్టం తీసుకువస్తాను. స్టెప్ బై స్టెప్ అందరం కలిసి దేశ రాజకీయాలను మారుద్దాము. క్రిమినల్స్‌ను దూరంగా పెడదాము. అందరం కలిసి ముందుకు పోదామని తెలియజేసుకుంటూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్: ముందు రిజొల్యూషన్ తీసుకుందాము.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఏ మినిష్టర్‌కు సంబంధించిన క్లారిఫికేషన్స్ అడుగుతే ఆ మినిష్టర్ సమాధానం చెప్పవలసి వుంటుంది. అందువల్ల ముందు క్లారిఫికేషన్స్ అడుగుతాము. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడిన విధానం చూడండి. ' కక్షతో ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయి. బురద చల్లే కార్యక్రమాలు చేస్తున్నారు. ఈర్ష్యాద్వేషాలు పెరిగిపోయాయి మీకు మా మీద. మీరు నిజాన్ని నిజంగా చెప్పడం లేదు. బురద చల్లే ప్రయత్నం మీరు ఎంత చేసినా మీ బురద మాకు అంటుకోదు' . ఈ విధంగా రకరకాలుగా మాట్లాడారు అధ్యక్షా. 1989 నుండి 1994 వరకు ఆయన ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష నేతగా వున్నప్పుడు ఏ విధమైన మాటలు మాట్లాడారో ఒకసారి రికార్డులు చూసి చెప్పండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరే సాక్షులు. మీరు అప్పుడు మెంబర్‌గా వున్నారు. అప్పుడు రాజశేఖర రెడ్డి హౌస్‌లో లేరు. మైసూరారెడ్డి గారు వున్నారు. నేనెప్పుడూ హార్ష్‌గా మాట్లాడలేదు. గట్టిగా మాట్లాడాను. మైసూరారెడ్డిగారు మంత్రిగా కొన్ని విట్‌నెస్ చేశారు. ఆయన హోం శాఖ మంత్రిగా వున్నారు. ఇదే హౌస్‌లో డిస్కషన్ వచ్చింది. నేను ఎఫెక్టివ్‌గా ప్రెజెంటేషన్ చేశాను తప్ప వ్యక్తిగతంగా ఎవరి పైనా దూషణ చేయడం గాని, పరుష పదజాలం వాడడం గాని జరగలేదు. కావాలంటే రికార్డ్స్ వెరిఫై చేయండి.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: మేడమ్ స్పీకర్, ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ నా పేరు కోట్ చేస్తారు సాక్ష్యానికి. నాకు ఎంబ్రాసింగ్‌గా వుంటుంది.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: పాపం ముఖ్యమంత్రిగారు కానీ, వారి పార్టీకి సంబంధించిన వారు కాని ఎప్పుడూ పరుష పదజాలమే వాడరు. విమర్శలు చాలా కన్‌స్ట్రక్టివ్‌గా , చాలా సుతిమెత్తగా , ప్రభుత్వానికి కళ్లు తెరిపించే విధంగా మాత్రమే చేశారు. పాపం చెయిర్‌లో డెప్యూటీ స్పీకర్‌గా ధర్మారావుగారు వున్నప్పుడు ఛెయిర్ పైన దాడి చేసి ఆయనను కుదేలును చేసి, చెయ్యిపట్టి లాగిన సంఘటన మర్చిపోయారా? ముఖ్యమంత్రిగారూ, పాత రోజులు మర్చిపోతే ఎలాగండీ? ఏదో సామెత చెప్పినట్లుగా మాట్లాడే ముందు కొంచెం వెనక్కి తిరిగి చూసుకొని మాట్లాడితే సమస్యలు చాలా తక్కువ వస్తాయి. ఇంతకుముందు మిగిలిన రాష్ట్రాలను గురించి మాట్లాడినప్పుడు ఆ రాష్ట్రాలలో నెలకొని వున్న పరిస్థితులపైన వార్తా పత్రికల్లో వచ్చిన రిపోర్టులను వారు కోట్ చేశారు అధ్యక్షా. అంటే వార్తాపత్రికల్లో వచ్చిన రిపోర్టులన్నీ అథెంటికేటెడ్ అని వారు సర్టిఫై చేస్తున్నారా? కొన్ని దేశాల్లో తప్పుడు రిపోర్టులు వస్తే అక్కడ విధించే శిక్షలను గురించి తెలిసే మాట్లాడుతున్నారా అనేది ఒక్క క్షణం ఆలోచించండి ముఖ్యమంత్రిగారూ . వారిది చాలా సింపుల్ లివింగ్ అట. కేవలం ఉదయం రెండు ఇడ్లీలు మటుకు తింటారు. మధ్యాహ్నం మూడు పుల్కాలు మటుకు తింటారు. రాత్రిపూట పండ్లు మటుకే భుజిస్తారు.

( ఇంటరప్షన్స్ )

వారు మాట్లాడినప్పుడు అన్నీ మాట్లాడతారు. క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం యివ్వకపోతే ఎలా? అధ్యక్షా, ఆయన ఏమి తింటారో, ఆయనకు ఎంతమటుకు ఆరోగ్యం వుందో, ఆయన ఏమి అరిగించుకుంటారో, లేదో నాకు సంబంధం లేదు. రాష్ట్ర ప్రజలకు కూడా పెద్దగా సంబంధం లేదు. రాష్ట్ర ప్రజల సంబంధమల్లా ఆయన గారి ఖర్చుల విషయంలోనే. వారి హెలికాప్టర్ ఖర్చులైతేనేమి, ఆయనకు సంబంధించిన పార్టీ ఖర్చులైతేనేమి, ఆయనకు సంబంధించిన పథకాల ఖర్చులైతేనేమి, ఆయనకు సంబంధించిన మీటింగ్స్‌కు జనాన్ని తీసుకురావడానికి ఆర్‌టిసిపై వేసే భారం అయితేనేమి, ఆయన మీటింగ్స్‌కు వచ్చిన జనాలకు

యిచ్చే భోజన పొట్లాలకు ఖర్చు పెట్టే డబ్బు అయితేనేమి, అంతా గవర్నమెంట్ డబ్బు. గవర్నమెంట్ డబ్బు ఖర్చు పెట్టి బత్తాలు యిస్తున్నారు. టోపీలు, బట్టలు, చీరలు, వాల్ పోస్టర్స్ వీటన్నింటికీ గవర్నమెంట్ డబ్బే. ఇక్కడి నుండి ముఖ్యమంత్రిగారి యింటికి పోయే లోపల కనీసం 48 చోట్ల పెద్దపెద్ద ప్లకార్డ్స్. ఫోటోలకు లైట్స్ అమర్చి అడ్వర్‌టైజ్‌మెంట్స్.

మ. 12.40

ప్రతి అడ్వర్‌టైజ్‌మెంటుకు లైట్లు పెట్టుకొని, మీ ఫోటోలు, కటౌట్స్ పెట్టుకోవడం ఇది చాలా సింపుల్ లివింగ్. చాలా,చాలా సింపుల్ లివింగ్. ఎగ్జెంప్లరీ లివింగ్. మీరు ఏమి చేస్తారో, ఏమి తినరో, మీ వ్యక్తిగతమైన అలవాట్లు ఏమిటో మాకు సంబంధం లేదు. మీ ఆరోగ్యం మంచిచెడ్డలు మీరు చూసుకుంటే మాకు అభ్యంతరం లేదు. మేము అడిగేది రాష్ట్రంలో వంద రూపాయలు కాదు, వేల కోట్ల రూపాయల బియ్యం రీసైక్లింగ్ అయ్యి పక్క రాష్ట్రాలకు తరలిపోయి పనులు చేశామని తెలుగు దేశం పార్టీ పచ్చ చొక్కాల జేబులలోకి దానికి సంబంధించి ఆ డబ్బులు పోయినవి.

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

ఎందుకు అలా భుజాలు తడుముకుంటారు. ఇవి నిజాలు అవునా, కాదా? చెప్పండి. మొత్తం మీద స్టాంపుల స్కాంకు సంబంధించి ఇంతసేపూ ప్రభుత్వం ఒకవైపు, హోం మంత్రిగారు, మరొకవైపు, రెవిన్యూ మంత్రిగారు తరువాత ముఖ్యమంత్రిగారు స్టాంపుల స్కాం గురించి చెప్పిన విషయాలు వింటే కన్‌ఫ్యూజన్, కన్‌ఫౌండెడ్ అనే దానిలో ఏ మాత్రం అనుమానం లేదు. అంతకు ముందు వున్న అనుమానాలు ఇంకాస్త పెరిగిపోయాయి తప్ప మీరు ఇంతసేపు చెప్పిన మాటల వల్ల కన్‌ఫ్యూజన్ ఏమాత్రం తగ్గలేదు, మరింత పెరిగింది. 1999వ సంవత్సరంలో మీదగ్గర మంత్రిగా వున్న క్రిష్ణయాదవ్ గారి మనుషులు తెల్గీకి సంబంధించిన అసిస్టెంట్ వహీద్‌ను కనీసం 43 రోజులు నిర్బంధించారు. ఈ విషయాన్ని ఇప్పటికైనా మీరు కన్‌ఫర్మ్ చేస్తున్నారా?లేదా? ఆయనను మంత్రివర్గంలోకి 1999 వ సంవత్సరంలో తీసుకున్నప్పుడు ఆయనకు స్టాంపుల స్కాంతో సంబంధం వుంది అనే విషయం తెలిసేచేశారా? లేక తెలియక చేశారా? ఏ కారణం వుందని తీసివేశారంటే మీరు కారణం చెప్పవలసిన అవసరముంది. ఇంత దూరం వచ్చిన తరువాత విషయంనకు కారణం ఏమిటి, ఎందుకు తీసివేశారు? ఆయనను మంత్రివర్గంలో చేర్చుకున్నప్పుడు ఆయన ఒక రౌడీ షీటర్ అన్న విషయం మీకు తెలుసా, లేదా? తీసివేసినప్పుడు ఆ రౌడీషీటర్ అనే విషయం కొనసాగుతుందా, లేదా? ఒకవేళ ఆయనకు ఏదైనా స్కాంతో సంబంధం వుంది అనే విషయం తెలిసివుండి తీసివేశామని చెప్పి మీరు గొప్పలు చెప్పుకుంటున్నారా? లేక You are also abetting the crime. Abetting crime is also a cognizable offence. కొంచెం గుర్తుకు తెచ్చుకోండి. ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నారు. 8 సంవత్సరముల నుండి నకిలీ స్టాంపులు వస్తున్నాయనే విషయం తెలిసి కూడా రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌లో ఎందుకు మార్పులు తీసుకొని రాలేకపోయారు? ఇది మీ అసమర్థత కాదా? అప్పటి నుంచి ఇప్పటివరకు పోలీసుశాఖకు సంబంధించిన విషయాలు గమనిస్తే చిన్న,చిన్న ఆఫీసర్లను బలిపశువు చేసే కార్యక్రమం ఈరోజు ఇక్కడ జరిగింది. మూడు, నాలుగు రోజుల క్రితం చిన్న ఆఫీసర్లను బలిచేసే కార్యక్రమం మొదలుపెట్టారు. దీనికి సంబంధించి మొదట్లో ఎప్పుడైతే తెల్గీ అరెస్ట్ కాబడ్డారో ప్రస్తుతం వున్న డైరెక్టర్ అండ్ జనరల్ ఆఫ్ పోలీసు ఆ రోజున కమీషనర్ ఆఫ్ పోలీసుగా వున్నారు. వారు ప్రత్యేకంగా ఈ కేసును పర్యవేక్షించలేదా? ఆయన పర్యవేక్షణలో ఈ కేసును కోర్టుకు పంపించిన విషయం వాస్తవమా అవునా, కాదా? అటువంటప్పుడు ఆ రోజున చిన్న ఆఫీసర్లు ఏదైనా పొరపాట్లు చేసివుంటే వారికి శిక్ష వేయాలా? లేక నూటికి నూరుపాళ్లు ఆనాటి కమీషనర్ ఈనాటి డి.జి.పి., శిక్షకు అర్హుడు కావాలా, లేదా చెప్పండి? మొత్తం వ్యవహారమంతా చూస్తే ఆ రోజున వున్న కమీషనర్ ఆఫ్ పోలీసు బాధ్యుడా,లేదా? అన్న విషయాలు కూడా తెలుస్తాయి. ప్రభుత్వం దృష్టికి పూర్తిగా విషయాల్ని తీసుకురాకపోవడానివి లేక విషయాలు తెలియకపోవడానికి, డి.ఐ.జి., ఇంటెలిజెన్స్ బాధ్యుడు. మేము ఎక్కడికిపోయినా, విమానంలో ఢిల్లీకి వెళ్లినా మా కదలికలన్నీ కూడా ముఖ్యమంత్రికి పోతాయి. ఇంటెలిజన్స్‌కు పోతాయా,లేదా? అటువంటప్పుడు మీ పార్టీకి చెందిన ఒక ముఖ్యమైన ఎం.ఎల్.ఏ., వాయిస్ టెస్ట్ కోసం పూణేకు తీసుకువెళ్లినప్పుడు ఆ

విషయాలు మీకు తెలియదా? ఎవరిని నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారు? దీనికి సంబంధించి ఆ రోజు కమీషనర్ ఆఫ్ పోలీసు బాధ్యుడు, ఇన్‌స్పెక్టర్ జనరల్, ఇంటెలిజెన్స్ బాధ్యుడు. సి.బి.సి.ఐ.డి., కి చెందిన అడిషనల్ డైరెక్టర్ జనరల్ బాధ్యుడు. ఇన్‌స్పెక్టర్ జనరల్, రిజిస్ట్రేషన్స్ బాధ్యుడు. మొత్తం మీద వైకేరియస్ గాని లేదా మరొక విధంగా గాని రెస్పాన్సిబిలిటీ హోం మినిష్టరుగారికి వుంటుంది, ముఖ్యమంత్రిగారికి వుంటుంది. హోం మినిష్టరుగారు, ముఖ్య మంత్రిగారు బాధ్యులు. చిన్న,చిన్న ఆఫీసర్లను మీరు బలిపశువులను చేయడం ఏ మాత్రం సవ్యంగా లేదనే విషయం మనవిచేస్తున్నాను. అప్పుడెప్పుడో సి.బి.ఐ.,కి ఉత్తరం వ్రాశాము కాబట్టి, మా తప్పు లేదనే పద్ధతిలో మరొక విధంగా తప్పించుకో చూస్తున్నారు. సి.బి.ఐ.,కి 5,6 సంవత్సరాల క్రితం వున్న క్రెడిబిలిటీ ఈరోజున వుందా,లేదా అనేది ఒకసారి మీరు చెప్పండి. సి.బి.ఐ.,కి వున్న క్రెడిబిలిటీ గడచిన కొద్ది సంవత్సరాలలో బాగానే తగ్గిపోయింది. సి.బి.ఐ., ప్రస్తుతం ఒక నేర పరిశోధన చేస్తూ వుంటే సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా డే టు డే దాని పర్‌ఫార్మెన్స్ మీద మానిటరింగ్ చేస్తుంది. దీని వలన ఎంత మేరకు సి.బి.ఐ., మీద వాళ్లకు విశ్వాసం వుందనే విషయం తేటతెల్లంగా అర్థమవుతుంది. రాష్ట్రాలకు చెందిన విషయాలలో సిబిఐ., కేసులలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన సిబిసిఐడి., కి వున్న క్రెడిబిలిటీస్‌ను సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా డే టు డే మానిటరింగ్ చేస్తున్న విషయంలో గాని లేక బెస్ట్ బేకరీ విషయంలో గుజరాత్ ప్రభుత్వాన్ని తప్పు పట్టిన విధానాన్ని గాని చూస్తే ఈ రోజున ఈ పోలీసు యంత్రాగం ఎంతగా కుళ్లిపోయిందనే విషయం తేటతెల్లంగా అర్థమవుతుందా, కాదా అని అడుగుతున్నాను. మొత్తం మీద (ఇప్పటికైనా నాలుగు సంవత్సరముల తరువాత as late as 4,5 సంవత్సరాల క్రితం,) ఈ సంవత్సరం మొదట్లో కూడా మీరు సిబిఐ.,ని కేసు తీసుకోమని ఉత్తరం వ్రాశారు. సి.బి.ఐ.,కి రాసినప్పుడు మీరు కేసును మానిటర్ చేయకుండా, సిబిసిఐడి., ఎంతమేరకు పని చేస్తున్నది అనే విషయాన్ని కూడా గమనించకుండానే సిబిఐ.,కి మీరు నాలుగైదు సంవత్సరాల తరువాత ఉత్తరం వ్రాశారా? గమనించకుండా వ్రాసి వుంటే, అది మీ ఇన్‌ఎఫీషియన్సీ కాదా? మీరు చేయవలసిన కార్యక్రమాన్ని ఖచ్చితంగా చేయాలని అనిపించదా? ఒకవేళ గమనించి కూడా, రాసి వుంటే ఆ రోజు సిబిసిఐడి.,ది తప్పు కాకపోయినా మొత్తం మీద , క్రిష్ణ యాదవ్ విషయాలు బయటకు వచ్చిన తరువాత, గడచిన నాలుగు సంవత్సరాలుగా కేసును సిబిసిఐడికి ఒక లాజికల్ కన్‌ఫ్యూజన్‌కు ఎందుకు తీసుకొని రాలేకపోయింది? ఎంక్వైయిరీని వేయడం ఏ మేరకు సమంజసం అని అడుగుతున్నాను. ఇది అన్యాయం కాదా?

మ.12.50

ఇది అన్యాయం కాదా? పోనీ సిబిసిఐడి అధికారి పైన, ఆ సిబిసిఐడి సంస్థ పైన ఎంక్వయిరీ వేయాల్సిన పరిస్థితి వచ్చినపుడు ప్రస్తుతం ఉన్న సిబిసిఐడి ఆఫీసరును అడిషనల్ డి.జి.ని కనీసం ట్రాన్స్‌ఫర్ చేసి, మరొక అధికారిని పెట్టి, ఇంకో సమాన స్థాయి అధికారితోనో, లేక అంతకన్న ఉన్నతాధికారితోనో ఎంక్వయిరీ చేయించాలా? లేకపోతే ఆయన్ని ఏ విధంగానూ డిస్టర్బ్ చేయకుండా అదే లెవెల్ ఆఫీసరుతో ఎంక్వయిరీ చేయించడం ఎంతమటుకు సమంజసం?

అధ్యక్షా, ఈవేళ మహరాష్ట్ర సిట్ ఆఫీసర్లు చెబుతున్నారు. There is so much pressure to limit the names contained political fall-out. No other Government is aiding the criminals. ఆంధ్రప్రదేశ్‌లో సిట్ ఆఫీషియల్స్ వాళ్ల కొటేషన్సు ప్రకారం – అసహ్యం వేసే అవినీతి ఉందని, There is obsolutely no co-operation from the police. హిందూ, పూనే, 7, సెప్టెంబరున వచ్చింది. Clearly there is tremendous political pressure on the SIT officials to wind-up the probe at the earliest. The authorities are surprised over the claims made by the police officials in Andhra Pradesh that further arrests were unlikely. The investigation is going to be over. It is for the Court whether it is completed or not..... ఇంత అన్యాయంగా మీరు వాళ్ల మీద ప్రెషర్ తెస్తున్నారని హిందూ రిపోర్టు. దీనికి సంబంధించి ..

(అంతరాయం)

అయ్యా, మీ ముఖ్యమంత్రి ఇంతకుముందు న్యూస్ పేపరు రిపోర్ట్సు కోట్ చేస్తే, ఆ గవర్నమెంటు ఆ విధంగా తప్పు చేసింది, ఆ గవర్నమెంటు సింఘాలియా ఆ విధంగా అంటే సిబిఐ కి పంపించ లేదని ప్రెస్ రిపోర్టు చదువుతూ వుంటే, మీకు సమ్మగా ఉంది, బాగా విన్నారా లేదా? మీరేమైనా ముఖ్యమంత్రి గారిని అడిగేరా? బాగా ఇంపుగా ఉంది మీకు. ప్రజాస్వామ్యంలో నిజంగా పరిఢవిల్లాలంటే కొంత విమర్శ కూడ విని, తట్టుకునే అలవాటు ఉండాలి. తప్పు కాదు. మీకు క్లారిఫై చేయడానికి అవకాశాలు వస్తాయి.

అధ్యక్షా, ఇప్పటికైనా, ఒక్కటి గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పగలుగుతారా? కృష్ణాయాదవ్‌ను మహారాష్ట్ర పోలీసులు వచ్చి అరెస్టు చేసేంతవరకూ ఈ విషయాలన్నీ పూర్తిగా తొక్కిపెట్టే పరిస్థితులకు ఈ రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం చేసే పరిస్థితి కళ్లకు కట్టినట్టు సామాన్య ప్రజలకు కనబడుతోందా లేదా? కృష్ణాయాదవ్ ఇంటర్వ్యూ ఒకసారి చూడండి. ఆయన ఇంటర్వ్యూ గురించి మీరు ఏం మాట్లాడరు. నాలుగు గంటలు మాట్లాడితే కృష్ణాయాదవ్ ఇంటర్వ్యూ గురించి కొంచెం కూడా చెప్పరు. చాలామంది ఇన్‌వాల్వు అయ్యారంటున్నాడు . శాసనసభ్యుల పేర్లు చెబుతున్నాడు. ఒక జిల్లా కాదు. హైదరాబాదు, విశాఖపట్నం, వరంగల్, పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం, కర్నూలు .. ఇలా రకరకాల జిల్లాల పేర్లు చెబుతున్నాడు. ఆయన అంటున్నాడు – ప్రభుత్వం మహరాష్ట్ర నుంచి అధికారులు వెడితే, అరెస్టు చేయకుండా అధికారులను ఫిజికల్ ఇన్‌ఫ్లుయెన్సు చేస్తోందని. ఇది నిజం అవునా కాదా? ఆయన ఆ విధంగా అంటాడు. డిజిపి, గవర్నమెంటు, హోంమినిస్టరు, చీఫ్ మినిస్టరు పని కట్టుకుని చెబుతున్నారు. కృష్ణాయాదవ్ తప్ప మరెవ్వరికీ సంబంధం లేదని. ఎవ్వరికీ సంబంధం లేదని. ఎంత కష్ట పడుతున్నారు? **You want to limit the damage done to the your Party and to your Government.** ఏదో విధంగా కృష్ణాయాదవ్ నెపం పెట్టి ఇంకెవరికీ సంబంధం లేదని బయట పడకుండా ప్రయత్నం చేస్తున్నారని తేటతెల్లం అవుతోంది.

అధ్యక్షా, ఇక రెవెన్యూ విషయానికి వస్తే, అధ్యక్షా, 8 సంవత్సరాల నుంచి నకిలీ స్టాంపులున్నాయన్న విషయం ప్రభుత్వానికి తేటతెల్లంగా తెలుసు కదా. మిగిలిన రాష్ట్రాలలో వారికి కావలసిన విధంగా మార్పులు చేసుకున్నారు. రిజిస్ట్రేషనుకు సంబంధించి మొత్తం డబ్బు స్టాంపుల రూపేణా కాకుండా కేవలం రెండు రూపాయల విలువ గలవి పెట్టి వాడుకుని, మిగిలిన రిజిస్ట్రేషను ఫీజు స్టాంపులకు సంబంధించిన మొత్తం డబ్బంతా గవర్నమెంటుకి చలానా రూపేణా, బ్యాంకుల రూపేణా తీసుకునే విధంగా వారు చేస్తే , మీరు స్మార్ట్ గవర్నమెంటు అంటారు. మరి మీకెందుకు ఆ ఆలోచన ఎందుకు చేయలేదు. గవర్నమెంటుకు సంబంధించిన రెవెన్యూను ప్రొటెక్టు చేయాల్సిన ఆలోచన మీకు రాలేదా? పక్క రాష్ట్రాలకు వచ్చింది ఆ ఆలోచన. వాళ్లు స్మార్టు గవర్నమెంటా మీరు స్మార్టు గవర్నమెంటా?

కేంద్రంలో అధికార చక్రం తిప్పుతున్నారు మీరు. స్టాంపులు తక్కువ వచ్చినపుడు నాసిక్ ప్రింటింగ్ ప్రెస్ మీద ప్రెషరైజ్ చేయలేకపోయారా? కేంద్ర ప్రభుత్వంతో చెప్పలేకపోయారా? సాధించలేకపోయారా? మీకు కావలసిన విషయాలైతే, సిబిఐ ఒక పర్టిక్యులర్ శాసనసభ్యుడి పైన ప్రైమా ఫేసీ కేసు ఉందని చెప్పి, 400 మంది విట్‌నెస్‌లను మేము ఎంక్వయిరీ చేశామని, చేశాక ఫలానా శాసనసభ్యుడి మీద ప్రైమా ఫేసీ కేసు ఉందని, ఇతనిని ప్రాసిక్యూట్ చేయడానికి అవకాశం ఇప్పించండి, టెక్నికల్‌గా మీ పర్మిషన్ అవసరం ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వాన్ని పర్మిషన్ అడిగితే కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తేవడానికి అవసరమైన అధికార బలం ఉంది. హోం మినిస్టర్ మీద, లా మినిస్టర్ మీద వత్తిడి తెచ్చి సిబిఐ రికమెండేషను ప్రకారం అటార్నీ జనరల్ రికమెండ్ చేసి, కేంద్రప్రభుత్వానికి పంపినప్పటికీ ఈ శాసనసభ్యుడిని ప్రాసిక్యూట్ చేయాలన్న విషయం కుండ బద్దలు కొట్టినట్లు చెప్పినప్పటికీ హోం మినిస్టర్ వద్ద, లా మినిస్టర్ వద్ద, సిఎం గారు స్వయంగా వెళ్లి రికమెండ్ చేసి, పర్స్యూ చేసి, రికమెండ్ చేసి సిబిఐకి పర్మిషన్ ఇప్పించకుండా చేసి, దానిని పత్రికలకు తప్పుడు సమాచారం ఇచ్చి, ఇతనికి సిబిఐ క్లీన్ చిట్ ఇచ్చిందని పత్రికలకు ఇచ్చి, పత్రికలలో సమాచారం వచ్చాక మళ్లీ మూడవ రోజునఅతడిని మంత్రివర్గంలో తీసుకోడానికి మీకు ఇబ్బంది ఉండదు కానీ, నాసిక్ ప్రెస్‌లో కావలసిన స్టాంపు ప్రింటింగ్ చేసుకోవడంలో మీ ఇన్‌ఫ్లుయెన్సు వాడరు. ఇది అన్యాయం కాదా? ఇదెక్కడి న్యాయం?

అధ్యక్షా, మొత్తం మీద ఈవేళ రెవెన్యూ మినిస్టరు గారు మాట్లాడిన దానిలో గాని, ముఖ్యమంత్రి గారు మాట్లాడిన దానిలో గాని కొంత పరిశీలిస్తే ఏదో ఒక విధంగా జరిగిన కుంభకోణం చాలా చిన్నది అని. ఒక వేళ భారతదేశంలో అతిపెద్ద కుంభకోణమైనా ఆంధ్రప్రదేశ్‌లో ఇది చాలా చిన్న కుంభకోణమని చెప్పడానికి చాలా కష్టపడుతున్నారు సిఎం గారు. 32 వేల కోట్ల రూపాయల కుంభకోణమని మేమన్నది కాదు. 32 వేల కోట్ల రూపాయల కుంభకోణమని గవర్నమెంటాఫ్ ఇండియా హోం సెక్రటరీ గారన్నారు.

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

దీనిని గురించి 3 రోజుల క్రితం మీరు ఇంటర్‌ఫియర్రై మాట్లాడిన మాటలే మీకు వినిపిస్తాను. మీ స్పీచే. ఈ 3 టీమ్సు సీజ్ చేసిన స్టాంపుల వివరాలను పరిశీలిస్తే రూ.2,500 కోట్ల విలువ కలిగిన స్టాంపులను మహరాష్ట్ర సిట్ సీజ్ చేసింది. రూ.214 కోట్ల విలువైన స్టాంపులను ఢిల్లీ లో సీజ్ చేశారు. కర్ణాటకలో రూ.2,500 కోట్ల విలువైన స్టాంపులను సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రూ.19.7 కోట్ల విలువైన స్టాంపులను సీజ్ చేయగా అందులో మన పోలీసులు రూ.10 కోట్ల విలువైనవి, మహరాష్ట్ర పోలీసులు రూ.9.7 కోట్ల విలువైన స్టాంపులను సీజ్ చేశారన్నారు. మళ్లీ ఇప్పుడు రెవెన్యూ మినిస్టరు గారు చెప్పిన విషయంలో ఆ రూ.19 కోట్లలో రూ.10 కోట్లు కర్ణాటక పోలీసులు అన్నారు.

మ 1 .00

మీరు మాట్లాడుతూ, మహారాష్ట్ర పోలీసు అన్నారు . మళ్లీ ఆయన మాట్లాడుతూ – రిమెంబరెన్స్ ఈజ్ రైట్ . హోంమినిస్టరుగారు మాట్లాడుతూ కర్ణాటక పోలీసు రు 10 కోట్లు సీజ్ చేశారని చెప్పారు . మన పోలీసు రు 9 కోట్లు అని అన్నారు . అక్కడ కొంత పొరబాటు దొర్లి ఉండవచ్చు . మహారాష్ట్ర పోలీసు ఎప్పుడో ఒకసారి ఇక్కడకు వచ్చినపుడు వారికున్న సమాచారం ప్రకారం రు 10 కోట్లు సీజ్ చేస్తే మన పోలీసులు సంవత్సరాల తరబడి వారి కళ్లముందే ఇన్ని రకాలుగా ఇన్ని జరుగుతున్నా కూడా కనీసం సీజ్ చేసే కార్యక్రమం ఎందుకు చేయలేదు ? ఎందుకంటే నూటికి నూరు పాళ్లు ఇందులో పోలీసులకు సంబంధాలు ఉన్నాయి . స్టాంపు వెండర్లకు సంబంధాలు ఉన్నాయి . వారికే కాదు . మీరు చెప్పే అఫీషియల్ కౌంటర్స్‌కు సంబంధం ఉందనే విషయం అర్థం కాదా అని అడుగుతున్నాను . 95-96 నుండి ముఖ్యమంత్రిగారి మాటల్లోనే మహారాష్ట్ర పోలీసులు రు 9 . 7 విలువ కల స్టాంపులను సీజ్ చేశారని అన్నారు . నేను రు 30 వేల కోట్ల స్టాంపుల కుంభకోణం జరుగుతుందని ఏదేదో మాట్లాడడం సమంజసం కాదు . ఈ విషయమై ఎ జి రిపోర్టు ఇస్తే, రెవిన్యూ శాఖ కూడా రిపోర్టు ఇస్తే రెండూ కంపేర్ చేస్తాము . రిజిస్ట్రేషన్‌కు కొన్ని వస్తాయి, ఎ జికి జుడీషియరీ స్టాంపులు వస్తాయి . రెండు కంపేర్ చేస్తే 95 నుండి2003 వరకు రు 726 కోట్లు అంటే సంవత్సరానికి ఇదాదాపు రు 90 కోట్లు ఎజి దగ్గర వచ్చే ఆదాయం ఎక్కువ ఉన్నది కాబట్టి ఇందులో పెద్ద తేడాలు జరగలేదని అంటున్నారు . రిజిస్ట్రేషన్ ఆఫీసులలో స్టాంపులకు ఇప్పటికయినా కూడా ఒక రీ కన్సీలియేషన్ చేసే కార్యక్రమం చేశారా ? రిజిస్ట్రేషన్ ఆఫీసులలో డ్యూటి 13, 14 శాతం ఉంటే, అందులో రిజిస్ట్రేషన్ ఫీజు కొంత శాతం, స్టాంపులు కొనడానికి కొంత శాతం ఉంటుందని అందరికీ తెలుసు . రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం స్టాంపులు వచ్చాయా అని రీ కన్సీలియేషన్ చేశారా ? ఎప్పటికీ చేయరు . చేయాలనే ఉద్దేశ్యం మీకు లేదు . కారణం ఏమిటంటే, రిజిస్ట్రేషన్ల ద్వారా రావలసిన ఆదాయం కంటే, ఎజి గారి దగ్గరకు వచ్చే వార్షిక ఆదాయం సుమారు రు . 90 కోట్లు ఎక్కువగా ఉంది కాబట్టి పెద్దగా స్కాం జరగలేదని చెప్పే దానికి ప్రయత్నం చేస్తున్నారు . ఒకవైపు కర్ణాటకలో గానీ, మహారాష్ట్రలో గానీ వేల కోట్ల రూపాయల స్టాంపులు దొరికాయి . ఇక్కడ చాలా తక్కువ దొరికాయి కాబట్టి ఇక్కడ తక్కువ జరిగింది అని చెప్పడానికి ప్రయత్నం

చేస్తున్నారు . ఎ జి ఆఫీసు రిపోర్టు రెవిన్యూ ఆఫీసు కాకుండా సంవత్సరానికి రు 80, 90 కోట్లు ఎక్కువ ఉందని అంటున్నారు . రిజిస్ట్రేషన్ ఫీజు కాకుండా ఇంకా చాలా రకాల స్టాంపులు, కోర్టు ఫీజు స్టాంపులు, నాన్ జుడీషియరీ స్టాంపులు, ఫారిన్ స్టాంపులు, ఇన్సూరెన్స్ స్టాంపులు, రెవిన్యూ స్టాంపులు, స్పెషల్ స్టాంపులు రు 1 నుండి రు 5000 వరకు ఉంటుంది . ఫైనాన్స్ కంపెనీలు వాడుకునేవి, చిట్స్ ఆఫీసులో రెగ్యులర్‌గా రాసుకునే స్టాంపులు, బ్యాంకు ఎగ్రిమెంట్ స్టాంపులు రిజిస్టర్డ్ మార్ట్‌గేజ్, అన్ రిజిస్టర్డ్ మార్ట్‌గేజ్, షేర్ ట్రాన్స్‌ఫర్స్ వంటివి వున్నాయి . ఇది కాకుండా ప్రతి గవర్నమెంట్ ఆఫీసులో బిళ్ల వేసే కార్యక్రమం ఉంది . ఇవన్నీ కలిసి ఎంత ఇచ్చాము ఎంత లేదు అనే విషయాలు రీ కన్సీలియేషన్ చేసే ప్రయత్నం మీరు చేయకపోతే, నూటికి నూరు పాళ్లు మీరు జరిగిన కుంభకోణం దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారనేది తేటతెల్లంగా అర్థం అవుతోంది . ఇందులో ఏమీ తేడా లేదు . నిజంగా కూడా ఫేక్ స్టాంపులు ఉన్నాయనే విషయం గమనించే ప్రయత్నం కూడా చేయలేదు . ప్రైవేటు స్టాంపు వెండర్ల దగ్గర ఉన్న స్టాంపులు, వారికి వచ్చిన సోర్స్ కూడా గమనించాలి .

శ్రీ కాగిత వెంకట రావు : అధ్యక్షా, కృష్ణా జలాలు చాలా ముఖ్యమైన సబ్జక్టు మీద మాట్లాడాలని అనుకున్నాము . దానికి అందరూ ఒప్పుకున్నారు . ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత క్లారిఫికేషన్ అడగాలి . ఏదయితే ముఖ్యమంత్రిగారు సుప్రీంకోర్టు జడ్జితో విచారణకు ఆదేశించారో, ఆ తరువాత క్లారిఫికేషన్లు అడగాలి, దీనిపై డిబేట్ మాదిరిగా కంటిన్యూ చేయడం ఎందుకు ? కృష్ణా జలాల సబ్జక్టుపై చాలామంది ఎందురు చూస్తున్నారు . దానిపై మాట్లాడవలసి ఉంది . ఇది త్వరగా ముగించి కృష్ణా జలాల విషయం ప్రారంభించితే బాగుంటుంది . చాలామంది మాట్లాడాలని ఇంటరెస్ట్‌తో ఉన్నారు .

శ్రీ డి నాగేందర్ : చిన్న క్లారిఫికేషన్ సర్ . చీఫ్ విప్‌గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు, హోంమంత్రి, రెవిన్యూ మంత్రిగారు మాట్లాడారు కాబట్టి క్లారిఫికేషన్ అడగాలని అన్నారు . ఈ రోజు ముఖ్యమంత్రిగారు డ్రాఫ్ట్ రిజల్యూషన్ మూవ్ చేశారు . తమరిద్వారా ముఖమంత్రిగారిని సూటిగా ఒక ప్రశ్న వేస్తున్నాను. ఈ రిజల్యూషన్ శాంక్టిటీ ఎంత ముఖ్యమంత్రిగారు చెప్పాలి . ఇదే హౌస్‌లో ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం తేవాలని, దేశమంతా దానిని ఆదర్శంగా తీసుకోవాలని రిజల్యూషన్ తెచ్చారు . అది ఇంప్లిమెంట్ అయిందా ? కాకపోతే మరి దీనికి శాంక్టిటీ ఏమి ఉంటుంది చెప్పాలని కోరుతున్నాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మరో విధంగా కూడా ఈ కుంభకోణం పెద్దగా జరగలేదు అనిపెంచుకోడానికి వారు చేసిన ప్రయత్నం ఏమిటంటే, ప్రతి సంవత్సరం 10 , 14శాతం ఆదాయం పెరుగుతోంది . మిగతా రాష్ట్రాలలో కంటే మనకు ఆదాయం బాగా వస్తుంది కాబట్టి పెద్ద అవినీతి, కుంభకోణం జరగలేదనే ప్రయత్నం చేస్తున్నారు . మిగతా రాష్ట్రాలలో రెవిన్యూ ఫీజు 9 శాతం ఉంటే, మన రాష్ట్రంలో 14 శాతం గడిచిన 5 సంవత్సరాలుగా మూడు సార్లు ప్రాపర్టీ వాల్యుయేషన్ పెంచి, ట్యాక్స్ పెంచి, విపరీతంగా ప్రజలను ఇబ్బంది పెట్టి ప్రజల దగ్గర వసూలు చేసిన డబ్బు ప్రాపర్‌గా గవర్నమెంట్ వాడుకునే కార్యక్రమం చేయలేక, ఆదాయం పెరిగింది కాబట్టి ఎక్కడా అవినీతి జరగలేదని చూపించుకునే ప్రయత్నం ఈ మాత్రం సవ్వం కాదని అనిపిస్తుంది . రామసుబ్బా రెడ్డిగారి విషయం మాట్లాడుతూ, మేము చాలామంది మట్లాడాము గానీ the Chief Minister did not even mention his name in his speech. మోరల్స్ గురించి మాట్లాడారు . రామసుబ్బారెడ్డి గారి గురించి మాట్లాడలేదు . ముఖ్య మంత్రిగారు ఇంతకుముందు గుర్తుచేసుకుంటే రెండవసారి ఈ సమస్య ఎందుకు వచ్చింది అంటే హైకోర్టు జడ్జి ఈ మధ్య తప్పు పట్టారు కాబట్టి ఈ సమస్య వచ్చింది .

మ.1.10

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఇంతకు ముందు ఒకసారి ముఖ్యమంత్రిగారు ఒక డబుల్ మర్డర్ కేసులో ముద్దాయిగా వున్న మంత్రిగారి గురించి మాట్లాడుతూ 1988లో ఆయన మీద ఈ కేసు పెట్టినపుడు ఆయన కాలేజ్ స్టూడెంట్, ఇంజనీరింగ్ చదువుతున్నారని అన్నారు. మీరు

కావాలంటే రికార్డ్స్ చెక్ చేసుకోండి. ఆయన కాలేజ్ స్టూడెంట్ కాదు, అప్పటికే సర్పంచ్‌గా రాజకీయాలలో వున్నారు. మీరు ఆయనను ప్రొటెక్ట్ చేయడానికి రాజకీయాలలో వున్న వారిని స్టూడెంట్‌గా చెప్పారు. ఎంత అన్యాయం ఇది? మీకు కావలసినపుడు ఫ్యాక్ట్స్‌ను డిస్టార్ట్ చేయడానికి ఇంత అన్యాయమైన పనులు చేస్తారని చెప్పడానికే నేను ఒక చిన్న ఉదాహరణగా చెప్పాను.

మొన్న రామసుబ్బారెడ్డిగారు హౌజ్‌లో లేని ఒక ఎం.పి. గురించి మాట్లాడుతూ అన్నారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

వాటీజ్ దిస్ ? నేను క్లారిఫికేషన్స్ అడుగుతున్నానండి. నేను డీవియేట్ అయితే అడగండి.

**( మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )**

మేడమ్ స్పీకర్ ః మీరు సబ్జక్ట్ డివియేట్ అయ్యారా లేదా అనేది ప్రక్కన పెట్టండి. మీరు ఒక్కరే 30 , 40 నిమిషాలు క్లారిఫికేషన్ కోసం టైమ్ తీసుకుంటే, గవర్నమెంట్‌కు టైమ్ ఎంత పడుతుందో చెప్పండి.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః వారు 4 గంటల పాటు రిప్లయ్ ఇచ్చారు. మేము క్లారిఫికేషన్ అడగకపోతే ఎట్లా ?

( శ్రీ పి.రామసుబ్బారెడ్డిచే అంతరాయం)

మేడమ్ స్పీకర్ ః (శ్రీ పి.రామసుబ్బారెడ్డి వైపు చూస్తూ) I will allow you to speak. ఎవరెవరు ఎంతెంత సేపు మాట్లాడారు, దానిపైన మంత్రులు ఎంతెంత సేపు రిప్లయ్ ఇచ్చారు అనే వివరాలు నా దగ్గర లిస్ట్ వుంది. మీరొక్కరే క్లారిఫికేషన్‌కు 40 నిమిషాలు టైమ్ తీసుకుంటే, మళ్లీ మంత్రులు రిప్లయ్ ఇవ్వడానికి ఎంత టైమ్ పడుతుంది, మిగిలిన మెంబర్లు కూడా క్లారిఫికేషన్లు అడగాలి కాబట్టి వారికి ఎంత టైమ్ పడుతుందో ఆలోచించండి. ఇంతకు ముందు ఎవరైనా క్లారిఫికేషన్లకు 40 నిమిషాలు టైమ్ తీసుకున్నారా ?

శ్రీ డి.నాగేందర్ ః ఇది ముగ్గురు మంత్రులకు సంబంధించిన ఇస్యూ.

DR.Y.S. RAJASEKHARA REDDY: I will try to be as brief as possible. ఆయన పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకుంటే ఇచ్చుకోమనండి.

( శ్రీ పి.రామసుబ్బారెడ్డిచే అంతరాయం )

MADAM SPEAKER: Please listen. I will allow you to speak.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, 1988 వ సంవత్సరంలో ఆయన మీద కేసు పెట్టినపుడు ఆయన తెలుగుదేశం పార్టీలో వున్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నది కాబట్టి ఆయన మీద తప్పుడు కేసు పెట్టారనే పద్ధతిలో ముఖ్యమంత్రిగారు ఇక్కడ కూడా మాట్లాడడం జరిగింది. నేను ఒక్కటే అడుగుతున్నాను. రామసుబ్బారెడ్డి గారికి సంబంధించి, 1988 గురించి

కాదు నేను మాట్లాడేది, 1998 ఫిబ్రవరిలో పార్లమెంట్ ఎలక్షన్స్ జరిగినపుడు ఈ రామసుబ్బారెడ్డి గారు ఎం.ఎల్.ఎ.గా రెండు బూత్‌లను రిగ్ చేసారని జిల్లా కలెక్టర్, జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ హోదాలో ఎలక్షన్ కమిషన్‌కు రిపోర్ట్ పంపించడం వాస్తవమా కాదా చెప్పండి. ఈ క్యాబినెట్ క్రిమినల్ క్యాబినెట్ అంటే మా మీద చాలా విరుచుకుపడ్డారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

I am quoting a tabloid. సెప్టెంబర్ 24వ తేదీ న్యూస్ టుడే గుంతకల్ నుంచి వచ్చిన వార్తా పత్రికలో వచ్చిన వార్త గురించి చదువుతాను. '' టెండర్ల కైవసానికి ఫాక్షనిస్ట్‌ల విఫలయత్నం'' రైల్వే టెండర్లను కైవసం చేసుకోడానికి విఫల యత్నం చేసారు. గుంతకల్ డి.ఆర్.ఎం. కార్యాలయంలో కాంక్రీట్ స్లీపర్స్ అమర్చే రు.75 లక్షల పనిని పొందడానికి పోటీ పడ్డారు. కడప జిల్లాకు సంబంధించిన వారు తాము మంత్రి రామసుబ్బారెడ్డికి చెందిన వారమని, పనికి ఇతరులు టెండర్లు వేయకూడదని హుకుం జారీ చేసారు. ఇతరులు పని తీసుకుని ఎట్లా చేస్తారో మేమూ చూస్తామని బెదిరించి, పని విలువ కన్నా అత్యధిక శాతానికి టెండర్లు వేసి పని పొందాలని విఫల యత్నం చేసారు. ఫాక్షనిస్టుల బెదిరింపును కొందరు ఖాతరు చేయకుండా టెండర్లను వేసారు. పని విలువ కంటే 11 శాతం తక్కువకే పని చేస్తామని కాంట్రాక్టర్లు టెండర్లను దాఖలు చేసి కడప జిల్లా ఫాక్షనిస్టుల అండతో టెండర్లలో పాల్గొనడానికి వచ్చిన వారి ప్రయత్నాలకు గండి కొట్టారు.'' పాపం వారి అన్యాయాలకు వీలు కాలేదు.

అటువంటి వ్యక్తిని క్యాబినెట్‌లో కొనసాగించకుంటూ పోతే మా సురేష్ రెడ్డిగారు అటువంటి క్యాబినెట్‌ను క్రిమినల్ క్యాబినెట్ అనడంలో, మాఫియా క్యాబినెట్ అనడంలో ఏ మాత్రమైనా తప్పు వుందా ?

మేడమ్ స్పీకర్ : మీరు క్లారిఫికేషన్ అడగండి.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : మిమ్మల్ని అడ్రస్ చేస్తే అది గవర్నమెంట్‌ను అడ్రస్ చేసినట్లే కదా. Please don't take it as if I am addressing you. Through you I am asking the government.

మేడమ్ స్పీకర్ : మీరు గంటసేపు టైమ్ తీసుకుంటే ఎట్లా ? గవర్నమెంట్ రిప్లయ్ చెప్పడానికి ఎంత టైమ్ పడుతుంది, ఆ తరువాత కృష్ణా వాటర్స్ మీద డిస్కస్ చేయడానికి ఎంత టైమ్ పడుతుంది ?

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అటువంటి రామసుబ్బారెడ్డి గారి పైన హైకోర్ట్ జడ్జిమెంట్ ఇస్తే, రెండు వారాల క్రితం "Either MLAs or MPs should reflect the will of the people. They were shocked and surprised as to how a man accused in a double murder case is continuing in the cabinet." అన్నారు. అధ్యక్షా, ఈయనను డబుల్ మర్డర్ కేస్ లోంచి తప్పించడానికి ...

మేడమ్ స్పీకర్ : కృష్ణా వాటర్స్ సబ్జక్ట్ టేకప్ చేద్దామా వద్దా చెప్పండి ముందు. ఇప్పటికి 45 నిమిషాల నుంచీ మీరు క్లారిఫికేషన్ అడుగుతున్నారు. ఇప్పుడు టైమ్ 1.15 దాటిపోయింది. మీరే ఇంత టైమ్ తీసుకుంటే ఇంక మిగిలిన సభ్యులు క్లారిఫికేషన్‌కు ఎంత టైమ్ అడుగుతారు, గవర్నమెంట్ రిప్లయ్‌కు టైమ్ ఎంత తీసుకుంటుంది, కృష్ణా వాటర్స్ సబ్జక్ట్ ఎప్పుడు డిస్కస్ చేస్తాము.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : ఒక్క విషయం మనవి చేస్తాను. మేము అడిగిన విషయాలను గవర్నమెంట్ తన 4 గంటల సమాధానంలో ప్రక్కన పెట్టేసినపుడు వాటి గురించి మేము రెండవసారి క్లారిఫికేషన్ అడగవలసిన అవసరం వుందా లేదా ? కృష్ణ వాటర్స్ డిబేట్ ఈవాళ రాకుండా అడ్డుపడ్డ ఘనకీర్తి ఎవరిదో మనకు తెలుసు, దాని గురించి మమ్మల్ని తప్పు పట్టకండి.

అటువంటి మినిస్టర్‌ను క్యాబినెట్‌లో కంటిన్యూ చేయడానికి గవర్నమెంట్ సెషన్స్ కోర్ట్‌కు ఒక జి.ఒ. ఇచ్చింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా సెషన్స్ కోర్ట్‌కు జి.ఒ. ఇస్తూ, కేసులోంచి మంత్రిగారిని తొలగించమంటే, సెషన్స్ కోర్ట్ ఒప్పుకోలేదు. దానికి వ్యతిరేకంగా గవర్నమెంటే హైకోర్ట్‌కు అప్పీలుకు వెళ్లింది. The High Court also upheld the judgement of the sessions court. అయినా వాళ్లు ఊరుకోలేదు. గవర్నమెంట్ ప్లస్ రామసుబ్బారెడ్డి as an individual, they both approached the Supreme Court. The Supreme Court also upheld the judgements of both the lower courts.

అంత ఇష్యూ జరిగిన తరువాత అటువంటి వారిని క్యాబినెట్‌లో పెట్టుకోవడం నైతికత అవుతుందా లేదా అనేది చెప్పండి ముఖ్యమంత్రిగారూ.

మేడమ్ స్పీకర్ : ఒక్క నిమిషం, మీరు నేమ్ చేసారు కాబట్టి వారికి అవకాశం ఇవ్వాలి. కృష్ణా వాటర్స్ మీద డిస్కషన్ చేయాలి, ఈవెనింగ్ బిల్స్ వున్నాయి, ఇంతసేపు మాట్లాడితే ఎట్లా ?

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మేము కోరేది ఒక్కటే, రాజకీయాలలో నైతికత బాగుండాలనే విషయాన్ని ముఖ్యమంత్రిగారు ఒప్పుకుంటున్నారు. ఆయన మాట్లాడుతూ కొన్ని స్టాటిస్టిక్స్ కోట్ చేసారు.
మ.1.20

ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, కొన్ని స్టాటిస్టిక్స్ కోడ్ చేశారు. క్రిసిల్ రేటింగ్ ఇంత డిస్‌టార్టెడ్ వర్షన్ వచ్చినట్లు చెప్పారనడానికి బాగా ప్రబలమయిన తార్కాణం ఏ.పి. జన్కో. క్రిస్టల్ రేటింగ్ చెబుతూ, ఏ.పి జన్కో అప్పుల కోసం పోయినప్పుడు క్రిసిల్ రేటింగ్ అవసరం వచ్చింది. క్రిసిల్ రేటింగ్ కోసం వెళితే APGENCO was awarded "A" rating. కానీ ఏ రేటింగ్‌అనేది తెలుసా? Please note that. మొదటి రేటింగ్ ట్రిపల్ 'ఎ', రెండవ రేటింగ్ డబుల్ 'ఎ', మూడవ రేటింగ్ సింగిల్ 'ఎ ప్లస్', నాలుగవ రేటింగ్ 'ఎ', దాని క్రింద రేటింగ్ ట్రిపుల్ 'బి' అటువంటప్పుడు ఏ రేటు వచ్చింది? సభను తప్పుదోవ పట్టించినట్లే, ఒక్కసారి తమరే ఆలోచించండి. వారు స్మార్ట్ గవర్నమెంట్‌అని చాలా చెప్పారు. వారి ఏడెనిమిది సంవత్సరాల పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందిందని గవర్నర్స్ అడ్రస్‌కి జవాబు చెప్పినట్లు చెప్పారు. నేను పూర్తిగా రెండు, మూడు క్లారిఫికేషన్స్ అడుగుతాను. గ్రాస్ రేట్, డొమెస్టిక్ గ్రోత్ రేట్ 1993 నుండి 2,000 వరకూ మన రాష్ట్రంలో కేవలం 4.9 శాతం ఉన్నది వాస్తవం కాదా, తరువాత మొత్తం మీద నేషనల్ యావరేజ్ 6.8 శాతం ఉన్నప్పుడు అది వాస్తవం అవునా, కాదా? ఇవన్నీ నేను చెప్పింది కాదు. టెంత్ ప్లాన్ డాక్యుమెంట్ కోడ్ చేస్తున్నాను. As per the same document, GSDP growth rate of the state fell from 5.4% in VIII plan i.e., for the period 1992-97. నైన్త్ ప్లాన్ వచ్చేసరికి 4.6కి తగ్గిపోయిన విషయం వాస్తవం అవునా, కాదా? ఇవి ముఖ్యమంత్రిగారు చెప్పినవి.

మేడమ్ స్పీకర్: కె.ఆర్. సురేష్‌రెడ్డిగారికి బదులు మీరు మాట్లాడి ఉంటే బాగుండేది.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: వారు చెప్పారు, నేను చెప్పకపోతే ఎలా? వారు చెప్పినప్పుడు బాగా ఉంటుంది. మే ము చెప్పేటప్పుడే మీరు అంటారు. అఫీషియల్ అకౌంట్ ఆఫ్‌ది స్టేట్‌మెంట్ రెవెన్యూ మినిస్టర్ ఇచ్చిన అకౌంట్ ప్రకారంగా 81 శాతం

తీసుకువచ్చిన అప్పులు for the year 2002-2003 are going to meet the interest burden alone. ఇది వాస్తవం అవునా, కాదా చెప్పమనండి. అలాగే విదేశాలకు విపరీతంగా వెళుతున్నా, నేను విదేశాలకు పోతున్నప్పుడల్లా స్విట్జర్‌ల్యాండ్ బ్యాంకులో డబ్బులు దాచుకోవడానికి పోతున్నానని అంటున్నారు కానీ కానేకాదు, నేను కేవలం ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ తీసుకురావడానికి అక్కడి నుండి విపరీతంగా ఇండస్ట్రీస్ తీసుకురావడానికిఅని ముఖ్యమంత్రి ఇప్పుడు కూడా అన్నారు. The flow of Foreign Direct Investment to Andhra Pradesh to that of percentage of total flows to India for the period 1995-2000 is just below four per cent. మన జనాభా లెక్కల ప్రకారంగా తీసుకొన్నా 8 శాతం ఉండాలి. కానీ ఇక్కడ నాలుగు శాతమే ఉంది. ఇది వాస్తవం అవునా, కాదా చెప్పమనండి. మన రాష్ట్రంలో విపరీతంగా చాలా ఇండస్ట్రీలలో నిరుద్యోగత పెరిగిపోతోంది. రాజ్యసభలో for the financial year 2001-2002, 2002-2003 the number of industrial employees, who were affected in Andhra Pradesh by closure or lock outs of industry was as high as 7.1 lakhs as against the national figure of ten lakhs. మొత్తం భారతదేశంలో 10 లక్షల మంది గడచిన రెండు సంవత్సరాలలో ఇండస్ట్రీలలో చూసినట్లయితే నిరుద్యోగులుగా ఉన్నారు. అంతకుముందు ఉద్యోగాలలో ఉన్నవారు నిరుద్యోగతకు గురయితే.....

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ః కృష్ణా వాటర్ గురించి సమయం లేకపోతే ఎవరినీ బ్లేమ్ చేయకూడదు.....

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అక్కడి నుండి వారు మాట్లాడేటప్పుడు మాట్లాడరు, ఇప్పుడు ఎందుకు మాట్లాడతారు? ముఖ్యమంత్రి చెప్పినప్పుడు ఇవన్నీ కూడా ఇర్రిలెవెంట్ తింగ్స్‌అని మీరు అని ఉంటే, ఇద్దరినీ సమానంగా చూస్తున్నారని అనుకునేవారము. మేము అప్పుడు ఇంటరప్ట్ చేసి మాకు కూడా అటువంటి అవకాశాలు ఇవ్వండన్నాము. ఆయన గవర్నర్స్ అడ్రస్‌కి సమాధానం చెప్పినట్లు చెప్పారు. మరి మేము కూడా చెప్పాలికదా?

మేడమ్ స్పీకర్ః ముఖ్యమంత్రిగారు రిప్లయికి 1.40 ని.లు తీసుకున్నారు, మీరు క్లారిఫికేషన్‌కి 1 గంట తీసుకుంటే ఎలా? మళ్లీ రిప్లయి తీసుకోవాలి కదా, ఎలా?

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా మన రాష్ట్రం చాలా ఫాస్ట్ మూవింగ్ అంటున్నారు. పైన చెప్పిన దానికి జి.ఐ.డి.పి., కాదు, పర్ క్యాపిటా ఇన్‌కమ్ ఎఫ్.డి.ఐ.ఇంక్లోజర్ కాదు, అన్‌ఎంప్లాయిమెంట్ రేట్‌లో మూవింగ్ వెరీ ఫాస్ట్. మొత్తం భారతదేశంలో గడచిన రెండు సంవత్సరాలలో ఇండస్ట్రీలలో 10 లక్షల మంది ఉన్న వారికి ఉద్యోగాలు పోతే, మన రాష్ట్రంలో 7.1 లక్షల మంది ఉన్నారు. We are moving very fast in unemployment, we are moving very fast in the suicides of farmers as well as weavers, we are moving very fast in AIDS. మహిళలపైన అత్యాచారాలలో భారతదేశంలో నంబర్.1వ స్థానంలో మనమే ఉన్నాము. వాటిలో చాలా గొప్పగా పోతున్నాము. ముఖ్యమంత్రిగారికి తమ ద్వారా తెలియచేసేదేమంటే, మొన్న మా సురేష్‌రెడ్డిగారు చాలా క్లియర్‌గా డిమాండ్ చేశారు. చాలా పెద్ద పెద్ద వారి పేర్లు ఈఅవినీతి కుంభకోణంలో ఇరుక్కోవలసి వస్తోంది కాబట్టి ఈ అవినీతి ఇంత పెద్ద ఎత్తున జరిగిపోతోంది కాబటి చాలా రకాల స్కామ్స్ ఇక్కడ జరుగుతున్నాయి, కాబట్టి ముఖ్యమంత్రి ఎంతో కొంత వైకేరియస్ రెస్పాన్సిబిలిటి వహించవలసి ఉంటుందా, లేదా? నీలం సంజీవరెడ్డిగారు కేవలం హైకోర్ట్ తప్పు పట్టిందని వారు -- " The Government does not appear to be very impartial in selecting the districts for nationalization of buses. " అంటే ఆయన వైకేరియస్ రెస్పాన్సిబిలిటి ఫీలయి ముఖ్యమంత్రిగా రాజీనామా చేశారు. అటువంటి ఆనవాయితీలు ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో మనం ఉన్నాము. అటువంటి పెద్ద వారిని దయచేసి గుర్తు తెచ్చుకుంటే బాగుంటుంది. లాల్ బహదూర్‌శాస్త్రి, వి.పి. సింగ్ అంత పెద్ద వార్ల గురించి మాట్లాడుకోవలసిన అవసరం లేదు. వారు మిగిలిన ప్రాంతాలకు సంబంధించిన వారు. మన ప్రాంతాలకు సంబంధించి విలువలు నిలబెట్టగలిగిన ఒక

నేత మాజీ ముఖ్యమంత్రి వైకేరియస్ రెస్పాన్సిబిలిటి ఫీలయి రాజీనామా చేశారు. అదే విధమయిన పద్ధతిలో మన ముఖ్యమంత్రిగారు నడవాలి. వారికి టెక్నికల్‌గా బలముంది. ఈ రాష్ట్రాన్ని పరిపాలన చేయవచ్చు, కానీ మారల్‌గా వారు రైట్ పోగొట్టుకున్నారు. ఒకటయితే సరి, రెండయితేసరి, ఎన్నో రకాల కుంభకోణాలు. దయచేసి పరిశీలించమనండి. ఇండియన్ మేడ్ ఫారెన్ లిక్కర్ కుంభకోణం, ప్రైవేట్ అగ్రిమెంట్లకు సంబంధించి, కాకినాడ పోర్ట్‌కి సంబంధించి, గవర్నమెంట్ ఆస్తుల అమ్మకాలకు సంబంధించి, ఇండియా సిమెంట్ కన్‌సెంట్‌కి సంబంధించి, షుగర్ ఫ్యాక్టరీస్ అమ్మిన కుంభకోణం, ఎల్ అండ్ టికి ల్యాండ్ ఇచ్చిన కుంభకోణం, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ దగ్గర మళ్లీ కొత్తగా ల్యాండ్ ఇస్తున్నారు, అది 60 అంతస్తుల భవనం అదీ కుంభకోణంగా తయారవ్వబోతోంది. ఇన్ని కుంభకోణాలు స్వయంగా వారి పైన వచ్చాయి. వీరు ఎక్కడయినా, ఏ ఒక్కసారయినా ఒక్క హౌజ్ కమిటికి ఒప్పుకోవాలన్నా వీరికి రిమోటెస్ట్‌గా ఎక్కడా తగలదు. వీరికి సంబంధించి పెద్ద పెద్ద అధికారులకు, సంబంధించిన మంత్రులకు ఇబ్బంది జరుగుతోందన్నప్పుడు చిన్న చిన్న హౌజ్ కమిటీలు వేశారు, స్కాలర్‌షిప్స్ కమిటి లాంటివి. కానీ ఎక్కడా పెద్ద పెద్ద వాటికి సంబంధించి వేయలేదు. స్కాలర్‌షిప్స్‌స్కామ్‌లోనే ఒక్క జిల్లాలోనే గడచిన 5 సంవత్సరాల్లో రు.65 కోట్ల అవినీతి కనబడింది. ఇన్ని అవినీతులు ఉన్నాయి. నేరుగా ముఖ్యమంత్రిగారి పేరుంది. చిన్న చిన్నవి చాలా ఉన్నాయి. ఫేక్ నోట్, ఏలేరు, కోలా కృష్ణమోహన్, కోఆపరేటివ్ బ్యాంకుల స్కామ్, జయభేరి ల్యాండ్, నీరుమీరు, జన్మభూమి, స్టేషనరీ స్కామ్, ఫుడ్ ఫర్ వర్క్, సోమశిల, జె.కె., వాటర్‌షెడ్స్, టైమర్‌స్కామ్, ఫేక్ వేజస్ స్కామ్, ఫాడర్ స్కామ్ ఇవన్నీకూడా చాలా చాలా ఉన్నాయి. నేరుగా పారదర్శకులుఅని అనిపించుకోవలసి ఉందన్న విషయం వీరికి పూర్తిగా తెలుసు. ఏ మాత్రం అనుమానం లేదు. కృష్ణాయాదవ్‌ని టోటల్ స్కేప్‌గోట్ చేద్దామని చెప్పి డిసైడ్ చేసుకున్నారు. సుప్రీం కోర్ట్ జడ్జిత్ ఇన్వెస్టిగేషన్‌కి ఒప్పుకుంటున్నారు.

మ.1.30

సుప్రీం కోర్టు జడ్జీతో మానిటరింగ్ చేయించడానికి ఒప్పుకొంటామని అంటున్నారు. నిన్న 'బిగ్ బాస్' సంగతి బయటకు వచ్చింది. ఈ 'బిగ్ బాస్' ఎవరు. మీ పార్టీకి సంబంధించిన పార్లమెంట్ సభ్యుడు, ఇంతకు ముందు మాజీ పార్లమెంట్ సభ్యునిగా ఉండి, మొన్న ఎన్నికల్లో పోటీ చేసి ఇప్పుడు పార్లమెంట్ సభ్యుడైనాడు. అటువంటి మూర్తి గారి కుమారుడు, రామారావు గారు కెనడాకి చెందిన ఇ.పి.సి.ఎల్. కంపెనీకి లెటర్ వ్రాస్తూ, 'బిగ్ బాస్‌కి మనం అనుకొన్న మేరకు మూడు కోట్ల రూపాయలు ఇచ్చాము' అన్నారు. వారి అగ్రిమెంట్ చూస్తే, అంతకు ముందు ఇ.పి.సి.ఎల్ దగ్గర మీరు కొన్నప్పుడు, నాలుగు శాతం డెట్ ఈక్విటి మరొక.........

(మైక్ కట్ చేయబడింది. )

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- ఎంత సేపు మాట్లాడతారండి. ఎజండాలో ఉన్న ఇష్యూలన్ని ప్రక్కన పెట్టారు.

శ్రీ డి.నాగేందర్ :- ఆయన ముగిస్తున్నారు. మా డిమాండ్ చెప్పనీయండి. మైక్ ఇవ్వండి.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- ఏమి డిమాండ్ చెపుతారు ? మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి. గంటకు పైన మాట్లాడారు. ఇంకా క్లారిఫికేషన్ ఏమిటి? దయచేసి కూర్చోండి. I have given him ample time.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, రామారావు గారు వ్రాసిన ఉత్తరంలో , రామారావు, ఇ.పి.ఎస్.ఎల్‌కి ఉన్న అరేంజ్‌మెంట్‌లో అంతకు ముందు 6 కోట్ల రూపాయలు క్యాష్‌గా ఇచ్చినట్లు ఉంది. ఆ ఆరు కోట్ల రూపాయలు, అంతకు ముందు ముఖ్యమంత్రి గార్కి మూడు కోట్ల రూపాయలు ముడుపులుగా వెళ్లాయన్న విషయమై గట్టిగా చెపుతున్నారు. ఆ ఆరుకోట్ల రూపాయలు, ఈ మూడు కోట్ల రూపాయలు మొత్తం కలిపి 9కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి గార్కి చెందినట్లు చాలా గట్టిగా అనుమానాలు ఉన్నాయి. ఈ లెటర్‌లో "In my absence please follow up Mr. R.K. Narora and P.K. Prasad for getting up EOPL amendments approved by Government of Andhra Pradesh. " మూడు కోట్ల రూపాయలు, ఆరు కోట్ల రూపాయలు ఇచ్చినట్లుగా ఉంటే.........

(అంతరాయం )

నేను చెప్పడం పూర్తి చేయలేదండి. ఈ ఇ.పి.ఎస్.ఎల్. అమెండ్‌మెంట్స్ సబ్సిక్వెంట్‌గా జరిగియా లేదా అనే విషయం బయటకు రావాలి. ఈ రోజు ముఖ్యమంత్రి గారు క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ పై ఒక డ్రాఫ్ట్ రిజల్యూషన్‌ని సభలో పెట్టారు. సేషన్‌వైడ్‌గా చర్చించడానికి గాను జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేయాలని అడుగుతున్నారు. మన క్యాబినెట్ it is a criminal cabinet, Mafia cabinet. మనం ఇంతమందిని పెట్టుకొని, వారిని అడగడం ఎందుకు అధ్యక్షా. Charity should start at home. ముందుగా మనం క్లీన్ అవుదాము. First let our houses get cleaned.

(అంతరాయం )

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సుప్రీమ్ కోర్టు జడ్జీతో విచారణ అంటున్నారు. సుప్రీం కోర్టు విచారణకు సంబంధించిన terms of reference ఏమిటి? ఆ terms of reference గురించి మేము కోరుతున్నాము. చిన్న చిన్న స్కామ్స్ కాకుండా......

(అంతరాయం )

శ్రీ కె. శ్రీహరి :- పాయింట్ ఆఫ్ ఆర్డర్. రాజశేఖరరెడ్డి గారు ప్రతిపక్ష నాయకుని హోదాకి తగినట్లుగా, హుందాతనం మర్చిపోయి, అవగాహన లేకుండా మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు మొత్తం క్యాబినెట్‌ని 'క్రిమినల్ క్యాబినెట్' అని మాఫియా అని చెప్పారు. మన కుటుంబ చరిత్ర ఏమిటి, మన చరిత్ర ఏమిటి? మన కుటుంబ చరిత్రను, మన నేర చరిత్రను మర్చే పోయి, ఎటువంటి రాజకీయాలు చేస్తున్నామన్న విషయం మర్చిపోయి మాట్లాడుతున్నారు. కడప జిల్లా రక్తపుటేరులు పారిస్తున్న విషయాన్ని మర్చిపోయి, కడప జిల్లాలో ముఠా తగాదాలు పెట్టి, రాజకీయంగా పబ్బం గడుపుకొంటున్న విషయాన్ని మర్చిపోయి, రాజకీయ ప్రత్యర్థులను హత్యలు చేయిస్తున్న సందర్భం మర్చిపోయి మాట్లాడుతున్నారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దివాకరరెడ్డి, మైసూరారెడ్డి ''సారా జశేఖర్''గా రాజశేఖరరెడ్డిగార్ని అభివర్ణించి కాంగ్రెస్ పార్టీ నుండి తప్పించమనప్పుడు, కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినెట్ మొత్తం తీర్మానం చేస్తే, ఆ చరిత్రని మర్చిపోయి 'గురివింద గింజ తన నలుపెరుగనట్లు ' మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది సబబు కాదా అని రాజశేఖరరెడ్డి గార్కి సవాలు చేస్తున్నాను.

కె.ఆర్. సురేష్ రెడ్డి గారు ఈ చర్చని ప్రారంభిస్తూ ఉర్దూలో ఒక వాక్యం చెప్పారు. **జైసే జైస్ లోగ్, వయిసే వయిసే కామ్,** ముందు ఆ వాక్యానికి మాకు అర్థం తెలియలేదు. చాలా చక్కగా చెప్పారనిపించింది. ఈ రోజు రాజశేఖరరెడ్డి గారు మాట్లాడుతుంటే, సురేష్ రెడ్డి గారు చెప్పిన పదాలకు నిలువెత్తు అద్దంగా ఈనాడు రాజశేఖరరెడ్డి గారి మాటలను అనునయించుకోవచ్చు. మీరా మాకు నీతులు చెప్పేది ? మీరు సరి చూసుకోండి. సరి చూసుకొని మమ్మల్ని అనండి. మీరు

ఏదో ఒక ఆపోహని, నిజం అని ప్రజలకు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీ స్థాయిని దిగజార్చుకోకండి. మీ స్థాయిని గుర్తెరిగి మాట్లాడమని కోరుతున్నాను.

బిగ్‌బాస్ గురించి మాట్లాడుతూ వచ్చారు. who is big boss అని వ్రాసిన ప్లెకార్డులో క్రింద సి.ఎల్.పి. అని ఉంది. ఈ ప్రశ్నే ప్రొద్దుటి నుండి మాకు ఉంది. సి.ఎల్.పి. కి బిగ్ బాస్ ఎవరో, కాంగ్రెస్‌కి బిగ్‌బాస్ ఎవరో అర్థం కావడం లేదు. జిల్లాకో నాయకత్వం, ప్రాంతానికో నాయకత్వం, ఊరూరికో నాయకత్వం, ఉదయానికో నాయకత్వం, సాయంత్రానికో నాయకత్వం. ఇన్ని రకాల నాయకత్వాలు కలిగి, బిగ్‌బాస్ వేషాలు వేసే కాంగ్రెస్ వారు , who is big boss? CLP అని వ్రాస్తే ముందు ఆ ప్రశ్నకు సమాధానం చెప్పుకొని, ఈ ప్రశ్న మాకు వేస్తే బాగుంటుంది. మ బాస్ నారా చంద్రబాబునాయుడు, మా బాస్ నారా చంద్రబాబు నాయుడు అని గర్వంగా చెప్పుకొంటున్నాము. మా బాస్ ప్రపంచ దేశాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఒక మంచి గుర్తింపు తెచ్చారు. తన శక్తి సామర్థ్యాలతో, తన దూరదృష్టితో ఆంధ్ర ప్రదేశ్ కీర్తిని ప్రపంచ దేశాలలో గర్వంగా చాటి చెప్పాడు. మరి మీరేం చేశారు. మీ నేర చరిత్రని తీసుకుని ప్రపంచ దేశాలకు వెళదామా? ఎక్కడికి వెళదాము. దయచేసి ఆలోచించండి. ఇంకెప్పుడూ చంద్రబాబునాయుడు గారితో పోల్చుకొనే ప్రయత్నం చేయకండి. ప్రజలకు చేరువయ్యే ఆలోచన చేయండి. మీ చరిత్ర ని మర్చిపోయి, తెలుగుదేశం పార్టీపైన దుమ్మెత్తి పోయడం, దుష్ప్రచారం చేయడం సబబు కాదు. ఈసారైనా మార్చుకోవాలని కోరుతున్నాను. అంతేకాకుండా, ఫోర్జరీ లేఖ అని ఈనాడు పేపర్‌లో వచ్చింది. ఎవరైతే లెటర్ వ్రాశారని చెప్పారో వారు కోర్టు ముందు, అధికారుల ముందు అది ఫోర్జరీ లేఖ అని సబ్మిట్ చేసిన వార్త వచ్చింది. డాక్యుమెంటేషన్ కూడా చేశారు. దానిని ప్రక్కన పెట్టి ఈనాడు రాజశేఖరరెడ్డి గారు మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది సబబు కాదు. ఈ రాష్ట్రనికి సంబంధించినంత వరకు కృష్ణా జలాలపై మాట్లాడాల్సినఅవసరం ఉంది. ఇప్పటికే నాలుగు రోజుల సభా సమయం గడచిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, రైతాంగం కృష్ణా జలాల విషయమై సభ ఏమి చర్చిస్తుందో అని ఎదురుచూస్తోంది.

మ.1.40

సమయాన్ని వేస్ట్ చేస్తూ క్లారిఫికేషన్స్ అని అడిగి ఒక గంట సేపు ఉపన్యాసమిచ్చారు. ఆ పస లేని ఉపన్యాసం ద్వారా బురద జల్లడానికి ప్రయత్నం చేయడం సబబు కాదు. ప్రతిపక్ష నాయకుని హోదాకు ఇది తగదని మీ ద్వారా గౌరవ రాజశేఖర్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి : స్పీకర్ మేడమ్, మంత్రి గారో, ముఖ్యమంత్రి గారో లెటర్ ఎవరు రాశారో కానీ, ఆ లెటర్ ఎవరు రాసినా దానిని వారు ఫేక్ లెటర్ అన్నారు. ఆ వ్యక్తి ఎవరు అంటే రామారావు గారు. ఇక్కడ ఉంది కాబట్టి చెబుతున్నాను. డైరెక్టర్ కోనసీమ పవర్ స్టేషన్ లిమిటెడ్ ఆ లెటర్‌లో My father, Mr. Murthy, ex MP is contesting. అంటే అతను తెలుగుదేశం ఎమ్‌పి గారి కుమారుడు. ఆయన ఈ లెటర్‌ను తప్పకుండా డినై చేస్తారు. డినై చేయడనే ప్రశ్నే లేదు. దీనికి తోడు ఈ లెటర్ ఏదయితే ఉందో దాని మీద నేను అడుగుతున్నాను. స్పీకరు గారికి నేను దీనిని ఇచ్చాను. అసలు ఈ లెటర్ నకిలీదా, మంచిదా? దీనిని నేను సృష్టించలేదు.

( అంతరాయం )

సృష్టించింది ఎవరు? మీరు. ఇది నకిలీదా? ఒరిజినలా? తర్వాత ఈ బిగ్ బాస్ ఎవరు? నిన్న నేను మాట్లాడిన దానిలో చూడండి, కావాలంటే నా రికార్డులు మీరు వెరిఫై చేయండి. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడిగారి పేరు నేను మాత్రం ప్రస్తావన చేయలేదు మిత్రమా. అది ఊహించుకుని ముఖ్యమంత్రి గారు కూడా నా మీద బురద జల్లే విధానమే గాని నేను వారిని

గురించి నిన్న ప్రస్తావించలేదు. ఇప్పుడు ఇరిగేషన్ మినిస్టర్ గారు కూడా మా బిగ్ బాస్ ఆయనే అన్నాడు. నాకు సంబంధం లేదు. నేను చెబుతున్న దానిపై నేను .... I am sticking on to this letter.

( అంతరాయం )

నన్ను ఎవరూ డైవర్ట్ చేయలేరు మిత్రమా. స్పీకర్ మేడం, నన్ను వారెవరూ డైవర్ట్ చేయలేరు. I am speaking on this letter. I am asking the Government whether it is forgery or original. Who is this Big Boss? Again, I am reiterating that.

ఈ జె.సి. కేసిని ఎవరు అయితే ఈ ఉత్తరం రాశారో, ఆయన సింగపూర్ కోర్టులో కేస్ ఫైల్ చేశారు. ఆయన ప్లైన్‌టిఫ్ నుంచి అఫెడవిట్ 14th Page. 17th Paragraph (a) An agreement was made orally between the parties of KPCL and VBC Ferro Alloys Ltd., and its assignees assigned at the Plaint Office at No. 8, Aligned Revenue 3, Okwel Building, Singapore on or about 15th July, 1999. Terms of the oral agreement were followed. At the request of the Plaint the VBC group agreed to make payment to various creditors to the Plaint in Andhra Pradesh of a sum of 30 million Indian rupees. Such payment was to be made for and on behalf of the plaints. CÐèþÓMæü$…yé ¼ ÌZ £æþÆŠÿz ÌZ By letter dated 25th August 1999 Mr. Rama Rao, M.D of KPCL to the parties the sum of Indian rupees 30 million has been duly paid. నేను అడుగుతున్నాను మేడమ్. మీరు హైకోర్టు జడ్జిని వేసి ఈ లెటర్‌లో ఉండే బిగ్ బాస్ ఎవరు? ఈ రూ. 3 కోట్లు ఎవరికి ముట్టాయి? తర్వాత ఈ లెటర్ రాసినది తెలుగు దేశం ఆయన కాబట్టి ఈజీగా .... రాత్రి అంతా చాలా మంది ఏ ఆఫీసు నుంచి చేశారో నేను పేరు చెబితే బాధ పడతారు కానీ ఫోన్‌లు చేసి వారితో మాట్లాడి, పత్రికాధిపతులకు ఫోన్ చేయించి , ఎలాగోలాగా దానిని డినయ్ చేయించుకున్నది నాకు తెలుసు. ఇవన్నీ ఎందుకు ? ప్రభుత్వాన్ని ఎందుకు అడుగుతున్నానంటే In my absence please follow up Mr. R.K. Narora and P.K. Prasad for getting our EOPL amendments approved from the Government of Andhra Pradesh. ఇ.ఓ.పి.ఎల్. అంటే ప్రభుత్వం ఇన్వాల్వ్ అయింది. ప్రభుత్వం ఇఓపిఎల్ లో సవరణకు రూ. 3 కోట్లు కావాలన్న దానికి ఈ రూ. 3 కోట్లు పే చేశారు. ఆ విధంగా సవరణ చేసిన దానికి ఆ బిగ్ బాస్ ఎవరు? అవన్నీ తేలాలి. కాబట్టి గవర్నమెంట్ ఈ లెటర్ మీద సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం దీనిని తేల్చవలసిన అవసరం ఉంది. ఇది అసలుదా, నకిలీదా , దీనిపై అగ్రిమెంట్ ఎంటర్ అయ్యారా? ఇ ఓ పి ఎల్ చేశారా? సింగపూర్ కోర్టులో ఈ అఫిడవిట్ లో ఈ లెటర్ ఫైల్ అయిందా? కాబట్టి హైకోర్టు జడ్జిని అంటే రిటైర్డ్ జడ్జిని కాదు, పని చేస్తున్న వారిని పెట్టాలి. నేను సిబిఐ ని అడగడం లేదు. సిబిఐ కేసులన్నీ నీరు గారి పోతున్నాయి. వారి ఆధ్వర్యంలో ఉన్నాయి కాబట్టి వారు ఏమీ దీన్ని గురించి పట్టించుకోరు. ఇది నకిలీ సర్టిఫికేట్ అని మంత్రి గారు కూడా అన్నారు. వాళ్లు సస్పెండ్ గాక ఇంక ఏమి చేస్తారు? అందువల్ల హై కోర్టు జడ్జితో విచారణ చేయించి ఇండిపెండెంట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీతో ప్రభుత్వం విచారణ చేయిస్తారా? దానికి సంసిద్ధంగా ఉన్నారా? అది అసలుదో, నకిలీదో ఆ బిగ్ బాస్ ఎవరో తేల్చాలి.

( అంతరాయం )

ఊరికే డైవర్ట్ చేయాలి అంటే కుదరదు మిత్రమా . క్యాటగారికల్‌గా ఒక ప్లైన్‌టిఫ్ అఫెడివిట్‌లో ఉంది నేను పేజీలతో సహా చెప్పాను. సింగపూర్ హైకోర్టులో ఉంది. ఇక్కడ తేల్చుకోవడం పెద్ద సమస్య కాదు. ఒక హైకోర్టు జడ్జిని వేసి దీనిని తేల్చండి. దీనిని పరిష్కారం చేయండి. వారు 24 గంటలలో, 48 గంటలలో ఎవరైనా తేలుస్తానని ముఖ్య మంత్రి గారు అన్నారు. It is a fit case to be investigated by C.B., C.I.D.

SRI P. ASHOK GAJAPATHI RAJU: అధ్యక్షా, ఇది చాలా విచిత్రంగా ఉంది. మనం శాసన సభ సభ్యులుగా ఏ విషయమైనా ఇక్కడ లేవనెత్త వచ్చు. This House gives us freedom of speech. బాధ్యతల నుంచి ఫ్రీడమ్ కాదు . Freedom of speech. ఎందుకు అవతలి వారు మా పైన స్యూట్ వేయలేరు అంటే We are protected by the Constitution from whatever we talk. Our Parliamentary Practices say that we have to satisfy ourselves about the authenticity before we quote from any book or paper. Ðèþ$¯èþ òªO¯èþ As a legislator. మన పైన బాధ్యత ఉంది. ఎవరో ప్రైయివేట్ వారు ఒక ఉత్తరం రాశారట. ఏదో ఒక కాగితం ఇక్కడకు తీసుకు వచ్చి పెట్టారు. what does he say? Correspondence between two other fellows. According to Paper reports he, himself, has released the letter. The other person calls it as a forgery. Who has to solve it? మీరు చెత్త అంతా తీసుకు వచ్చి ఇక్కడ పెట్టి మనకు ఉన్న సమయాన్ని అంతా వృధా చేసి, అసలు సబ్జెక్ట్‌కు న్యాయం రాకుండా చేయడం ప్రజానీకానికి శ్రేయస్సా? వారు ఏమి తేల్చుకోవాలంటే దానికి వారు Let them go anywhere. . Government is not a wastepaper basket for them. This much I am very, very clear. The subject of criminalization of politics is a very vast subject. It covers the whole country, the legal system, and executive and political systems. But, how are we addressing to these problems? అదేమీ వద్దు, ఆయనకు ఎవరో బిగ్ బాస్ వచ్చారు. Who is this Big Boss? Srihari calls Sri N. Chandrababu Naidu as our boss. Who is Big Boss? Is this forum meant to say all these things? లేకపోతే ఉచిత సలహా ఇచ్చారు నాకు ప్రింటింగ్ ప్రెస్ పెట్టమని. ఇదీ ఆయన పార్లమెంటేరియన్ వ్యవహారం .

Dr. M.V. MYSOORA REDDY: మంత్రి గారు ఇంత బాధ్యతా రహితంగా మాట్లాడతారని నేను అనుకోవడం లేదు. ఇది సీరియస్ మేటర్ . రూ. 3 కోట్లు ఎవరికో పే చేసి , అలా పే చేశారని , ఉత్తరం రాశారని అంటే , వాడెవరో రాశాడు వీరికి, వీడెవరో రాశాడు వాడికి అంటున్నారు. ఇక్కడ ఉన్నది నేను క్లియర్‌గా చదివి వినిపించాను. The EOPL amendments approved from the Government of Andhra Pradesh on or before 30th September, which is very crucial for the project.
మ.1.50

అంటే గవర్నమెంటు ఇన్‌వాల్వుమెంటు క్లియర్‌గా వుంది. ఆ గవర్నమెంటులో ఉండే బిగ్‌బాస్ ఎవరు? నేను సూటిగా అడుగుతున్నాను. సుప్రీం కోర్టు జడ్జిని వేసి వీటిని విచారణ చేయిస్తారా చేయించరా? చేయించలేకపోతే మీరు ఒప్పుకున్నట్లే నేను కాదనడం లేదు.

మేడమ్ స్పీకర్: ప్రభుత్వం దగ్గర నుంచి రిప్లయి వుంటుంది కదా? ఒక్కొక రిప్లయి రాదండి, అందరిని అడిగిన తరువాతే ప్రభుత్వం నుంచి సమాధానం వుంటుంది.

డా. ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, నీరు కారుస్తారని మాకు తెలుసు, ఇది అంతా కలగాపులగం చేసి నీరుకారుస్తారనే ముందే చెప్పినాము. నకిలీ స్టాంపుల కుంభకోణం పోతుంది, కుంభకోణాలు పోవాలనే, గవర్నర్ స్పీచ్ మీద రిపిటీషన్ ఉన్నట్టు , ఇది కేవలం అన్యాయం, ఉత్తరం రాసిన దొంగ, దొంగ అని ఒప్పుకుంటారా? వాళ్ల తెలుగుదేశం పార్టీ ఎం .పి. కుమారుడు వాళ్ల బిగ్‌బాస్‌కి ఇచ్చారని ఒప్పుకుంటున్నారు. మీరు వీటిని విచారణ జరిపిస్తారా లేదా? అని సూటిగా అడిగాను. డైరక్టు ఎలిగేషన్, ఇంత కంటే ఏమి చెప్పలేము. ఏది కాదండీ మేమే తిన్నాము అంటే మీఇష్టం అండీ, ఏమి నైతిక విలువలు, మీరు కోర్టు కేసుల్లో నైతిక విలువలు పాటించమంటే, లేదు అంటారు.

డా. వై .ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారేమో సుప్రీమ్ కోర్టు జడ్జితో విచారణకు సిద్ధమే అన్నారు. సురేష్ రెడ్డిగారు మొదటి రోజున మంగళవారం నాడు సుప్రీం కోర్టు జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అవినీతి కుంభకోణాల్లో ఇరుక్కుపోయిన ముఖ్యమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు తప్పుకొని తమ పార్టీకి సంబంధించిన మరొకరిని ముఖ్యమంత్రిగా చేసుకొని విచారణ కొనసాగించే కార్యక్రమం చేయండి. టరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో కేవలం ఈ కృష్ణ యాదవ్ నకిలీ స్టాంపు స్కామే కాకుండా ఈకోనసీమ పవర్‌కు సంబంధించిన మూడు కోట్ల రూపాయల పేమెంటుకు సంబంధించిన అవినీతి ఆరోపణ, ఐఎంఎఫ్ఎల్‌కు సంబంధించిన ప్రతి సంవత్సరం 300 కోట్ల రూపాయలు అధికంగా తీసుకుంటున్న ఆరోపణ. రాష్ట్రంలో ఇంతవరకు జరిగిన ప్రయివేటు పవర్ పర్చేజ్ అగ్రిమెంటుకు సంబంధించిన అవినీతి ఆరోపణ, కాకినాడ పోర్టుకు సంబంధించిన అవినీతి కుంభకోణం ఆరోపణ, గవర్నమెంటు ప్రాపర్టీస్ సేల్‌కు సంబంధించిన అవినీతి ఆరోపణ, ఇండియా సిమెంటుకు సంబంధించి కన్‌సెషన్ ఇచ్చిన ఆరోపణ, సేల్ ఆఫ్ షుగర్ ఫ్యాక్టరీస్, సేల్ ఆఫ్ కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్సుకు సంబంధించిన ఆరోపణలు, ఎల్ అండ్ టికి ఎలాట్ చేసిన ల్యాండ్‌కు సంబంధించిన ఆరోపణ, నిన్న వార్త పేపర్లో వచ్చింది, జూబ్లిహిల్సు చెక్‌పోస్టులో 60 అంతస్థుల బిల్డింగ్‌కు మరొక 6 ఎకరాల స్థలాన్ని దారాదత్తం చేయబోతున్నారు ఆరోపణలు కలిపి మొత్తాన్ని సుప్రీం కోర్టు జడ్జితో ఎంక్వైరీ చేయించండి. ఆ ఎంక్వైరీ సక్రమంగా రాగద్వేషాలకు అతీతంగా జరగడం కోసం ప్రస్తుతం ముఖ్యమంత్రిగారు వెంటనే తొలగి తన ప్లేస్‌లో ఏ ఒక్కరినైనా anyone preferably from weaker sections may be given a chance. ఇంత పెద్ద ఆరోపణలు పుంఖానుపుంఖానులుగా వస్తున్నాయి. ఈ రాష్ట్ర ప్రగతికి ఏ కొంచెము కుంటుపడుతున్నా నేను ఒక్క క్షణం ఉండనని ఆయనగారే అన్నారు. రాష్ట్ర ప్రగతి పూర్తిగా కుంటుపడిపోయింది అనేది అన్ని రకాలుగా ఉదహరించినాము. ఫారెన్ డైరక్టు ఇన్‌వెస్టుమెంటు తగ్గిపోయింది, ఆత్మహత్యలు పరంపరలు కొనిసాగిపోతున్నాయి, మహిళలపైన అత్యాచారాలు మరింత పెరిగిపోయాయి, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం లేదు. ఇన్ని రకాలుగా రాష్ట్రం అన్యాయం అయిపోతుంది కాబట్టి అవినీతి కుంభకోణాల్లో విపరీతంగా ఇరుక్కుపోయింది. వారు తప్పుకున్నప్పుడు ఆ పార్టీకి సంబంధించిన వీకర్ సెక్షన్సుకు సంబంధించిన వారిని పెట్టమనండి, శ్రీ కడియం శ్రీహరిగారిని పెట్టమని చెప్పమనండి, ఇప్పుడు దేవేందర్‌గౌడ్ గురించి మాట్లాడలేము కారణం ఏమంటే ఆయన పైన కూడా ఇప్పుడు నీడలు ఉన్నాయి కాబట్టి దేవేందర్‌గౌడ్‌గారిని ఈ సమయంలో ముఖ్యమంత్రిగా సజెస్టు చేయలేము. శ్రీ కడియం శ్రీహరిగారు తప్పకుండా మేలైన విధంగా ఒక మంచి ముఖ్యమంత్రిగారు. ఇంతకుముందే ముఖ్యమంత్రిగారు శ్రీకడియం శ్రీహరిగారికి పెద్ద సర్టిఫికెటు ఇచ్చారు. సర్టిఫికెటు మేరకైనా శ్రీ కడియం శ్రీ హరిగారిని ముఖ్యమంత్రిగా చేసి సుప్రీం కోర్టు జడ్జితో కృష్ణయాదవ్ స్టాంపు కుంభకోణం, బిగ్‌బాస్‌తోబాటు మిగిలిన నేను కోడ్ చేసిన అన్ని కూడా టరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో ఇచ్చి ,చేయమని కోరుతున్నాను. ప్లీజ్ ఏ మాత్రం బేషాజాలకు పోకుండా మీది స్మార్ట్ గవర్నమెంటు అయితే పారదర్శకత మీరు కావాలంటే తప్పనిసరిగా ఈకార్యక్రమం చేయండి అని సవినయంగా మనవిచేస్తున్నాను.

డా. కె. హరిబాబు(విశాఖపట్నం): అధ్యక్షా, ఇప్పటికే కాలాతీతం అయింది కొన్ని వ్యాక్యల మీద నేను కొన్ని చెప్పవలసిన అవసరం ఉన్నప్పటికి కొంచెము తగ్గించి మాట్లాడుతాను. గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడుతు సిబిసిఐడి మీద నమ్మకం లేదు, సిబిఐ మీద నమ్మకంలేదు వాటి క్రెడిబుల్టీ లేదు అంటే రాష్ట్రంలో సిబిసిఐడి, తెలుగుదేశం పార్టీ అధికారంలో వుంది కాబట్టి దాని మీద నమ్మకం లేదు. కేంద్రంలో సిబిఐ , బిజెపి ఆధీనంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలో వుంది కాబట్టి దాని మీద నమ్మకం లేదు. అంటే మేము అధికారంలో వుంటేనే అన్నిటి మీద నమ్మకం వస్తుంది. ఇంకా ఎవరు అధికారంలో ఉన్నా వీటి మీద మాకు నమ్మకంలేదని అన్నారు. అట్లాగే గుజరాత్‌కు సంబంధించి బెస్టు బేకర్ కేసులో సుప్రీం కోర్టు మర్డర్ చేసిందని చెప్పారు. నేను వారిని అడుగుతున్నాను కనీసం సుప్రీం కోర్టు మీద అయినా నమ్మకం వుందా? వారు అధికారంలో ఉన్నప్పుడు సుప్రీం కోర్టు తీర్పు ఇస్తే ఆ కేసును అధికమించడానికి చట్టానే మార్చివేశారు. వారికి ఇవాళ సుప్రీం కోర్టు మీద నమ్మకం వుందా? సుప్రీం కోర్టును ఎంత గౌరవిస్తారో వారు అధికారంలో ఉన్నప్పుడు మనం చూశాము.

రాష్ట్రంలో ప్రజలకు అత్యంత ఆందోళన కల్గించినటువంటి నకిలీ స్టాంపు విషయంపై సుప్రీం కోర్టు జడ్జి ద్వారా విచారణ చేయిస్తామని ప్రభుత్వం ముందుకు వచ్చింది, ఆ ప్రకటనను నేను ఆహ్వానిస్తున్నాను. ఆ విధంగా ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన పట్ల హర్షం వెలిబుచ్చుతున్నాను. ఈ కేసు బయట పడినప్పుడు వ్యవస్థీకృత నేరాల చట్టం లేదు కాబట్టి మనం అందులోకి తీసుకొనిరాలేకపోయాము. ఇవాళ సుప్రీం కోర్టు విచారణ ఎంక్వైరీకోసం ముందుకు వెళ్లాము. నేను గౌరవ హోం శాఖ మంత్రిగారిని అడిగే ది, ఇవాళ మన చట్టం అమలులోకి వచ్చింది స్పెషల్ కోర్టు వేశాము పరిధి మన చేతుల్లో వుంది కాబట్టి ఈ ఫేక్‌నోట్ స్టాంపుకు సంబంధించిన కేసులు అన్నిటిని వ్యవస్థీకృత నేరాల చట్టం క్రిందకు తీసుకొని వచ్చి మనం విచారణ కొనసాగించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా? (2) ఫేక్‌నోట్ స్టాంపు అమలులోకి వచ్చిన తరువాత వీటియొక్క ఉపయోగాన్ని మనం తగ్గించాలి, 100 రూపాయల స్టాంపు పెట్టి మిగిలినవి డబ్బు ఇచ్చి బ్యాంక్‌లు ద్వారా డ్రాఫ్ట్స్ ద్వారా ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని మనం తెచ్చుకోవలసిన ఆలోచన చేస్తున్నారు చాలా మంచిది . ఆ విధంగా ప్రత్యామ్నాయ అయిన పద్ధతి తీసుకుంటారా, మీరు ఆలోచించండి, నేను స్వాగతిస్తున్నాను. వాల్యు యాడెడ్ ట్యాక్సు మనం పెట్టినప్పుడు కమర్షియల్ ట్యాక్సు డిపార్టుమెంటు వారు ఏ విధంగా అయితే సంబందిత వారితో మాట్లాడి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఈ యాక్టు తీసుకొని రాబోతున్నారో దాని కోసం ఎవేర్‌నెస్ క్యాంపు నడిపారో మీరు రిజిస్ట్రేషన్ విషయంలో కూడా మార్పులు తీసుకురాబోతున్నారు, ఎందుకు మనం తీసుకురాబోతున్నామో ఆ ఇబ్బందులు ఎదుర్కోడానికి చర్యలు తీసుకుంటామని సంబందిత స్టేట్ హోల్డర్సుతో అవగాహన సదస్సులు పెట్టి మనం తీసుకొనే నిర్ణయాలు ప్రజలకు అవగాహన చేయవలసిన అవసరం వుంది. ఆ విధమైన కార్యక్రమాలు చేపట్టే ప్రయత్నం మీరు చేస్తారా?

(3) ఈ రోజు నకిలి స్టాంపు చలామణిలోకి వచ్చాయి, కొంతమంది ప్రజలు తెలిసోతెలియకో వాటిని ఉపయోగించి ఉంటారు. ఆ స్టాంపు మీద కొన్ని రిజిస్ట్రేషన్సు జరిగాయి, ఒకవేళ రాబోయే రోజుల్లో ఏ రిజిస్ట్రేషన్ డాక్యుమెంటు అయినా నకిలి స్టాంపుతో జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి వస్తే ఆ స్టాంపుయొక్క రిజిస్ట్రే షన్ రద్దు కాకుండా అమాయకమైన ప్రజలు ఇబ్బంది పడకుండా ఆ స్టాంపుకు చట్టభద్రత కల్పించే చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా? ఈ మూడు విషయాలను ఆలోచించాలని నేను మనవిచేస్తున్నాను.

మ.2.00

శ్రీ ఎన్. నరసింహయ్య: అధ్యక్షా, తమరిద్వారా హోంమంత్రిగారిని క్లారిఫై చేయమని కోరేదేమంటే వారు మాట్లాడుతూ నేరానికి, కుంభకోణానికి తేడా ఉందని చెప్పారు. ఒకసారి రూ.9 కోట్లు, ఒకసారి రూ.5 కోట్లు, మొత్తం కలిపి రూ.14 కోట్లు ఇచ్చిన తరువాత కుంభకోణం అంటే ఏమిటి, నేరం అంటే ఏమిటి? పోలీసు లా, క్రిమినల్ లా అనుసరించి దయచేసి ఒక సెంటెన్స్‌లో తమరు నిర్వచించండి. మరొక క్లారిఫికేషన్ ఏమంటే 1999లో కరీంలాలాను అరెస్ట్ చేశామని అంటున్నారు, బాగుంది. ఉన్నటువంటి 30, 40 మంది ఎక్యూజ్డ్‌లలో one of the accusedగా సైడ్ చేశారా లేక చక్రవర్తివద్దనుండి నేను తెచ్చానంటే, వాడినొక క్రియేటర్‌గా, స్టాంప్స్ క్రియేటర్‌గా కేసులో సైడ్ చేశారా? బెయిల్ కొంత లేట్‌గానే వచ్చిందన్న మీరు చెప్పిన మాటలను నేను అంగీకరించినా కోర్టు కండిషనల్ బెయిల్ ఇచ్చిందనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రోజువారీ పోలీస్ స్టేషన్‌లో సిగ్నేచర్ చేయమని అనటం జరిగింది. ఆ సమయంలో వాడి మూవ్‌మెంట్స్ పసిగట్టటానికి ప్రయత్నం చేశారా? అప్పుడు అసలు రంగు తెలుసుకోవటానికి మీవారు ఎందుకు ప్రయత్నం చేయలేదు? కండిషనల్ బెయిల్ ఉద్దేశ్యమే అది, nothing but judicial custody. మీరు ఆ ప్రయత్నం ఎందుకు చేయలేదు? ఆ ప్రయత్నం చేస్తే ఏ వివరాలు వచ్చాయో తెలియచేయండి. ఇక్కడ తెలియచేయటానికి ఇబ్బంది అయితే ఫ్లోర్ లీడర్స్ ముందు పెట్టండి. 2001లో బెయిల్ కేన్సిలేషన్ కోసం పిటిషన్ వేశామని అంటున్నారు. 1999 నుండి కండిషనల్ బెయిల్ మీద ఉన్నవాడి బెయిల్ కేన్సిల్ చేయటానికి మీకు 2001 దాకా పట్టిందా? దీంట్లో ఇంత డిలే జరగటానికి కారణాలు ఏమిటో దయచేసి తెలియచేయండి. ఇన్‌వెస్టిగేటింగ్ ఏజెన్సీ డిలే ఉన్నదో, లేదో తెలియచేయండి. మరొక విషయం ఏమంటే వైజాగ్‌లో 2000 సంవత్సరంలో కేసు బయటపడిందని చెప్పారు. దాంట్లో రూ.5

కోట్లు విలువైన నకిలీ స్టాంప్స్ రికవరి చేశామని చెప్పారు. వారు చెప్పినదాంట్లోనే ఈ విషయం చెప్పారు. దీనిపై ఇప్పటిదాకా ఛార్జ్‌షీట్ వేయకుండా ఉన్నారు. ఈ ఒక్కటే కాకున్నప్పటికీ ఈ రకమైన కేసులలో ఛార్జ్‌షీట్ వేయటంలో డిలే అవ్వటానికి ప్రత్యేకమైన పరిస్థితులు ఏమిటో దయచేసి చెప్పండి. ఫోన్‌చేస్తే తన కంఠస్వరాన్ని విన్పించటానికి కృష్ణయాదవ్ మహారాష్ట్ర వెళ్లాడు. ఇంటివద్ద అరెస్ట్ చేస్తే అరెస్ట్ కార్డ్ ఇంటివద్ద చూపించకుండా పోలీస్ మెస్‌లో ఎందుకు చూపించవలసి వచ్చిందో చెప్పండి.

రాత్రి నేను ఎలక్ట్రానిక్ మీడియాద్వారా తెలుసుకున్నాను. మమ్మల్ని బలిపశువులను చేస్తే మీ సంగతి చూస్తామని పోలీసు సంఘాలవారు అన్నారు. ఇందులో తప్పు ఏదైనా ఉంటే ఎలక్ట్రానిక్ మీడియా చూద్దాము. ఆ రకమైన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఒకసారి ఆలోచించి చెప్పండి. ప్రజలపై భారం పడకుండా చేయటానికి మా ప్రయత్నం మేము చేస్తున్నామని అంటున్నారు. 1999 నుండి 2003 వరకు ఇంత కాలంపాటు ఇంత పెద్ద స్కామ్ జరిగిందని మీరందరూ ఒప్పుకున్న తరువాత చేయవలసినంత స్పీడ్‌గా విచారణ చేయటం, దోషులను శిక్షించటం జరిగిందని మీరు అంటున్నారు. అదే కనుక జరిగి ఉంటే ఒక శ్వేతపత్రం విడుదలచేయండి. ప్రజలముందు మీరు నిర్దోషులుగా ఉండగలరు.

రెవెన్యూ మినిష్టర్‌గారికి నేను మనవిచేసేదేమంటే వారు అన్ని విషయాలు చెప్పారు, అయితే మే 18, 2001 నాడు స్పెక్ట్రమ్ కంపెని, మరికొన్ని సంస్థలకు సంబంధించి బ్యాంక్ మార్ట్‌గేజ్ కోసం ఒక అడ్వకేట్ లెటర్‌ద్వారా డాక్యుమెంట్స్ పంపిస్తే ఇవి నకిలీవని చెప్పారు. దీని తరువాత మీ ఐ.జి.గారు మీకు ఇచ్చిన సమాచారం ఏమిటి? టోటల్‌గా రిజిస్ట్రేషన్ మావద్ద లేదు, డాక్యుమెంట్ మాది కాదు అని చెప్పారు. దీనిపైన మీ ఐ.జి.గారు, మీరు తీసుకున్న చర్యలేమిటి? 1997కు సంబంధించి ఫ్లెక్సిబులిటి ఇవ్వడానికిగల కారణం ఏమిటి? 500 నుండి 5000 వరకు ఫ్లెక్సిబులిటి ఇవ్వమని మిమ్మల్ని ఎవరు కోరారు? మీరు ఏ ప్రాతిపదికపైన ప్రైవేట్ వెండర్స్‌కు ఫ్లెక్సిబులిటి కల్పించారు? దీని తాలూకూ మార్చ్ 31, 2001 తేదీన కాగ్ ఎత్తిచూపిన విషయాన్ని అధికారులు మీ దృష్టికి తీసుకురాకపోవటానికిగల కారణం ఏమిటి? రికార్డ్స్, నెలవారీ వివరణలు సరిగా లేవు, దానివల్ల మేము చేయలేకపోతున్నామని, డబ్బు ఎంత కట్టి ఎన్ని స్టాంప్స్ తెస్తున్నారు, మనకు ఎంత రిజిస్ట్రేషన్ అవుతుందనే వివరాలు చెప్పలేకపోయామని కాగ్ తెలియచేసింది. అప్పుడైనా మీ కుంభకర్ణుని నిద్ర ఎందుకు లేవలేదో చెప్పండి.

ముఖ్యమంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. వాటి జోలికి నేను పోను. మీరు ముందే సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపిస్తామని అన్నారు. ఆ విషయానికి వస్తాను. రెండు, మూడు విషయాలు క్లారిఫై చేయండి. ఈ రాష్ట్రంలో అనేకమందికి 'గేట్' ద్వారా సీట్లు వచ్చాయి. ఆవిధంగా సీట్లు వచ్చినా ఈ అభివృద్ధి అంతా మాది, క్రిమినలైజేషన్ లేదు, మంచిగా ఉందని అంటున్నారు. మీరు 8 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్న తరువాత అప్పు రూ.15,000 కోట్లనుండి సుమారు రూ.50,000 కోట్లకు వచ్చింది. సాగునీటి విషయంలో ఎన్ని పెద్ద ప్రాజెక్ట్‌లు కట్టారో శెలవీయండి. కొంతమంది మాజీ మంత్రులపైన అన్ని రకాలుగా కేసులు పెట్టటానికి ప్రయత్నిస్తున్నారు. అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ కూడా చూపించాను. ప్రెజంట్ మంత్రులకు సంబంధించి అటువంటి ప్రయత్నం ఎందుకు చేయలేదు? నల్గొండ జిల్లాలోని దామోదర్‌రెడ్డిగారి ఇంట్లో బాంబులు పేలాయి. కేసుపెట్టి శిక్షించటానికి ప్రయత్నం చేశారు. ప్రెజంట్ మంత్రి ఇంట్లో పేలినట్లు అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ ఇచ్చిన తరువాత కూడా మీ ప్రయత్నం ఎందుకు ఆ రకమైన ఇబ్బందులకు గురవుతోందో తెలియచేయండి. నేరప్రవృత్తి లేదండీ? 1995 నుండి అనేక రకాలుగా మహారాష్ట్ర ఇన్ని చేసిందని చెబుతున్నారు. 1999 నుండి 2003 వరకు ఈ నకిలీ స్టాంపుల విషయంలో మీరు తీసుకున్న చర్యలతో మీరే సంతృప్తిచెందారా?

మేడమ్ స్పీకర్: మీరు మొదటిసారి స్పీచ్ ఇచ్చినట్లు రెండవసారి కూడా మాట్లాడితే ఎట్లా? క్లారిఫికేషన్స్ క్లుప్తంగా ఉండాలి.

శ్రీ నోముల నరసింహయ్య: ముగిస్తున్నాను మేడమ్. మీరు చెబుతున్న సంస్కరణలవల్ల, మీరు ఇస్తున్నది కొంతమంది రిటైర్డ్ పెద్దలకు ఇవ్వటంవల్ల వేలాది కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి. సంస్కరణలవల్ల రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతున్నది. మనకు ఎవరైతే ప్రపంచబ్యాంక్‌వారు సలహా ఇచ్చారో వారే చెప్పారు. ఆ విషయం నేను చెప్పను. అది మీ దృష్టికి వచ్చిందా, రాలేదా? మీరు ఇచ్చిన రిజల్యూషన్‌కు సంబంధించి మేము అన్ని రకాలుగా కాదని అనటంలేదు. ఈ రిజల్యూషన్ ఉండవలసినదే. మొట్టమొదటగా మనది మనం కడుక్కోకుండా మందిని అందరినీ కడుగుతామంటే ఎట్లా? మీకు సంబంధించినంతవరకు, క్రిమినల్ నేచర్ ఉండి మీ పరిపాలనలో ఉన్నటువంటి పెద్దల మీద ఏమి చర్యలు తీసుకుంటారు? సుప్రీంకోర్టు జడ్జిద్వారా విచారణ జరిపించే మీరు చేస్తున్న ప్రయత్నాన్ని ఆహ్వానిస్తున్నాము. మరొక లెటర్‌ద్వారా అవసరం లేదు. ఇదే రిజల్యూషన్‌లో ఉంచండి. సుప్రీంకోర్టు జడ్జిద్వారా విచారణ చేయించమని ఒక యునానిమస్ రిజల్యూషన్‌ద్వారా మనం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను కోరదాము. అనేక రకాలైన కుంభకోణాలు జరిగాయి. కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. వీటిమీద ఏ రకమైన వివరణ ఇస్తారో తేటతెల్లం చేయవలసినదిగా తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు(సిద్ధిపేట): ముఖ్యమంత్రిగారు వారి సమాధానంలో మేము లేవనెత్తిన స్కామ్స్ అన్నీ చిన్నగానో, పెద్దగానో జరిగాయని ఒప్పుకున్నారు. తీసుకున్న చర్యలు చెప్పారు. ఒక్క పాయింట్ నేను చాలా స్పష్టంగా నిన్ననే చెప్పాను. అది మరొకసారి చెబుతున్నాను.

మ. 2.10

అధ్యక్షా, నేను నిన్ననే చెప్పాను మళ్లీ ఇప్పుడు కూడా చెబుతున్నాను ఇది కేవలం ప్రారంభం మాత్రమే. ఇందులో ఇంకా ఎన్నో విషయాలు బయటపడతాయి. కాని ఈ కేసు విషయంలో నాలుగైదేళ్లు అబ్‌నార్మల్ డిలే కావడాన్ని డైజెస్ట్ చేసుకోవడం కష్టంగా ఉంది. దీనిలో ఆఫీసర్స్ నెగ్లిజెన్స్ ఉంది కాబట్టి గవర్నమెంట్ తప్పకుండా యాక్ట్ కావాలి. ఎవరైతే రెస్పాన్సిబుల్ ఆఫీసర్స్ ఉన్నారో వారి మీద తప్పకుండా చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. ఇందులో సి.ఐ.డి. మరియు ఇంటెలిజెన్స్ వైఫల్యం ఉందని రిటైర్డ్ డి.జి.పి ఒకరు కామెంట్ చేయడం జరిగింది కాబట్టి ఇప్పటికి కూడా వారిని సమర్థించడం సమంజసం కాదు. ఇప్పటికైనా వారి పై చర్య తీసుకోవాలి. ఇక అర్బన్ బ్యాంక్‌కు సంబంధించి మేము చాలా స్పష్టంగా చెప్పాము బ్యాంక్ ఛైర్మన్ వెంకటేశ్వర రావు పత్తా లేకుండా పోవడమనేది పోలీసుల సహకారంలేనిదే జరిగే విషయం కాదని సమాజం కోడై కూస్తున్నది. అతనిని పట్టుకోవడంలో పోలీస్ యంత్రాంగం కావాలని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఎందుకంటే ఇందులో ఉన్నతస్థాయి అధికారులకు, వ్యక్తులకు ప్రమేయం వుంది కాబట్టి పోలీసు అధికారులు పట్టించుకోవడం లేదు. అయితే అతనికి ఆస్తులు ఉన్నాయి కాబట్టి వాటిని జప్తు చేయడానికి చర్యలు తీసుకోవాలి. గౌరవసభ్యులు హరిబాబు గారు చెప్పిన యాక్ట్ క్రింద చర్య తీసుకోవలసిన అవసరముంది. అదే విధంగా హరిబాబు గారు చెప్పినట్లు ఈ నకిలీ స్టాంప్ పేపర్ల పైన రిజిస్ట్రేషన్ చేసిన వారికి మళ్లీ రిజిస్ట్రేషన్ చేయమంటే చాలా ఇబ్బంది పడే అవకాశం ఉంది కాబట్టి దానికి ఏదైనా ప్రత్యేక పద్ధతి ఏర్పాటు చేసి నకిలీ స్టాంప్ పేపర్లపైన చేసిన రిజిస్ట్రేషన్‌లకు రక్షణ చేకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. అటువంటి చర్యలు తీసుకుంటారా? ఇక ముఖ్యమంత్రి గారు ఒక రిజల్యూషన్ పెట్టారు. ఇది మంచిదే. దానిని నేను వెల్‌కమ్ చేస్తున్నాను. రాజకీయాలలో తప్పకుండా మోరల్స్ పాటించడం అనేది ఆహ్వానించదగ్గ పరిణామం. వారి మాటలో వారే చెప్పినట్లు charity should begin from home అన్న దాన్ని నేను అంగీకరిస్తాను. మన రాష్ట్రంలో మంత్రులు, ఎం.ఎల్.ఏలు ఉన్నతాధికారులు లోకయుక్త విచారణ పరిధిలో ఉన్నారు కాని ముఖ్యమంత్రి ఒక్కరే లేరు. కేంద్రంలో కూడా ప్రధాన మంత్రిని లోకపాల్ పరిధిలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రధానమంత్రి గారు కూడా ప్రకటించారు. కాబట్టి మీరు కూడా ముఖ్యమంత్రిని లోకాయుక్త పరిధిలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారా?

డా. కోడెల శివప్రసాద రావు: అధ్యక్షా, గౌరవప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ, నా పేరు చెప్పకపోయినా నాకు సంబంధించిన కేసును ప్రస్తావించారు. అదే విధంగా నోముల నరసింహయ్య గారు నిన్న నా పేరు పెట్టి మాట్లాడ్డమే కాదు ఒక పేపర్ క్లిప్పింగ్‌ను చూపించి సభలో చదివారు. అందుకే చివరికి ఈ విషయాలన్నిటిపై సమాధానం చెప్పాలని భావిస్తున్నాను. నా పైన ఉన్న సి.బి.ఐ కేసు గురించి గత అసెంబ్లీ సమావేశాలలో చర్చకు వచ్చిన సంధర్బంలో ఆ కేసు హైకోర్టులో ఉండడంవల్ల శాసనసభలో చర్చిస్తే సబ్‌జుడీస్ అని అలా చేయలేదు. ఇప్పుడు కేసులన్నీ అయిపోయాయి కాబట్టి సమాధానం చెప్పవలసిన అవసరం ఏర్పడిందని, వాస్తవాలు మీ ద్వారా ఈసభకు, రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని నేను భావిస్తున్నాను. అధ్యక్షా, నేను 1983 నుండి ఈ శాసనసభలో సభ్యుడిని అప్పటినుండి ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ సభ్యులు ప్రతిరోజు ఆ శివుడి పేరు తలచుకుంటారో లేదో కాని ఈ శివుడి పేరు మాత్రం తలచుకోకుండా వుండలేరు. అది భయమో, భక్తో నాకు తెలియదు కాని అందుకు నేను వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సి.బి.ఐ కేసుకు సంబంధించిన వివరాలను నేను మనవి చేస్తాను. 1995లో నేను క్యాబినెట్‌లో జాయిన్ అయ్యేటప్పుడు వంద పడకల ఆస్పత్రిని చాలా పెద్ద కాంప్లెక్స్‌లో నడుపుతుండేవాడిని. దానిని నేను క్యాబినెట్‌లో జాయిన్ అయ్యాక డా. అచ్యుత్ బాబు మరియు ఆయన కొలీగ్ కలసి ఆ కాంప్లెక్సును రెంటుకు తీసుకున్నారు. అప్పుడు దానికి ఎటువంటి లీజ్ అగ్రిమెంటు లేదు. రెండు సంవత్సరాల తరువాత 1998లో ఆ ఆస్పత్రిని ఒక్కరే నిర్వహించడం కష్టంగా వుందని మరి కొంతమందితో కలిసి నిర్వహించే విధంగా దాన్ని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా మార్చబోతున్నామని, అందుకు గాను బ్యాంకు లోన్ తీసుకోవడానికి వీలుగా ఆయన కోరిక మేరకు లీజ్ అగ్రిమెంట్ రాసుకోవడం జరిగింది. ఆ లీజ్ డాక్యుమెంట్‌తో ఆయన సెంట్రల్ బ్యాంకులో మూడు లక్షల లోన్ తీసుకొని ఫర్దర్‌గా డెవలప్ చేసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా ఏర్పాటు చేసుకున్నారు. The total building was not under my control. 1999 ఎన్నికల సంధర్బంలో నేను ప్రకాశం జిల్లాలో 150 కి.మి దూరంలో ఎన్నికల ప్రచారంలో ఉండగా, ఆ బిల్డింగ్‌లో బాంబ్ ఎక్సప్లోజన్ జరిగింది. అందులో నలుగురు కుర్రాళ్లు చనిపోయారు. దానితో ఎన్నిక వాయిదా పడింది. అప్పుడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన చిన్న నాయకులు, పెద్ద నాయకులు అందరు కలసి నన్ను సంకెళ్లతో నడి వీధిలో నడిపిస్తామని, జైలులో వేయిస్తామని సమాధి చేస్తామని..... ఈ విధంగా మాట్లాడ్డం వల్ల ఆ ప్రచారంతో నేను ఆ ఎన్నికల్లో పదహారు వేల మెజారిటీతో గెలవడం జరిగింది. అది 1983 నుండి నేను ఎన్నికలలో పోటి చేస్తున్నప్పటికీ అదే హయ్యస్ట్ మెజారిటీ. ఆ ఎన్నికలు చాలా పారదర్శకంగా,చాలా పర్‌ఫెక్ట్‌గా జరిగిన ఎన్నికలని కాంగ్రెస్ వారితో సహా అందరూ చెప్పారు. అయితే, బాంబ్ ఎక్సప్లోజన్ జరిగిన కేసులో లోకల్ పోలీసులు నా పై కేసు పెట్టారు. అయితే, ఎఫ్.ఐ.ఆర్‌లో నా పేరు లేదు. అయినప్పటికీ స్టేట్ గవర్నమెంట్ ఆ కేసును సి.బి.సి.ఐ.డికి ఎంట్రస్ట్ చేశారు. అయితే ఆ కేసు సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీలో వుండగానే రెండు మూడు రోజులకు కాంగ్రెస్ వాళ్లుహైకోర్టులో ఒక కేసు వేశారు. ఏమంటే నేను మినిస్టర్‌గా ఉన్నాను కాబట్టి అధికార యంత్రాంగం పక్షపాతం వహించే అవకాశం ఉందని సి.బి.సి.ఐ.డి. నుండి ఆ కేసును సి.బి.ఐ.కి అప్పగించాలని కోరారు. హై కోర్టు కూడా సి.బి.సి.ఐ.డి. ఆ కేసును నిదానంగా విచారిస్తుందని అందువల్ల దాని సి.బి.ఐ.కి అప్పగించాలని జడ్జిమెంట్ ఇచ్చారు. హైకోర్ట్ జడ్జిమెంట్ రాగానే అప్పుడు హోంమినిస్టరుగా ఉన్న మాధవ రెడ్డి గారు మరియు ఇతర పోలీస్ అధికారులు ఈ కేసును సి.బి.ఐకి అప్పగించడం అన్యాయం. సి.బి.సి.ఐ.డి ఆ కేసును నిష్పక్షపాతంగా చేస్తుందని అందువల్ల ఆ కేసును సి.బి.ఐకి అప్పగించకుండా సుప్రీంకోర్టులో ఎస్.ఎల్.పి వేసి హైకోర్టు ఉత్తర్వుల మీద స్టే ఉత్తర్వులను తీసుకురావచ్చని ముఖ్యమంత్రి గారికి చెప్పారు. అయితే, నేను నిరపరాధిని కాబట్టి, నా నిర్దోషిత్వం ప్రజలకు కూడా తెలియాలని అందువల్ల అది సి.బి.ఐకి వెళ్లినా ఎటువంటి నష్టం లేదని అందువల్ల ఆ కేసును సి.బి.ఐకి అప్పగించడానికి ఒప్పుకోమని నేను ముఖ్యమంత్రి గారిని కోరాను. అందువల్ల ఆ కేసును సి.బి.ఐకి అప్పగించారు. ఆ సంధర్బంలోనే ముఖ్యమంత్రి గారు సెప్టెంబరు నెలలో క్యాబినెట్‌ను ఏర్పాటు చేశారు. అప్పుడు ముఖ్యమంత్రి గారు పిలిచి ఫలానా కారణం వల్ల నిన్ను క్యాబినెట్‌లో తీసుకోవడం లేదు because we wanted tobe clean అందువల్ల నేను నిన్ను క్యాబినెట్‌లోకి తీసుకోలేకపోతున్నానని ముఖ్యమంత్రి గారు నాతో చెప్పడంతో నేను ఎంతో happy గా ఫీలయ్యాను. ఎందుకంటే నీతులు చెప్పడం కాదువాటిని ఆచరణలో చూపడం గొప్ప అని మా లీడర్ నిర్ణయాన్ని నేను అప్రిషియేట్ చేస్తూ ఆయన నిర్ణయం మేరకు నేను కేబినెట్‌లో చేరకుండా వుండడానికి అంగీకరించాను. ఆ తరువాత సి.బి.ఐ విచారణ రెండు సంవత్సరాలు జరిగింది.

ఆ విచారణ సంధర్భంలో వందలాది మందిని విచారించారు. నన్ను, పిల్లలను మొత్తం కుటుంబాన్ని ఎన్నో సార్లు విచారణ చేశారు. 2 సంవత్సరాల తరువాత రిపోర్ట్ సబ్మిట్ చేశారు. ఆ రిపోర్ట్ను నేను చదవలేదు కాని ఆ రిపోర్ట్లో ఉన్న విషయాలు నాకు తెలిసినంతవరకు ఆ కేసుతో శివప్రసాద్ గారికి సంబంధం ఉందన్న విషయాన్ని నమ్మలేకపోతున్నామని అయినప్పటికీ they wanted to prosecute me అని రాసినట్లు తెలిసింది. రాజశేఖర రెడ్డి గారు మంత్రిగా పనిచేశారు. ఒక ఫైలు క్రింది నుండి పైవరకు వెళ్లివచ్చేసరికి ఎంతోమంది అభిప్రాయాలతో ఏ విధంగా మారిపోతుందో వారికి తెలియనిది కాదు. సి.బి.ఐ వారు రిపోర్ట్ తయారు చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించినప్పుడు వారు కూడా ఆ కేసులో నాకు సంబంధం వుందన్న విషయాన్ని they are unable to believe అన్నట్లు తెలిసింది. అయినప్పటికీ, పరిపాలనా పరమైన కారణాలలో భాగంగా అటార్నీ జనరల్ అభిప్రాయం కోసం పంపించారు. అటార్ని జనరల్ కూడా ఇందులో నాకు ఎటువంటి సంబంధం లేదన్న విషయాన్ని అంగీకరించి ఫర్దర్ ఇన్ఫర్మేషన్ కోసం సి.బి.ఐ.కి రాశారని తెలిసింది. సి.బి.ఐ. వారు ఫర్దర్ ఇన్ఫర్మేషన్ ఇచ్చిన తరువాత now there is no case against Dr. Siva Prasada Rao అని రాసి Government of India కి పంపించినట్లు తెలిసింది. దానిపై గవర్నమెంట్ ఆఫ్ ఇండియా rejecting the prosecution orders by the CBI ఆమోదించి హైదరాబాదులోని సి.బి.ఐ. కోర్టులో సబ్మిట్ చేశారు.

మ.2.20

ఎందుకంటే దాంట్లో ఏదైనా పిట్ఫాల్స్ ఉన్నా జుడీషియరీలో ఇది ఆమోదించవలసిన అవసరం లేదు. CBI court has approved the case given by the CBI. అప్పటికీ శాంతించలేదు వీళ్లు . తర్వాత మళ్లీ హైకోర్టులో వేశారు, ఎందుకంటే సిబిఐ ఎంక్వైరీ మొదలు పెట్టాలని. తర్వాత హైకోర్టులో there is no sanctity in the case filed by Congress people అని దాన్ని డిస్మిస్ చేశారు, కొట్టేశారు. అంతటితో సంతృప్తి చెందకుండా సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు అక్కడసలు అడ్మిట్ కూడా చేసుకోలేదు. మీరు ఎన్నో ఆరోపణలు చేశారు . మీరు ఆరోపణలు చేసినా ప్రజాకోర్టులో గెలిచాను, సిబిఐ ఎంక్వైరీలో గెలిచాను, హైకోర్టులో గెలిచాను, సుప్రీంకోర్టులో న్యాయం జరిగింది .
పరిస్థితి ఈ విధంగా ఉన్నపుడు మీరు ఈరోజు హైకోర్టు మీద ఆరోపణ చేస్తున్నారా, సుప్రీంకోర్టు మీద ఆరోపణ చేస్తున్నారా, లేక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కు చెందిన సిబిఐ ను ఆరోపిస్తున్నారా? ఒకసారి ఆలోచించండి. ఎందుకంటే సిబిఐ ఎంక్వైరీ కావాలని అడిగింది మీరు . కేసు హైకోర్టులో ఉండగా, సిబిఐ కోర్టు కావాలని అడిగారు. మీరు ఎవరి మీద ఆరోపణలు చేస్తున్నారు? అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలను అనుమానిస్తున్నారా? వారిని ఆరోపిస్తున్నారా? దయచేసి చెప్పండి.

అధ్యక్షా, 1965 లో నేను, మైసూరారెడ్డి ఇద్దరం కలిసి కర్నూలులో చదువుకున్నాం . ఆనాడు నాకు కడప జిల్లా స్టూడెంట్స్ తో అనేక పరిచయాలున్నాయి. కడప జిల్లా చాలా మంచి జిల్లా సార్, అక్కడి ప్రజలు కూడా చాలా మంచి వాళ్లు . ఆనాడు కడప జిల్లా పాడిపంటలతో, ఖనిజ సంపదతో, ఇండస్ట్రీస్తో సమృద్ధిగా ఉండి మంచి పేరు ఉండేది. కాని ఈనాడు రాజశేఖర్ రెడ్డిగారి కుటుంబ రాజకీయాలు, స్వార్థ రాజకీయాలు, వాయిలెన్స్, మర్డర్స్తో కడప జిల్లా ప్రజలందరూ వెన్ను మోస్తున్నారు. దీంతో కడప జిల్లా ప్రజలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా, ఏ జిల్లా మీదని ఎవరైనా అడిగితే, కడప జిల్లా అని చెప్పుకోవడానికి భయపడుతున్నారు, చెప్పుకోవడానికి సిగ్గుపడే పరిస్థితిని కల్పించింది ఈ రాజశేఖర్ రెడ్డిగారే. రాజశేఖర్ రెడ్డిగారు, కాంగ్రెస్ నాయకులు అనేక ఆరోపణలు చేసినా అవి మాకంటవు. ఎందుకంటే, we are clean, our leader is clean. He is a progressive man. We are proud of him. Not only me, my party, the entire state is proud of him. ఇక మీసంగతి చెప్పవలసిన అవసరం లేదు. మేము విమర్శలు చేస్తే ఆరోపణలంటారు. రాజశేఖర్ రెడ్డిగారి గురించి మీ పార్టీ వాళ్లే ఆయన ఒక దొంగ, హంతకుడు, ద్రోహి అని అంటున్నారు. మీరు సిగ్గు పడాలి. కాంగ్రెస్ పార్టీ సిగ్గు పడాలి. నేర చరితుల విషయం తీసుకుంటే కాంగ్రెస్ పార్టీలో సభ్యులు సగం పైగా సీట్లను ఖాళీ చేయవలసి ఉంటుంది. చరిత్రలో మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వ కేబినెట్ – రాజశేఖర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని తీర్మానం చేయడం జరిగింది. బహుశా దేశంలో

ఎక్కడా కూడా ఈవిధంగా జరిగి ఉండదు. దానికి సిగ్గుపడి ఆయన మనసు, బుద్ధి మార్చుకోవాలని కోరుతూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ పి. రామసుబ్బారెడ్డిః అధ్యక్షా, ఈరోజు జరుగుతున్నటువంటి చర్చలో భాగంగా గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూ కేసుకు సంబంధించిన విషయాలు గాని, నా వ్యక్తిగత విషయాలు గాని కొన్ని చెప్పడం జరిగింది. ఈ కేసు గురించి నేను చాలా సార్లు చెప్పడం జరిగింది. ఈ విషయం అందరికీ తెలిసినా, రాజకీయ ఉద్దేశ్యంతో పదేపదే దీని గురించి ప్రస్తా వన చేస్తున్నారు. ప్రస్తావన చేసిన వ్యక్తులకు వాస్తవాలేమిటో కూడా తెలుసు . ఇంజినీరింగ్ చదువుతున్నపుడు నామీద కేసు పెట్టా రని నేను చెప్పలేదు. ఇంజినీరింగ్ పూర్తి చేసుకున్న తర్వాత ఆ గ్రామంలో ఉన్న సందర్భంలో , శివారెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతో కేసులో ఇరికించారు, చదువుకుంటున్నపుడు కాదని చెప్పడం జరిగింది. చదువుకుని వచ్చిన తర్వాత కేసు పెట్టారు. ఆనాడు నేను యాక్టివ్ పాలిటిక్స్‌లో కూడా లేను. అలాంటి సందర్భంలోనే నామీద కేసు పెట్టారని చెప్పాను. ఈ కేసు విషయంలో నిన్న నరసింహయ్యగారు మాట్లాడారు. కేసు హైకోర్టులో విచారణ జరుగుతున్నపుడు ఎవరు దాన్ని వాయిదా వేస్తు న్నారు, పిపి లను ఇవ్వలేదని మాట్లాడారు. ఎంతమంది పిపి లను ఈ కేసులో మార్చారు? ఒక జిల్లా నుంచి మరొక జిల్లాకు కోర్టు మారింది. హైకోర్టులో స్టే తెచ్చారు. సుప్రీం కోర్టుకు పోయి వేరే రాష్ట్రాలకు ఈ కేసును మార్చాలని , ఈ కేసు జరగకుండా ఉండడానికి ఎవరు ప్రయత్నం చేస్తున్నారో వాస్తవాలు అందరికీ తెలుసు.. రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, టెండర్లలో మంత్రి గారు అనుచరులు అక్రమాలు చేస్తున్నారు, మంత్రిగారి పేరు వాడుతున్నారని, పోలింగ్ బూతులో రిగ్గింగ్ చేశారు, ఈ కేసులన్నీ వాస్తవం కాదా అని అంటున్నారు. అధ్యక్షా, ఎస్. ఉప్పలపాడు అనే గ్రామంలో పోలింగ్ రిగ్గింగు జరిగినపుడు కేసు పెట్ట డం జరి గింది. ఆ కేసులో నాకెలాంటి సంబంధం లేదు. ఎవ్వరూ కాంప్లెయింట్ ఇవ్వలేదు. ఇందులో నేను ఉన్నాననే ఉద్దేశ్యంతో విచా రణ జరిపించమని హైకోర్టును కోరితే, హైకోర్టు వేరే ఆఫీసర్‌తో విచారణ జరిపించి నాకు సంబంధం లేదని చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఈరోజు నాకు చాలా బాధ కలుగుతోంది. ఈ రాజకీయాలలోకి కావాలని నేను రాలేదు. మా పినతండ్రి శివారెడ్డిగారిని దారుణంగా హత్య చేసి పొట్టన పెట్టుకున్నపుడు నేను నా భార్యతో హైదరాబాదులో కాపురం ఉంటున్నాను. అప్పుడు నియోజ కవర్గ ప్రజలు, కుటుంబ సభ్యులు రాజకీయాలలోకి రావాలని నన్ను పిలిచారు. ఆ జిల్లా ప్రజలు చాలా మంచి వాళ్లు . వారి మంచి తనాన్ని, వెనుకబడిన తనాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది నాయకులు జిల్లాలో ఏవిధమైన కార్యక్రమాలు చేస్తున్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు . టెండర్లలో అక్రమాలు చేశానని చెబుతున్నారు. టెండర్లు, చీప్ లిక్కర్, సారా వంటి అవినీతి కార్య క్రమాలతో సంబంధం లేకుండా నా రాజకీయ జీవితం గడుపుతున్నాను. రాజశేఖర్ రెడ్డిగారి శిష్యులు అక్కడ ఉన్నారు. మైదుకూరులో నాటుసారా, spurious liquor తయారుచేసి అమ్ముకుంటున్నాడని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రెయిడ్స్ చేసి, అరెస్ట్ చేసి జైళుకు పంపబడిన నారాయణరెడ్డి లాంటి శిష్యులు ఆయనకున్నారు. ఈరోజు కడప జిల్లాలో అక్రమాలు, హత్యా రాజకీ యాలు, అవినీతి వంటి వాటిని ప్రోత్సహించకుండా నా కార్యక్రమాలను కొనసాగిస్తున్నాను. ఈనాడు కడప జిల్లాలో హత్యా రాజకీయాలు ఎవరు చేస్తున్నారో అందరికీ తెలుసు . అక్రమంగా డబ్బులు ఆర్జించడానికి మంగంపేట బెరైటీస్‌లో వాళ్ల భాగస్వా మియైన వెంకట నరసింహయ్యను ఎవరు హత్య చేశారో జిల్లా ప్రజలందరికీ తెలుసు .

రాజశేఖర్ రెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. అయ్యా, నామీద 26 కేసులు పెట్టారు, అవి ఎలాంటివంటే బ్యానర్లు కడుతుంటే, పోస్టర్లు అతికిస్తుంటే పెట్టారు, గోడల మీద వ్రాతలు వ్రాస్తుంటే పెట్టారని ఆయన అన్నారు. ఒక సందర్భంలో ఆయన ఒక మాట కూడా అన్నారు. ఇలాంటి కేసులు పెట్టి నన్ను అన్యాయం చేస్తున్నారు, ఇక నా మనవడి మీద కూడా కేసులు పెట్టండని వ్యంగంగా మాట్లాడారు. ఈరోజు రాజశేఖర్ రెడ్డిగారి కుటుంబం ఎన్ని హత్యా రాజకీయాలు చేసి ఎంతమందిని పొట్టన పెట్టుకున్నారో అందరికీ తెలుసు .

(కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

వాళ్లు వ్యక్తిగతంగా నామీద ఎన్నో ఆరోపణలు చేశారు. వాళ్లు ఎంత చెప్పినా రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు ఇవన్నీ ఎవరు చేస్తున్నారో. ఇక్కడ తప్పకుండా కొన్ని వాస్తవాలు చెప్పవలసిన అవసరం వుంది. ఆయన కుటుంబ సభ్యులు ఎన్నో అవినీతి కార్యక్రమాలు, బూతు రిగ్గింగులు, హత్యా రాజకీయాలు చేసి ఒక మంచి జిల్లాను నాశనం చేశారు. జిల్లా అభివృద్ధి గాకుండా నాశనం చేసింది మీరే. మొన్న జరిగిన సంఘటనలో నా ఇద్దరి బావమరదులను చంపితే, ముద్దాయిలను హత్యారాజకీయాలను ప్రోత్సహించే ఆయన సొంత తమ్ముడు కోర్టులో హాజరు పరిచారు. అదే సమయంలో ఒక సాఫ్ట్ వేర్ ఇంజినీర్ ఇలాంటివి ఇకనైనా జరగకుండా ఉండాలని చెప్పి ఆత్మహత్య చేసుకున్నాడు. రాజశేఖర్‌రెడ్డిగారి కుటుంబంలో అందరికీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించే అల వాటు ఉంది. పుట్టుకతోటే అది వాళ్లకు వచ్చింది. వీళ్లు ఇక మారరని చెబుతున్నాను. వాళ్ల మనవడు గాని, మూడవ తరాన్ని మార్చడానికి ప్రయత్నం చేయకపోతే , వాళ్ల మనవడి మీద ఎవరు కేసులు పెట్టవలసిన అవసరం లేదు, వీళ్లను చూసి ఇలాంటి కేసులు వాళ్లే తెచ్చుకుంటారు. ఇలాంటి వాటిల్లో ఇరుక్కుంటారు. నేను జిల్లాలో రాజకీయాలలోకి కావాలని పోలేదు. హైదరాబా దులో ఉన్న వాణ్ణి అక్కడికి వెళ్లాను. ఇలాంటి నాయకులున్న జిల్లాకు వెళ్లినందుకు బాధపడుతున్నాను. అయితే మంచి ప్రజ లున్న జిల్లాలో ఇలాంటి దౌర్జన్య, దుష్టశక్తులు ఎంతమంది ఎదురొచ్చినా, ప్రజల కోసం పని చేయడానికి ఏ త్యాగమైనా చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. రాజశేఖర్‌రెడ్డిగారికి చెబుతున్నాను, కడపలో నడిరోడ్డు మీద సెంటరులో నిలబడదాం, నేను హత్యా రాజ కీయాలు ప్రోత్సహిస్తున్నానో, అక్రమంగా ఆర్జిస్తున్నానో లేక రాజశేఖర్ రెడ్డి, వారి కుటుంబం ఆ విధంగా చేస్తుందో తేల్చుకుందాం . నేను అక్కడికి రావడానికి సిద్దంగా ఉన్నాను. ఎన్నిసార్లు చెప్పినా సరే సంబధం లేని కేసులను పదేపదే అంటగట్టి నాకు చెడ్డ పేరు తేవాలని ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి నాయకులు ఎంతమంది అడ్డువచ్చినా, ప్రజాస్వామ్య పద్ధతిలో తెలుగుదేశం పార్టీ కోసం, ప్రజా సేవ చేయడం కోసం నా శాయశక్తులా కృషి చేస్తానని, ఎన్ని ఇబ్బందులు, అపనిందలు వచ్చినా ప్రజల కోసం భరిస్తానని ఈ సభాముఖంగా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మ.2.30

మేడమ్ స్పీకర్ః మీ నాయకుడు లేచి నిల్చుంటే మీరు కూర్చోరా?

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డ్ మరల ఒకసారి అరిగించారు. మీరు పెట్టినప్పుడు మేము పెడుతున్నాము . బిజెపి ఫ్లోర్ లీడర్ మాట్లాడినప్పుడు ఏ ఒక్క సమస్య వచ్చినా, మీరు గ్రామ్ ఫోన్ రికార్డ్ పెట్టినప్పుడే మేము కూడా పెడుతున్నాము. మా అంతట మేము ఏప్పుడూ పెట్టలేదు. ఏ ఒక్క సమస్య వచ్చినా మీరు గ్రామ్ ఫోన్ రికార్డ్ పెట్టినప్పుడే మేము కూడా గ్రామ్‌ఫోన్ రికార్డ్ పెడుతున్నాము. మా అంతట మేము ఎప్పుడూ పెట్టడం లేదు. శివప్రసాద్‌గారిని ప్రాసిక్యూట్ చేయడానికి అవకాశం ఇవ్వమని సిబిఐ, కేంద్రప్రభుత్వాన్ని అడిగిందా? అని ముఖ్యమంత్రిగారిని క్లారిఫికేషన్ అడిగాము. కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి ముఖ్యమంత్రిగారు పర్మిషన్ ఇప్పించకుండా చేశారని మా అభియోగం . తరువాత దానికి ఉన్న హక్కుల ప్రకారం టెక్నికల్‌గా కేంద్రప్రభుత్వం సిబిఐకి బిగ్‌బాస్ కాబట్టి కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వక పోవడం అన్యాయమని కాంగ్రెసు వాళ్లు కోర్టుకు వెళితే దానిని కోర్టు ఎంటర్‌టెయిన్ చేయలేదు. It is a fact. నేను అడిగింది My specific enquiry is that is it a fact that in so and so case, the CBI has recommended or sought permission of the Central Government to prosecute so and so person and it was rejected by the Central Government అనేది నా క్వశ్చన్. మా రాము సుబ్బారెడ్డిగారి గురించి హైకోర్టు జడ్జి ఈ మధ్యనే తప్పులు పట్టిన విషయం వాస్తవమా, కాదా? The Hon'ble Judge has stated "I am surprised. I am shocked. Is he still continuing in the Cabinet? MLAs and MPs should reflect the will of the people". ఈ విషయం వాస్తవం అవునా, కాదా? నా అంతట

నేనుగా కాన్స్టిట్యూషన్ ప్రకారం ఆయనను తీసివేయమని అనడానికి వీలు లేదు. కానిస్టిట్యూషన్‌లో ఆయన నైతిక విలువల గురించి ఉండదు. అవునా, కాదా? అని అన్నాను. దాని గురించి జవాబు చెప్పరు.

(అంతరాయం)

కొంతమంది డాక్టర్లు ప్రాక్టీసు చేసుకుంటామని చెప్పి శివప్రసాద్ ఇల్లు బాడుగకు తీసుకొని, కోడెల శివప్రసాద్‌గారి ఎలక్షన్ల కోసం బాంబులు తయారుచేసుకున్నారట. మీ ఎలక్షన్లలో ఎందుకలా చేస్తున్నారు? మేము చెబుతున్నది కాదు, సిబిఐ చెప్పింది. ఎందుకు ఊరికే మాట్లాడతారు. మా రామసుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ నేను, ఆయన కడప సెంటర్‌లో నిలబడి ఎవరు సత్‌పలురో, ఎవరు దుస్పలురో చెప్పమంటారట. నాయనా, ముఖ్యమంత్రిగారిని కూడా రమ్మని చెప్పి అందరం వెళదాము. లేదంటే చిత్తూరుకు అయినా పోదాము. ఏదేమైనా we are discussing in the Assembly forum. When we represented such facts, ఆ ఫ్యాక్ట్స్‌ను గురించి వినడానికి భయమేమిటి? మీకు అంతకు ముందు 1988 ఎలక్షన్లలో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రామసుబ్బారెడ్డిపై కాంగ్రెసు తప్పుడు కేసు పెట్టిందన్నారు. 1998 ఫిబ్రవరిలో పార్లమెంట్ ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. అప్పుడు కాంగ్రెసు పార్టీ అధికారంలో లేదు. రామసుబ్బారెడ్డిగారు స్వయంగా రెండు బూత్స్ రిగ్గింగ్ చేశాడని జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌గారికి కంప్లయింట్ చేస్తే, Collector as a Chief Returning Officer has made a complaint to the Chief Election Commissioner of India. అవునా, కాదా? అని అడిగాను. కేవలం పది, పదిహేను రోజుల క్రితం నేను సమాచారం అడిగితే డిజిపి నుండి ఒక ఉత్తరం వచ్చింది. 1983 నుండి 2003 వరకు ఇరవై సంవత్సరాలలో Home Minister can check up that. క్లారిఫికేషన్సు ప్రకారం 24 మంది కాంగ్రెస్ వర్కర్స్ తెలుగుదేశం పార్టీ వాళ్ల చేతులలో చనిపోయారు. అదే పిరియడ్‌లో పదిహేడు మంది తెలుగుదేశం పార్టీ వర్కర్స్, కాంగ్రెస్ పార్టీ వారి చేతులలో చనిపోయారు. అటువంటి ప్రాంతాలలో ఫ్యాక్షన్స్ ఆనవాయితీగా వస్తున్నాయి. కాబట్టి వాటిని కంట్రోల్ చేయవలసిన అవసరం ప్రభుత్వానిది. We are not in Government. మేము దౌర్జన్యాలు చేస్తున్నామనడానికి పదిహేడు మంది తెలుగుదేశం పార్టీ వారు చనిపోతే, కాంగ్రెసు పార్టీ వారు 24 మంది చనిపోయారు. నిన్న కాక మొన్న మా మండల ప్రెసిడెంట్ ఒక్కడే ఇంటికి నడచి వెళుతుంటే, అతని మీద పడి చంపారు. నేను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌కు రెండు మర్డర్స్, మధ్యాహ్నం లంచ్‌కి నాలుగు మర్డర్స్, రాత్రి డిన్నర్‌కి ఎనిమిది మర్డర్స్ చేస్తున్నానని చెప్పారు. నా మీద 26 కేసులున్నాయని అన్నారు. మీ చిన్నాన్న పోలింగ్ బూత్‌లో దౌర్జన్యం చేసి, రిగ్గింగ్ చేస్తే, ఆ సమయంలో నేను , మైసూరా రెడ్డి, కొంతమంది మనుష్యులతో అక్కడికి వెళ్లాము. వాళ్ల చిన్నాన్న ఆపో్ ఎలక్షన్లలో పోలింగ్ బూత్‌లో యాసిడ్ పోస్తే , అక్కడ మంటలొచ్చి అవన్నీ తగలపడిపోతుంటే, మాతో పాటు వచ్చిన మనుష్యులు నీళ్లు పోస్తే, మా జనం మీద టిడిపి గవర్నమెంట్ కేసు పెట్టింది. ఇటువంటివి 26 కేసులు పెట్టారు. మెజిస్ట్రేట్ ఆ కేసులు కొట్టివేశారు. ఇప్పటికి నాలుగైదు సంవత్సరాలైంది కదా. Most of these cases, ఎలక్షన్లలో పెట్టినవే కదా. ఇరవై సంవత్సరాల నుండి గవర్నమెంట్ మీదే కదా. 26 కేసులలో ఒక్క దాని మీదైనా ఎందుకు అప్పీలుకు వెళ్లలేదు. బట్ట కాల్చి ముఖం మీద వేసి, ఇంక తుడుచుకో అంటారు. పులివెందులలో లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేయవలసిన బాధ్యత మీది. ఇరవై సంవత్సరాలలో మధ్యలో నాలుగైదు సంవత్సరాలు మాత్రమే మేము అధికారంలో ఉన్నాము. మిగిలిన సంవత్సరాలలో మీరే అధికారంలో ఉన్నారు. శాంతిభద్రతలు కాపాడవలసిన కర్తవ్యం మీ మీదే ఉంది. సమాజంగా శాంతిభద్రతలు కాపాడడం మీ బాధ్యత . అనాగరిక సొసైటీలో చెంచులు, మరొకరో ఉంటే వారికి సంబందించిన ప్రజలంతా శాంతి భద్రతలు కాపాడడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు.

మ.2.40

ఇటువంటి సమాజంలో 20 సంవత్సరాల నుండి మీరు అధికారంలో ఉండి, శాంతిభద్రతలను కాపాడలేక మమ్మల్ని ఎందుకంటారండీ? ఒకవేళ మేమేదైనా దౌర్జన్యం చేశామంటే, ఈ ఫిగర్స్ తప్పేమో చెప్పమనండి దేవేందర్ గౌడ్‌గారిని. 1983

నుండి 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది, పులివెందుల నియోజకవర్గంలో 15 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చనిపోతే, 24 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చనిపోయిన విషయం అవాస్తవం అయితే చెప్పమనండి. పోలీసులు ఇచ్చిన క్లాసిఫికేషన్స్ ప్రకారం ఇచ్చిన లెక్కలు అవి. వారం, పది రోజుల కిందట డిజిపి నాకు వ్రాసిన లెటర్ ఇది. చూడండి. ఇది మీకు పంపిస్తున్నాను.

(సంబంధిత కాగితాలను గౌరవ సభాపతికి అందచేశారు )

అధ్యక్షా, వారు ఇన్ని మాట్లాడిన తరువాత, నేను ఇక ముఖ్యమంత్రి గురించి నాలుగైనా మాట్లాడకపోతే ఏమైనా మర్యాదగా ఉంటుందా ? ఏమైన మర్యాద ఉంటుందా చెప్పండి. ఒక్క మామే కాదండీ, మామతోబాటు , బావమరుదులు, తోడల్లుడు, ఈ మధ్యకాలంలో ఆయన స్వంత తమ్ముడు అంటున్నారండీ. ఆనాడు మామే అన్నాడు "గౌడ్సు కన్నా హీనం, గాడ్సే కన్నా ఘోరం " ఇక మళ్ళీ టేపులు పెట్టాలా . తోడల్లుడు, బావమరుదుల సంగతి అందరికీ తెలిసిందే. చిన్నత్త సంగతి తెలిసిందే. ......

MADAM SPEAKER: I will not allow. I will not allow anybody.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : వాళ్లు మాట్లాడింది బాగుందా?

మేడమ్ స్పీకర్ : వాళ్లు చదువుతున్నా నేను అలౌ చేయలేదు. I did not allow them. వారిని క్లిప్పింగ్స్ చదవనీయలేదు. చదవనిచ్చానా చెప్పండి. I did not allow Siva Prasad to read. ఏమిటండీ ఇది?

శ్రీ కాగిత వెంకట్రావు : అధ్యక్షా, కృష్ణా జలాల మీద డిస్కస్ చేయవలసింది....

మేడమ్ స్పీకర్ : ఇంకా కృష్ణా జలాలు ఏమిటండీ? ఇది ఇంకా అవనేలేదు. ఇంక ఎక్కడ కృష్ణా జలాలండీ? కృష్ణా లేదు, జలాలు లేవు ...

(ఈ దశలో డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చారు )

క్లిప్పింగ్స్ చదవడానికి నేను ఎవరికీ అవకాశం ఇవ్వలేదు. శివప్రసాదరావుకు అదే చెప్పాను. ఏమిటండీ ఇది? అర్థం చేసుకోవాలి. వీరు మాట్లాడిన తరువాత వారు, వారు మాట్లాడిన వీళ్లు , ఇలా అలిగేషన్స్ చేసుకొంటూ పోవడమేనా? Please go and resume your seat. Thippeswamy Garu please go and resume your seat. తిప్పేస్వామి పోయి కూర్చో . I will allow you. I will give you opportunity.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : వారు మాట్లాడినపుడు, వారు మమ్మల్ని అనడానికి, తిట్టడానికి అవకాశం ఇస్తారు. మేము మాట్లాడుతున్నప్పుడు మైక్ కట్ చేయడం మంచిది కాదమ్మా . వాళ్లు ఎన్ని రకాలుగా మాట్లాడారు? పర్సనల్‌గా, ఫ్యామిలీపైనా మాట్లాడారు. అమ్మా , నేను ఒకటే అడుగుతున్నాను .......

శ్రీ కాగిత వెంకట్రావు : కృష్ణా జలాల గురించి మాట్లాడవలసింది ఉంది....

మేడమ్ స్పీకర్ : ఇంక ఎక్కడ కృష్ణా జలాలు?

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : హౌజ్‌ను కాస్త ఆర్డర్‌లో తేమ్మా .

(శ్రీ కాగిత వెంకట్రావు నుండి అంతరాయం )

అధ్యక్షా, ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ గాంధీగారిని కోట్ చేశారు. My life is my message. నేను కూడా అటువంటి ఆలోచనతోనే వ్యవహారం చేస్తున్నాను అన్నారు. అధ్యక్షా, ఆయన తాను తినే తిండి గురించి చెప్పారు. నేను అంటున్నాను, అధ్యక్షా, నా స్వంత తండ్రి తెలుగుదేశం పార్టీ హంతుకుల చేత చంపబడి ఇప్పటికి అయిదున్నర సంవత్సరాలైంది. అధ్యక్షా, ఈ అయిదున్నర సంవత్సరాల్లో నేను కాని, నాకు సంబంధించిన వాళ్లు కాని, నా తండ్రి హంతుకుల మీద ఏ చిన్న హత్యా ప్రయత్నం కాని, మరొకటి కాని ఎక్కడైనా జరిగిందేమో హోమ్‌మినిస్టర్ దేవేందర్ గౌడ్‌గారిని చెప్పమనండి. నేను మా వాళ్లకు చెప్పాను ఎట్టి పరిస్థితుల్లోనూ పొరపాటున కూడ ఎదుటి పక్షం వారికి ఎటువంటి హాని తలపెట్టవద్దు, ఏ చిన్న తప్పు చేసినా చాల పెద్ద తప్పు అవుతుంది, నాకు ఎంతో దూరంగా ఉన్న వాళ్లు అయినా, లేకపోతే ఎవరైనా నా మీద అభిమానంతో అయినా ఏ చిన్న పొరపాటు చేసినా అది నా మీద రిఫ్లెక్ట్ అవుతుంది దయచేసి, ఏ ఒక్కరూ పొరపాటు చేయవద్దని చెప్పడం జరిగింది. ఇవ్వాళ కాదు, ఆ ఊరు I know that area. It is a factionist area. నాకు చట్టం మీద పూర్తిగా నమ్మకం ఉంది. అందుకే చట్టం తన పని తాను చేసుకునిపోతుందని చెప్పాను. అయితే నా తండ్రి హంతుకులు ఎవరైతే ఉన్నారు వారు ఆనాడు తెలుగుదేశం క్యాబినెట్‌లోని ఒక మంత్రి ఇంట్లో తలదాచుకునే కార్యక్రమం చేసినా నేను ఏ మాత్రం ప్రతిఘటించలేదు. నాకు తెలిసినంతవరకు నేను ఆ ఊరు వెళ్లకముందు కొంత రిటాలియేషన్ జరిగింది. కాని నేను ఊరు వెళ్లాక ఎవరినైనా పల్లెత్తు మాట అనడం కాని, మరొకటి కాని జరిగిందేమో చెప్పండి. నేను మహత్మగాంధీగారితో పోల్చుకోలేను కాని, ఆయన చెప్పిన మాటల్లో కొంతైనా అటువంటి పద్ధతిలో ఉండాలనే ఆలోచనతో ఉన్న వాడిని ........

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు "ఓహో ఓహో "అన్నారు )

ఎందుకండీ? ఓ.కే . మీరు చెప్పిన మాటలే నిజమైతే, బ్రేక్‌ఫాస్ట్‌కు రెండు మర్డర్లు, లంచ్‌కు నాలుగు మర్డర్లు, డిన్నర్‌కు ఎనిమిది మర్డర్లు చేసే వాడినైతే, స్వంత తండ్రిని చంపిన వాళ్లను ఇంతవరకు వదిలిపెడతానా మీరే ఆలోచన చేసుకోండి. It is for you. It is for the people to decide. మీరు ఎంత అన్యాయంగా నా మీద ప్రొజెక్షన్స్ ఇచ్చే దానికి ప్రయత్నం చేస్తున్నారండీ? ఇది అన్యాయమండీ . నేను మళ్లా ఒకసారి కోరుతున్నాను అధ్యక్షా, మాకల్లా కావలసింది, ఒక మంచి పద్ధతిలో విషయాలు జరుగుతుంటే, మంత్రులు ఈ విధంగా సమస్యను పక్కదారి పట్టిస్తూ మాట్లాడటం సబబేనా? సిగ్గు ఉందా అని మంత్రిగారు మాట్లాడుతారా ? ......

(ఈ దశలో శ్రీమతి కె.పుష్పలీల నుండి అంతరాయం )

కూర్చోమ్మా . ఇటువంటి మాటలను మేము మంత్రుల నుండి ఎక్స్‌పెక్ట్ చేయం . మంత్రులే అట్లా మాట్లాడితే ఎట్లా ? మేమల్లా అడుగుతున్నది అధ్యక్షా, let us come back. మనం ఇష్యూ నుండి దారి తప్ప వద్దు. దారి తప్పకుండా let us come back to track. ఇప్పుడల్లా అడుగుతున్నది ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు సుప్రీంకోర్టు జడ్జితో ఎంక్వయిరీ చేయించడానికి

సిద్ధమన్నారు. దానిని స్వాగతిస్తూ, ఆ సుప్రీంకోర్టు జడ్జితో చేయించే ఎంక్వయిరీలో అన్ని స్కామ్స్, ఐఎంఎఫ్ఎల్ స్కామ్ కాని, పిపిఏలస్కామ్ కాని, అన్నిటి కంటే ముఖ్యంగా బిగ్ బాస్ స్కామ్ కాని ఇవన్నీ కూడ పెట్టి సుప్రీంకోర్టుకు రిఫర్ చేయండి, తప్పకుండా చేద్దాం . ఆఫ్ట్రాల్, పారదర్శకత transparency is important to you, to me, to Democracy, to the Society and to the Fourth Estate. రిజల్యూషన్‌కు సంబంధించి, ఇంతకు ముందే మిగిలిన ప్రతిపక్షాలు కూడ చెప్పడం జరిగింది. Charity should begin at home. నేను కూడ ఇంతకు ముందు చెప్పాను. అధ్యక్షా, ఈ రిజల్యూషన్ చూస్తున్నప్పుడు మాకేమి అభ్యంతరం లేదు, పూర్తిగా చేద్దాం . అయితే ఆ రిజల్యూషన్ పాస్ అయ్యే ముందు క్యాబినెట్‌లో క్రిమినల్స్‌ను ఉంచడం జస్టిఫై అవుతుందా లేదా ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి.

మ. 2.50

అధ్యక్షా, ఒక చిన్న అమెండ్‌మెంట్. As a first step in this direction this House unanimously resolves to request the Hon'ble Chief Minister to bring himself under the purview of Lok Ayukta also like any other State. ఒక పక్క క్రివినల్స్‌ను క్యాబినెట్‌లో తీసివేస్తే, ఆయనను కూడా లోకాయుక్త పరిధిలోకి తీసుకు రమ్మని. అంతేకాదు, పూర్తి స్థాయి పారదర్శకత , ఇన్ని కుంభకోణాలు ఉన్నాయి కాబట్టి ఎంక్వయిరీ సుప్రీం కోర్టు జడ్జితో చర్చించాలి కదా. ఇన్ని కుంభకోణాలు ఉన్నప్పుడు, అధికారులు సి.యం గారే కాబట్టి, ముఖ్యమంత్రి గారికి నేరుగా హస్తం ఉందనే విషయం అందరూ గమనిస్తున్నారు కాబట్టి ముఖ్యమంత్రి గారిని తప్పుకొని కడియం శ్రీహరి గారిని ముఖ్యమంత్రి చేసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇప్పుడు రెయిజ్ చేసిన పాయింట్స్ అన్నింటికి ఆన్సర్ చేశాము. కొత్తగా ఆన్సర్ చేయవలసింది ఏమి లేదు.

శ్రీ డి. నాగేందర్ : మా ప్రశ్నకు జవాబు రాలేదు మేడమ్.

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

## అధికార తీర్మానము

MADAM SPEAKER: The Question is:.

"That this House unanimously resolves to request the Presiding Officers of the Lok Sabha and Rajya Sabha and Prime Minister of India for constitution of a Joint Parliamentary Committee to go into the entire matter of criminalisation of politics, and suggest measures for cleansing public life.

The Committee may also study the comprehensive measures of electoral reforms, civil services reforms and legal reforms and suggest for establishing good governance in the country."

(PAUSE)

The motion was adopted and the Resolution was passed.

శ్రీ కె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి లోకాయుక్త పరిధిలోకి తెస్తారా, తేరా అని అడిగాము. అది చెప్పవలసిన అవసరం ఉంది ఎందుకంటే, ప్రజలకు మంచి మెసేజ్ వెళ్తుంది.

(కాంగ్రెస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

మేడమ్ స్పీకర్ : అయిపోయింది, ఆయన చెప్పేసి కూర్చున్నారు కదా.  మీరు కూడా ప్రొటెస్ట్ చెబితే చెప్పండి.

(కాంగ్రెస్ సభ్యులు ముఖ్యమంత్రి రాజీనామ చేయాలని, స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

MADAM SPEAKER:  Now, the discussion is over.

డా. కె. హరిబాబు : అధ్యక్షా,  స్పెషల్ మెన్షన్.

## స్పెషల్ మెన్షన్

MADAM SPEAKER:  Do you want Special Mention?

Special Mention by Sri K. Hari Babu

డా. కె. హరిబాబు :  అధ్యక్షా,  నిన్నటి రోజున ఒక దురదృష్టకరమైన సంఘటన జరిగింది.  అది ప్రత్యేక ప్రస్తావన ద్వారా సభ దృష్టికి  తీసుకొచ్చే అవకాశం కల్పించినందుకు  ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.  భారతీయ కిసాన్ సంఘ్  రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కంచెం వేణుగోపాల రెడ్డి గారు నిన్న ప్రొద్దుటూరులో సబ్సిడి విత్తనాల పంపిణీలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని భావించి  పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. కంచెం వేణుగోపాల రెడ్డి గారు ప్రొద్దుటూరు పక్కనే ఉన్న  దువ్వూరు గ్రామంలో విత్తనాల కొనుగోలుకు  వెళ్తున్నటువంటి రైతులు, అక్కడ విత్తనాలు సక్రమంగా సరఫరా చేయనందువల్ల జరిగినటువంటి తొక్కిసలాటలో  కృష్ణయ్య అనే రైతు మృతి చెందితే అది చూసి  కలత చెందినటువంటి వేణుగోపాల రెడ్డి గారు పురుగు మందు తాగి చనిపోయారు.  వారు ఇరవై సంవత్సరాలుగా  ఆర్.ఎస్.ఎస్‌లో ప్రచారిగా ఉంటూ, కుటుంబానికి దూరమై బ్రహ్మచారిగా ఉద్యమంలో పాల్గొన్నారు.  అటువంటి మంచి మనిషి మనసు కలత చెంది చనిపోయారు కాబట్టి నేను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను.   వర్షాలు పడ్డాయి, రైతులకు కావలసిన విత్తనాలు సరైన మోతాదులో సరఫరా చేసి  కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలోని రైతులను ఆదుకొని  వేణు గోపాల రెడ్డి గారి మృతికి నివాళులు అర్పించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

మేడమ్ స్పీకర్:  కృష్ణా వాటర్ పైన డిస్కషన్ వద్దా?

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి : మాకు జవాబు రాలేదు మేడమ్. We have moved an amendment to the resolution.

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

MADAM SPEAKER: Don't you want to speak on the issue of Krishna Water?

(ముఖ్యమంత్రి గారు రాజీనామ చేయాలని కాంగ్రెస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

మేడమ్ స్పీకర్ : కృష్ణా వాటర్‌పైన డిస్కషన్ వద్దా ?

(అంతరాయం)

MADAM SPEAKER: Then what to do ?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఏమిటండి ఇది? It is not correct. ఏమి చెబుతారండి. ముఖ్యమంత్రి గారు చెప్పింది చెప్పారు కదా! వారు చెప్పేది వారు చెప్పారు. మీరు చెప్పేది మీరు చెప్పారు. What to do?

(అంతరాయం)

MADAM SPEAKER: No, No, it is not correct.

(అంతరాయం)

Discussion is over. Now, the discussion on the issue of Krishna Water

(అంతరాయం)

కృష్ణా వాటర్ పైన డిస్కషన్ వద్దా? చిన్నా రెడ్డి గారు ......... I called Sri G. Chinna Reddy.

(అంతరాయం)

Now, the House is adjourned to meet again at 5.00 P.M. today.

(The House then adjourned at 2.57 P.M. to meet again at 5.00 P.M. on Friday, the 26th September, 2003)

( సభ తిరిగి సాయంత్రం గం.5.00 లకు ప్రారంభమయినది .)

(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డిః అధ్యక్షా, వన్ సబ్మిషన్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః బిల్స్ ఉన్నాయి.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః వన్ సబ్మిషన్. అధ్యక్షా మూడు రోజుల తరువాత ఈ క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ శ్కామ్స్ మీద చర్చకు ముఖ్యమంత్రిగారు రిప్లయ్ ఇచ్చిన తరువాత మేము క్లారిఫికేషన్స్ అడిగే సందర్భంలో లీడర్ ఆఫ్ ది అపోజిషన్ చాలా సజెషన్స్ ఇచ్చారు. ఆ సజెషన్స్‌లో ఏదీ కూడా తీసుకోకుండా, మేము ప్రొటెస్ట్ చేస్తున్నా, ఈ హౌస్ నుండి తీర్మానం మూవ్ చేసి, మూవ్ చేసినట్లుగా ప్రకటించారు. దీనిలో మాకు చాలా డౌట్స్ ఉన్నాయి. మేము అమెండ్‌మెంట్‌కు అడిగినప్పుడు ముఖ్యమంత్రిగారు లేచి nothing more అని కూర్చున్నారు. హౌస్ అడ్జర్న్ అయింది. ఇంపార్టెంట్ రెజల్యూషన్. ఈ రెజల్యూషన్‌లో ఒక సజెషన్ ఇస్తున్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, నేను చెప్పేది వినండి.

SRI Y. RAMAKRISHNUDU: Once an announcement has been made by the Hon'ble Speaker to close the subject, I feel that there is no need to re-open the issue again and again.

శ్రీ నోముల నర్సింహయ్యః అడిగిన క్లారిఫికేషన్స్‌కి సమాధానం చెప్పాలి కదా? మీరు మహా మేధావులు.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః మాకు అవకాశమే ఇవ్వలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఇష్యూ క్లోజ్ అయిన తరువాత మళ్లీ ఏమిటి?

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః అబ్‌ర్‌ప్ట్‌గా హౌస్ అడ్జర్న్ అయింది. వినండి అధ్యకా, మైక్ రావడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మైక్ ఉంది.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ మీద దేశ వ్యాప్తంగా చర్చ జరిగే విధంగా ఒక రెజల్యూషన్‌ను శాసన సభలో మూవ్ చేసేటప్పుడు, మేము చిన్న అమెండ్‌మెంట్ కోరాము. మేము అడిగింది ఇంత పెద్ద తీర్మానం ఈ హౌస్‌లో నుండి వెళ్లేటప్పుడు, మోరల్స్ ఇక్కడి నుంచే ప్రారంభం కావాలి. ముఖ్యమంత్రి గారిని ఇన్‌క్లూడ్ చెయ్యండి అన్నాము. ఇంక్లూడ్ చేస్తారా, లేదా, ఎందుకు చెయ్యలేరు అనేది స్పష్టంగా చెప్పాలి. చెప్పలేదు. సుప్రీంకోర్టు జడ్జితో ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. దానిలో కూడా చాలా యాంబిగ్యుటీ ఉంది. మిగతా రాష్ట్రాలలో ప్రారంభమయి, మన రాష్ట్రంలో పెంచి, దేశ వ్యాప్తంగా జరుగుతోంది. ఈ రాష్ట్రంలో

జరిగిన కుంభకోణం విషయంలో కృష్ణాయాదవ్ పాత్ర, బిగ్‌బాస్ ఎవరు అనేది  అన్నీ ఎంక్వయిరీ చెయ్యడానికి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సెస్‌లో పెట్టాలని మా డిమాండ్.

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ .

శ్రీ వై. రామకృష్ణుడుః సబ్జెక్ట్ క్లోజ్ అయింది. రెజల్యూషన్ పాస్ అయిన తరువాత, పాస్ అయిన రెజల్యూషన్‌కు అమెండ్‌మెంట్ చెప్పడం హిస్టరీలో ఎక్కడా లేదు. బిల్స్ ఉన్నాయి.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః హౌస్ అబ్‌రప్ట్‌గా క్లోజ్ అయింది. మాకు అవకాశం ఇవ్వలేదు. మా సజెషన్స్‌కు సమాధానం ఇవ్వలేదు. కనుక మేము అడుగుతున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః క్లోజ్ అయిందని చెప్పిన తరువాత వినకపోతే ఎట్లా?

SRI K.R. SURESH REDDY: As there is a lot of ambiguity in the reply given by the Government, we, as a responsible Opposition Party, demanding the Government for reconsideration.

శ్రీ నోముల నర్సింహయ్యః  దొడ్డిదారిలో రెజల్యూషన్ మూవ్ అయింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః దొడ్డిదారో, ఏ దారో మూవ్ అయింది. ఆ ఇష్యూ తీసుకురాకండి. బిల్స్ ఉన్నాయి.

(At this juncture Members from the Indian National Congress Party were rushed to the podium and started arguing with the Chair)

SRI Y. RAMAKRISHNUDU: Mr. Deputy Speaker, Sir, I may please be permitted to move a resolution:

"That this House ratifies the amendments to the Constitution of India falling within the purview of Clauses (c) of the proviso to Clause (2) of Article 368, proposed to be made by the Constitution (Ninetyfifth amendment) Bill, 2003 as passed by both the Houses of Parliament"

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి 'నో నో' అంటూ అభ్యంతరాలు)

( కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సభ్యులు, సి.పి.ఎం కు చెందిన సభ్యులు పోడియం వద్దకు వచ్చారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మూడు రోజులు చర్చ జరిగింది కదా?

సా.5.10

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-  ఉదయం మీరు లేరా?  మీరు లేనప్పుడు జరగలేదు కదా?  మీరు ఉన్నప్పుడే జరిగింది. ఇప్పుడెలా చేస్తారు?

(అంతరాయం)

ఇష్యూ క్లోజ్ అయింది. రిజల్యూషన్ పాస్ అయింది. ఇప్పుడెలా ఎమెండ్‌మెంట్ చేస్తారు?

(అంతరాయం)

జవాబు అయిపోయింది. స్పీకర్ గారు చదివేశారు. ఇష్యూ అయిపోయిన తరువాత మళ్లీ రెయిజ్ చేయడం అనేది ఉండదు. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు చెప్పారు.

(అంతరాయం)

ఆయన చెప్పకపోతే ఎవరు చెప్పాలి.? సిఎమ్ గారు చెప్పారు.

(అంతరాయం)

ఉదయం కూడా మీరు గంట మాట్లాడారు కదా. ఇన్ని రోజులు గంటలు గంటలు మాట్లాడారు. మీకు అవకాశం ఇచ్చారు. ఉదయం కూడా మాట్లాడారు. బిల్స్ ఉన్నాయి. ప్లీజ్ కోఆపరేట్ చేయండి. వెళ్లి కూర్చోండి.

(అంతరాయం)

(శ్రీ టి. జీవన్ రెడ్డి పోడియం వద్ద నుంచి ''ఈ రాష్ట్రాన్ని కాపాడండి'' అన్న మాటలు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీవన్ రెడ్డి గారు ఒకసారి ఇష్యూ క్లోజ్ అయిన తరువాత మళ్లీ ఓపెన్ చేయరు. స్పీకర్ గారు చదివారు. మీరు రికార్డులు చూడండి. ప్లీజ్ కూర్చోండి.

(అంతరాయం)

ప్లీజ్ కూర్చోండి. ఈ రోజు బిల్స్ ఉన్నాయి. వాటి గురించి మాట్లాడండి. రేపు కృష్ణా వాటర్ మీద ఎలాబరేట్‌గా డిస్కస్ చేయవచ్చు.

దీని పైన 3 రోజులు చర్చ జరిగింది. మూడు గంటలు జవాబు ఇచ్చారు. ప్లీజ్ కోఆపరేట్ చేయండి.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి '' స్కామ్‌ల ముఖ్యమంత్రి డౌన్, డౌన్, బిగ్ బాస్ డౌన్, డౌన్'' అన్న నినాదాలు)

సభను రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి 27.9.2003 ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకు గాను సాయంత్రం 5.15 గంటలకు వాయిదా పడినది)

---